HISTORY

ANCIENT INDIA

T/M

UPSC CSE MAINS

VOLUME-I

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

ANCIENT INDIA

1. Romila Thapar Penguin Publications
2. Romila Thapar (small book)
3. Jha
4. A.L. Basham "The wonder that was India"
5. IGNOU material ***
6. Brilliant
7. NCERT***
8. A.U. Distance Education Material
9. Nilakanta Sastri South India
10. Gopala Reddy Material
11. Wikipedia (internet)
12. Y.D. Mishra Material
13. Ambedkar Open University Material***
14. Krishna Reddy

విషయ సూచిక

పల్లవి. ఆకురాతి

అశోకుని శాసనాల ద్వారా తెలిసే అశోక నామాలు

పర్వం :

ఏ శాసనాలైతే పెద్ద (major) రాతిశిలల మరియు స్తంభ శాసనాలు వెలువడ్డాయో అవి పేరు గాని లేదా బిరుదుగాని వాటిపై చెక్కబడి ఉంది. అనేక ప్రాకృతిక భాషా రూపాల్లో ఉన్న ఆ పేర్లు లేదా బిరుదుల సంగ్రహరూపీకరణ రూపం 'దేవానాంప్రియ ప్రియదర్శి రాజా'. అతని బిరుదు యొక్క ఈ పూర్తి రూపం అన్ని పెద్ద రాతిశిలల మరియు పెద్ద స్తంభ శాసనాల్లోనూ ఉంది.

ఇక ఇతర శాసనాల్లో రుమ్మిందై మరియు నిగలి సాగర స్తంభాలు ఈ పూర్తి బిరుదు ను కలిగిలేవు.

మస్కి శాసనం లో 'దేవానాంప్రియ అశోక' అని ఉంది.

సారనాథ్ స్తంభం మీదా మరియు రూపనాథ్, Sahasram , బైరత్ ఇంకా మైసూరు రాతిశిల శాసనాలలో 'దేవానాంప్రియ' మాత్రమే ఉంది.

సాంచి స్థూపం మీద ఈ పదం నశించిపోయింది, కాని సాంచి మరియు సారనాథ్ స్థూపాలు కౌశాంబి శాసనం[ఇది అలహాబాదు-కోసాం స్థూపం మీద ఉంది] ల శాసనం లాగి విషయపరంగా ఎంత దగ్గరగా ఉన్నాయంటే చాలా

సురక్షితం గా వాటిని ఒకే రాజుకు లేదా నర్మ ద

ఆపాదించవచ్చు.

కలకత్తా – బైరాత్ రాతిశిలా శాసనంలో రాజు తనను 'ప్రియదర్శి రాజా' గా చెప్తున్నాడు. ఈ శాసనంలో రాజు బౌద్ధమతం పట్ల గాఢాభిమానాన్ని చూపాడు. అందువల్ల ఈ శాసన కర్తృత్వాన్ని సంబోధి నుంచి లుంబిని కి తీర్థ నుంచి కొనాకమన స్థూపానికి సందర్శనలు చేసిన రాజుకే ఆపాదించటం జరుగుతుంది.

బరాబర్ కొండ గుహల శాసనాలు మూడింట్లో రాజు తనను "రాజా ప్రియదర్శి" గా చెప్తున్నాడు. అయితే ఈ మూడు బరాబర్ గుహ శాసనాల్లో ఒకే రాజు కి చెందినా లేదా అతని వారసులకి చెందిన ఇతర రాజులా అన్న విషయం మనం కచ్చితంగా నిర్ధారించలేక పోతున్నాము. మొదటి వాటిని బట్టి బరాబర్ కొండల్లో రెండు గుహలు ఆజీవకులకు దానం చేసినట్లు తెలుస్తుంది, ఇది ఆ రాజు 12 వ పాలనా సంవత్సరంలో జరిగింది. రాతిశిలా మరియు స్తంభ శాసనాల ద్వారా నైతికత మీద నియమావళిని విడుదల చేయడం ~~ఈ~~ శాసనాల కర్త ~~ఈ~~ పాలనా సంవత్సరం నుంచే మొదలు పెట్టాడు. దేవానాంప్రియ అంటే దేవతలకు ఇష్టుడని అర్థం. 'దేవనంక' లా దేవానాంప్రియ ను అనేకటి సమకాలికుడైన సిలోన్ రాజు తిస్స పేరుగ

ముందు ప్రయోగించడం జరిగింది, తరచు కేవలం దేవానాంప్రియ ను మాత్రమే అతన్ని సూచిస్తూ వాడడం కూడా జరిగింది.

నాగార్జుని కొండ గుహా-శాసనాల్లో మాత్రం దేవానాంప్రియ అశోకుని మనవడు దశరథ పేరు తర్వాత కన్పిస్తుంది.

కొద్ది / కొన్ని శాసనాల్లో అది రాజు కు పర్యాయపదం గా వాడబడింది.

కల్సి, షాహ్‌బాజ్‌గర్హి మరియు మాన్‌సెహ్రా రాతిఫలక శాసనాల్లో రాజు యొక్క పూర్తిగా దేవానాంప్రియ మరియు దేవానాంపియ అని పిలవడం జరిగింది.

గిర్నార్ మరియు ధౌలి శాసనాల్లో 'రాజనా' 'లాజినే' పదాలున్నాయి. ఈ శాసనాల్లో రాజు కు వాడిన మరో పదం 'ప్రియదర్శిన' (ప్రియమైన చూపులు వెదజల్లేవాడు). 'ప్రియదర్శి' మరియు 'ప్రియదర్శన' రెండూ కూడా దీపవంశ గ్రంథం లో అశోక మౌర్యు ని పర్యాయాలు గా పదే పదే వస్తాయి. ముద్రారాక్షసం నాటకం లో 'పియదంసన' అనేది 'చందసిరి' అనే రాజు కి ముందు ప్రయోగించబడింది. చందసిరి అంటే చంద్రగుప్త మౌర్యుడు.

ప్రిన్సెప్ దేవానాంప్రియ ప్రియదర్శిన అనే శాసనాల్లోని రాజును 'అశోక మౌర్య' గా గుర్తించాడు. ఇది మస్కి, గుజర్రా శాసనాల్లో అశోక పేరు ఉండడాన్ని బట్టి కూడా సమర్థించబడినది. కలకత్తా-బైరాట్ శాసనం లోని ఆరంభ భాగం ప్రియదర్శిన అనే రాజు మగధ రాజుని తెల్పుతుంది. 5 వ రాతిశిలా శాసనం అతని రాజధాని పాటలీపుత్ర అని తెల్పుతుంది.

అశోకుని శాసనాల ద్వారా అతని సామ్రాజ్య విస్తరణను చర్చించండి.

అశోకుని సామ్రాజ్య విస్తీర్ణత ను అతని శాసనాలు వేయబడిన ప్రాంతాల ద్వారా తెలుసుకోవచ్చు, ఇవి చాలావరకు అతని రాజ్య సరిహద్దుల్లోనే వేయబడడం ఈ విషయం లో సౌలభ్యం కలిగిస్తుంది.

పశ్చిమం లో అవి గిర్నార (కథియవార్ ప్రాంతం లో), మహారాష్ట్ర తీరం లోని సోపారా[2] లోనూ; దక్షిణాన కర్ణాటక లోని రాయచూరు[3] మరియు చిత్రదుర్గ[4] జిల్లాలలోనూ, తూర్పున పూరీ[5] మరియు గంజాం[6] జిల్లాల్లోని ధౌలి మరియు జౌగడ ప్రాంతాల్లోనూ అశోకుని శాసనాలు లభ్యమయ్యాయి. వాయువ్య సరిహద్దు రేఖను షాబాజ్‌గర్హి[7] మరియు మాన్‌సెహ్రా[8] (పాకిస్తాన్), డెహ్రాడూన్ జిల్లా లోని కల్సి[9] మొదలైన ప్రాంత శాసనాల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ రేఖ నేపాల్ తరాయి లోని నిగాలిసాగర[10] మరియు రుమ్మిందై[11] స్తంభశాసనాల ద్వారా ఇంకా చంపారన్ జిల్లా లోని రాంపూర్వా[12] స్థంభం ద్వారా తూర్పు కు కొనసాగింది.

ఈ సామ్రాజ్య రాజధాని పాటలీపుత్ర అని 5 వ రాతిఫలక శాసనం ద్వారా తెలుస్తుంది.

కొప్పారంబి శాసనం ద్వారా అది ఒక ప్రాంతమును కు ముఖ్యకేంద్రముగ తెలుస్తుంది.

ధౌలి లోని ప్రత్యేక శాసనం-I రెండు ప్రాంతీయ ముఖ్యకేంద్రాల్ని – ఉజ్జయిని మరియు తక్షశిల ను పేర్కొంది. బ్రహ్మగిరి మరియు సిద్ధాపుర రాతిశిలా శాసనాల ద్వారా అశోకుని దక్షిణాగ్ర ప్రాంత ముఖ్యకేంద్రం సువర్ణగిరి అని తెలుస్తుంది. ఈ శాసనాలు ఇసిలా జిల్లాలో ఉన్నాయి, బహుశా ఇది సిద్ధాపుర కు ప్రాచీన పేరు కావచ్చు. సువర్ణగిరి బహుశా కర్నాటక లో మస్కి కి దక్షిణాన అలాగే విజయనగర శిథిలాల కి ఉత్తరాన ఉన్న 'కనకగిరి' కావచ్చు.

13 వ రాతిశిలా శాసన ఆరంభం లో అశోకుడు తన 8 సంవత్సరాల పాలనా కాలాన్ని పూర్తి చేసిన తర్వాత కళింగ ను జయించినట్లు పేర్కొన్నాడు. ధౌలి లో ఉన్న రెండు ప్రత్యేక/వేరు వేరు శాసనాలు తోసలి లోని మహామాత్రులని ఉద్దేశించినవి, వీరికి అధిపతి గా రాజకుమారుడు 'కుమార' ఉండేవాడని తెలుస్తుంది. ఆధునిక జౌగడ ఏ జిల్లా కు చెందుతుందో దాని ముఖ్యకేంద్రం 'సమాప' అని తెలుస్తుంది. జౌగడ రాయి కి అప్పటి పేరు ఖపింగల. ఇప్పటి వరకూ చెప్పబడిన భౌగోళిక ప్రాంతాలన్నీ తప్పకుండా అశోకుని

సామ్రాజ్యం లో భాగాలై ఉంటాయి. ఇవిగాక, చక్రవర్తి
తన ప్రాంతాలకు వెలుపల ఉండే వారి తెగల్ని సంబోధించాడు వారిని 'అంత' అనగా సరిహద్దుల్లో ఉండే వారిగా చెప్పాడు. వీరిలో అనేక తెగల పేర్లు చెప్పబడ్డాయి.

అశోకుని 5 వ రాతిశిలా శాసనం ద్వారా అతని పశ్చిమ సరిహద్దులు గా యోనాలు[1], కాంభోజులు[2], గాంధారాలు[3], రథికులు[4] మరియు పితినికులు[5] అను వారు ఉన్నారని తెలుస్తుంది. యోనులు వాయువ్యం లో చిన్న రాజ్యంగా ఉండేవారు, ఇది గ్రీకు రాజుమారునిచే పాలించబడేది. కాంభోజను కాబూల్ గా చెప్పవచ్చు. గాంధారను [N.W.F.P] వాయువ్య సరిహద్దు ప్రావిన్సు గా చెప్పవచ్చు. రథికులు అంటే బహుశా కథియావార ప్రాంత ప్రజలు కావచ్చు, వీరి పాలకులకు రాష్ట్రీయ అనే బిరుదు ఉంది. పితినికుల స్థానాన్ని నిర్ధారించలేకపోయారు.

13 వ రాతిశిలా శాసనం ద్వారా అశోకుని సామ్రాజ్య సరిహద్దుల్లో చోళులు, పాండ్యులు, తామ్రపర్ణి మొ॥ రాజ్యాలు చెప్పబడ్డాయి. సిలోను కు గల ప్రాచీన పేర్ల లో తామ్రపర్ణి కూడా ఒకటి.

రెండవ రాతిశిలా శాసనం పాండ్యులకు మరియు తామ్రపర్ణి కి మధ్య మరో రెండు సరిహద్దు రాజ్యాల్ని — సత్యపుత్ర మరియు కేరళపుత్ర లను చేర్చింది. మొదటిది ఎవరో గుర్తించలేకపోయారు. రెండవది కేరళ రాజుని తెలుస్తుంది.

13వ, రెండవ రాతిశిలా శాసనాలు చోళ, పాండ్యులతో మరియు తామ్రపర్ణి లను తన సరిహద్దు రాజ్యాలుగా చెప్పడం తో పాటు యవన రాజు అంతియోక్ మరియు అతని నలుగురు పొరుగు రాజులనూ పేర్కొన్నాయి. 13వ రాతిశిలా శాసనం. వారిని ఇక్కడ రాజు ప్రాంతాల్లో ఉన్న తెగలు – (యవనులు, కాంభోజులు, నభకులు మరియు నభపంక్తులు), (భోజులు మరియు పితినికులు) ఇంకా (ఆంధ్రులు, పరిందులు) మొన వారి నుంచి వేరుగా

9.7.ω.N ప్రత్యేకంగా పేర్కొనడం గమనిస్తుంది.

"ఇక్కడ రాజు యొక్క ప్రాంతం లో" అనే పదాలు ఒక భాగం లో పేర్కొన్న యవనులను మరొక భాగం లో పేర్కొన్న యోన రాజులను స్పష్టంగా వేరు పరుస్తున్నాయి. ఇక్కడ మరియు 5వ రాతిశిలా శాసనం లనూ వారు కాంభోజులు, పితినికలు మొన వారితో కలుపబడ్డారు, రెండవ దానిలో వారందరూ అశోకుని పశ్చిమ సరిహద్దు ప్రాంతాలకు చెందిన వారుగా పేర్కొన్నారు. అందువల్ల ఈ యోనులు వాయువ్య సరిహద్దు ప్రాంతంలో చిన్న రాజ్యం గా ఏర్పడి గ్రీకు రాజుల చేత పాలింపబడేవారని అర్థమౌతోంది. భోజులు,

పెటెనికులను కూడా పశ్చిమం వారిగానే చూడాలి. బహుశా ఈ భోజులు కదంబ కాశ్మీరు రాజు శంకరవర్మ కు సమకాలికులుగా పైన్యార్ల భోజుల రాజుకు చెందిన వారై ఉండవచ్చు. ఆంధ్ర అన్నది తూర్పు తీరం లో తెలుగువారి ప్రాంతం, మౌర్యుల పతన దశ లో దక్షిణ లో స్వాతంత్ర్యం పొందింది వీరే. <u>13 వ రాతిఫలక</u> శాసనం ఆంధ్రుల్ని మరియు పరిందాలను కలిపి చెప్పడం వలన ఈ రెండూ తూర్పు తెగలే అయ్యుండవచ్చు. నాభకులు మరియు నాభపంక్తులు అశోకుని సామ్రాజ్యం యొక్క నేపాలీ సరిహద్దు ప్రాంతం లోని వారిగా చెప్పవచ్చు.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 13 [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

India in the Gupta and Post-Gupta Period
(to c. 750 A.D.)

Religion

Intro – ఈ కాలంలో భారత ఉపఖండం అనేక మతాలను అభివృద్ధిచెందింది.

సిద్ధాంతపరంగా బౌద్ధానికి వైదిక బ్రాహ్మణత్వానికి మధ్య శత్రుత్వం ఉంది, అయితే తరువాత ఈ శత్రుత్వం బౌద్ధానికి జైనానికి మధ్య గాఢంగా వెల్లడయ్యింది.

కాని పూజా విధానాల్లో, నమ్మకాల్లో ఆచరణాత్మకంగా చూస్తే మతాల మధ్య పరస్పర ప్రభావం అధికమవసాగింది.

బౌద్ధమతం ఈ కాలంలో భారత్ వెలుపల మధ్య ఆసియా, చైనా మరియు ఆగ్నేయ ఆసియా లకు విస్తరించింది. ఈ ప్రాంతాల్లోని మతాంతరులు మాతృకగా వచ్చిన బౌద్ధమతాంతరాలను అనువదించాయి. ఇది కొన్నిసార్లు అసలు మతప్రవక్త చెప్పిన దానిని/దానికి కొత్తరూపు నివ్వడానికి దారితీసింది.

జైనమతం పశ్చిమభారతంలోని వ్యాపార వర్తక వర్గాల చేత, కర్ణాటక మరియు దక్షిణంలో స్థానిక రాజుల చేత ఆదరించబడింది. క్రీ.శ. 6 వ

శతాబ్దం ఆఖరులో 'వల్లభి' నందు రెండవదైన మహాసభ జరిగింది. ఇప్పటి జైనమత సూత్రాలకు ఆ సభ లోనే నిర్దిష్టరూపం ఇవ్వడం జరిగింది.

ఈ కాలంలో మతాలు గౌరవప్రదమైన భాషలకి సంస్కృతాన్ని అధికంగా వాడేవి. కాని ఇలా సంస్కృతాన్ని వాడిన మతాలు ప్రజాబాహుళ్యం నుంచి దూరమై ఒంటరి అయిపోయేవి.

జైనులు అనేక విగ్రహాలను బాగా వెలయించారు. నిట్టనిలువుగా నిల్చున్న, బలిష్టమైన రూపాల్లో మహావీరుని, ఇతర గురువుల విగ్రహాలు; పద్మాసనంలో ఉన్న విగ్రహాలు జైన గురువుల్ని సూచిస్తూ మలచబడ్డాయి.

క్రీ.శ. 5 వ శతాబ్దం ప్రారంభంలో అనేక ప్రాంతాల్లో మరుగున ఉన్న ఆచారాలెన్నో పైకి రావడం మొదలైంది. ఇవి ప్రధానంగా (స్త్రీ) దేవతారాధనని తెలిపేవి, ఇవి సంతానభాగ్యం కోసం చేయబడేవి. అథర్వణవేదంలో చెందిన అనేక సంప్రదాయాలకి (స్త్రీ) దేవతారాధన ప్రధాన కేంద్రమైంది. క్రమంగా ఇది తాంత్రిక మతాలకి పునాదులు వేసింది. (స్త్రీ) దేవతారాధన లేదా 'దేవి' ఆరాధన అనే దాని కింద

చేరింది. ఆమె కార్యానికి, శక్తికి ఆరంభకురాలిగా భావించబడింది — శివుని కి ఆమె 'శక్తి'. పురుషుడు కేవలం స్త్రీ సంగమం ద్వారానే శక్తిమంతుడు కాగలడని నమ్మడం మొదలైంది. ఈ భావాల ప్రాచుర్యం '<u>యోగినుల</u>' కి అంకితమైన దేవాలయాల ద్వారా తెలుసుకోవచ్చు. యోగినులు, వీరు అద్భుతశక్తులు కలిగిన వారని తలచబడేవి గాక, కాపాలికులు వీరిని దేవతలుగా భావించేవారు. నేటికీ మధ్య భారతంలో మిగిలిన / నిలచిన యోగినుల దేవాలయాలు కొంత తర్వాతి కాలానికి చెందినవి. ఇవి వృత్తాకారంలో ఉండి వృత్తాకార గోడ మీద అనేక శిల్పాలుంటాయి, ఆకాశం వైపు తెరచి ఉంటాయి. దేవతారాధన మీద ఇంత పురాణం చేసి 'దేవీ మాహాత్మ్యం' వెలువడింది.

<u>ఈ శక్తి - శాక్త మతం</u> అనేక మతాల్లో అంతర్గత నమ్మకంగా ఉండటమే గాక క్రమంగా ఆధిపత్యాన్ని కూడా సంపాదించుకుంది. పురుష దేవతల భార్యల్ని ఉదా॥ విష్ణువు కి లక్ష్మి; శివునికి పార్వతి, దుర్గ, కాళి మొ॥ వారిని ఆరాధించేవారు. భారతదేశంలో హరప్పా కాలం నాటి నుంచి ఉన్న స్త్రీదేవతారాధన కి ఇది కొనసాగింపుగా తోస్తుంది. ఈ నమ్మకాన్ని అణచివేయలేరు కాబట్టి దీనికి బ్రాహ్మణ దేవతలనిచ్చి ప్రసంబంధమున్న వాటిగా భాగం చేశారు. [illegible] శతాబ్దాల కాలక్రమంలో

అనేక హిందూ స్థావరాల్లో సమాజంలో స్త్రీని అణచివే
చేయడానికి ప్రతిరూపంగా (counterpoint) స్త్రీదేవతారాధన
కొనసాగడం చూడవచ్చు.] X

తాంత్రిక సమ్మేళనాలు, ఆచారాలు బౌద్ధ
మతాన్ని కూడా ప్రభావితం చేశాయి, ఫలితంగా
వజ్రయానం [లేదా Thunderbolt Vehicle] ఉత్తర
భారతం కేంద్రం గా వెలిసింది. వజ్రయాన బౌద్ధులు
అప్పటి బౌద్ధమతం లోని పురుష దేవతలకు స్త్రీ
దేవతల్ని చేర్చారు. ఈ స్త్రీదేవతల్ని 'తారలు' గా
చెప్పి వారిని రక్షకురాళ్లు గా భావించారు. వీరు నేపాల్,
టిబెట్ లలో బాగా ప్రాచుర్యం పొందారు. // Next para బెంగాల్
7 వ శతాబ్దాలలో ఉపఖండ స్థావరాలలో బౌద్ధమతం
క్షీణదశ కు చేరింది, హ్యుయాన్‌త్సాంగ్ అలాంటి
క్షీణదశ ను బోధగయ, సారనాథ్ వంటి కొన్ని
ప్రాంతాల్లో చూశాడు. అతడు శశాంకుడు వంటి
పాలకుల ప్రతికూలతని, ద్వేషాన్ని ప్రస్తావించాడు.
అయితే, హర్షుడు బౌద్ధమతాన్ని ఆదరించడం వల్ల
ఆ మతానికి ప్రాచుర్యం ఉందని తెలుస్తుంది, అంతేగా
హర్షుడు నాటి బౌద్ధానికి శక్తివంతమైన వైభవాన్ని

ఎంతో ఆదరించబడం విశేషం. విహారాల్లో, చైత్యాల్లో 15
దీనిని ఆధారంగా, లింగారాధన జరిగినట్లయితే ఈ కాలం లో
బౌద్ధమతం యొక్క ప్రాచుర్యం తూర్పు భాగం లో
పెరుగుతూ ఉంది.

వైష్ణవం మరియు శైవం లలో
ఈ కాలం లో కలిగిన మార్పులలో తమ మతాల్లో కలిసి
ఉన్న మానవతా విలువలు బౌద్ధం మరియు వైదిక(బ్రాహ్మణ)మతం
[illegible]ద్వారా చూపిన ఆదర్శాలకి భిన్నమైన మతభావాలకి
దారి తీసాయి.

1) పూజ
2) భక్తి
3) పురాణాలు

ఆరాధనలో 'విగ్రహం' లేదా 'మూర్తి'
(ప్ర)ధానం గా నిలిచింది. 'పూజ' మీద ఆధారపడిన
ఈ ఆరాధనా విధానం వైదిక యజ్ఞాల్లో మరుగ
పడింది. అయినప్పటికీ మూర్తి కి కూడా తరచూ
ధాన్యాన్ని, జంతువులని నైవేద్యం గా అర్పించటం
ఆచారంలో అవసరమవుతుంది. కొందరు పూజ కి
దగ్గరగా ఉండే ఆచారాలు బౌద్ధమతం లో కూడా
ఉన్నాయని అంటారు.

వైదిక బ్రాహ్మణత్వం లో యజ్ఞాల సమయం లో పాల్గొనే బ్రాహ్మణుని పాత్ర కి ప్రాధాన్యం తగ్గింది. ఇది 'భక్తి' భావం ఎదగడానికి దోహదపడింది. ఆ 'భక్తి' యే పౌరాణిక మతం యొక్క విస్తృత రూపం దాల్చింది. ఒక దేవతని ఆరాధించటం వ్యక్తి కి సుగమమవుతుంది ; ఎందుకంటే భక్తి ద్వారానే వ్యక్తులు పునర్జన్మ నుంచి విముక్తి పొంది మోక్షాన్ని పొందగలరు / పొందగలుగుతారు.

వైదిక మతానికి నిర్దిష్టమైన ఆచారాలుండి అది ఉన్నత కులాలకే పరిమితమవుతుంది. కాని పౌరాణిక మతం మాత్రం చాలా విస్తృతమైన ప్రాచుర్యం కలిగింది. ఇంత విస్తృత ప్రాచుర్యానికి ప్రథమ కారణం దాని ఆచారాలకి పాటించాల్సిన పెట్టుబడి చాలా చిన్నది కావడమే — ఎంత చిన్నదైనా సరే కానుకలివ్వడం, ఉపవాసాలుండడం, ఉమ్మడిగా తీర్థయాత్రలు చేయటం, స్థానిక పురాణాల్ని తెలుసుకోవడం మొ॥వి. ఇది మతం [illegible] వ్యక్తి యొక్క తృప్తి కి మతం లో వ్యక్తి పాల్గొనడానికి తోడ్పడింది. ~~అంతేగాక~~ ఒక వర్గం లేదా జాతి వారి కోరికలు తో సంబంధం లేకుండా

వారి విశ్వాసం ఆధారంగా దగ్గరగా కట్టి ఉంచగలుగుతుంది.

ఈ క్రియాంగాల మతాల లో మనుష్యుల దైవం తో వ్యక్తి కి ఏర్పడే బాంధవ్యం అనేది సంప్రదాయేతర మతాల్లో లాగా వేదాంత గాక వ్యక్తి ని ప్రధానం చేసి చెప్పడం లో సమూహం గా చూస్తుంది. గుప్తుల తర్వాతి కాలం లో వైదిక బౌద్ధమతం క్షీణిస్తున్నట్లు కన్పడినప్పటికీ అది పౌరాణిక మతాలపై శ్రమణిక ప్రాధాన్యం లో భాగం గా తన ప్రభావాన్ని చూపిస్తూనే ఉంది. [శ్రమణ మతాల్లో వ్యక్తి ని ప్రధానం గా చూడడం ఒక విధంగా సామాన్యమైంది, (generic) సాంఘిక వైఖరి మార్పులకు సమాజం లోని నగర వాతావరణం లో ఈ శ్రమణ మతాలు బాంధవ్యాత్మకంగా మార్పుల్ని కలిగి ఉండటం ఇక్కడ గమనించాలి. ఇలాంటిదే కాల ఇంకా కన్నా నిర్దిష్టమైన దశ క్రీ.శ. తొలి శతాబ్దాల్లో విస్తరిస్తున్న పెద్దరాజ్యం చిన్న చిన్న రాజ్యాలను ఆక్రమించడం భావాన్ని తెలియడం లో చూడవచ్చు.] వైష్ణవ, శైవ మతాలు అనేక ఆచారాల్ని, దేవతల్ని తమలో కలుపుకుంటున్నప్పుడే వ్యక్తి పై కేంద్రీకరించబడ్డ భక్తి భావాన్ని నొక్కి చెప్పాయి:

ఈ కాలంలో కొన్ని పురాణాలు రాయబడ్డాయి. ఇవి మతమార్గదర్శకాలు గా పనిచేశాయి. భక్తుడు కి

పురాణం గురించి, పూజా విధానాలు గురించి, ఆ పురాణ ఏ దేవతకు/దేవతలకు చెందుతుందో వారికి సంబంధించిన ఆచారాలు గురించి తెలుపుతాయి. పురాణ మతాల మత గ్రంథాలుగా ఇవి మతగ్రంథాలు - క్రమంగా మతావలంబకుల్ని నిందించేవి. కొన్ని నూతన మతాలు క్రమంగా మత వ్యవస్థని, పూజల్ని అనుసరిస్తున్నప్పటికీ ఈ విధంగా నిందించటం జరిగేది.

కొన్ని స్థితుల్లో మతాల్ని మతాంతర సంప్రదాయాలు ద్వారా వ్యాప్తి చేయబడ్డాయి. చదువు రాని వారి కోసం తరచూ క్రమంగా కార్యక్రమాలు జరిగేవి. ఈ క్రమానికి కూడా నిస్సందేహంగా వివరణ అవసరం ఉండేదని రొమిలా థాపర్ అభిప్రాయం.

పౌరాణిక మతం చాలా సులువుగా కొత్త దేవతల్ని, పురాణగాథల్ని, ఆచారాల్ని అవలీలగా ఇముడ్చుకోగలిగింది. ఈ కాలంలో అనేక తెగలు, జాతులు ప్రధాన వర్ణవ్యవస్థలోకి చేర్చబడుతున్నాయి కాబట్టి వారి దేవతల్ని ఈ విధంగా పౌరాణిక మతం అవలీలగా ఇముడ్చుకోవడం ఈ మార్పును సులభతరం చేసింది. ఈ కాలం కేవలం గణసంఘాలు అంతరించిపోవడమే గాక క్రమంగా అనేక ఆటవిక సమాజాల్ని, తెగల్ని కులవ్యవస్థలోకి కలుపు

కావడాన్ని కూడా చూపింది. ఈ మార్పు ను సంకర్త పరిచేలా ఎక్కడా మతం, ఆచారాల మధ్య స్మృతిసాహిత్యం ఏర్పడింది. బ్రాహ్మణ, రజపుత్రుల ప్రాంతాలుగా ఉన్న అర్థాలు స్మృతిసాహిత్య శీలాలంగా సంఘ భావనలుగా మారాయి.

తాలి నాక్షలుని సాంఘిక ఆచారాలు పవిత్రప్రాయం గా భావించబడి, కఠిన నియమాలతో, కుల వ్యవస్థలతో వెళ్లనెందుకు అర్హత లేని వారిని వెలివేసేవి. అదృష్ట మాహాత్మ్య సిద్ధాంతపరంగా ఉన్న ఈ సూత్రాలను ఆచారాలను కపట్టిన్న అనేకమంది గుర్తించారు. కొంతమంది మనిషి యొక్క శ్రేయస్సు చతుర్విధ పురుషార్థాలు' గా ధర్మ, అర్థ, కామ, మోక్షాలు గా నిర్వచించారు. మొదటి మూడింటి యొక్క సమతౌల్యం సాధించడానికి దారి తీస్తుంది. సమతౌల్యం యొక్క వివరణ సాంఘిక నియమాలకే కూడా వాడింది వారికే వదిలి వేయబడింది, కాని ఆచారాలలో ప్రాపంచిక జీవితం యొక్క కోరికల/అవసరాల డిమాండ్లు మాత్రం సరిగానే తీర్చబడేవి.

* గుప్తుల కాలం బ్రాహ్మణమతం యొక్క పునరుద్ధరణ (Resurgence) చూసింది. మౌర్యుల, శుంగుల, గ్రీకుల ఇతర విదేశీ రాజుల కాలంలోని బౌద్ధమతాధిక్యత తర్వాత సుదీర్ఘ కాలానికి బ్రాహ్మణమతం రాజాదరణ పొందింది. ఈ పునరుద్ధరణ శుంగులు, కాణ్వాయనులతో మొదలైంది. ఏమైనా పునరుద్ధరణ దాని ఉచ్ఛస్థితిని గుప్తుల కాలం లోనే పొందింది. గుప్తులు ఇతర మతాల పట్ల ఏ ద్వేషం లేకుండానే హిందూమత స్థాపనం కోసం కృషి చేశారు.

కానీ ఈ యుగం లోని బ్రాహ్మణమతం ప్రాచీన వైదికమతం లాంటిది కాదు. అనంతర కాలం లోని మార్పులకు అనుగుణంగా అది ఎన్నో మార్పుల్ని పొందింది; భాగవతతత్వం మరియు పౌరాణికదేవతల ఆరాధనాభావం మొదలైనవి అందులో ముఖ్యమైనవి.

ఈ కాలంలో హిందూమతం లో వైష్ణవులు, శైవులనే రెండు ముఖ్య శాఖలు కనిపిస్తాయి. వైష్ణవులు విష్ణు ఆరాధకులు, దక్షిణ భాగాలలో కంటే ఉత్తరభాగాలలో వీరి సంఖ్య అధికం. అనేకమంది గుప్తరాజులు గొప్ప విష్ణుభక్తులు, వారు తమను పరమ భాగవతులు గా చెప్పుకున్నారు. శైవులు శివారాధకులు. కొంతమంది గుప్త రాజులు శివారాధకులు

[illegible]. ఏమైనా శైవం దక్షిణానే ఎక్కువ ప్రాచుర్యం పొందింది.

ఈ కాలంలో పురాణాలు, ఇతిహాసాలు మంచి ప్రాచుర్యం పొందాయి. రామాయణ, భారతాల్లోని దృశ్యాల్ని దేవాలయ గోడల మీద చెక్కేవారు. ఈ కాలం లోనే కాళిదాసు 'రఘువంశ', 'కుమారసంభవ' లాంటి ఎన్నో దేవతా సంబంధ గ్రంథాలు రాశాడు. ఎందరో దేవతలైన విష్ణు, శివ, లక్ష్మి మరియు స్కంద మొ॥ వారి ముద్రలు గుప్తుల నాణేలపై కన్పిస్తాయి.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

గుప్తుల, గుప్తుల అనంతర కాలంలో (క్రీ.శ. 750 వరకు)

దక్షిణ భారతదేశంలో మతం :

ఆనాడు ప్రజలు వివిధ రకాలైన మత పద్ధతులను అవలంబించేవారు. ఆదిమ లేదా అనాది దేవతలను, రుధిరము మరియు కల్లు నివేదించి పూజించే ప్రజలుండేవారు. మురుగ, శివ, విష్ణు, ఇంద్ర, కృష్ణ ఇంకా మొదలగు దేవతలు ఆనాడు ప్రజలచే బాగా పూజించబడే దేవతలు. వైదిక క్రతువుల ఫలములు లేదా ప్రయోజనములపై కొందరికి విశ్వాసము ఉండేది.

బౌద్ధ జైన మతాలను అనుసరించే ప్రజలు కూడా ఆనాడు పెక్కుమంది గలరు. దేశంలోని వివిధ ప్రాంతాలలో బౌద్ధ సంఘాల్లో ఉన్న వారు తమ ఆచారములను నిరాటంకంగా పాటించేవారు.

కొంతమంది "ఆజీవిక" శాఖకు చెందినవారు. దాదాపు 5వ శతాబ్దం వరకు వివిధ మతముల మధ్య శాంతి మరియు సమానములు వెల్లివిరిశాయి. కానీ తర్వాతనే ఒక గొప్పమార్పు ముఖ్యంగా తమిళ దేశంలో సంభవించింది. దేశం మొత్తం జైనము మరియు బౌద్ధ మతముల ఆధీనములోకి వెళ్ళిపోతుందేమో నని భయం ప్రజలలో బయలుదేరింది. శైవులు, వైష్ణవులు సంప్రదాయేతర మతాలను ఎట్టిపరిస్థితుల్లోను అణగద్రొక్కాలని ప్రయత్నించారు. శివ, విష్ణువుల పట్ల సైతం తీవ్రమైన భక్త్యావేశం ఒక వైపు మరియు బౌద్ధ, జైనుల పట్ల బహిరంగ ద్వేషం మరో వైపు ఈ నూతన తరంగపు ముఖ్య స్వభావం. బహిరంగ వాగ్వివాదముల్లో వాళ్ళను

అద్వైత శక్తులను ప్రదర్శించటంలో పోటీలను, తమ సిద్ధాంతాలలోని సత్యాన్ని అఘోరమైన ప్రమాణాల ద్వారా పరీక్షించటం మొదలైనవి నిత్యకృత్యాలయ్యాయి.

భక్తుల సమూహాలు ఒక ప్రముఖ సాధువు లేదా గురువు ఆధ్వర్యాన అనేక మార్లు పర్యాటనలు జరిపేవారు. తమ మార్గంలో వారు పాడటం, నాట్యం చేయడం మరియు వాగ్వాదాలు చేయటం చేసేవారు. మహోత్సాహం తమిళ ఈ ఉత్తుంగ తరంగం క్రీ.శ. 7 వ శతాబ్దం లోని నాటికి అత్యున్నతస్థాయికి చేరింది, 4 శతాబ్దాల కొంతకాలం నిర్విఘ్నంగా కొనసాగింది.

శైవుల్లో ఈ భక్తుపద్ధతుల్ని 'నయనార్లు' అంటారు. సంప్రదాయం ప్రకారం వీరు అరవైముగ్గురు. వీరిలో కరైకల్ ప్రాంతానికి చెందిన ఒక స్త్రీ, నిమ్న కులానికి చెందిన నందన్, పల్లవ సైనికాధికారి శిరుత్తొండార్ కూడా ఉన్నారు. వీరిలో అతిముఖ్యులు తిరునావుక్కరసార్, జ్ఞానసంబంధార్ మరియు సుందరమూర్తి. తిరునావుక్కరసార్ నే అప్పార్ అని అంటారు. ఇతడు తిరువామూర్ లోని వెల్లల
Tiruvamur
కుటుంబంలో జన్మించాడు. ఇతడు పల్లవ రాజు

మొదటి మహేంద్రవర్మ సమకాలికుడని తెలుస్తున్నారు. సంప్రదాయ శైవ కుటుంబంలో జన్మించినా యౌవనంలో ఇతడు జైనం పట్ల ఆకర్షితుడై జైనవిహారం లో చేరాడు. సంప్రదాయం ప్రకారం అతని సోదరి ఈ మతమార్పిడి వార్తతో శివుని సాయం కోరింది. ఆమె మొర శివుడు విన్నాడు. అప్పర్ కు తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. అతని తోటి జైనులెవ్వరూ ఆ వ్యాధి నయం చేయటంలో విఫలమవగా అతడు సోదరిని ఆశ్రయించాడు. ఆమెతో తిరువదిగై ఆలయంలో ఆ వ్యాధి నయమైంది. ఇది జైనులకు అంగీకారం గాక అతనిపై రాజుకు లేనిపోని చాడీలు చెప్పారు. ఫలితంగా అప్పర్ ఎన్నో బాధలకు గురి చేయబడ్డాడు, కాని శివమహిమ వల్ల వాటినన్నిటిని అధిగమించాడు. దాంతో రాజు మహేంద్రవర్మ శైవ ఆధిక్యాన్ని అంగీకరించి శైవం స్వీకరించాడు. అప్పర్ తన తర్వాత జీవితాన్ని తీర్థయాత్రలలో గడిపాడు.

జ్ఞానసంబంధార్ సిర్కాలి లోని బ్రాహ్మణుడు. పాండ్య ఆస్థానం లో జైనుల ప్రాబల్యంలో ఉండిన పాండ్యరాజు ను శైవుని గా మార్చాడు. ఇతనికి బౌద్ధులతో కూడా వివాదాలున్నాయి. ఇతను బహుశా క్రీ.శ. 7 వ శతాబ్ది మధ్య ప్రాంతం వాని గా చెప్పవచ్చు.

అన్ని పాశురాల అర్థాల సమకూర్చ మరి
సుందరమూర్తి వెలుగుచూశాడు. వేద బ్రాహ్మణకులంలో జన్మించినవాడు
ఇతని 8 పద్యాల వర్ణనలు ఉన్నాయంటారు. శివుని తో ఆతని
భక్తి ప్రోత్సాహాలను అందించాడు, అందుకే ఆతని బిరుదు
"తంబిరాన తోళన్." (దేవుని స్నేహం).

ఈ ముగ్గురి ఆచార్యుల పద్యాలు కలిపి
దేవారం అంటారు, మూల అనుభవాలు, అధ్యా వైవిధ్య
భక్తిల అనుభవాల్ని అందిస్తుంది.

వైష్ణవ భక్తి ఉద్యమం 12 మంది ఆళ్వార్ల
తో నిండింది. ఇందులో మొదటి ముగ్గురు – పొయ్‌గై,
భూదం, పే వీరు 5 వ లేదా 6 వ శతాబ్దాల
చెంది ఉంటారు. ఈ ఆళ్వార్ల రచనలు నాలాయిర
దివ్యప్రబంధం లో ఒక అందాది మరియు ఒక వంద వెంబాల
ద్వారా వారి మతాంతరాల దృక్పథం, పవిత్రత, భక్తి యొక్క
గాంభీర్యం వర్ణించబడ్డాయి. నాలాయిరం లోని నాలుగు భాగాల్లో
మూడవదైన ఇయర్పా లో ఇవి చేర్చబడ్డాయి.

నాలుగవ ఆళ్వారు తిరుమళిసై పల్లవ
మహేంద్రవర్మ I సమకాలికుడు. ఇతడు వైష్ణవ యోగి
గా మారక ముందు జైన, బుద్ధ, శైవ మతాల్ని
అవలంబించినట్లు తెలుస్తుంది. ఇతడు

'నాన్ముగన్ తిరువందాది' 'మరియు' 'తిరువందవిరుత్తం' అనే [illegible] నాలాయిరం లోని భాగాల్ని రచించాడు. ఇతని పాటలు నాలాయిరం లోని మొదటి భాగం తిరుమొలి మరియు ఇయర్పా లలో చేర్చబడ్డాయి.

ఆళ్వార్లందరిలో ప్రఖ్యాతిగాంచినవాడు తిరుమంగై. ఇతడు అలినాడు కు చిన్నరాజు. గాథల ప్రకారం ఇతడు ఉన్నతకులానికి చెందిన వైష్ణవ వైద్యుని కుమార్తెని తీసుకెళ్లేందుకు, పెళ్లి చేసుకునేందుకు highwayman గా మారాడని తెలుస్తుంది. ఆమె కొరకే ఇతడు తన మార్గాన్ని మార్చుకున్నాడు. ఇతడు 8 వ శతాబ్దం మధ్య కాలంలో వాడు గా చెప్తారు. ఇతని కవిత్వంలో మంచి కవిత్వగుణాలతో పాటు జైన, బౌద్ధాలపై విరుచుకు పడటం బాగా కన్పిస్తుంది. నాలాయిరం లోని రెండవభాగం 'తిరుమొలి' అనేది మొత్తంగా తిరుమంగై కృతి ఫలితమే.

దక్షిణ భారతం లో బౌద్ధమతం :- (క్రీ.శ. 300 - 750)

ఈ కాలం లో ఆంధ్ర ప్రాంతం లో అమరావతి లో బుద్ధుని విగ్రహాన్ని ఆరాధనం గా కొలిచేవారు. అనేక బౌద్ధ ఆరామాలు హిందూ దేవాలయాలు గా మారిపోయాయి. తమిళ దేశం లో నయనార్లు, ఆళ్వార్ల ప్రభావ ఫలితంగా బౌద్ధమత క్షీణత ప్రారంభమవసాగింది. అయితే అనేక ప్రాంతాల్లో అది బలహీనం గానే అయినా ఇంకా కొనసాగుతుందని తెలుస్తుంది. చోళుల కాలం లో బౌద్ధ విగ్రహాలు తంజావూరున నెగపటం పశ్చిమాన శ్రీమూలవాసం లలో ఉన్నాయి. బృహదీశ్వరాలయం, తంజావూరు లో అలంకరణలలో బుద్ధుని జీవితం లోని దృశ్యాలు చిత్రించబడి ఉండటం ద్వారా బౌద్ధమతం తగినంత ప్రాముఖ్యత కలిగి ఉండేదని తెలుస్తుంది.

దక్షిణ భారతం లో జైన మతం :- [క్రీ.శ. 300 - 750]

మొత్తం మీద దక్షిణ భారతం లో ప్రజలపై బౌద్ధాని కంటే జైన ప్రభావమే ఎక్కువ. ముఖ్యంగా కర్ణాటక, తమిళ దేశాల్లో జైన రచయితలు కన్నడ, తమిళ సాహిత్యాలకు చేసిన సేవ ద్వారా జైన ప్రాబల్యం పెరిగింది. రెండవ పులకేశి కాలం లో ఐహోలు వద్ద రవికీర్తి నిర్మించిన జైన దేవాలయం అద్భుతమైంది. జైన ఆలయాలు, విహారాలు విరివిగా

చాళుక్యులు, రాష్ట్రకూటుల వంటి రాజ్యాల్లో నిర్వహింప బడుతూనే ఉండేవి.

ఆజీవకులు:

కొందరు మేధావులని & వెలుపల ఉన్న మరోవాటం ఆజీవకులు, వీరు ఉత్తర ప్రాంతాల్లో ఉన్న & గల్పబడినా దక్షిణ భారతంలో మాత్రం అక్కడక్కడా కనపడతారు. బుద్ధ, మహావీరులకు సమకాలికుడైన 'గోసల మస్కరి పుత్ర' అనే సిద్ధాంతకుడు. వీరిది విధి వాదము. మనిషి ఎదుర్కొనేదాని నిర్ధారించే 'విధి' ని వీరు విశ్వసిస్తారు. దక్షిణ భారత ఆజీవకులు ఆజీవక సాంప్రదాయాలు లోతైన స్వాతంత్ర్యంతో పాటించారు. బహుశా కొందరు, మహాయానుల ప్రభావం చేత గోసల ను 'ఒక అనిర్వచనీయ దివ్యునిగా చూడటం మొదలుపెట్టారు. ఈ మార్పులు, తదితరాలు భ్రాంతియుత, వాస్తవాని & ప్రపంచం శాశ్వతంగా మార్పు చెందని నిశ్చల స్థితి లో ఉందని విశ్వసించడం వృద్ధి చేసుకున్నారు. శాసనాల ద్వారా వారు ప్రత్యేక పన్నులు &, ఆదాయం చోళుల పాలన కిందనా, గుర్తింపు తెలుస్తుంది.

ఇస్లాం:

ఉత్తర భారతదేశం కంటే దక్షిణ భారతం ఎంతో ముందుగా ఇస్లాం ను చూసింది. క్రీ.శ. 636 ప్రాంతంలో ఖలీఫా ఉమర వద్ద గవర్నరు గా చేసేవ్యక్తి థానా కు సైన్యాన్ని పంపినప్పుడు అలాగే ముస్లిం దళం భారత తీర జలాల్లో చేరింది. కాని ఉమర దీన్ని అంగీకరించలేదు. కాని అరబ్బుల చాలా మంది ముస్లిం వ్యాపారులు మలబారు తీరంలో స్థిరపడటం, స్థానిక ప్రజలతో వివాహాలు జరపడం, దాని ఫలితంగా మోప్లాలు ఏర్పడటం జరిగాయి. ఈ ముస్లిం వ్యాపారుల్ని హిందూ రాజులు ప్రోత్సహించేవారు, ఎందుకంటే వారి కి అశ్వాల్ని, సైనికులని ముస్లిం వ్యాపారులు అందించేవారు.

క్రైస్తవం:

దక్షిణ భారతంలో క్రైస్తవం సెయింట్ థామస్ ద్వారా క్రీ.శ. మొదటి శతాబ్దం లో ప్రవేశ పెట్టబడిందని ప్రచారం లో ఉంది. క్రీ.శ. 522 లో దక్షిణ భారతదేశానికి వచ్చిన కాస్మస్ అనే అలెగ్జాండ్రియన్ వర్తకుడు సిలోన వద్ద ఒక చర్చిని, కల్యాన్ లో ఒక చర్చి ని చూశాడు, రెండూ నెస్టోరియన్ వే. మలబార్

క్రైస్తవులు: క్రీ.శ. 774 నుంచి ఇవ్వబడిన రాగిఫలకాల ద్వారా వారు కొందరు స్థానికుల్ని మతమార్పిడి చేయగలిగారని తెలుస్తుంది, అలాగే వారి సంఖ్య పరిమితమైంది. బాగ్దాదు, నినెవెహ్, జెరూసలెం తదితర పశ్చిమ దేశాల నుంచి వచ్చిన వారి ద్వారా వీరి సంఖ్య బలోపేతమయ్యింది. కల్యాణ్ (బొంబే) నందు ఒక బిషప్ ఉండేవాడు.

*** దక్షిణ భారతంలో మత పరిస్థితులు: క్రీ.శ. 300 - 750 ***

దాదాపు క్రీ.శ. 5వ శతాబ్ది వరకూ విభిన్న మతాల మధ్య శాంతి, పరమత సహనం, సామరస్యం లతో నిండిన సంబంధాలు ఉండేవి. ఆదిమ చిన్నచిన్న దైవాల్ని రక్తం, కల్లు మొ॥ నివేదిస్తూ ఆరాధించటం, అలాగే విస్తృతమైన వైదిక యజ్ఞాల్ని నిర్వహించటం రెండూ పక్కపక్కనే జరిగేవి. ప్రజాబాహుళ్యం లోని మతం లో మురుగ, శివ, విష్ణు, కృష్ణ తదితర దేవతలుండేవారు. బౌద్ధులు, జైనులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉంటూ వారి వారి ఆచారాల్ని నిరాటంకంగా పాటించుకునేవారు. ఉదాహరణకు 'మణిమేఖలై' కథలో నాయికను కంచిలో వేదాంతాన్ని, శివ, విష్ణు, ఆజీవిక, జైన మరియు సాంఖ్య, వైశేషిక మరియు లోకాయతల తత్త్వాన్ని చదవమని సలహా ఇవ్వడం కనిపిస్తుంది.

కాని త్వరలోనే పెనుమార్పు
సంభవించింది — ముఖ్యంగా తమిళ దేశంలో —
ప్రజలు తమ ప్రాంతమంతా జైన, బౌద్ధాల ఆధీనమై
పోతుందేమోనని భయాందోళన చెందటం మొదలెట్టారు.
శివ, విష్ణు ఆరాధకులు ఏ విధంగానైనా సరే ఎగసి
పడుతున్న జైన, బౌద్ధ మతాల కెరటానికి అడ్డుకట్ట వేయాలని
పిలుపునిచ్చారు. ఒకవైపు తీవ్ర భక్త్యావేశాలు
శివ, విష్ణువుల పట్ల మరొవైపు బౌద్ధుల, జైనుల
పట్ల బహిరంగ ద్వేషం ఈ నూతన మతావేశ
అంతరంగానికి ముఖ్య స్వభావం. బహిరంగ వాగ్యుద్ధాలకి
సవాళ్లు విసరడం; అద్భుతకృత్యాలు ప్రదర్శించడాలు
పోటీలు; ఘోర ప్రమాణాల ద్వారా తమ సిద్ధాంతాల్ని
నిజాన్ని పరీక్షించడం మొదలైనవి నిత్యకృత్యాలయ్యాయి.

ఉత్తర భారతం లో మతం : (క్రీ.శ. 300 - 750)

గుప్తుల కాలానికి భాగవతమతం లేదా వైష్ణవం మహాయాన బౌద్ధాన్ని (మరుగు పర్చింది) వెనక్కి నెట్టింది. అది 'అవతార' సిద్ధాంతాన్ని చెప్పింది. దాని ప్రకారం చరిత్ర విష్ణువు యొక్క దశావతారాల ద్వారా చెప్పబడింది. ఎప్పుడైతే సాంఘిక క్రమం విపత్తు ఎదుర్కొంటుందో అప్పుడు విష్ణువు తగిన అవతారమెత్తుతాడని నమ్మబడింది. వర్ణవ్యవస్థ లేదా, రాజ్యరక్షణలని పితృస్వామ్య విలువలుంటుంటూ సమాజంగా ధర్మాన్ని చూసి ఆ ధర్మం నిలబెట్టటం కోసమే విష్ణువు అవతరిస్తాడని నమ్మబడింది.

క్రీ.శ. 6 వ శతాబ్దానికల్లా విష్ణువు త్రిమూర్తుల్లో శివ, బ్రహ్మలతో పాటుగా చేరాడు. ఏమైనా విష్ణువే ప్రధాన దైవంగా కనిపిస్తాడు. క్రీ.శ. 6 వ శతాబ్దం తర్వాత విష్ణు ఆరాధనని ప్రచారం చేస్తూ అనేక రచనలు వెలువడ్డాయి. భాగవతపురాణం అందులో ముఖ్యమైంది.

ఈ కాలంలో హిందూమతంలో విగ్రహారాధన పెరగటంతో పాటుగా అనేక ఉత్సవాలు మొదలయ్యాయి. అనేక వర్గాల వారు చేసుకునే 'వ్యవసాయ పండుగ'లకు మతం రంగు పులిమి బ్రాహ్మణులు తమ ఆదాయ మార్గాలుగా చేసుకోవడం కన్పిస్తుంది.

హిందువైన సముద్రగుప్తుడు బౌద్ధాచార్యుడు వసుబంధును ఆదరించాడు. చంద్రగుప్తవిక్రమాదిత్యుని

మంత్రులు ఇద్దరు జైనులు — శంభు మరియు మహాదేవ పృథ్వీశ్వర జైతేశ్వరస్వామి. దీని బట్టి గుప్తరాజుల మతసహనం తెలుస్తుంది.

బౌద్ధమతంలో పలు మార్పులు వచ్చాయి. గృహస్థు కూడా బౌద్ధమతంలో చేరవచ్చు. బౌద్ధంలోని వివిధ మతశాఖల మధ్య కూడా చక్కని మతసామరస్యం కన్పిస్తుంది. మహాయానులు, హీనయానులు అనేక ప్రాంతాల్లో ఒకే విహారాల్లో నివసించేవారు.

జైనం మథుర, మాళ్వా మొ॥ ప్రాంతాల్లో ఆదరింపబడింది. ఉదయగిరి గుహ జినవర పార్శ్వ విగ్రహాన్నొకదాన్ని ప్రస్తావించింది. మరో శాసనం మథురలో క్రీ.శ. 423 లో జైన విగ్రహ ప్రతిష్ఠాపనను తెల్పుతుంది. స్కందగుప్తుని కాలంలోని కహౌం రాతి స్తంభ శాసనం జైనులకిచ్చిన దానాల్ని, స్తంభ సమీపంలో ఐదుగుర్ని ఆదికర్తలు లేదా తీర్థంకరుల విగ్రహాన్ని కొండలో ఎత్తుగా ఉన్నట్లు మొ॥ వివరాలిచ్చింది.

అంటే వైష్ణవ ప్రాముఖ్యం పెరిగినా జైన, బౌద్ధాల ఆదరణకు కొదవ లేదని అర్థమౌతుంది.

ఈ కాలంలో దేవతలతో పాటుగా మతస్థాపకుల్ని, 'ఆచార్యుల' విగ్రహాల రూపంలోనూ కొలిచేవారని చంద్రగుప్త II నాటి మధురస్తంభ శాసనం ద్వారా తెలుస్తుంది. ఫాహియాన కూడా బౌద్ధ గురువుల్ని, బౌద్ధమతగ్రంథాల్ని వివిధంగా ప్రత్యేకంగా వాటిని పూజించేందుకు కట్టిన కట్టడాల్ని గురించి ప్రస్తావించాడు.

గుప్త రాజులు - మతం

గుప్తుల కాలంలో విష్ణు, శివ, బుద్ధ, మహావీర, లక్ష్మి, పార్వతి, దుర్గ మరియు కార్తికేయుల విగ్రహాలు అతి సుందరంగా మలచబడ్డాయి. గుప్తులు బ్రాహ్మణులకు మత సేవకై అగ్రహారాల్ని దానం చేసేవారు. ఆలయాల్లో పూజలకి కావాల్సిన పూలు, గంధం, నూనె ఇతరాక సరుకుల నిమిత్తం మొ|| వాటి కోసం దేవాలయాలకి ధనం, భూమి విరాళంగా ఇచ్చేవారు. గుప్తులు వారి నాణేలు మీద శివ, విష్ణు, లక్ష్మి, స్కంద మొ|| హిందూ దేవతల్ని ముద్రించారు. వారి రాజలాంఛనం / రాజచిహ్నం విష్ణుమూర్తి వాహనమైన 'గరుడ'.

గుప్తులు తమ నాణాలు, శాసనాలు, చిహ్నాల ద్వారా వైష్ణవమతాన్ని ప్రచారం చేయడం చూసి కొంతమంది భారతీయ, యూరోపియన్ చరిత్రకారులు వారు కేవలం వైష్ణవాన్ని మాత్రమే ఆదరించారని భావించారు. గుప్త చక్రవర్తులు ఈ వైష్ణవం పట్ల ఆదరం పెంచుకోవడానికి కొన్ని కారణాలున్నాయని చరిత్రకారులంటారు. బ్రాహ్మణిజం పునరుద్ధరణ ఫలితంగా వారి ప్రజలలో అధికులు వైష్ణవాన్నే ఆదరించసాగారు. అదీగాక పురాణాలననుసరించి ప్రభుత్వాన్ని దైవత్వసిద్ధాంతం మీద ఆధారపడి ఏర్పరిస్తే రాజుకు పరలోకం లో

అతని స్థానం లభిస్తుంది. దీన్ననుసరించి అధికారంలో ఉన్న
రాజులకు క్షత్రియత్వాన్ని గాక వారికి భూమి మీద
విష్ణువు అవతారం గా వివరించి కూడా వైష్ణవ పురాణాలు
ఆదరించాయి. ఇది నిజమైనా కాకపోయినా అధికమంది
గుప్తరాజులు, వైష్ణవమతావలంబకులన్నది నిజం.

సముద్రగుప్తుడు వైదిక
మతాభిమాని. పరమ వైష్ణవ భక్తుడు. పరమత
సహనం గలవాడు. 'కృష్ణ చరితం' అనే గ్రంథాన్ని
సముద్రగుప్తుడు రాశాడని అంటారు. ఇతడు బ్రాహ్మణులకు
వేల ఆవుల్ని దానంగా ఇచ్చాడని తెలుస్తుంది. తన
దిగ్విజయాల అనంతరం తన చక్రవర్తిత్వానికి గుర్తుగా
'అశ్వమేధ యాగాన్ని' చేశాడు. ఈ యాగం తో
ఉత్తర భారతంలో గుప్త సామ్రాజ్యం లో జైన, బౌద్ధాల
పతనం ప్రారంభమైందని పలువురు తెలుపుతారు. సముద్రగుప్తునికి
'అశ్వమేధ పరాక్రమ' అనే బిరుదు ఉంది. కాని
విశాల పరమత సహనం గల ఇతడు 'వసుబంధుడు'
అనే బౌద్ధాచార్యుని ఆదరించాడు. సింహళరాజైన
మేఘవర్ణునకు బుద్ధగయ లో బౌద్ధ యాత్రికుల సౌకర్యార్థం
ఒక ఆరామాన్ని నిర్మించుకోవటానికి అనుమతి ఇచ్చి
తన పరమతసహనాన్ని చాటుకొన్నాడు.

చంద్రగుప్త విక్రమాదిత్యుడు
వైష్ణవ మతాభిమాని. కాని తండ్రి వలె పరమత సహనం గలవాడు. అతని సేనాని అమరకార్దవుడు బౌద్ధుడు. అతని మంత్రులు శంభు, పృథ్విషేణ శైవేశ్వరస్వామి శైవులు. ఇతని కాలంలో భారతదేశం దర్శించిన ఫాహియాన్ రచనల వల్ల నాటి గుప్తసామ్రాజ్యంలో మత పరిస్థితులు తెలుస్తున్నాయి. బుద్ధగయ, కపిలవస్తు, కుశీనగరం, శ్రావస్తి ప్రాంతాలు ఆదరణకు నోచుకోలేదని రాశాడు. బెంగాల్, బీహార్ లందు బౌద్ధం ఎంతో ఆదరణలో ఉన్నది. కాని ఈ ప్రదేశాలలోనూ హిందూమత విజృంభణలో ఉండుటచే బౌద్ధం క్రమేణా తన ఆదరణని కోల్పోయింది. ఇలా మత ప్రాముఖ్యంలో తారతమ్యాలు ఉన్నా మతద్వేషాలు మాత్రం కనిపించలేదని రాశాడు. హిందువులు — శైవ, వైష్ణవులు, జైనులు, బౌద్ధులు కలిసి జీవించేవారు. రాజులు హిందూ మతాన్ని ఆదరించి పోషించినను వారు పరమత సహనాన్ని ప్రదర్శించారని రాశాడు.

కుమారగుప్తుడు పుష్యమిత్రులపై విజయానికి చిహ్నంగా అశ్వమేధయాగము ను చేశాడు. ఈయన శైవమతాభిమాని. కార్తికేయుని భక్తుడు. కాని పరమతసహనం ప్రదర్శించి బౌద్ధమతాన్ని ఆదరించాడు. ప్రపంచ ప్రసిద్ధ 'నలంద విశ్వవిద్యాలయాన్ని' స్థాపించింది ఇతడేనని చారిత్రకుల అభిప్రాయం. 'మందసోర్' లోని దేవాలయం కూడా ఇతని నిర్మాణమేనని తెలియుచున్నది.

స్కందగుప్తుడు హూణులపై విజయానికి చిహ్నంగా తన రాజధానిలో ఒక విష్ణుప్రతిమ ను ప్రతిష్ఠించెను. ఇతడు వైష్ణవ భక్తుడు. అయినా తన శాసనాల వలె పరమత సహనం ప్రదర్శించాడు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గుప్త మరియు గుప్తానంతర యుగం క్రీ.శ. 750 వరకు గల ఆర్థిక పరిస్థితులు

క్రీ.శ. 300 నుంచి క్రీ.శ. 750 మధ్య కాలం లోని భారత ఆర్థిక పరిస్థితులపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు ఈ కాలం లో వ్యవసాయం విస్తరించిందని, విదేశీ వాణిజ్యం క్షీణించిందని అంటారు. ఇంకొందరు రైతుల కష్టాల్ని, పతనమైన నగరాల్ని, తగ్గిన సముద్ర వాణిజ్యాన్ని ఎత్తి చూపారు. మరికొందరు చరిత్రకారులు వివిధ ప్రాంతాల్లో భిన్నమైన ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక మార్పులు చోటుచేసుకున్నాయని భావించారు.

'భూదానాలు' పొందిన వారికి శాతవాహనుల కాలంలో కేవలం భూయాజమాన్యం పై హక్కుండేది. కాని ఈ కాలానికి భూయాజమాన్యం తో పాటు ఇతర రాజ్య అధికారాలు కూడా వారికి చెందాయి. అంతేగాక ఆ ప్రాంత ప్రజలు వారి ఆజ్ఞలకు లోబడి ఉండాలి. దానగ్రహీతలకు కొంత న్యాయాధికారాలు కూడా ఉండేవి. గుప్తుల కాలం నుంచి క్రమంగా పెరిగిన ఈ భూదానాలు నాటి గ్రామీణ ఆర్థిక పరిస్థితుల్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఫలితంగా ఎన్నో మార్పులు కలిగాయి.

1) వ్యవసాయం విస్తరణ: భూదానాలు సాధారణంగా

అటవీ, పొలిమేర, వెనుకబడిన ప్రాంతాల్లో చేసేవారు. దాన గ్రహీతలైన బ్రాహ్మణులు ఉన్నత వ్యవసాయ పరిజ్ఞానం తో స్థానికుల సాయం తో వాటిని సాగులోకి తెచ్చేవారు. వ్యవసాయ విస్తరణ స్థిర వ్యవసాయక కుటుంబాలతో నూతన గ్రామాలు ఏర్పడటానికి దారి తీసింది.

2) సంక్లిష్ట ఆర్థిక సంబంధాలు – రైతుల ఆవిర్భావం:

పల్లవుల కాలం నుండి దేవాలయాలకు భూదానాలు అధికమయ్యాయి. ఇవి మరలా వాటి మీద ఆధారపడిన నాయకులు, సేవకులు మొదలైన వారికి దానం చేయబడేవి. వారు వాటిని సాగుదారులకు సబ్లీజుకు ఇచ్చేవారు. ఇది భూ యాజమాన్యాన్ని సంక్లిష్టం చేసింది. మహోపతి, మహోపతి, క్షేత్రస్వామిన్, కర్షక, కౌలుదారుడు అవరోహణా క్రమంలో వీరికి భూమిపై హక్కులుండేవి. వీరందరి భారాన్ని రైతే మోయాల్సి వచ్చింది. భూస్వామ్యంలో ఏర్పడిన ఈ అధికార క్రమానుగతశ్రేణి కొత్త మార్పు. ఇది రైతుల మిగులు ఉత్పత్తిని ఎక్కువగా పిండేసేది.

దాన గ్రహీతలు సంప్రదాయ సుంకాలే గాక కొత్త సుంకాలు వసూలు చేయవచ్చు.

రైతుల్ని భూములనించి తొలగించవచ్చు. గుప్తుల కాలం నుంచి 'విష్టి' అనే వెట్టి చాకిరీ భారం ప్రజలపై అధికమవుతుంది. గ్రామాల నించి వెళ్లే సైన్యాన్ని గ్రామాలు పోషించాల్సి వచ్చేది. ప్రభుత్వాధికారులు (మౌర్యుల కాలంలో వలే) కాక వసూళ్ల హక్కులూ దానగ్రహీతలకే దక్కడంతో రైతుల అణచివేత, కష్టాలు మునుపెన్నడూ లేనంతగా పెరిగాయి.

3) [illegible] / [illegible] ఆర్థిక వ్యవస్థ : (Closed economy)

క్రీ.శ. 6వ శతాబ్దానికి మధ్యభారతం, ఒరిస్సా, గుజరాతు లలో భూములతో పాటు రైతుల్ని కూడా దానగ్రహీతల ఉపయోగాలకి బదలాయించడం మొదలై 8వ శతాబ్దానికల్లా అనేక ప్రాంతాల్లో సర్వ సామాన్యమైపోయింది. నగరాలు పతనమై పల్లెలు చేరిన వస్తు తయారీదార్లు, వర్తకుల్ని కూడా స్థానిక ప్రజల కోసం, ప్రభువు కోసం పని చేయాల్సిందిగా నిర్దేశించడమైంది. దక్కను లో, దక్షిణ భారతం లో వస్తు తయారీదార్లని మత సంస్థలకి కట్టిపెట్టడం కన్పిస్తుంది. వర్తకుల కార్య నిబంధనలకి చెందిన చార్టర్లు (క్రీ.శ. 6-8 శతాబ్దాలవి) పశ్చిమ దక్కను లో దొరికాయి.

ఈ విధంగా రైతుల్ని, హస్తకళా కారుల్ని మరియు వర్తకుల్ని స్థానిక ప్రాంతాలకి

పరిమితం చేయటం, వారి కదలికలపై నియంత్రణలు పెట్టడం లో ఫలాల ఫలితంగా Closed Economy అవతరించింది. స్థానిక అవసరాలు స్థానికంగానే తీర్చబడటం, ఉత్పత్తి చేసే, వినియోగించే భాగాలు రెండూ గ్రామంలోనే ఉండడంతో స్వయం పోషక (self-sustaining) గ్రామాలు ఏర్పడినాయి.

రాజ్యానికి భూమి శిస్తు ప్రధాన ఆదాయం. పంట లో $\frac{1}{6}$ వ వంతు భూమిశిస్తు, అయితే ఇది సంప్రదాయ భాగమని వాస్తవం లో ఎక్కువ ఉండొచ్చని, ఇతర పన్నుల భారం లో సహా మొత్తం భారం రైతు భరించేవాడని తెలుస్తున్నది.

రాజ్యం చెరువుల మరమ్మత్తు (ఉదా: సుదర్శన సరస్సు) కాలువలు తవ్వించటం మొ॥ నీటిపారుదల సౌకర్యాలు కల్పించేది. 'ఘటీ యంత్రం' మొ॥ సాధనాలు నాటి వ్యవసాయ పరిజ్ఞానాన్ని తెల్పుతాయి.

వరి ప్రధాన పంటల్లో ఒకటి. ఇది గాక గోధుమ, బార్లీ, బఠాని, నూనె గింజలు, అల్లం, దినుసులు, మిరియాలు చెరకు, పత్తి - కూరగాయల్ని పండించేవారు.

<u>పట్టణాల ఆర్థిక పరిస్థితులు</u> : ఇవి అధికంగా దేశ, విదేశ వర్తక వాణిజ్యాల మీద ఆధారపడేవి.

<u>వర్తక వాణిజ్యాలు</u> :

వాత్స్యాయని 'కల్పవల్లి' నానాపట్టణ, సముద్ర వాణిజ్యాలు విలసిల్లుతున్నట్లు తెల్పింది. ఇత్సింగ్ (క్రీ.శ. 673 ప్రాంతం) భారత దేశానికి చైనాకు మధ్య గల వర్తక మార్గాలున్నట్లు తెల్పాడు. బర్మా నుంచి చైనా వరకు ఆగ్నేయాసియా ద్వీపాల తీరాల వెంబడి భారతీయులు వలసవున్నట్లు ఇత్సింగ్ పేర్కొన్నాడు. భారతీయ పర్షియన్ గల్ఫ్, ఎర్ర సముద్రం, ఇథియోపియా ప్రాంతాల్లో బాగా వర్తకం చేసేవారంటారు. రెండవ పులకేశి ప్రత్యేక రాయబారిని పర్షియన్ రాజు రెండవ ఖుస్రూ ఆదరించాడు. సీలోన్ తూర్పు ఆఫ్రికా లోని అడ్యులిస్, యెమెన్, మలబార్, ఉత్తర గంగా, చివరికి చైనా దాకా సాగే వాణిజ్య కేంద్రంగా ఉండేదని చెప్పారు. కాస్మాస్ (క్రీ.శ. 526 ప్రాంతం వాడు) మలబారు మిరియాలకు ప్రధాన కేంద్రమని చెప్పాడు. ఇత్సింగ్ 'తామ్రలిప్తి' రేవుపట్టణాన్ని చెప్తూ, హ్యూయాన్‌త్సాంగ్ మలయకూటం, సిలోన్‌లు గొప్ప వర్తక కేంద్రాలన్నాడు.

కాని ఆధునిక చరిత్రకారులు కొందరు <u>ఆర్. ఎస్. శర్మ</u> మొ॥ వారు గుప్తుల కాలం నుంచి సుదూర వర్తకంలో పతనం మొదలైందంటారు.

క్రీ.శ. 3వ శతాబ్దాల తర్వాత రోమను నాణేల రాక ఆగింది, అంతకాలానికి రోమను సామ్రాజ్యమే పతనమైంది. బైజాంటియన్ సామ్రాజ్యం లో క్రీ.శ. 6వ శతాబ్దం దాకా వర్తకం కొనసాగింది. బైజాంటియన్లు చైనా నుంచి సిల్కు పురుగును తెప్పించడం తో భారత పశ్చిమ వాణిజ్యసంబంధాలు దెబ్బతిన్నాయి. గుజరాత్ నుండి దశపుర కు సిల్కు శ్రేణి వలస పోవడం ఇక్కడ గమనించవచ్చు, వారక్కడ ఇతర వృత్తులు చేపట్టారు. భారత తీరాలు ఆగ్నేయ ఆసియా తో వాణిజ్యం కొనసాగించినా అంతర్గత ఆర్థిక వ్యవస్థ పై దాని ప్రభావం పరిమితమైనదని వీరు భావించారు.

పరిశ్రమలు - ఉత్పత్తులు:

ఈ కాలంలో లోహ పరిశ్రమ నైపుణ్యానికి మెహ్రౌలి ఉక్కు స్తంభం అద్భుత తార్కాణం.

నూలు, సిల్కు, జనుము, ఉన్ని, మస్లిన్, కాలికో, లినెన్ మొ|| అన్ని రకాల వస్త్రోత్పత్తులూ భారత దేశంలో జరిగేవి. నాటి భారతీయుల అద్భుత నైపుణ్యాన్ని జె.ఎస్.మిల్ ప్రశంసించాడు.

సౌరాష్ట్ర, తామ్రపర్ణి, పాండ్యరాజ్య మొ|| తీర ప్రాంతాల్లో ముత్యాల పరిశ్రమ వృద్ధి చెందింది.

హ్యుయాన్‌త్సాంగ్ ఉప్పు పరిశ్రమ సౌరాష్ట్ర, ములతాన్, సింధ్ లో విరివిగా సాగేదని రాశాడు.

విలువైన రాళ్లను కోయటం, మెరుగుపెట్టడం ; ఏనుగుదంతం

చిత్రలేఖన బొమ్మలు; రాతి శిల్పాల తయారీ, పత్రములు కూడా విలసిల్లాయని కామసూత్ర, మాలతీమాధవ వంటి గ్రంథాలు తెల్పుతాయి.

అయితే ఆధునిక చరిత్రకారులు కొందరు సుదూర వాణిజ్యం పడిపోవడం తో తీర పట్టణాలకు మరియు భూగర్భనగరాలకు మధ్య సంబంధాలు బలహీనపడ్డాయన్నారు. ఫలితంగా వస్తూత్పత్తి తగ్గింది. వాణిజ్య కార్యకలాపాలు బలహీనమై వాస్తుకారుల, వర్తకుల ప్రయాణాలు తగ్గాయి. క్రమంగా వారు గ్రామాల్లో స్థిరపడటం, రైతులతో పాటు దాన గ్రహీతలకు బదలాయించబడటం జరిగింది. ఈ విధంగా కళలు, వాస్తుకళలు గ్రామీణం చేయబడ్డాయి, అని వీరు భావిస్తున్నారు.

ద్రవ్య వినిమయం - నాణేలు:

ప్రాచీన భారతం లో గుప్తులే అత్యధికంగా బంగారునాణ్యాలు ముద్రించారు. ఇది వారి ఆర్థిక సౌభాగ్య చిహ్నమని కొందరు చరిత్రకారులన్నారు.

కానీ రమిలాథాపర్ వారిని వాణిజ్యం కోసం కంటే బహుమతులుగా వాడి ఉంటారని అభిప్రాయపడ్డారు. మొదట్లో ఇవి కుషాను నాణేల ప్రమాణాల్లో ఉండటం వల్ల మధ్య ఆసియా, ఉత్తరభారత వాణిజ్యంలో వినియోగించి వుండవచ్చనే అన్నారు. డి.ఎన్. ఝా వీటిని భూమి కొనుగోలు, ఉద్యోగాల వంటి పెద్ద వ్యాపార లావాదేవీల్లో మాత్రమే వాడి ఉంటారని అన్నారు. ఈ కాలంలోని వెండి, రాగి నాణేల సంఖ్య తక్కువగా దొరకడం అప్పుడు వాణిజ్యం బలహీనపడటం చేతనే ఈ

విలువ తెలిపారు. పాండియన్ Cowries వస్తుమార్పిడికి సాధారణ మాధ్యమం గా ఉండేవి.

పట్టణ ఆర్థిక వ్యవస్థ :

డి. ఎన్. ఝా వంటి చరిత్రకారులు వాణిజ్యం బలహీనమవడం, వస్తూత్పత్తి తగ్గడం మొ॥నవి క్రీ.శ. 3-4 శతాబ్దాల మధ్య పట్టణాల పతనానికి దారితీశాయన్నారు. కుషాణుల కాలం లోని పట్టణాలు కౌశాంబి, హస్తినాపురం, పురానా ఖిలా, అహిచ్ఛత్ర, అత్రంజిఖేర మొ॥ క్షీణావశేషాలు చూపాయి. అయోధ్య, మథుర గుప్తుల కాలం లో తమ ప్రాధాన్యత కోల్పోయాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ లలోని పలు పట్టణాలు పతనమయ్యాయి. శాతవాహనుల కేంద్రాలైన కొండాపూర్, పైథాన్, నాసిక్, అమరావతి, ధరణికోట, బ్రహ్మగిరి, చంద్రవల్లి మొ॥ కూడా పతనదశకు చేరాయి.

పట్టణాల పతనానికి రోమను సామ్రాజ్యం తో వాణిజ్య సంబంధాలు తెగిపోవడం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు లేక గ్రామాలు విడిచి వలసపోవటం కారణాలని రొమిలా థాపర్ పేర్కొన్నారు.

అయితే రొమిలా థాపర్ ప్రకారం పట్టణాల పతనం అన్నది దేశవ్యాప్తంగా పరిణామం కాదు, పైగా పతనాలకు కారణాలు కూడా భిన్నమైనవి. కొత్త వ్యాపార కేంద్రాల నుంచి కొత్త వనరుల ని

వినియోగించటం మొదలైతే ఈ వాణిజ్య మార్గాలు మునుపటి ప్రాధాన్యత గల కేంద్రాల్ని అధిగమించటం జరిగి ఉండవచ్చని ఆమె అంటారు. తూర్పు గంగా మైదానం లో కొత్త పట్టణాలు వెలుగు చూశాయి. కనౌజ్ మంచి వ్యవసాయిక కేంద్రంగా కలిగి ఉంది. వారణాసిల కాలం లో దక్కను లో సొపారా పరిఢవిల్లింది. అరేబియా సముద్ర వాణిజ్యం ద్వారా వల్లభి వృద్ధి చెందింది.

ఈ మధ్య కాలం లో భారతీయ వర్తకులు మధ్య ఆసియా, ఆగ్నేయాసియాల్లో ఆధిక్యత సంపాదించసాగారు. మొదట్లో ఇక్కడ భారతీయ వర్తక కేంద్రాల ఏర్పాటు లో కొంత కాలం ఆదాయం ఈ ప్రాంతాలకి వెళ్ళేది. బహుశా భారత పట్టణాల సంపద తాత్కాలికంగా తగ్గడానికి ఇది కారణమై ఉండవచ్చు. రెండు ప్రాంతాల్లో భారతీయ మధ్యవర్తులు లాభాలు గడించేదాకా ఈ పరిస్థితి కొనసాగింది. ఉపఖండం

ఉపఖండం లోని ఉత్తర ప్రాంతాల గుప్తయుగం అంతరం రెండు దశ లో మొదలైన ఆర్థిక (economic momentum) చరమ దశ అని చెప్పవచ్చు. ఇతర ప్రాంతాల్లో క్రీ.శ. 6 వ శతాబ్దం కొత్త ప్రజా సమూహాలలో వాణిజ్య సంబంధాలను చవి చూసింది. పశ్చిమోత్తర

లో వర్తకులు క్రియాశీలమయ్యారు, బహుశా అరబ్బు వర్తకులతో సంబంధాలు కొత్త మార్పిడి విధానాన్ని ఆరంభించి ఉంటాయి.

ఎగుమతులు – దిగుమతులు :

ఈ కాలంలో ముఖ్య ఎగుమతులుగా spices, మిరియాలు, చందనం, ముత్యాలు, విలువైన రాళ్ళు, సుగంధ ద్రవ్యాలు, నీలిమందు, టేకు, వెదురు, నూలు వస్త్రాలు మొ॥ కొనసాగాయి.

అయితే దిగుమతుల్లో మాత్రం మార్పులు కన్పిస్తాయి. అరేబియా, ఇరాన్, బాక్ట్రియా ల నుండి గుర్రాల్ని, ఇథియోపియా నుండి ఏనుగు దంతాల్ని; ఇంకా చైనాపట్టును దిగుమతి చేసుకునేవారు.

వడ్డీరేటు :

అప్పు ఏ అవసరం కోసం తీసుకుంటున్నారో దాని ఆధారంగా వడ్డీరేట్లు ఉండేవి. సముద్ర వాణిజ్యం కోసం లేదా ముందు వసూళ్ళు చేసే అత్యధిక వడ్డీరేట్లు ఈ కాలంలో సహేతుకంగా / సమంజసంగా 20% చేయబడ్డాయి, ఇది సముద్రవ్యాపారంలో పెరిగిన నమ్మకాన్ని సూచిస్తుంది. వడ్డీరేటు ఒప్పంద ప్రకార రేటు కన్నా ఎక్కువ ఉండొచ్చు, అయితే తేడా ఉన్నా అందరు అంగీకరించాలి. అయినా మొత్తం

ధనం లో మూలధనానికి మించి పెద్ద భాగముగా మాత్రమే ఉండేది. పెద్దలేటు తగ్గడమన్నది వస్తువులు చౌకగా లభ్యమవ్వడాన్ని మరియు వడ్డీ లాభాల రేటు లో తగ్గుదలని కూడా సూచిస్తుంది.

"వర్తక శ్రేణులు":

ఇవి అటు వస్తు కర్మాగారాలు, ఇటు వర్తక-వ్యాపారాలు రెండింటికి ఉపయోగపడే సంస్థలు. ఈ శ్రేణులు వస్తూత్పత్తి లో మరియు వాణిజ్య పెట్టుబడులు, కార్యకలాపాల్లో (Commercial enterprise) లో కీలకం గా పాల్గొంటూ ఉండేవి. అంతర్గత వ్యవస్థీకరణ, మొ|| విషయాల్లో వీటికి స్వేచ్ఛ ఉండేది. రాజ్యం వీటికి రక్షణ ఇవ్వడం, వీటి సంప్రదాయాల్ని, నియమాల్ని గౌరవించడం చేసేది. శ్రేణి సభ్యులు శ్రేణి నియమాలకు బద్ధులు, ఒకవేళ వాటిని అధిగమిస్తే శిక్షింపబడేవారు.

వాస్తు-నిర్మాణాల నుంచి తైలం తీయడం వరకు శ్రేణి గా ఏర్పడడం ద్వారా ఒక వృత్తిని లేదా హస్తకళ ని వ్యవస్థీకృతం చేయడం, దానిలో వర్తక కార్పొరేట్ సంస్థల్ని (mercantile corporate organizations) ని కూడా కలపడం చేత వాణిజ్యానికి ఎంతో లాభదాయకంగా ఉండేవి. ఈ కాలం లో శ్రేణులు వాణిజ్యం లో

పాటు ఇవి సాంఘిక- ఆర్థిక చరిత్రకు కూడా ఒక 'కాలి' లాగా అందించేవి. శ్రేణి ప్రతినిధులు, వర్తకులు నగర పాలనా వ్యవస్థల్లో తరచూ సభ్యులుగా ఉండేవారని శాసనాల ద్వారా తెలుస్తుంది.

ఈ వృత్తి శ్రేణులే గాక జాయింట్ స్టాక్ సూత్రాలపై సహకార ఉత్పత్తులు కూడా చేసేవారు. వ్యాస/యాజ్ఞవల్క్యులాంగ సముద్ర వర్తకుల కంపెనీ ఒకటి వర్తక ప్రయాణాలలో పెట్టుబడి ప్రస్తావించాడు. వీటిలో నష్టాలు, ఖర్చులు మరియు లాభాల్లో ప్రతి భాగస్వామి కి అతడు జాయింట్ స్టాక్ కు అందించిన మొత్తం కి తగిన నిష్పత్తి లో అందిస్తారు.

ఈ విధంగా గుప్తుల మరియు గుప్తుల అనంతర యుగం (క్రీ.శ. 750 వరకు) లో ఆర్థిక పరిస్థితులు సమకాలం లోని దేశ, ప్రపంచ స్థాయిల్లో కలిగిన మార్పుల ప్రతిఫలనం గా ప్రతిబింబిస్తాయి.

గుప్తుల కాలంలో

* వస్తూత్పత్తి విస్తృత స్థాయిలో జరిగేది. సాధారణ గృహోపకరణాలైన మట్టికుండలు, [illegible], బుట్టలు, లోహపాత్రలు మొదలైనవి. వీటితో పాటే బంగారు, వెండి, విలువైన రాళ్ళ ఆభరణాలు, దంతపు వస్తువులు, సిల్కు వస్త్రాలు మొదలైన విలాస వస్తువులు కూడా ఉండేవి.

తక్షశిల, అహిచ్ఛత్ర, మధుర, రాజఘాట్, కౌశాంబి, పాటలీపుత్ర మొదలైన ప్రాంతాల్లోని తవ్వకాల్లో మృణ్మయ పాత్రలు, టెర్రకోట బొమ్మలు, పూసలు, గాజు వస్తువులు, లోహ వస్తువులు మొదలైనవి బయటపడ్డాయి. మౌర్య శక, కుషాణ కాలంతో పోల్చితే గుప్తుల కాలంలో వస్తూత్పత్తిలో తగ్గుదల కన్పిస్తుందని కొందరు చరిత్రకారులు భావిస్తారు.

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

క్రీ.శ. 300 - 750 మధ్య కాలంలో సంస్కృతి

ఈ కాలంలోని సాంస్కృతిక ప్రగతి నాటి సాహిత్యం మరియు కళల ద్వారా తెలుస్తుంది. గుప్తుల కాలం లోని రాజకీయ పరిస్థితులు సృజనాత్మక సాంస్కృతిక ఉద్యమానికి అనువైన పరిస్థితులు కల్పించాయి. గుప్తుల కాలంలో దేశంలో అధిక భాగం రాజకీయ ఐక్యత పొందింది. ఫలితంగా నాడు ఏర్పడిన భారతీయులో భావం నాటి సంస్కృతిలో ప్రతిఫలించిందని అంటారు.

సాహిత్యం

ఉత్తర భారత దేశం

గుప్తులు, తర్వాతి కాలంలో వర్ధనుడు సంస్కృత భాషకు అందించిన ఆదరణ ఫలితంగా విలువైన సాహిత్యమంతా ఈ కాలంలో వెలువడింది. ఈ కాలంలో సంస్కృత సాహిత్యం అన్ని ప్రక్రియల్లో కాంతులు విరజిమ్మడంచే సంస్కృత సాహిత్యానికి ఈ కాలాన్ని 'స్వర్ణయుగం' అంటారు.

మత సాహిత్యం :

ఈ కాలంలో పురాణాలు బాగా వృద్ధి చెందాయి. విస్తృత ప్రచారానికి మత గ్రంథాలుగా

భాసిల్లేందుకు పురాణాల్ని పునస్సమీక్షించటం చేశారు. అటు శివ, విష్ణు ఆరాధకులుగా ఇటు వేదాచారపరాయణులుగా ఉన్న ప్రజలను ఐక్యంగా వీటిని మలిచారు.

కాత్యాయన ధర్మశాస్త్రం (క్రీ.శ. 400-600)

యాజ్ఞవల్క్య, నారద, బృహస్పతి స్మృతులకు ఈ కాలానివే నంటారు. గుప్తుల మంత్రిగా చెప్పే కామందకుడు 'నీతిసారం' గా కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని సంగ్రహించాడు-

పూర్వపు తత్త్వగ్రంథాలపై ఎన్నో వ్యాఖ్యానాలు ఈ కాలంలో వెలిశాయి. జైమిని మీమాంసా సూత్రాలపై శబర భాష్యం వచ్చింది. ఈశ్వరకృష్ణ 'సాంఖ్యకారిక' రాశాడు. పతంజలి యోగ సూత్రాలపై వ్యాస భాష్యం రాశాడు. కాంచీ పండితుడు వాత్స్యాయన న్యాయభాష్యం రాశాడు. ఇవన్నీ క్రీ.శ. 3, 4 శతాబ్దాల్లో వెలిశాయి. తర్వాత ప్రశస్తపాద వైశేషిక సూత్రాలపై 'పదార్థ ధర్మసంగ్రహం' రాశాడు.

జైనుల్లో కూడా సంస్కృతమే ఆదరణ సంపాదించసాగింది. ఉమాస్వాతి యొక్క జైనమత సంబంధ 'తత్త్వార్థాధిగమ సూత్రం' సంస్కృతంలో రాయబడింది.

సిద్ధసేనుని 'న్యాయావతార' అనేది ఇతర ద్వాత్రింశికలు సంస్కృతం లో రాయబడ్డాయి.

లౌకిక రచనలు :

నాటకాలు: ఈ కాలంలో నాటకాలు విరివిగా వెలిశాయి. భాసుడు 'స్వప్న వాసవదత్త', 'చారుదత్త', 'బాలచరిత' వంటివి 13 నాటకాలు రాశాడని తెలుస్తుంది.

కాళిదాసు సంస్కృత సాహిత్య ప్రపంచ గేయము & తలమానికమైన మహాకవి. ఇతడు 'అభిజ్ఞాన శాకుంతలం', 'మాలవికాగ్నిమిత్ర', 'విక్రమోర్వశీయం' నాటకాలు రాశాడు.

శూద్రకుని 'మృచ్ఛకటికం', విశాఖదత్త దత్తుని 'ముద్రారాక్షసం' (చంద్రగుప్తమౌర్యుడు మగధ సింహాసనం అధిష్టించిన వైనం వివరించబడింది) 'దేవి చంద్రగుప్తం' (చంద్రగుప్త విక్రమాదిత్యుడు శక రాజుని ఓడించిన వైనం చెప్పబడింది) ~~ఈ~~ కాలం లోనివే.

యశోవర్మన ఆస్థాన కవి భవభూతి

'మహావీర చరిత' 'ఉత్తరరామ చరిత' మరియు 'మాలతీ మాధవీయ' లను రచించాడు.

సంస్కృతం లో సున్న ఉండదు.

<u>హర్షవర్ధనుడు</u> 'రత్నావళి' 'ప్రియదర్శిక' మరియు 'నాగానంద' నాటకాల్ని రాశాడు.

హర్షుని ఆస్థానకవి <u>బాణుడు</u> 'పార్వతీ పరిణయ' రాశాడు. <u>భట్టనారాయణ</u> (క్రీ.శ. 7-9 శతాబ్దాల) 'వేణీసంహార' రాశాడు.

భవభూతిని ఆదరించిన <u>యశోవర్మ</u> 'రామాభ్యుదయ' రాశాడని అంటారు.

<u>కావ్యాలు</u>:

<u>కాళిదాసు</u> రచించిన 'రఘువంశ' 'కుమారసంభవ' కావ్యాలు ప్రసిద్ధి చెందినవి.

<u>భారవి</u> 'కిరాతార్జునీయము' (క్రీ.శ. 6 వ శతాబ్ది) పంచ మహాకావ్యాల్లో ఒకటి.

<u>భట్టి</u> వల్లభ రాజు (శ్రీధరసేనుని) ఆదరణ లో 'భట్టికావ్యం' గా పేరొందిన

'రావణవధ' రాశాడు. (క్రీ.శ. 7 వ శతాబ్దం)

మాఘుని 'శిశుపాలవధ' కూడా పంచమహాకావ్యాల్లో ఒకటి. బుద్ధఘోష 'పద్య చూడామణి' అనే మహాకావ్యాన్ని రాశాడు.

కాశ్మీర రాజు మాతృగుప్తుని ఆస్థానంలోని మెంఠ కవి 'హయగ్రీవవధ' కావ్యం రాశాడు.

'కుమారదాస 'జానకీహరణ' కావ్యం రాశాడు. మరో కాశ్మీర కవి భౌమక 'రావణార్జునీయ' అనే ద్వ్యర్థికావ్యాన్ని రాశాడు.

కాళిదాసు 'మేఘదూత' మరియు 'ఋతుసంహార' లాంటి పద్యాలు అపూర్వమైనవి.

<u>శతకాలు</u> :

భర్తృహరి 'శృంగార' 'నీతి' 'వైరాగ్య' శతకాల్ని రచించాడు. అమరుకుడు 'అమరు శతక' మయూర 'సూర్య శతక' బాణ 'చండీ శతక' రచించారు.

<u>అష్టకాలు</u> :

మయూర శృంగారాష్టకాన్ని రాశాడు.

నీతి కథలు

'పంచతంత్ర' (క్రీ.శ. 300-500) అద్భుతమైన నీతి కథల సంగ్రహం.

శృంగార కావ్యాలు :

ఈ కాలంలో శృంగార కావ్యాలు చారిత్రక సంఘటనల మీద లేదా ఇతిహాసాత్మకమైనవి ఉన్నాయి. దండి 'కావ్యాదర్శ' 'దశకుమారచరిత'ల రచయిత ఈ ప్రక్రియలో ఇతడు కవి అని తెలుస్తుంది. సుబంధు 'వాసవదత్త' బాణ 'కాదంబరి' పేర్గాంచాయి.

జీవిత చరిత్ర :

బాణ తన రాజు హర్షుని జీవిత చరిత్రను 'హర్షచరిత' గా రాశాడు.

ఈ కాలంలో కేవలం మత, శృంగార సాహిత్యమే గాక శాస్త్రీయ రచనలు కూడా వెలుగుచూశాయి.

శాస్త్రీయ రచనలు :

ఛందస్సు, అలంకార శాస్త్రాలు :

భట్టి తన 'రావణ-వధ' లో

అనేక అలంకారాల్ని పేర్కొన్నాడు. దండి 'కావ్యాదర్శ', భామహుని 'కావ్యాలంకార' ప్రసిద్ధి చెందిన అలంకారశాస్త్ర గ్రంథాలు. 'శ్రుతబోధ' కాళిదాసు రాశాడంటారు. వరాహమిహిరుడు బృహత్సంహిత, బృహజ్జాతకలలో అనేక సంస్కృత ఛందస్సు చెప్పాడు. విరహాంకుని 'వృత్తజాతి సముచ్చయ' సంస్కృత, ప్రాకృత ఛందస్సుల్ని రెండింటినీ పేర్కొన్నాడు.

Poetics = అలంకార శాస్త్రం

Metrics = ఛందశ్శాస్త్రం.

<u>నిఘంటువులు</u>:

అమరుని 'అమరకోశ' బహుశా క్రీ.శ. 8 వ శతాబ్దానికి ముందే రాయబడింది. దీని సమకాలంలోనే సస్వత 'అనేకార్థ సముచ్చయ' వెలువడింది.

<u>వ్యాకరణం</u>:

సంస్కృత వ్యాకరణంలో ఈ కాలంలో చంద్ర, జైనేంద్ర శాఖలు వెలిశాయి. చంద్రగోమిన అనే బౌద్ధుడు చంద్ర ను (క్రీ.శ. 500-600) ప్రవచించాడు. పాణిని అష్టాధ్యాయి, కాత్యాయనుని వార్తికల ఆధారంగా

పూజ్యపాద దేవనందిని జైనేంద్ర ను చెప్పాడు. (క్రీ.శ. 678 ప్రాంతం) ఈ కాలం లో జయాదిత్య 'వాక్యపాదీయ', వామన 'కాశిక' వ్యాకరణం లో ప్రసిద్ధి చెందిన వ్యాఖ్యానాలు.

<u>వైద్య శాస్త్రం</u> :

వృద్ధ వాగ్భటుడు రాసినట్లు గా చెప్పే 'అష్టాంగ - సంగ్రహ' మరియు వాగ్భటుడు రాసిన 'అష్టాంగ హృదయ సంహిత' ప్రముఖమైన గ్రంథాలు.

ఏనుగుల వ్యాధుల గురించి 'హస్త్యాయుర్వేద' గుర్రాల వ్యాధుల గురించి 'అశ్వశాస్త్రం' లో చెప్పబడ్డాయి. అశ్వశాస్త్రం శాలిహోత్ర విరచితం.

<u>వాస్తు</u> :

క్రీ.శ. 500-700 ప్రాంతం లో వాస్తు మీద 'మానసార' వెలువడింది.

<u>భౌగోళ, గణిత శాస్త్రాలు</u> :

వరాహమిహిరుని 'పంచసిద్ధాంతిక' (క్రీ.శ. 6 వ శతాబ్దం) లో పైతామహ, రోమక, పౌలిశ, వశిష్ఠ, సూర్య (సిద్ధాంతాలున్నాయి) అనే

నాటి 5 శ్లోకాల రచనలు చేరి ఉన్నాయి.

'ఆర్యభటీయ' ను ఆర్యభట్ట క్రీ.శ. 499 లో రాసినట్లు తెలుస్తుంది. బ్రహ్మగుప్త (క్రీ.శ. 7వ శతాబ్దం) 'బ్రహ్మసిద్ధాంతం', 'ఖండఖాద్య' లను రాశాడు. ఇలాగే 'ధ్యానగ్రహ' కూడా రాసినట్లు తెలుస్తుంది.

జ్యోతిశ్శాస్త్రం :

వరాహమిహిరుని 'బృహత్సంహిత' లో, విజ్ఞాన సర్వస్వం కాబట్టి, జ్యోతిశ్శాస్త్ర విషయాలు కూడా ఉన్నాయి. అతడు బృహద్వివాహపటల, స్వల్పవివాహపటల గూర్చి చెప్పాడు. యోగయాత్ర లో ప్రమాణాలు గూర్చి చెప్పాడు.

జాతకాలు :

వరాహమిహిరుడు లఘు, బృహత్ జాతకాలు రాశాడు. వీని మీద గ్రీకు ప్రభావం కనబడుతుంది. ఇతని కొడుకు ప్రిథుయాస జాతకాల మీద 'షట్పంచాశిక' రాశాడు. జైమిని 'జాతక-సూత్ర' రాయగా పరాశర 'భృగు సంహిత' 'నాడీగ్రంథ' మరియు 'మానసజాతక' లను రచించాడు.

ఈ కాలం లో అనేక బౌద్ధ రచనలు కూడా సంస్కృతం లో ఆవిర్భవించాయి.

అసంగ లేదా ఆర్యసంగ యోగాచార వర్గ స్థాపకుడు, ఇతడు 'మహాయాన - సూత్రాలంకార' రాశాడు. ఇతని సోదరుడు వసుబంధు 'అభిధర్మకోశ' రాశాడు. దిగ్నగ, అసంగుని శిష్యుడు 'ప్రమాణా సముచ్ఛయ' ను రచించాడు.

పాలి - ప్రాకృత సాహిత్యం :

ఈ కాలంలో బౌద్ధ గ్రంథాలు ప్రధాన పాళి సాహిత్యం. బుద్ధఘోష రాసిన టీక రచనల్లో 'విశుద్ధిమార్గ' ప్రసిద్ధి చెందింది. బుద్ధదత్త 'వినయ - వినిచ్ఛయ' వంటి టీక రచనలు చేశాడు. ధమ్మపాల దాదాపు 14 వ్యాఖ్యానాలు రాశాడంటారు.

ఈ కాలంలో వెలసిన శ్వేతాంబర జైన నియమావళి, తత్సంబంధ సాహిత్యం అర్ధమాగధి ప్రాకృతంలో రాయబడ్డాయి. దక్షిణాన దిగంబర జైనుల మతసాహిత్యం మహారాష్ట్రి, శౌరసేని ప్రాకృతాల్లో రాయబడింది. పూర్వపు ఖండ వ్యాఖ్యానాలైన నిర్యుక్తిలు మొ॥నవి ఓనసమొదట జినదాస (Jinadasa) సిద్ధసేనలచే చేయబడ్డాయి.

అనేక నియమావళుల పై ప్రాకృత వ్యాఖ్యానాలు గద్యంలో 'చూర్ణి' ల పేరుతో వెలువడ్డాయి.

నియమావళులే గాక సాధారణ సాహిత్యం కూడా వెలువడింది. [illegible] '[illegible]' వాటిలో పదలిప్తుని 'తరంగవతి కథ'; వాసుదేవ హిండుని 'ధర్మదాస' 'సంఘదాస' లు ముఖ్యమైనవి. జైన తర్కం, తత్త్వం లపై సిద్ధసేన 'సమ్మతి తర్క సూత్ర' రాశాడు. వరరుచి 'ప్రాకృతప్రకాశ' చండ 'ప్రాకృతలక్షణ' అనేవి సంస్కృతం లో రాయబడిన ప్రాకృత వ్యాకరణాలు.

'కాత్యాయన ప్రకరణ' అనేది పాళీ లో రాయబడిన పాళీ భాషా వ్యాకరణం.

ప్రాకృత కావ్యాల్లో 'సేతుబంధ' మరియు 'గౌడ-వాహో' ప్రత్యేకం గా పేర్కొన దగినవి. మొదటిది మహారాష్ట్రి ప్రాకృతం లో రాయబడ్డ సుదీర్ఘ పద్య కథనం. దీన్ని రావణవహో అని అంటారు. ఇది ప్రవరసేన రాశాడు. గౌడవాహో ను యశోవర్మ ఆస్థాన కవి వాక్పతిరాజ రాశాడు. ఈ కావ్య నాయకుడు యశోవర్మయే. సంస్కృత మహాకావ్యాల్లాగే ఇందులో అష్టాదశ వర్ణనలుంటాయి. గ్రామీణ వర్ణన లో వాక్పతిరాజ ప్రతిభ అద్భుతం.

దక్షిణ భారత సాహిత్యం [క్రీ.శ. 300-750]

[See at another page]

క్రీ.శ. 300- 750 ల మధ్యకాలంలో సంస్కృత గద్య, పద్యాలు ఆస్థానకారులకు, ఉన్నతవర్గాలకు, నగరాల్లోని ధనికులకు వాళ్ళతో సంబంధం గల వర్గాలకు మాత్రమే పరిమితమైన సాహిత్యమని రొమిలా థాపర్ అభిప్రాయం. నాటకాలు అన్నీ సాధారణంగా భారతీయ సంప్రదాయం ప్రకారం సుఖాంతాలుగానే ఈ కాలంలో రాశారు. ఈ కాలపు సాహిత్యం కొందరు ఆధునిక చరిత్రకారులు భావిస్తున్నట్లు మతం కోసమే వెలసింది కాదని అది మానవ ప్రవర్తన ని (సమాజంలో పెద్ద చిన్న భాగమే అయినా) ప్రతిబింబిస్తుందని రొమిలా అభిప్రాయం.

ఈ కాలం నాటి సంస్కృత నాటకాల్లో గమనించాల్సిన అంశం – ఉన్నత స్థాయి గల పాత్రలు సంస్కృతం మాట్లాడుతాయి, కింది స్థాయి సామాజిక హోదా గల పాత్రలు మరియు స్త్రీ పాత్రలన్నీ ప్రాకృత భాష మాట్లాడుతాయి. ఈ విధంగా సామాజిక హోదాని, లింగ వివక్షతను భాష తో అనుసంధించారు.

గుప్తుల కాలంలో వాస్తుకళ

గుప్తుల కాలంలోని వాస్తుకళ ఓ వైపు మునుపటి భారతీయ వాస్తుకళలోని వైశిష్ట్యాలను పరాకాష్ఠగా మరోవైపు విశిష్టమైన నిర్మాణ పద్ధతుల శైలికి ఆరంభంగా భాసిల్లుతుంది. ఈ కాలంలో అమలవుతున్న వాస్తురీతులు - స్థూప, చైత్య, విహార మొదలైనవి కొనసాగాయి. అయితే సమకాలీన మతావసరాలకి అనుగుణంగా దేవాలయాల నిర్మాణం ప్రారంభమై తగిన రూపం వచ్చేదాకా అందులో అనేక ప్రయోగాలు చేయడం కన్పిస్తుంది.

గుహాలయాలు :

గుప్తుల కాలానికి చెందిన రాతిలో తొలచిన గుహలు దక్కను, దక్షిణ భాగాల్లో అద్భుతంగా ఉన్నాయి. ఈ కాలంలో ఉత్తర భారతంలోని గుహలు బిన్న 'బాగ్' లోని బౌద్ధగుహలు తప్ప తులనాత్మకంగా చిన్నవిగా, సామాన్యంగా ఉంటాయి.

ఉత్తర భారతంలోని గుహలు ప్రధానంగా 3 రకాలు

1) బ్రాహ్మణమత గుహలు :

ఇవి ముందుగా కట్టబడినవి. పశ్చిమ

బెంగాల్ లోని సుసునియా లోని చంద్రవర్మ గుహ ఆనవాలు దొరికింది. ఉదయగిరి కొండల్లో భిల్సా వద్ద అమ్మోది గుహాలున్నాయి. ఇవి కొంత రాతిలో తొలచబడగా కొంత (రాతిలో) రాళ్లతో నిర్మించబడినవి. రెండవ చంద్రగుప్తుని కాలానికి చెందిన ఈ గుహాలు ఈ రెండు దశల మధ్య క్రమ పరిణామాన్ని సూచిస్తున్నాయి. ఇచట 'అమృత గుహ' ఈ పరిణామంలో ఉన్నత స్థాయిని సూచిస్తుంది.

బౌద్ధ గుహాలు :

క్రీ.శ. 500 – 600 ప్రాంతాలలోని 'బాగ్ గుహాలు' పేరుతో మొత్తం 9 గుహాలున్నాయి.

ఇక్కడ గుహ I లో పైకి దీర్ఘచతురస్రాకార ఉండి మధ్య నాలుగు స్తంభాలు పైకప్పుకు ఆధారమిస్తుంటాయి. ఇది 'అమృత గుహ' నిర్మాణాన్ని / వాస్తును పోలి ఉంది.

ఇక్కడ గుహ III (హాథీఖానా) చాలా ముఖ్యమైంది. దీనికి ఇంతవరకూ కనిపించని అలంకరణా మొగసాల (porch) ఉంది.

గుహ V విహారాని ఉండే శాల ద్వారా గుహ VI లో కలుప బడింది.

బాగ్ గుహల్లో చైత్య గది లేదు. మధ్యన ఉండే నాలుగు స్తంభాల సమూహం బాగ్ గుహలకి ప్రత్యేక లక్షణం. ఇక్కడుండే పెద్ద స్తంభాలు, వాటి అలంకరణ ను ఇంతవరకు కచ్చితమైన పూర్వరూపాలు చెప్పవచ్చు. అందువల్లనే

గుప్త - వాకాటక కాలంలోని అజంతా గుహల కి సమాంతరం గా సాగిన స్వతంత్ర స్థానిక వాస్తు ఉద్యమం గా బాగ గుహల్ని చరిత్రకారులు చెబుతారు.

బౌద్ధ గుహాలు 'ధమ్నార' (కోట-ఉజ్జయిని ల మధ్య) మరియు 'ఖోల్వి' ల వద్ద కూడా ఉన్నాయి.

ఖోల్వి లోని గుహల్లో చైత్యాలయాలున్నాయి. ఇక్కడ చైత్యాల్లోనే బుద్ధుని ప్రతిమల్ని ఉంచేందుకు గూళ్లు తొలచటం ఆసక్తికరమైంది. ~~ఈ ధమ్నార, ఖోల్వి~~ గుహాలు బహుశా తేటస్త దశ. ఈ విధమైన ఆలయాల నించి అర్వాచీన రాతి స్వతంత్ర ఆలయ నిర్మాణ దశ కి మధ్య పరిణామం లో latest దశ గా చెప్పొచ్చు.

జైన <u>గుహాలు</u>:

ఇవి చాలా అరుదు, స్వభావం లో కూడా ఆదిమ స్థాయి లో నిర్మించబడ్డాయి. భువనేశ్వర సమీపాన ఉన్న ~~ఉదయగిరి~~- ఖండగిరి గుహా సముదాయం లో కొన్ని ఈ కాలం లో తొలచి ఉండొచ్చు.

క్రీ.శ. 4 వ శతాబ్దం నుంచి స్వతంత్ర ఆలయాల నిర్మాణం వృద్ధి చెందడం కన్పిస్తుంది. గుప్తుల కాలం లో 'నిర్మాణ పద్ధతి' <u>ఆరంభ దశ లో</u> ఉంది. అంతకు ముందు చెక్క వంటి మృత్తికతోటి వాటితో

నిర్మాణం జరిగేది, కాని గుప్తులు ఇటుకలు, రాళ్ళ తో నిర్మాణం మొదలు పెట్టారు. సమకాలం లో పెరుగుతున్న విగ్రహారాధన కారణం గా క్రమంగా గుహాలయాలను నిర్మాణ ఆలయాలు స్థానభ్రంశం చేయటం జరిగింది. అదేకాక నిర్మాణ ఆలయాలైతే అనేకమంది భక్తుల కి ఆదరణనివ్వగలవు.

గుప్తుల కాలం లో ఉత్తర భారతం లో ప్రధానం గా క్రింది దేవాలయ రకాలు కన్పిస్తాయి.

1) చదునైన పైకప్పుగల చతురస్ర ఆలయాలు, ముందు చిన్న మండపం

2) చదునైన పైకప్పు గల చతురస్ర ఆలయం, గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేసే ప్రాంతం పై కూడా పైకప్పు, కొన్నిచోట్ల రెండో అంతస్తు లేదా విమానం ఉంటుంది.

3) చతురస్ర ఆలయం, పైన శిఖరం
'శిఖరం' తో కూడిన చతురస్రాకారపు దేవాలయాలు

4) సమకోణాకారపు పైన పెట్టినట్లు కన్పించే పైకప్పు ఉన్న దేవాలయాలు.

5) వృత్తాకార దేవాలయాలు.

చదునైన పైకప్పుగల చతురస్ర ఆలయాలు :

దీనికి ఉదాహరణ ఆలయం 'సాంచి' లో ఉంది. టిగావా లోని కంఠలిదేవి ఆలయం, ఎరాన్ లోని విష్ణు, వరాహ ఆలయాలు మొదలైనవి ఈ వర్గానికి చెందినవి.

చిన్న చతురస్ర గది, దాని ముందు స్తంభాలతో మండపం తప్ప ఈ పద్ధతిలో ఇంకేవీ ఉండవు. టిగావా లోని విష్ణు ఆలయం లో స్తంభాలు పక్కల కంటే మధ్యలో ఎక్కువ శోభ ఇచ్చేవి గా ఉంటాయి. ఈ స్తంభాల పైన గుప్తుల విలక్షణత కి చిహ్నం. స్తంభ పైభాగం లో 'పూర్ణకలశం' గుప్తుల కి ప్రత్యేకమైంది. టిగావా ఆలయం లో మరో విశేషం ద్వారబంధాల మీద ఆకారం, అలంకరణ. మునుపటి బౌద్ధ యక్షిణి స్థానంలో 'తాబేలు పై నున్న యమున', 'మొసలి పై నున్న గంగ' చెక్కబడి ఉంటారు. తరువాత కాలంలో గుప్తుల ద్వారాల్లో ఈ రూపం ప్రత్యేకత గా (మారింది) ఎదిగింది.

చతురస్ర ఆలయం, పైకప్పుగల ప్రదక్షిణ మార్గం :

నచ్నకుతార లోని పార్వతి ఆలయం, భుమ్రా లోని శివాలయం (మధ్యప్రదేశ్) ; ఐహోలు లోని లడ్ఖాన్, కోట గుడి మరియు మెగుటి లలో

ఈ పద్ధతి వ్యాపిస్తుంది. అంటే ఉత్తర, దక్షిణ భారతాల్లో ఈ పద్ధతి వ్యాపించింది. తర్వాత దక్షిణాన ఈ పద్ధతి మరింత విస్తరణ/ విస్తృతి పొందింది.

ఈ ఆలయాల్లో గర్భగుడి చుట్టూ ఉన్న ప్రదక్షిణ మార్గం కూడా పైకప్పు తో ఉంటుంది. దాని ముందు స్తంభాలతో, తెరువబడిన మంటపం ఉండొచ్చు. గర్భగుడి, ప్రదక్షిణ మార్గ ద్వారాలు ముందున్న మెట్లు ఒకే రేఖపై ఉంటాయి. రెండవ అంతస్తు ఉంటే దానికి పెద్ద గది వెనుక నుంచి ఎలివేషన్ ఇస్తారు. ప్రదక్షిణ మార్గం పైకప్పుతో ఉంటే 'సంధార ప్రాసాద' అని లేకుంటే 'నిరంధార ప్రాసాద' అని అంటారు.

భూమ్ర ఆలయం లో ముందున్న మెట్లకి ఇరువైపులా చిన్న ఆలయాలున్నాయి. ఇది తర్వాత 'పంచాయతన ఆలయాల' వృద్ధికి దారి తీసింది. భూమ్రా ఆలయం దాని అలంకరణ శిల్పాలు, ద్వారాల అలంకరణ, అరబెస్క్ అలంకరణ, కీర్తిముఖాల కి ప్రసిద్ధి చెందింది.

శిఖరం తో కూడిన చతురస్రాకార ఆలయాలు:

దేవగఢ్ లోని దశావతార దేవాలయం, నచ్న కుఠార లోని మహాదేవ ఆలయం, భీతర్గావ్ ఆలయం మరియు గయ లోని మహాబోధి ఆలయాల్లో

ఈ పద్ధతి కి ఉదాహరణలు గా చెప్పవచ్చు.

ఈ ఆలయాల్లో శిఖరం దెబ్బతినడమో, పూర్తి గా నశించడమో జరిగింది. లభించిన ఆధారాల్ని బట్టి నిలువు అంచులు పిరమిడల ఆకృతి లో శిఖరాలు ఉండేవని ఊహిస్తున్నారు. గర్భగుడి పై శిఖర సంప్రదాయం ~~ఉత్తర~~ భారతం లో భారీ ఆలయాల నిర్మాణాని కి ఆది రూపం గా చెప్తారు.

దేవగఢ్ లోని దశావతార ఆలయం భారీ పునాది గలది. దీని కి నాలుగు వైపులా మధ్యలో మెట్లు ఉంటాయి. ఈ భాగం అన్ని వైపులా చిత్రాల తో శిల్పాల కూర్పు తో అలంకరించబడింది. స్తంభాల శైలి గల మీద అలంకరణ నిని స్మృతి కి తెస్తాయి. ఈ ఆలయ విశిష్టతల మునుపటి చదునైన పైకప్పుగల, చిన్న మండపాలు గల ఆలయాల నుంచి ఎత్తైన శిఖరాలు, విశాల మండపాలు గల తర్వాతి ఆలయాల కి పరిణామ దశ గా నిలవడం.

ఉదయాంతం నాటి నిర్మాణాల తర్వాత కాల్లో దశావతార దేవాలయ పునాది కి నాలుగు మూలల్లో నాలుగు చిన్న చతురస్రాకార ఆలయాలు బయటపడ్డాయి. అందువల్ల భారతీయ వాస్తు లో 'పంచాయతన పద్ధతి' కి దీనే ఇంతవరకు తొలి ఉదాహరణ.

వరాహమిహిరుడు ఆలయ ఎత్తు దాని వెడల్పు కు రెండింతలుండాలని నిర్దేశించాడు. (double its width) దీన్ని దక్షిణ శిఖరాలయం (క్రీ.శ. 6 వ శతాబ్దం) కచ్చితంగా పాటించడం ఆసక్తికరం.

సమచతురస్రాకారాలు పైకి లేచినట్లుగా కన్పించే పైకప్పు

ద్వి దేవాలయాలు :

వీనికి ఐహోల్ లోని [illegible]లేశ్వర దేవాలయం, దుర్గ దేవాలయం ఉదాహరణలుగా చెప్పవచ్చు.

వృత్తాకార దేవాలయాలు :

వీనికి రాజగృహం లోని 'మణియార్ మఠ్' అనగా మణినాగ దేవాలయం మాత్రమే ఉదాహరణగా కానవస్తుంది. ఇక్కడ విలక్షణమైన సిలిండ్రికల్ ఆకారంలోని ఇటుక నిర్మాణం లా ఆలయం ఉంది.

గుప్తుల ఆలయాలు అనేకం భారీగా కట్టబడినట్లు హ్యుయాన్‌త్సాంగ్ రచనల వల్ల తెలుస్తుంది. అయితే గుప్తుల ఆలయాలు అంతగా మిగలక పోవడానికి కారణాలు కచ్చితంగా తెలియడం లేదు. ముస్లింల విగ్రహ విధ్వంసకుల కి బలయ్యాయన్నది రొమిలా థాపర్ అంగీకరించలేదు. వాస్తవానికి ఆరంభదశలో ఉండి ఇంకా సంప్రదాయంగా మారని

గుహల ఆలయాలు
~~[illegible]~~ వాటిని ఆరంభించలేమని ఆమె అంటారు.
అంత ఆకస్మికంగా లేకపోవడం చే ఇవాళ్ళ వరకి
పోవడమో లేదా దానిపై నూతన కట్టడనిర్మాణమో జరిగి
ఉంటుందని అందరన్నారు. ఈ కాలానికి చెందిన బౌద్ధ
చైత్యాలు, విహారాలు మాత్రం మిగిలి ఉండడం ఆసక్తిగొల్పుతుంది.
అందువల్ల కొందరు చరిత్రకారులు నూతన శైలి కి ఒరవడి
దిద్దేలాగా (గుహల వాస్తు) గుహల దేవాలయాల వాస్తు వృద్ధి
చెందిందా అని సందేహపడుతున్నారు.

ఏదేమయినా మన సౌందర్య సాధనాలు లో
గుహల ఆలయాలు తర్వాతి కాలంలో 'నగర' 'ద్రవిడ'
ఆలయశైలుల ఆవిర్భావాని కి దారితీశాయని [illegible],
సామన్య భారతీయ దేవాలయ వాస్తు కు గుహల దేవాలయాలే
ప్రాథమిక పునాదులని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

ఈ కాలంలో విహారాలు, స్తూపాలు కూడా
'నిర్మించ' బడ్డాయి. బౌద్ధుల తీర్థయాత్రా/పవిత్రస్థలాల్లో ఈ
విహారాలు బృహత్ పరిమాణం లో అనేక రకాల కట్టడాల పెద్ద
సముదాయాలు గా వృద్ధి చెందాయి. ఈ కాలం లోని
కేసరియ (చంపారన్) వద్దగల రాజా బెన కా దియోరా స్థూపం
సిలిండ్రికల్ ఆకారంలో పైన కొంచెం ఉబ్బెత్తుగా ఉంటుంది.
? ఆకారాన్ని బట్టి ప్రస్తుత స్థూపం ఈ కాలానికే చెందిఉండొచ్చు.

అజంతా లోని 28 గుహల్లో 5 గుప్తుల కి ముందు కాలానివి. మిగిలిన 23 లో 2 చైత్యాలు, తక్కినవి విహారాలు.

చైత్య గుహలు చిన్నవిగా ఉండి దీర్ఘచతురస్రాకార గది కలిగి ఉంటాయి. గది పొడవునా (అలంకరించబడిన) చక్కగా చెక్కిన స్తంభాలున్నాయి. గది లోని మద్దె మీద పవిత్ర స్థూపం ఉంటుంది. ఇక్కడ చైత్యగుహలకి పోర్టికోలు కూడా ఉన్నాయి. ఇవి చాలా వరకు మునుపటి చెక్క/కలప నిర్మాణాల్లా ఉన్నాయి, ఇక్కడ రాళ్ళలో తొలిచిన గుహలు కలప ఆలయాల వాస్తు లక్షణాల్ని కొన్నింటిని నిల్పుకున్నాయి.

విహార గుహా లో మధ్య కొలువు చుట్టూ వరుసల్లో చిన్న గదులు (cells) ఉంటాయి. విహారాల్లో స్తంభాలు తక్కువ, ఇవి కూడా 5 వ శతాబ్ది తర్వాతి విహార గుహల్లోనే కన్పిస్తాయి. ఇక్కడ చిన్నగదుల్లో సమాంతరాలు నుంచి తొలిచిన రాతి పడకలున్నాయి.

బాగ్ విహార గుహలు అజంతా వాటి లా [illegible] చాలా సామాన్యంగా, సరళంగా తోస్తాయి.

ఎల్లోరా లో రెండు, మూడు అంతస్తులు కలిగిన విహారాలు కూడా ఉన్నాయి. ఒక అంతస్తు నించి మరో అంతస్తుకు చక్కని మెట్ల నిర్మాణం ఉంది.

పల్లవుల వాస్తుకళ

భారతీయ వాస్తుకళకు పల్లవులు చేసిన సేవ అజరామరమైనది.

"పల్లవ శిల్పకళ, వాస్తు భారతీయ కళా సాంప్రదాయాలలో అత్యంత ప్రధానమైనవి. ఆసక్తిదాయకమైనవి"

— వి.ఎ. స్మిత్

పల్లవుల కాలంలోనే 'రాతి-వాస్తుకళ' దక్షిణ భారతంలో మొదలైంది. ఈ ఘనతంతా మొదటి మహేంద్రవర్మకే దక్కుతుంది. పల్లవుల వాస్తును స్థూలంగా రెండు భాగాలు చేయవచ్చు.

- మహేంద్రవర్మ I కాలపు వాస్తు
- మహేంద్రవర్మ I అనంతర పల్లవ వాస్తు

మహేంద్రవర్మ I గుహాలయాల్లో సాధారణంగా అతని శాసనాలు అతని బిరుదులు తెల్పుతుంటాయి. దక్షిణ ఆర్కాట్ లోని మండగపట్టు గుహాలయంలో బ్రహ్మ, విష్ణు, శివులకు ఇటుక, మోర్టారు, కలప, లోహం వాడకుండా కట్టిన ఆలయం ను 'విచిత్రచిత్త' అంకితమిస్తున్నట్లు శాసనం ఉంది. చెన్నై సమీపంలోని "పల్లవరం" లో ఐదు గదులున్న విస్తార పథకం పై తొలచిన రాతి గుహాలయం ఉంది. ఉత్తర ఆర్కాట్ లోని మామండూర్ లో మరో నాలుగు గుహాలయాలున్నాయి.

ఇక్కడ సియమంగలం లో 'అవనిభాజన పల్లవేశ్వరం' అనే శివాలయం ఉంది. మహేంద్రవర్మ గుహాలయాల్లోకెల్లా ఉత్తమమైనది తిరుచిరాపల్లి లో పైన రాతిలో తొలచిన గుహాలయం. ఇక్కడ గంగాధరుని అద్భుత రూపం ఉంది. తాను శైవుడిగా మారుతున్నట్లుగా ఇక్కడ ప్రకటించాడు, మహేంద్ర I. ఈ శివాలయాలే గాక ఉత్తర ఆర్కాటు లోని మహేంద్రవాడి లో మహేంద్ర-విష్ణుగృహాలయం; శృంగవరం లో రంగనాథ ఆలయం వంటి వైష్ణవాలయాలూ తొలిపించాడు. తాను జైనుడిగా ఉన్నప్పుడు సిత్తన్నవాసల్ లో జైన గుహాలయం వెలయించాడు. కంచి లోని ఏకాంబరేశ్వర ఆలయం లోని స్తంభం పై ఇతని బిరుదులున్నాయి.

మహేంద్రవర్మ I అనంతరం పల్లవ శిల్ప వాస్తు లో ప్రధానాంశాలన్నీ దాదాపు మామల్లపురం లోనే చూడవచ్చు. ఇక్కడి కట్టడాల్ని కె.ఎ. నీలకంఠ శాస్త్రి నాలుగు విభాగాలు గా చూపారు.

- లోపలికి తొలిచిన గుహాలయాలు
- వెలుపలికి తొలిచిన గుహాలయాలు
- బహిరంగ రాతి లో తొలిచిన bas-relief శిల్పాలు
- నిర్మిత లేదా నిర్మాణ ఆలయాలు.

లోపలికి తొలిచిన గుహాలయాలు:

ఇవి మామల్లపురం లో పదిహేను,

సాళువంకుప్పం లో రెండు ఉన్నాయి. ఇవి 'మండపాలు' గా ప్రాచుర్యం పొందాయి. ఇవి లఘు పరిమాణం లో పాండిక గా ఉన్నాయి. ఇవి అనేక ముఖంపు ద్వారాల్లో ఉండి కొన్ని మాత్రమే పూర్తి గా రూపొందాయి. ఈ గుహాలయాల్లో విభిన్న పథకాల్ని లేదా ప్రణాళికల్ని అనుసరించటం విశేషం. కొన్నిట్లో గర్భగుడి వెనుకగోడ లో తొలచబడగా, ఇతరాల్లో గర్భగుడి వెనుకగోడ లాంటి హాలు మధ్యలోకి పొడుచుకొస్తుంది, మరికొన్నిట్లో గర్భగుడి తో పాటు స్తంభాల మండపం ముందుంటుంది. కొన్ని గుహాలయాల్లో గర్భగుడులు కేవలం బయటి రాతివస్తుం లో తొలచబడ్డాయి. బహుశా అన్నిటి కన్నా పెద్దది గర్భగుడి మధ్యలో ఉండి చుట్టూ ప్రదక్షిణ మార్గం ఉన్న పంచ పాండవ గుహాలయే. ఇవి చాలా వరకు సాదా గానే ఉన్నాయి, కొన్ని మాత్రం అద్భుత శిల్పాలు కలిగి ఉన్నాయి. వరాహ గుహ లో వరాహ, త్రివిక్రమ, శ్రీదేవి మరియు దుర్గ ల చక్కని మూర్తులున్నాయి. సాళువకుప్పం లోని వ్యాఘ్రగుహ లో గుహాలయం చుట్టూ 'వ్యాళ' తలలు వరుస లో తోరణం లా అలంకరించబడిన తీరు మిక్కిలి అద్భుతం.

వెలుపలికి తొలిచిన గుహాలయాలు :

ఇవి మామల్లపురం లో పది ఏకశిలాలయాలు గా ఉన్నాయి. వీనిలో ఏడు

'పంచపాండవ రథాలు' గా ప్రసిద్ధి చెందాయి. ఈ ఐదు భిన్న ప్రణాళికలతో భిన్న ఎలివేషన్ తో ఉన్నాయి.

ద్రౌపది రథం పక్కనే ఉన్న అర్జున రథంతో ఉపపీఠను పంచుకుంటుంది, ఇది గుడిసె - ఆకారం గలది, గర్భగుడి వెనుకగోడ మీద చెక్కిన దుర్గాదేవి కి ఈ ఆలయం అంకితం.

అర్జున రథం రెండంతస్తులు, అష్టకోణ శిఖరం, ముందు అర్ధమండపం కలిగిఉంది. గర్భగుడి బయటిగోడ మీద మంచి శిల్పాలున్నాయి.

భీమరథం పొడవుగా పొడవైన దీర్ఘచతురస్ర విమానం, మధ్యలో గర్భగుడి ఉండి చుట్టూ ప్రదక్షిణ మార్గం కలిగి ఉంది.

ధర్మరాజ రథాల మూడంతస్తుల విమానం, రెండు అంతస్తులలో గర్భగృహం ఉన్నాయి. రెండు, మూడు అంతస్తులు వినియోగంలో ఉండి చక్కని శిల్పసంపద గలిగి ఉన్నాయి. దీనికే 'అత్యంతకామ పల్లవేశ్వరాగ్రహం' అని మరో పేరుంది.

సహదేవ రథం ముందు చిన్న మండపంతో ఉండే చిన్న ఆలయం. పిడరి రథం సమూహంలో ఒకటి అష్టకోణ శిఖరం ఒకటి చతురస్ర శిఖరం గలవి. గణేశ రథం ఒక్కటే దాదాపు పూర్తిగా నిర్మించబడిన రథం, దీనికి దీర్ఘచతురస్ర విమానం ముందటి అర్ధమండపం

ఉన్నాయి.

కొందరు చరిత్రకారులు ఈ గుహాలయాలు నరసింహవర్మ I నుంచి నరసింహవర్మ II వరకు గల పల్లవ రాజులు నిర్మించారంటారు. అయితే శాసనాధారాల ప్రకారం ఇవన్నీ కూడా రాజసింహుని (నరసింహవర్మ II) కాలానికి చెందినట్లు తెలుస్తుంది.

బహిరంగ రాతి లో తొలిచిన bas-relief శిల్పాలు :

మామల్లపురం లోని 'గంగావతరణము'

భారతీయ శిల్పకళా ప్రపంచంలో ఒక ప్రముఖ కళాఖండమని గ్రూసెట పండితుడు పేర్కొన్నాడు. ఇది రాతి లో మలచిన కుడ్యచిత్రము. దీని మధ్యభాగం లోని సహజ పగులు (fissure) లో నాగ, నాగినుల సమూహం జలక్రీడలు చేస్తుండగా ఇరువైపుల నుంచి మనుషులు, జంతువులు ప్రవాహం దిశగా (సహజ పగులు దిశగా) వస్తున్నట్లు మలచబడింది. ఇందలి ప్రకృతి రమణీయత, శిల్పి భావనా ప్రజ్ఞ అద్భుతం. ఇలాంటిదే కృష్ణ గోవర్ధనధారి base-relief కూడా.

నిర్మాణ ఆలయాలు :

ఇవి మళ్ళీ రెండు విభాగాలు

- రాజసింహ సమూహం (క్రీ.శ. 700-800)
- నందివర్మ సమూహం (క్రీ.శ. 800-900)

రాజసింహుని కాలం లో మామల్లపురం లో తీర, ఈశ్వర, ముకుంద దేవాలయాలు; పనామలై లోని ఆలయం; కంచి లోని కైలాసనాథ మరియు వైకుంఠ పెరుమాళ్ దేవాలయాలు నిర్మించాడు.

వీటిలో మొట్టమొదటిదైన తీరదేవాలయ ప్రాకారాలు అసాధారణమైంది. గర్భగృహం సముద్రముఖం గా ఉండి నీట రించునన్నట్లుంటుంది. పెద్ద గోడ మధ్య కట్టడాన్ని చుట్టి ఉంటుంది. బయట ఆవరణ లోని మార్గం పశ్చిమాన ఉంది. ప్రాతఃకాలమున సూర్యకిరణాలు ఈ దేవాలయ దేహళి పై పడి ప్రకాశించుట విశిష్ట లక్షణమని పెర్సీబ్రౌన పండితుడన్నాడు. ఇచట 'సింహబావిని' పెర్సీబ్రౌన విశేషం గా ప్రశంసించాడు.

'పల్లవ శైలి' లోని ముఖ్యలక్షణాలన్నీ కైలాసనాథ దేవాలయం లో రమణీయం గా రూపొందబడ్డాయి. పిరమిడల్ విమానం, వేరు చేయబడ్డ స్తంభాల మండపం ముందు భాగాన ఉండడం, మొత్తాన్ని చుట్టే దీర్ఘచతురస్ర ఆవరణ లోపల గదులు గల ఎత్తైన గోడ ఈ ఆలయం లో ఉన్నాయి. తర్వాత కాలం లో మండపాన్ని, గర్భగృహాన్ని అర్ధమండపం తో కలిపారు. గర్భగుడి కి ప్రతి కోణంలో, స్వేచ్ఛా పక్క భాగాల్లోని మధ్యల్లోనూ (middle of each free side)

మొత్తం వీడు చిన్న ఆలయాలు తీర్చబడి మొత్తం ఒంటరి పెరుగుతుంటాయి.

'కైలాసనాథ దేవాలయము పల్లవ
వాస్తుకళ లో మహోన్నతమైన సృష్టి'

అని చరిత్రకారులన్నది అక్షర సత్యం.

అయితే పల్లవ వాస్తుకళ కు ఉత్తమ పరిణతి చెందిన ఉదాహరణ గా 'వైకుంఠ పెరుమాళ్' ఆలయాన్ని చెప్పాలి. ఆలయ కుడ్య భాగాలైన ప్రదక్షిణ మండపం, ముఖ మండపం, గర్భగుడి ఇందులో ప్రత్యేక భాగాలుగా కాక చక్కని కూర్పుగల నిర్మాణం గా కలిపివేయబడ్డాయి. ఈ మొత్తం పెద్ద బయట గోడ లా చుట్టబడి ఉంటాయి.

నందివర్మ కాలంలోని ఆలయాలు ముక్తేశ్వర, మాతంగేశ్వర - కంచి ; ఒరగాండం లోని వడమల్లీశ్వర ఆలయం; తిరుత్తణి లోని వీరట్టానేశ్వర మరియు గుడిమల్లం లోని పరశురామేశ్వర ఆలయాలు చెప్పదగినవి. ఇవి చాలా చిన్నవిగా సామాన్యంగా ఉంటాయి. పల్లవ అధికార పతనానికి ప్రతీకలు గా కన్పిస్తాయి.

మామల్ల శైలి లోని స్తంభాలు మునుపటి వాటి కన్నా సన్నవి, వీటికి పొట్టి - గిడ్డైన సింహాలతో పీఠం ఇచ్చారు. రాజసింహ శైలి స్తంభాలు సన్ననివి, కాని ఇవి గిడ్డైన సింహాలతో గాక లేచిపడే(rampant)

లాంఛనమొండె సింహాలుగా ఆకారం కలిగినవి.

పల్లవుల లౌకిక వాస్తుకళ లక్షణం

నిర్మితే. పెద్ద బురుజుల్ని మట్టి ప్రాకారాలు చుట్టి ఉండేవి. అనేక రకాల పైకప్పులు — పిరమిడల్, పెద్దబండి-తలగా కలవి మొనతి పట్టాంలా అనేక భవనాల్ని అలంకరించాయి. పల్లవుల నుంచి నీటివనరులు ఉన్నట్లు తెలుస్తుంది — బావులు, కాలువలు, చెరువులు. మహేంద్ర I త్రవ్వించిన 'మహేంద్రతటాకం' దక్షిణ భారతం లోని తటాకాల్లో మిక్కిలి ప్రసిద్ధం.

ఈ విధంగా అమరావతీ వాస్తు సంప్రదాయాల్ని నిల్పి, వాటిని వృద్ధి పరచి సముద్రతీరం లో దివ్యమైన వాస్తుసౌందర్యాల్ని వెలయించిన పల్లవులు తమ వాస్తు సంస్కారాల ద్వారా భారతీయ సంస్కృతిని సముద్రతీరాలు దాటి విస్తరింపచేసిన ఘనతను దక్కించుకున్నారు.

చాళుక్యుల వాస్తుకళ

పశ్చిమ చాళుక్యులు భారతీయ వాస్తుకళ కు రాళ్ళ లోనే గాక వాస్తి లో కూడా గణనీయ సేవలందించారు. కర్నాటక దాని పరిసర ప్రాంతాల్లో వందకు పైగా కట్టడాలు వెదజల్లబడి ఉన్నాయి. ఇవి తర్వాతి వంశాల వారికి ఆదర్శప్రాయం గా నిలిచాయి.

దక్షిణ భారతం లో హిందూ ఆలయ వాస్తుకళ ఆరంభాన్ని నాగార్జునకొండలోని ఇక్ష్వాకుల ఇటుక ఆలయాల్లో చూడవచ్చు. ఆ తర్వాత దశ 'ఐహోలు' దాని పరిసరాల్లోని దేవాలయ నమూనాల్లో కన్పిస్తోంది. ఇవి దాదాపు క్రీ.శ. 600 ప్రాంతం లోనివి.

పశ్చిమ చాళుక్యులు ఐహోలు ను 'ఆలయాల నగరం' గా తీర్చిదిద్దారు, ఇక్కడ డెబ్బది కి పైగా ఆలయ నిర్మాణాలు ఉన్నాయి. ఇక్కడ మొదలైన వాస్తు పని సమీపాన బాదామి, పట్టడకల్ లకు కూడా వ్యాపించింది. ఐహోలు లోని 'లాడ్ ఖాన్' ఆలయం దాదాపు క్రీ.శ. 620 ప్రాంతం లోనిది. దీనిలో ఎక్కువ ఎత్తు లేని 'చదునైన పైకప్పు గల కట్టడం (50 చదరపు అడుగులు) చిన్న చతురస్రపు గర్భగుడి ఉన్నాయి. తర్వాత

కాలం లో పైకప్పు పైన ఏర్పర్చిన మొగసాల సూర్యుని కి ప్రత్యేక ఆలయం గా భాసిస్తుంది. ప్రధాన ఆలయం మూడు వైపుల పూర్తిగా 3 గోడలతో మూయబడి ఉంది. వీటిలో రెండు గోడలు రాతి గవాక్షాలు కలిగి ఉన్నాయి. ఈ గవాక్షాలు చక్కని అలంకరణ కలిగి ఉన్నాయి. తూర్పున ఉండే నాలుగువైపు స్తంభాల మీద తెరువబడిన మండపం ఉంది. దీని స్తంభాల పై నదీ దేవతల శిల్పాలున్నాయి.

ఈ ఆలయం లోపలి భాగం లో స్తంభాల వరుసలు, ఒకదానితో ఒకటి చేరి ఉన్న రెండు చతురస్ర columns స్తంభాలు సమూహాన్ని ఈ హాలు కలిగి ఉంది. మధ్య భాగాన్ని నంది ఆక్రమిస్తుంది. తూర్పు కొస లో ఉన్న గర్భగృహం ప్రధాన హాలు నించి వేరే నిర్మాణం కాదు. కానీ దాని లోనే వెనుక గోడ కి ఎదురు గా కట్టారు. ఈ మొత్తం నిర్మాణం అంతా ఒక ఆలయ నిర్మాణానికి ఏ మాత్రం సరిపడదు. అందుకే పెర్సీబ్రౌన్ పండితుడు ఇది కేవలం 4 ప్రసంగాల హాలు (moot hall) గా తర్వాత దేవాలయం గా మార్చి ఉంటారని అభిప్రాయ పడ్డాడు.

ఈ కట్టడం వెలుపలి గోడల్లో ఉన్న పిలాస్టర్ల లో (pilasters) 'ద్రావిడ శైలి' ఆరంభాలు కన్పిస్తాయి. ఈ స్తంభాల పై భాగం సన్నగా cushion capital లా విస్తృతమైన పుష్పాలు abacus లా బ్రాకెట్ కు పోటు (support) ఇస్తూ ఉంటుంది.

ఇక్కడ పై కప్పు నిర్మాణం కూడా విలక్షణంగా ఉంది. పెద్ద చదునైన స్లాబులు, పొడవైన సన్నని రాళ్ళ కొండుల్లో పొడుగునా పూర్తిగా కప్పుతూ స్లాబుల్ని కలిపి పట్టి ఉంచుతాయి. స్లాబుల్లో తొలచబడిన గీతకట్లు (grooves) లోకి ● ఈ పొడవైన సన్నని రాళ్ళు దించబడి (fit) ఉంటాయి. ఈ విధంగా ఇవి స్లాబు ను పట్టి ఉంచుతాయి.

పశ్చిమ చాళుక్యుల దుర్గాలయం పైన వర్ణించిన Ladh Khan ఆలయం కంటే చాలా భిన్నమైంది. (1) ఒక బౌద్ధ చైత్య నిర్మాణాన్ని బ్రాహ్మణ దేవాలయ వాస్తుకి అనుకూలంగా మార్చే ప్రయోగం ఇందులో చేశారు. బహుశా క్రీ.శ. 8 వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం apsidal[2] నిర్మాణము. దీనికి చాలా పొడవైన[3] మండపం ఉంది. ఆలయం ఎత్తైన plinth[4] మీద ఉంటుంది. అనేక mouldings కూడా స్పష్టంగా కన్పిస్తాయి. చదునైన[5] పైకప్పు కలదు. గర్భగృహం[6] పైన శిఖరం ఉంది. పెద్ద చతురస్ర స్తంభాల పై భారీ బ్రాకెట్ల తో వరండా పైకప్పు వాలు స్లాబు తో కూడి ఉంది. ఇది ప్రదక్షిణ మార్గం[7] ఏర్పరుస్తుంది.

ఉత్తర భారతం లో గర్భగృహం మీద శిఖరం సాధారణంగా curvilinear ఆకృతి లో ఉంటుంది, కాని దిగువ దక్షిణం లో అది తగ్గుతూ పోయే చతురస్ర టెర్రస్ల (terraces) ద్వారా శిఖరం ఏర్పడుతుంది. దక్షిణ లో

రెండు శైలులూ వాడబడటం కన్పిస్తుంది. అంతేగాక బళ్ళారి రెండు శైలులనూ కలిపే ప్రయత్నం కూడా చేశారు. దుర్గ ఆలయం లోని శిఖరం, బహుశా తర్వాతి కాలంలో కలుపబడింది, ఉత్తరభారత శైలికి చెందింది.

దుర్గ ఆలయానికి దగ్గరగా ఉండే మరో చిన్న ఆలయ సాంప్రదాయంగా ఉండే హుచ్చిమల్లిగుడి లో ఒక కొత్త లక్షణం ఉంది, అదే గర్భగృహానికి మరియు ప్రధాన హాలు కు మధ్యన ఉండే 'అంతరాళ'.

ఐహోలు లోని మేగుటి జైన ఆలయం (క్రీ.శ. 634) లో నిర్మాణ ఆలయాల విషయంలో ఎంతో ప్రగతి కనబడుతుంది. ఇది అసంపూర్తిగా ఉంది, ఆలయభాగం వెనుక గోడ నుంచి వేరు చేయబడింది. ఇదే కాలానికి చెందినది బాదామి లోని మాలెగిత్తి శివాలయం. ఇది చక్కని పొందిక తో ఘనం గా తీర్చబడింది.

చాళుక్య వాస్తు లోని తర్వాతి దశ పట్టడకల్ దేవాలయాల్లో కన్పిస్తుంది. ఇక్కడున్న పది ఆలయాల్లో నాలుగు ఉత్తరాది శైలి లో ఆరు దక్షిణాది శైలి లో ఉన్నాయి. ఉత్తరాది శైలి లో పాపనాథ ఆలయం (క్రీ.శ. 680); దక్షిణాది శైలి లో సంగమేశ్వర (క్రీ.శ. 725) మరియు విరూపాక్ష (క్రీ.శ. 740) ఆలయాలు పేర్కొన దగినవి.

పాపనాథ ఆలయం లో దాని ప్రణాళిక లను ఎలివేషన్ లనూ ఒకే విధంగా లోపాలు కన్పిస్తాయి.

ఆలయ నిర్మాణం లోని వివిధ భాగాల్ని ఒకదానితో ఒకటి సమన్వయం చేయడం లోని అస్పష్టత వల్ల ఈ (1) లోపాలు తలెత్తాయి. 90 అడుగుల పొడవున్న ఈ ఆలయం పొడవుకు తగ్గ ఎత్తు మాత్రం లేదు. పూర్తి ఉత్తరాది శైలి లో ఉన్న దీని శిఖరం మరీ (2) చిన్నగా పొట్టిగా ఉంటుంది. ఇక అంతరాళ మరీ (3) పెద్దగా దాదాపు అనుబంధ హాలు మాదిరి ఉంటుంది. బయటి గోడలు దగ్గర దగ్గరగా చేరి ఉన్న అనేక గూళ్ళ లో ఆలయాన్ని ప్రతిబింబించే ఆకారాలు ఉన్నాయి. ఉత్తరాది మరియు దక్షిణాది లక్షణాల్ని ఒకే నిర్మాణం లో కలపాలని (4) ప్రయత్నించిన తొలి ప్రయోగాల్లో ఈ ఆలయం ఒకటి. అయితే ఈ ప్రయోగం పెద్దగా విజయవంతం కాలేదు.

విరూపాక్ష దేవాలయం లో నిర్మాణప్రణాళిక, దాన్ని రూపొందించిన తీరు రెండింటిలో ప్రగతి కన్పిస్తుంది. రెండవ విక్రమాదిత్యుని రాణి నిర్మించిన ఈ ఆలయం కంచి లోని కైలాసనాథ ఆలయానికి ప్రత్యక్ష అనుకరణ అంటారు.

"బయట నించి విరూపాక్ష ఆలయాన్ని ఒక మొత్తంగా చూసినప్పుడు, కన్పించే రూపం లో గంభీరమైన అందం ఉంది." (bold beauty)

— పెర్సీబ్రౌన్

ఈ ఆలయం లో మధ్యనిర్మాణమే గాక ముందు భాగం లో విడిగా ఉన్న నంది ఉండడం మొత్తం నిర్మాణం

సరైన ద్వారం గల ప్రాకారం గోడ లా చుట్టబడి ఉండడం వలన ఈ ఆలయాలకి క్లిష్ట పథకం ఉందనిపిస్తుంది. (Comprehensive scheme) మండపం ముందు నించి ఆలయం వెనుక వరకు 120 అడుగుల పొడవున్న ఈ ఆలయంలో దాని భాగాలను సమన్వీకరించటాన్ని అధ్యయనం చేస్తే కలిగే మొత్తం ప్రభావం (total effect) ఆహ్లాదకరంగా ఉంటుంది. రాతి పని యొక్క భాగాన్ని శిల్పాన్ని పరిమాణం లోనూ గుణం లోనూ పెంచడం ద్వారా ఉపశమింప చేశారు.

ప్రధాన ఆలయం మండపం నుంచి వేరుగా ఉండి ప్రదక్షిణ మార్గాన్ని కలిగి ఉంది. స్తంభాల మండపాలకి మండపాల గోడలు, ఈ గోడలకి సరంధ్ర రాతి గవాక్షాలు ఉన్నాయి. చతురస్ర శిఖరం నిర్దిష్ట అంతస్తుల్లో చెప్పుకోదగ్గ ఎత్తు లేస్తుంది. బయటి గోడ ఉపరితలం (పిలాస్టర్స్) స్తంభాల ద్వారా అలంకృత గూళ్లు గా ఉంది. ఈ గూళ్లు కిటికీలలో, శిల్పాలలో మార్చి మార్చి అలంకరించబడ్డాయి. ఇక్కడ శివ, నాగ, నాగినులు, ఇంకా రామాయణ దృశ్యాలు శిల్పాలుగా చెక్క బడ్డాయి. దీనిని

"శిల్పం వాస్తుకళ లోకి నిరంతరంగా
ఆరోహణా క్రమం గా ప్రవహిస్తుంది......
ఏ మానవశిలయితే ఊహించి, తమ స్వహస్తాలతో
నిర్మించారో వారి ఆత్మలు ఇంకా లోకాన్నే
కాలం లోని అతి కొద్ది కట్టడాల్లో విరూపాక్ష
దేవాలయం ఒకటి"

అని పెర్సీబ్రౌన్ పండితుడు శ్లాఘించాడు.

సమీపం లోనే కప్పేశ్వ రాయుడు నిర్మించిన సంగమేశ్వరాలయం కూడా దాదాపు ఇలాగే ఉంటుంది, కాని దాని మండపం తెరిచి ఉంటుంది.

పశ్చిమ చాళుక్యులు కేవలం నిర్మాణ ఆలయాలే గాక రాతి వాస్తుకళ కూడా పోషించినట్లు బాదామి లోని గుహాలయ సమూహం చెబుతుంది. ఇందులో మూడు హైందవ, ఒకటి జైన గుహాలయాలు. ఇవి నాలుగు స్తంభాలు గల రాతిలో తొలచిన ఆలయాలు. స్తంభాల వరండా, స్తంభాల శాల (columned hall) మరియు చిన్న చతురస్ర గర్భగృహం రాతి లోకి లోతుగా తొలచబడింది – ఈ లక్షణాలు వీటన్నిటికి సామ్యం. ఇందులో వైష్ణవగుహాలయం (క్రీ.శ. 578) లో అనంత మీద కూర్చున్న విష్ణు, నరసింహ వరండా లో ఉంటారు. ఈ గుహాలయాల్లో ఉపరితలం గొప్ప సాంకేతిక అద్భుతం లా ఉంది. ప్రతి ప్లింత్ (plinth) మీద అనేక భంగిమల్లో అందంగా చెక్కబడిన 'గణాలు' చిత్రాలు లా నయనానందకరం గా ఉంటాయి. ఇవి తప్ప బయటివైపు ఏ హంగులు లేదు కాని లోపల మాత్రం గొప్ప వైభవం, మిక్కిలి జాగ్రత్త ప్రతి సూక్ష్మ విషయం లోనూ ప్రతిబింబిస్తుంది.

'ఎల్లోరా లోని కైలాసనాథ దేవాలయ ప్రతిభ
పట్టడకల్ లోని విరూపాక్ష దేవాలయముల
ప్రస్ఫుటమగుచున్నదని' ఫెర్గూసన్ పండితుడు
అభిప్రాయపడ్డాడు.

Q. Discuss the contributions of the Pallavas to the South Indian art. Was this art wholly indigenous?

Ans: * ద్రావిడ ఆలయ నిర్మాణ పద్ధతి క్రీ.శ. 6 వ శతాబ్ది నుంచి నేటిదాకా కొనసాగినది, ప్రాచీన గ్రీకుల దాని నుంచి ప్రాథమికంగా / మౌలికంగా/ మూల సిద్ధాంతం లో వేరు కాదు. ఆలయ హృదయ భాగం గా చిన్న <u>గర్భగృహం</u> ప్రధాన దేవుని విగ్రహాన్ని కలిగి ఉంటుంది. ఇది భక్తుల కోసం <u>మండపం</u> లోనికి తెరుచుకొని ఉంటుంది. వాస్తవంగా వేరే కట్టడం అయినా సాధారణంగా ఈ మండపం గర్భగృహం తో <u>అంతరాళ</u> ద్వారా కలుపబడుతుంది. మండపం లోనికి <u>అర్ధమండపం</u> ద్వారా రావచ్చు. గర్భగృహం పై సాధారణం గా <u>శిఖరం</u> ఉంటుంది, కట్టడపు ఇతర భాగాల నుంచి చిన్న చిన్న శిఖరాలు లేస్తాయి. ఈ మొత్తం కట్టడమంతా <u>దీర్ఘచతురస్ర ప్రాంగణం</u> లో ఉంటుంది. అందులో చిన్న చిన్న ఆలయాలు కూడా ఉండవచ్చు. ఈ కట్టడం సాధారణం గా ఎత్తైన మిద్దె మీద కట్టబడుతుంది.

చాళుక్య - పల్లవ కళలని పోల్చడం :

ఈ రెండు శైలులూ కూడా క్రమంగా వాస్తుకళను వడ్రంగం పద్ధతులనుంచి, రాతి-వాస్తుకళ పద్ధతులనుంచి విముక్తం చెయ్యడాన్ని ప్రదర్శిస్తాయి.

విషయ సూచిక పల్లవి. ఆకురాతి

Sl. No.	Name of the Topic	page No.
1.	సింధు నాగరికత విశిష్టత	1
✓2.	మగధ సామ్రాజ్య విజయానికి కారణాలు (Upto Ashoka)	11
✓3.	నందులవరకు మగధ సామ్రాజ్య ఉత్థానము	21
✓4.	మౌర్య సామ్రాజ్య పతనానికి కారణాలు	28
✓5.	అశోక ధర్మ	46
6.		

13.9.03 <u>The Indus Civilization</u>

సింధు నాగరికత పుట్టుక :

సింధు నాగరికత పుట్టుక మార్మికంగా తోస్తుంది/ మార్మికత లా కప్పివేయబడింది. కొందరు చరిత్రకారులకి హరప్పా నాగరికత మూల ఆరంభం నుంచి మొదలైనది, దానికి పూర్వాలెవ్వరూ లేరు. వారు చాలా త్వరితంగా దాదాపు శతాబ్ద కాలంలో శాస్త్రీ అభివృద్ధి ని సాధించారని చెప్పారు. అంటే వీరి ప్రకారం పట్టణ నాగరికత అంతకు ముందే తెలిసిన వలస పట్టణ నిర్మాతలు ఈ నాగరికత కర్తలు. దీన్ని సుమేరోలాంటి పట్టణ హరప్పానాగరికతకి సుమేర, మెసపటోమియా ప్రాంతాల్లోని పట్టణనాగరికతకి మధ్య పోలికలు చెప్పి బలపర్చుకున్నారు. అంతేగాక సింధు నాగరికత, సుమేరియన - ఈజిప్షియన నాగరికతలకు సమకాలీనమగుటచే సుమేరియా ప్రాంతవాసులు భారత దేశమునకు వలస వచ్చి ఈ నాగరికత స్థాపన కారకులయ్యారని ఫాదర్ హేరాస్ అభిప్రాయపడ్డాడు. కాని ఈ సిద్ధాంతాలను అసాధ్యమైందని వీలర్ వంటివారు ఖండించెను.

వృద్ధి చెందిన పట్టణ జీవితము, కాల్చిన ఇటుకలు, రాగి-కంచులతో చేసిన పాత్రలు, కుమ్మరి చక్రం వాడకం, చిత్రలిపి వంటి సాధారణ లక్షణాలు ఈ ప్రాచీన నాగరికతలన్నింటిలోనూ ఉన్నాయి.

కాని ఈ సామ్య/లక్షణాలను ఆధారంగా చెప్పడం / చెప్పలేమని అనిపిస్తుంది. ఎందుకంటే ఈ నాగరికతల మధ్య కొట్టొచ్చినట్లు కనబడే తేడాలు ఎన్నో ఉన్నాయి.

1) హరప్పా ముద్రలు చతురస్ర, దీర్ఘచతురస్ర ఆకారంలో ఉండే స్టియటైట్ బిళ్ళలు కాగా మెసపొటేమియన్ నాగరికతలో సిలిండర్ ముద్రల్ని మట్టి బిళ్ళల మీద దొర్లించేవారు.

2) సుమేరియన్లు కత్తుల్ని, బల్లెపు మొనల్ని అధిక సామర్థ్యం కోసం మధ్యలో (ribs) ఈనెల్లాంటి నిర్మాణంలో చేసేవారు. కాని హరప్పా నాగరికతల్లోని బ్లేడులు బదులుగా సులభంగా వంగిపోయేలా ఉండేవి.

3) హరప్పా ప్రజలు వారి పట్టణాల్ని చదరంగ

పద్ధతిలో గ్రిడ్ విధానంలో ఉండే వీధులు, డ్రైనేజి 3
పైపులు, చెత్తకుండీలు వగైరా కట్టుకున్నారు. కాని
మెసపొటేమియన్ నగరాలు అడ్డదిడ్డంగా విరిగినట్లు
ఉంటాయి.

4) హారప్పన్ నగరాల్లో మనకు పద్ధతిగా కాల్చిన ఇటుక, ఇటుక లతో కట్టిన స్నానవాటికలు, బావులు, మెట్లు వగైరా ఉన్నాయి. కాని మెసపొటేమియన్ నగరాల్లో ఇలాంటి గృహనిర్మాణం కనిపించదు.

5) మెసపొటేమియన్లు కాల్చిన ఇటుకల వాడకంలో హారప్పా నాగరికులంత నైపుణ్యం చూపలేకపోయారు.

6) హారప్పన్ల మృణ్మయ పాత్రలు మెసపొటేమియన్ల కంటే భిన్నమైనవి.

7) హారప్పన్ల లిపి కూడా మెసపొటేమియన్లు, ఈజిప్షియన్ల లిపి కంటే భిన్నమైనది.

8) హారప్పా నాగరికత మెసపటోమియన్, ఈజిప్షియన్ నాగరికతల వలే కంచు యుగానికి చెందినదైనప్పటికీ దాని ప్రజలు కంచు ను పెద్దమొత్తంలో వాడలేదు. దానికి తోడు సింధు నాగరిక ప్రజలు రాతి పనిముట్లు వాడటాన్ని కొనసాగించారు కూడా. దాంతో కొందరు పురాతత్వవేత్తలు సింధునాగరికతను చాల్కోలిథిక్ నాగరికత గా కూడా పరిగణించ యత్నించారు.

9) విస్తరణ పరంగా చూసినా సమకాలీన నాగరికతలేవీ కూడా సింధూనాగరికత అంత పెద్ద ప్రాంతంలో విస్తరించలేదు. హరప్పా నిర్మాణాలు 5 కి. మీ. వృత్తాకార పరిధిలో విస్తరించాయి. మెసపటోమియాలో, ఈజిప్టులో పట్టణ నిర్మాణాలు ఇంత వరకు వెలుగు చూడలేదు.

పైవాటి ఫలితంగా సింధూనాగరికత మెసపటోమియన్ నాగరికత నుంచి వచ్చిందనడం సరికాదు. మెసపటోమియన్ ప్రాంతం నుంచి వలస వచ్చిన వారే ఈ సింధూనాగరికతను నిర్మించారనడం నిరాధారమైందని తెలుస్తుంది.

కొందరు చరిత్రకారులు హరప్పానాగరికత భారత ఉపఖండానికి. క్రమపరిణామం గల చరిత్ర లేదు అంతర్గతమైనదని చెప్పారు.

"ఈ రెండు ప్రాంతాల్లో (మొహెంజొదారో, హరప్పా) ఇంతకు ముందు వెలుగులోకి వచ్చిన నాగరికత స్వీకరించబడిన నాగరికత కాదు, భారత గడ్డ మీద ఎన్నో తరాల నుంచి పాతుకుపోయిన ఎన్నో సహస్రాబ్దుల మానవ కృషి ఆకాంక్షల ఫలితం"

— సర్ జాన్ మార్షల్

"ఈ నగరాలు సింధు లోయలో మొ
కొన్ని శతాబ్దాల నుంచి ఉంటున్న ప్రజల చేత
కట్టబడ్డాయి. హరప్పా ప్రజలు తమ
నగరాల పథకం రూపొందించేనాటికే ముందుగానే
భారతీయులై పోయినవారు."

— ఎ. ఎల్. బాషం

కొందరు చరిత్రకారులు హరప్పా నాగరికత ఆర్యుల నిర్మితమని అంటారు.

"సింధు నాగరికత నిర్మాతలు ఆర్యులని, వారి
వేదబద్ధ / తర్కబద్ధ పర్యవసానమని
చెప్పేందుకు స్థూలంగా ఏ ఆధారాలూ
లేవన్న విషయం అంగీకరించాల్సి వస్తుంది."

— ఎ. డి. పుసాల్కర్

అయితే ఈ వాదాన్ని సమర్థించేందుకు ఏ ఆధారాలూ లేని కారణంగా దీన్ని హరప్పా నాగరికత పుట్టుకలో గల పలు వాదాల్లో ఒకటిగా మాత్రమే పరిగణించగలం.

కొందరు చరిత్రకారులు సింధు నాగరికత నాల్ సంస్కృతికి చెందిన బ్రాహుయి కొండల్లోని దక్షిణ ప్రాంత, ఝోబ్ సంస్కృతికి చెందిన క్వెట్టా కొండల ఉత్తర ప్రాంత, అమ్రి సంస్కృతికి చెందిన సింధుకి పశ్చిమంగా ఉండే మక్రాన్ తీర ప్రాంత, సింధ్, రాజస్థాన్, పంజాబు ప్రాంతాల నడుమ

తరిగాజని ఉత్తరాన వర్షాలపాలి లో తన
పుట్టుక తెలిసి, పొడుచి నమ్మారు. తవ్వకాల ద్వారా
బెలూచిస్తాన్ మొ॥ ప్రాంతాలలో చిన్న మానవ సమూహాలు
క్రీ.పూ. 3000 ప్రాంతం లో స్థిరపడినట్లు తెలుస్తుంది.

బెలూచిస్తాన్ లోని బోలాన్ కనుమ
పాదప్రాంతంలో జరిపిన తవ్వకాల్లో (మెహ్రెగర్హ్ వద్ద)
ఆ ప్రాంతం నిరంతరంగా దాదాపు 3000 సంవత్సరాల పాటు
మానవ నాగరికత చే ఆక్రమించబడి ఉండేదని
తెలుస్తుంది. అక్కడ 500 పొరలలో మానవపూర్వ దశ
శిథిలాలు విస్తృతంగా వెలికి చూశాయి. అవి క్రీ.పూ. 5000
ప్రాంతంలో గొర్రెలు, మేకలు పెంచే సంచార జాతులు, క్రీ.పూ. 3000
ల ప్రాంతంలో వ్యవసాయం చేసి, స్థిరపడిన గ్రామ జాతులు
సుబిస్తాయి. వారు స్వయం సమృద్ధి గల చిన్న గ్రామాలు
ఏర్పడి ఉండేవారు. రక్షణ ఆయుధాలు దొరకనందున వారు
శాంతియుతంగా జీవించి ఉండవచ్చు. ఇళ్ళు రాళ్లతో లేదా
మట్టి ఇటుకలతో కట్టుకునేవారు. వివిధ రకాల కుండలు చేసేవారు.
రాగి గురించి తెలుసు. వారిలో కొందరు మృతులను తగులబెట్టేవారు.
కొందరు పాతిపెట్టే ఆచారాన్ని పాటించారు. వారి
మతం 'అమ్మతల్లి' ని ఆరాధించటం చుట్టూ తిరిగేది.
శుభ సంస్కారాలలో ఆరాధన చేయబడుతుంది. అమ్మతల్లి
ఆరాధన ఎద్దు తో ముడిపడి ఉన్నది. కుల్లి సంస్కృతిలో
మృణ్మయ పాత్రల మీద చిత్రాల్లో ఎద్దు విరివిగా

కల్పిస్తుంది. ఈ లక్షణాలన్నీ ఈ సరళమైన ప్రాచీన సంస్కృతిలో 7
నేపథ్యం లాంటి అభివృద్ధిచెందిన హారప్పానాగరికతలో కల్పిస్తాయి.
మొహంజొదారో కు 40 కి.మీ. దూరంలో ఉన్న 'కోటదిజి'
వద్ద తవ్వకాలు బృహత్ రక్షణ గోడ నిర్మాణాన్ని, నివాసం
చుట్టూ చూపిస్తాయి. అక్కడ నివాస స్థలాల్లో అగ్ని
ధ్వంసం చేసిన ఆనవాళ్లు కూడా దొరికాయి. ఇవి కొంచెమించు
హారప్పా నాగరికత అభివృద్ధి చెందిన సమయానికి చెంది ఉన్నాయి.
రాజస్థాన్ లోని కాలిబంగన్ వద్ద తవ్వకాలు స్థిరమైన సైజు
గల మట్టి ఇటుకలతో కట్టిన ఇళ్లని, ఆవాస ప్రాంతం చుట్టూ
(rampart) ప్రాకారాన్ని వెలుగు చూపాయి. మొత్తంగా చూస్తే,
కోటదిజి, కాలిబంగన్ లలో దొరికిన మృణ్మయ పాత్రలు నాటి
ప్రజల మధ్య విస్తార సంబంధాన్ని సూచిస్తున్నాయి. ఈ పాత్రల
శైలి హారప్పా మృణ్మయ పాత్రల శైలి లో కలవడం చేత
పూర్వ హారప్పా దశ సంస్కృతిలో నుంచి హారప్పా దశ సంస్కృతి లోకి
కొనసాగింపు అనుబంధాలను బాగా తేటగా నిరూపించ
బడినది.

పూర్వ హారప్పా సంస్కృతిని కలిగియున్న మరికొన్ని
ప్రాంతాలు క్వెట్టా లోయ లోని 'డంబ్-సదాత్', పశ్చిమ సింధు
లోయలోని 'రెహ్మాన్ ధేరి', దిగువ సింధు లోయ లోని 'ఆమ్రి'
(చన్హుదారో సమీపం లో) మొ॥నవి.

అందువల్ల బెలూచిస్తాన్, సింధ్, రాజస్థాన్,
పంజాబ్ ప్రాంతాలలో వృద్ధి చెందిన పూర్వ హారప్పా/

హరప్పన్ త్రవ్వ సంకలనాలు నుంచి హరప్పా నాగరికత పరిణామం చెందినదని చెప్పవచ్చు.

ఏదైనా హరప్పానాగరికత యొక్క పుట్టుక గురించి కచ్చితంగా చెప్పలేము. హరప్పానాగరికత కచ్చితమైన పుట్టుక ఇంకా సందిగ్ధంలోనే ఉంది. లభించిన వ్యాపారపు వాటాలు, మట్టిఇటుకల ఇళ్లు మరి అక్షరాలతో నాణ్యాల హరప్పానాగరికత లో నాణ్యాలు గల ఆనవాళ్లు కూడా మనకు కనిపిస్తాయి. హరప్పా నాగరికత యొక్క కచ్చితమైన పూర్వీకులెవరో ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు. కొందరు చరిత్రకారులు ఈ శిల్పాలు చాలా తక్కువ కాలం అంటే దాదాపు 500 సంవత్సరాలు మాత్రమే ఉన్నాయని తెలిపారుగా వాటిని గుర్తించేందుకు తగిన ఆధారాలు దొరకలేదని ప్రచారాలు చేస్తున్నారు. మొహెంజొదారో హరప్పాల కిందివారల విజయవంతమైన తవ్వకాలు కోసం [ఇవి నేల కింద మునిగిపోయి ఉన్నాయి], హరప్పా లిపి కనుగొనబడటం కోసం దాని ద్వారా ఈ ప్రశ్నలకు సరైన సమాధానం పొందేందుకు మనం ఇంకా ఎదురు చూడాల్సి ఉంది. అయితే నిస్సంశయంగా చెప్పదగిన ఒక అంశం మాత్రం హరప్పానాగరికత యొక్క భారతీయత.

* హరప్పా నాగరికత పుట్టుకను దాని ముగింపు లాగానే వివరించటం కష్టమైనది. బెలూచిస్థాన్, కాలిబంగన్, రాజస్థాన్ లలో హరప్పా పూర్వ జనావాసాలు ఎన్నో లభించాయి. హరప్పా నాగరికత ఈ దేశీయ జనావాసాల నుండే పరిణామం చెంది ఉండినను వీటికి ఉచ్ఛస్థితిలో ఉన్న హరప్పా నాగరికతకూ సంబంధం స్పష్టంగా తెలియడం లేదు. ఉపఖండం లో హరప్పా నాగరికత వికాసానికి బయటి (ప్ర)భావాలు కూడా తెలియడం లేదు. మెసపటోమియన్ నగరాలతో సంబంధాలు హరప్పా సంస్కృతి వృద్ధికి కొంత ప్రేరణ ఇచ్చి ఉండవచ్చు. కాని హరప్పా సంస్కృతి యొక్క భారతీయత మీద ఏ అనుమానాలూ అవసరం లేదు.

సమకాలీన పశ్చిమ ఆసియా సంస్కృతుల నుంచి కొన్ని రీతులు హరప్పా నాగరికత ను వేరుపరుస్తాయి.

→ బహుశా క్నాసస్ లోని క్రీటు లో తప్ప ప్రాచీనంలో ఎక్కడా కూడా హరప్పావారి వలె అద్భుతమైన డ్రైనేజి వ్యవస్థను ఎవరూ ఆనాటి పశ్చిమ ఆసియా వారు కూడా చూపలేకపోయారు.

→ హరప్పనుల ముద్రలు స్థానిక కళలు ప్రపంచానికి ప్రతిబింబిస్తాయి.

→ ఈజిప్షియన్, మెసపటోమియన్ల లాగా ఏ సామ్యమూ లేని సొంత "లిపిని" హరప్పనులు అలవర్చుకున్నారు.

[illegible] *

[illegible]

[illegible]

* [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] ←

[illegible]

[illegible]

[illegible]

[illegible] ←

[illegible]

[illegible] ←

[illegible]

Chapter - 7

Rise of Magadha

Q1 Analyse the causes of the success of the Magadhan imperialism upto the reign of Ashoka the Great. (2001)

Ans: ప్రాచీన కాలం లో ఆధునిక బీహారు ప్రాంతంలో ఆవిర్భవించిన, షోడశ మహాజనపదాల్లో ఒకటైన మగధ రాజ్యం క్రమంగా ఎదిగి మౌర్యుల కాలం లో ఒక భారత సామ్రాజ్యంగా అవతరించిన తీరు అద్భుతం. దీనికి మగధనేలిన పలువురు రాజుల సామ్రాజ్యకాంక్ష, పాలనా సామర్థ్యం తో పాటు పలు భౌగోళిక, ఆర్థిక, సాంఘిక కారణాలు ప్రముఖ పాత్ర వహించాయి.

1) మగధనేలిన రాజుల సామ్రాజ్య కాంక్ష:

తొలి ప్రముఖ మగధరాజు బింబిసారుడు (క్రీ.పూ. 547-495) రాజనీతిజ్ఞతను ప్రదర్శించి దౌత్యనీతి ద్వారా, వైవాహిక సంబంధాల ద్వారా, ఇరుగు పొరుగు రాజ్యాల మైత్రి వహించి తన ఆధిపత్యాన్ని పెంపొందించుకున్నాడు. కాశీ కట్నంగా పొందాడు. అంగ రాజ్యాన్ని జయించాడు.

ఇతని తరువాత అజాతశత్రువు (క్రీ.పూ. 495-464) కోసల, వైశాలి, కాశీని పూర్తిగానూ ఆక్రమించాడు, తద్వారా

ఆంధ్ర కంటే మిన్నగా సామ్రాజ్య కాంక్ష చూపాడు.

ఇతని తర్వాత శైశునాగ వంశస్థుడు శిశునాగ (క్రీ.పూ.   ) అవంతి, వత్సలను మగధరాజ్యానికి చేర్చాడు.

గొప్ప రాజ్యాన్ని స్థాపించాలన్న తరహాలో నంద వంశస్థుడు మహాపద్మనందుడు (క్రీ.పూ. 362 -   ) కోసల రాజ్యాన్ని పూర్తిగాను, కళింగ, చాందేర [గోదావరి ప్రాంతం] కుంతల (దక్షిణ బొంబాయి మరియు వాయువ్య మైసూరు) ప్రాంతాల్ని మగధ కు కలిపాడు.

మౌర్యవంశస్థాపకుడు చంద్రగుప్త అలెగ్జాండర మరణించిన తర్వాత అతని గవర్నర్ల మధ్య సత్రపుల తిరుగుబాటును ఆసరాగా చేసుకొని పంజాబు నాక్రమించాడు. మగధ రాజైన తర్వాత సింధు, సౌరాష్ట్రలను జయించాడు. దక్షిణాపథ దిగ్విజయ యాత్ర చేసి తమిళనాడులోని తిరుచిరాపల్లి వరకు
కొందరు దక్షిణాన్ని జయించింది బిందుసారుడు
-అని అంటారు తన సేనల్ని నడిపాడు (x) సెల్యూకస్ ని ఓడించి కాబూల్, కాందహార్, బెలూచిస్తాన్, హెరాట్ ప్రాంతాలను మగధరాజ్యానికి కలిపాడు. (Arachosia, Kabul, and Gedrosia) దాంతో కామరూప, కళింగ, తమిళనాడు తప్ప మిగిలిన భారతదేశమంతా మగధరాజ్యం విస్తరించింది. (క్రీ.పూ. 322 నుంచి 298)

ఇక అశోకుని కళింగ విజయం (క్రీ.పూ. 261) తో మగధసామ్రాజ్యం విస్తీర్ణం లో పరాకాష్ఠ కు లేదా అత్యున్నత స్థాయి కి చేరింది.

2) రాజులు సుస్థిరత & సమర్థవంతమైన పాలనకు తీసుకున్న చర్యలు :-

మగధ రాజ్య అదృష్టం కొద్దీ దాని రాజులు పలువురు కేవలం ఆక్రమణలకే పరిమితం కాక సామ్రాజ్య సుస్థిరత & సమర్థ పాలన మీద దృష్టి పెట్టడం దాని విజృంభణకు ముఖ్యంగా దోహదమైంది.

బింబిసారుడు తన మహామాత్రులనే ముఖ్య అధికారుల్ని పాలన, న్యాయ, సైనిక విభాగాలు గా (1) చేసి ప్రత్యక్ష పాలనా వ్యవస్థగా (2) చేసేవాడు, మహామాత్రులపై మంచి నియంత్రణ (3) కలిగి ఉండేవాడు. మంచి పాలన కు రహదారుల నిర్మాణావశ్యకత (4) బాగా గుర్తించాడు. న్యాయ నియమావళి (5) రూపొందించాడు.

నందులు ప్రభుత్వాధికారుల చేత పద్ధతి ప్రకారం పన్నులు (1) వసూలు చేయించేవారు. కోశాగారం ఎప్పుడూ సమృద్ధిగా ఉండి నందుల సంపద వైభవం నుడికారమయ్యింది. కాలువలు నిర్మించి (2) నీటిపారుదల వసతుల్ని మెరుగుపర్చారు.

ఇక మౌర్యుల పాలన అందునా వారి నగరపాలన గొప్పదనం జగమెరిగినదే. ఇలా మగధ రాజులు తమ మంచి సామ్రాజ్య విస్తరణలతో పాటు సుస్థిరత, సమర్థపాలన సమన్వయం తో / ఏకకాలం లో చేపట్టడం తో మగధ రాజ్యం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదిగింది.

3) మగధ రాజ్య సైనిక ఆధిక్యత :

ఆది నుంచి మగధ కు మిగిలిన

భారత రాజులపై సైనికాధిక్యత ఉంది. చతురంగ బలాల్లో భాగమైన గజబలం మొదట్లో మగధరాజులకే మాత్రమే ప్రత్యేకమైన బలంగా ఉండేది. భారత రాజులందరిలో సిద్ధ (స్థిర) సైన్యాన్ని (standing army) అట్టిపెట్టుకున్న ఏర్పరచుకుంది మగధ రాజులే. సైనిక వృత్తి ని వృత్తిగా స్వీకరించేలా ఏర్పర్చింది మగధ వారే. మగధరాజుల సైనిక ఆయుధాల సాంకేతిక నిపుణత అజాతశత్రువు ప్రయోగించిన (లిచ్ఛవీలతో యుద్ధమప్పుడు) మహాశిలాకంటక - [రాళ్లను విసిరే ఆయుధం], 'రథముసల' - [కొరడాలు అమర్చబడిన ఈ రథం తనంతట తాను మనుష్యులను ఊచకోత కోయగలదు] స్పష్టంగా వాటి ద్వారా తెలుస్తుంది.

అయితే సమర్థమైన రాజుల కి అంతగా లేని మధ్యకాలంలో (x) చాలా మంది అసమర్థరాజులు పాలన కి వచ్చినా మగధ సైన్యం మాత్రం తగ్గలేదు. అందువల్ల రాజుల గొప్పదనం మాత్రమే గాక బలమైన ఇతర కారణాలు కూడా అందుకు దోహదం చేసి ఉండాలి.

(x) [అజాతశత్రువు క్రీ.పూ. 464 తో మొదలుకొని మహాపద్మనంద క్రీ.పూ. 362 నాటి కి గాని రాలేదు.]

4) భౌగోళిక ఉనికి:

భౌగోళికంగా మగధ వ్యూహాత్మక స్థానం లో ఉంది.

(1). మగధుల తొలి రాజధాని 'రాజగిర' ఐదు కొండల

సమూహాం చే చుట్టబడింది. ఫిరంగుల లాంటివేవీ లేని 15
ఆ కాలంల్లో ఈ రాజగృహ రాజగిర అభేద్యం/దుర్భేద్యం గా
నిలిచింది. క్రీ.పూ. 5 వ శతాబ్దం లో మగధరాజులు
పాటలీపుత్రానికి తమ రాజధాని మార్చారు. ఇది
గంగ, గండక్, సోన నదుల సంగమం వద్ద ఘాగ్రా నది మరోవైపు
ఉండగా సహజమైన 'జలదుర్గం' గా భాసిల్లింది. శత్రువులకి
నదులు దాటి ఆక్రమించడం కష్టం, కాని మగధ కి
దాని పైనుంచి నాలుగు వైపులకూ వ్యాపారాలు రవాణా.
చేయడానికి అనువుగా ఉండేది.

(2). మగధ మధ్యగంగామైదాన కేంద్రం లో ఉండేది.
కొన్ని అడవులు నరికేసాక అధిక ఒండ్రునేలలు-
మిక్కిలి సారవంతమైనవి మగధ కి దక్కాయి. అధిక
వర్షపాతం వలన నీటిపారుదల సౌకర్యాలు లేకుండానే
చక్కని పంటలు పండేవి. బౌద్ధ రచనల వల్ల వీరు
అనేక రకాల వరి పంటల్ని పండించేవారని తెలుస్తుంది.
రైతులు అధిక పంటలు పండించటం వల్ల రాజులకి
అధిక భూమిశిస్తు లభించేది.

(3). మగధ కి తూర్పున గల అడవుల నుంచి
ఏనుగులు లభించేవి. శత్రుకోటల్ని ఛేదించటానికి,
బురద మార్గాల్లో సైతం సైన్యం పయనించటానికి
ఇవి బాగా తోడ్పడేవి.

(4). మగధ రాజ్యం ఇనుము నిల్వల కి సమీపంలో

ఉండడం దాని విజయానికి బలమైన కారణం. ఈ ఇనుము ఉక్కుల ఆయుధాల తయారీ కి గంగ ప్రవాహయ విస్తరాల ఆ తోడా తోడ్పడింది. ఈ సందర్భంగా ఇనుము నిల్వలు దగ్గరలో గల అవంతి మగధ ల వంద సంవత్సరాల పాటు గట్టి పోటీ ఇవ్వడం గమనించ దగినది.

5. తూర్పున గల దట్టమైన అడవులు ఏనుగుల, వంటివాటికి మంచి ఆలవ అందించేవి.

• రాగి నిల్వలు అందుబాటులో ఉండడం, దక్షిణ బీహారు ప్రాంతాలలోని అడవులు దగ్గరగా ఉండడం కారణంగా తొలి మగధ రాజులు గంగా లోయలోని అతి సారవంతమైన భూముల్లో గాక కొంచెం ఏకాంత ప్రాంతంలో తమ రాజధాని కలిగి ఉండడానికి మొగ్గు చూపారు. అయితే తర్వాతి కాలంలో ఉత్తరాపథాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి గానూ రాజధాని పాటలీపుత్రానికి మార్చారు, అదే జలదుర్గం కావడం విశేషం.

6. గయ అవతల ఆగ్నేయంలో ఉన్న విలువైన పుష్కలమైన రాగి, ఇనుము నిల్వలు మగధ అధీనంలో ఉండడం.

ఆర్థిక కారణాలు :

- కాశీ, అంగ మగధరాజ్యం లో భాగమైన తర్వాత మగధ కు అతిపెద్ద వర్తక మార్గం పై ఆధిపత్యం ఏర్పడింది. తూర్పుతీర రేవులలో, ఆగ్నేయ ఆసియా దేశాలతో ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలు కి అవకాశం ఏర్పడింది.
- అడవుల వలన ఏనుగు దళాలు, రాగి-ఇనుము నిల్వలు వల్ల ఆ లోహాల వస్తువులు, మంచి వర్తక సరుకులయ్యాయి.
- లోహాల ద్వారా నాణేల తయారీ వాడకం మగధ రాజ్యానికి లాభదాయకమైంది.
- సరుకుల అమ్మకం మీద సుంకాల ద్వారా, వర్తక మార్గంలో విధించే ఇతర పన్నుల ద్వారా మగధ మంచి ఆదాయం సంపాదించేది, ఇది స్థిర సైన్యాన్ని పోషించేందుకు బాగా వినియోగపడేది.

6) సాంఘిక కారణాలు :

- మగధ సమాజం యొక్క సనాతనరహిత భావాలు మరో కారణం. మగధ సనాతన బ్రాహ్మణులు తక్కువగా హీనంగా పరిగణించే కిరాతులు, మగధులు మొ|| వారితో నిండింది. అయినా వైదికులు వచ్చినపుడు జాతుల సంగమం హాయిగానే జరిగింది. ఎప్పుడైతే ఆర్య ప్రభావానికి గురైన ఇతర రాజ్యాల కంటే తక్కువ వైదికుల రాకని చూసిన మగధ మంచి ఉత్సాహంతో ఉండేది. అప్పటికి ఆర్యుల శక్తులు వినియోగింపబడి ఉంటాయి. కాబట్టి వైదికుల

చీ లీలగా ప్రభావితం కాని ఈ మగధ ప్రజలు తమ శక్తులతో విజృంభించాల్సిన తరుణం వచ్చి మగధ ఎదిగింది.

"సనాతన బ్రాహ్మణాల్లోని సంప్రదాయాలు విధించిన సాంఘిక నియమాలు అంతగా లేకపోవడం, మగధలో బలం పొందిన బౌద్ధ, జైనాల సార్వజనీనత తప్పకుండా ఈ ప్రాంత రాజుల దృష్టి ని విశాలం చేసి ఉండాలి మరియు దాన్ని విశాల సామ్రాజ్య కేంద్రం గా మలచి ఉండాలి"

— History and Culture of the Indian People.

- సాంఘికంగా ప్రజలు సమర్థంగా ఉన్నారు. గతంలో తరచూ చిన్న చిన్న యుద్ధాల వల్లనూ కొన్ని యాగాల పేరుతో తెగల మధ్య సంఘర్షణ, వాణిజ్యం, కోలాహలం వేరుండా) వంటి ని దోచుకోవడం చేసేవారు. ఇవన్నీ మానాలంటే శాంతి రావాలి, దానికి సువిశాల సామ్రాజ్యం కావాలని అందుకే ప్రజలు కోరుకున్నారు.
- వర్తకులు దారి దోపిడీలు లేకుండా సమర్థంగా రక్షణ ఇవ్వగలిగేది పెద్ద సామ్రాజ్యమేనని తలిచారు. పైగా విశాల సామ్రాజ్యం బాటే ఉంటే వర్తకులకి

రవాణా సుంకాలు / సరిహద్దు సుంకాలు తగ్గటాయి. అదేగాక వారి సరుకులకి మార్కెట్ విస్తరిస్తుంది. అందువల్ల వర్తకులు బాగా సామ్రాజ్యస్థాపనకు అనుకూలంగా ఉన్నారు.

• తొలి మగధరాజులకి వారి సమకాలీనం లో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యమైన పర్షియన్ అఖెమెనిడ్ సామ్రాజ్యం తో మంచి సంబంధాలుండేవి. అందువల్ల వీరి సామ్రాజ్య విస్తరణా విధానాలకి పర్షియనులు కొంత వరకూ స్ఫూర్తి నిచ్చి ఉండవచ్చుని ఎ.ఎల్. బాషం అభిప్రాయపడ్డారు.

ఈ కారణాలన్నిటి వలనూ మగధ ఇతర రాజ్యాల్ని ఓడించటం లో విజయం సాధించి తొలి భారతీయ సామ్రాజ్యం గా అవతరించగలిగింది.

add

"బింబిసార, అజాతశత్రుల పాలనా విషయాలు గంగ ప్రవాహమార్గం లో ఎంత విలువైతే అంత ఆక్రమించుకోవాలన్న ఒక నిర్దిష్ట విధానానికి ఆధారాన్నిస్తాయి."

— ఎ.ఎల్. బాషం.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

"Q." Trace the rise of Magadhan imperialism upto the times of the Nandas with particular reference to its policy towards the non-monarchical States. Discuss the factors that contributed to its success. (1990)

Ans: క్రీ.పూ. 6వ శతాబ్దం నాటి షోడశమహా జనపదాల్లో అగ్రగణ్యంగా ఉన్న మగధరాజ్యమే తొలి భారత మహా సామ్రాజ్యం గా అవతరించింది. నాటి మగధ, ఆధునిక బీహారు దక్షిణం లో పాట్నా, గయ ప్రాంతాలలో ఉండేది. మగధ నేలిన ప్రముఖ రాజవంశాలుగా హర్యాంక, శైశునాగ, నంద, మౌర్య వంశాలను చెప్పవచ్చు.

<u>హర్యాంక వంశము</u> :

<u>బింబిసారుడు</u> (క్రీ.పూ. 547-495) తొలి గొప్ప హర్యాంక పాలకుడు. ఇతడు కోసల రాజపుత్రి కోసలదేవి ని వివాహమాడి 'కాశీ' ని కట్నంగా పొందాడు. వైశాలి రాజపుత్రి చెల్లన ను, విదేహ రాజపుత్రి వాసవి ని, మద్ర రాజపుత్రి క్షేమ ను వివాహం చేసుకొని ఈ వైవాహిక సంబంధాల ద్వారా ఇంకా అవంతి రాజు ప్రద్యోతనుడు అనారోగ్యం తో ఉన్నప్పుడు తన సొంత/వ్యక్తిగత వైద్యుడైన జీవకుని అతని సేవకు పంపడం మొ॥ దౌత్య విధానాల ద్వారా బింబిసారుడు ఇరుగు పొరుగు రాజ్యాల మైత్రి వహించి తన ఆధిపత్యమును పెంపొందించుకొనెను. తదుపరి ఇతడు అంగ రాజ్యము పై దండెత్తి బ్రహ్మదత్తుని ఓడించి దానిని ఆక్రమించి తన రాజ్య భూభాగాన్ని

రాజ ప్రముఖత ని చేశాడు.

బింబిసారుని రాజ్యం లో యుద్ధం లో లేక ని ఆక్రమించుకోవడం, వైవాహిక సంబంధాల ద్వారా కొత్త ని పొందడం లో మగధ రాజ్య విస్తరణ విధానం మొదలైందని చెప్పవచ్చు.

బింబిసారుని రాజ్యం 300 లీగుల విస్తీర్ణం గలదని, సంపద్వంతమైన 80,000 గ్రామాలు ఉండేవని తెలుస్తుంది. గ్రామాలు వాటి సొంత సభల చేత (gramakas) లేక gramakas "గ్రామికులు" అనే పెద్దలు చేత పాలించబడేవి. భూమిశిస్తు పన్నులు ఈ గ్రామికుల బాధ్యత, ఈ పన్ను ని ప్రత్యేక అధికారులు రాజు కోశాగారం చేర్చేవారు. రాజు వద్ద కొంత అధికారులైన మహామాత్రుల్లో పాలన, న్యాయ, సైనిక విభాగాలు గా చేసి రాజు వారిపై మంచి నియంత్రణ గలిగి పాలించేవాడు. వారి సలహాని రాజు పట్టించుకునేవాడు కాదు. న్యాయ నియమావళి ఉండేది. రహదారులు ద్వారా మంచి పాలన కి ఎంతో అవసరమని గుర్తించాడు.

అజాతశత్రువు (క్రీ.పూ. 495 - 464)

తన తండ్రి బింబిసారుని వధించి సింహాసనాన్ని ఆక్రమించాడని బౌద్ధ రచనలు తెలుపుతున్నాయి. ఇతడు తండ్రి సామ్రాజ్య విస్తరణ విధానాన్ని మరింత తీవ్రంగా అమలు చేశాడు. బింబిసారుని మరణం తో/ వార్త కు తట్టుకోలేక అతని భార్య కోసలదేవి మరణించింది. అజాతశత్రు అవమానకు

అప్పటికే సవతుం తల్లియైన కోసలదేవి సోదరుడు ప్రసేనజిత్తు తన సోదరి మరణం తో కట్నంగా ఇచ్చిన కాశీ ని వెనక్కి తీసుకున్నాడు. దాంతో ఇరు రాజ్యాల యుద్ధం మొదలైంది. తటస్థంగా ఉన్న ఉత్తర, వాయువ్య (మగధ కి) గణతంత్ర తెగలు లిచ్ఛవులు శత్రువుల తో ఒప్పందం కుదుర్చుకుని కాశీ-కోసల పక్షం చేరారు. అందువల్ల అజాతశత్రు కేవలం శ్రావస్తి వాసులను మాత్రమే గాక వైశాలి వజ్జిలు / వృజ్జిలు కుశీనగర - పావాపురి ల మల్ల తెగల వారితో కూడా తలపడవాల్సి వచ్చింది. వృజ్జిలను అడ్డుకోవడానికి గాను మగధరాజు పాటలిగ్రామ కు కోట కట్టించాడు, ఇదే తర్వాత పాటలీపుత్రం గా ఎదిగింది.

అజాతశత్రు కి ప్రసేనజిత్తు కు మధ్య దీర్ఘకాలం అనిశ్చయం గా యుద్ధం జరిగి చివరికి ఉదాన ఒప్పందం ప్రకారం మగధ కి కాశీ దక్కింది, అజాతశత్రు ప్రసేనుని కూతురు వజీర ను వివాహమాడాడు.

రాచరికేతర రాజ్యాల పై మగధ విధానం:

కాశీ ని పొందాక అజాతశత్రు తూర్పుభారతం లో గల గణరాజ్యాల పై దృష్టి సారించాడు. ఈ గణరాజ్యాలు శక్తివంతమైన సమ్మేళనం గా ఏర్పడి ఉన్నాయి. అందువల్ల తూర్పుభారతం లో మగధ ఆధిక్యతను స్థాపించేందుకు

మగధ ఈ సమ్మేళనాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. వీరితో
అజాతశత్రు యుద్ధం చేయడానికి కారణాలు అనేకం ప్రచారంలో
ఉన్నాయి. వైశాలిలో ఆశ్రయం పొందుతున్న వాళ్ళ, వేహల్ల
లను వారి వద్ద గల విలువైన కానుకల్ని అప్పగించడానికి
చేటక, వైశాలి రాజు నిరాకరించాడు. ఆ కానుకలు ప్రసిద్ధ
రాజ ఏనుగు, ఆభూషణ సంతహారం. అజాతశత్రు భార్య పద్మావతి
ఒత్తిడి మేర వీటిని కోరాడు. రెండవది గంగానది
పై గల ఒక రేవు వద్ద విలువైన రత్నాల నిధి సంపదంలో
లిచ్ఛవీలు మోసం చేశారు. ⊗ కాని విలీనమైన
సామ్రాజ్యకాంక్ష గల శక్తిమంతుడైన అజాతశత్రువు
పెరుగుతున్న గణరాజ్యం గొంతులో ముల్లులా ఇబ్బంది
గా తోచింది, దాన్ని అంతం చేయాలనుకోవడమే వారి
వైరానికి అసలు కారణమని చెప్పవచ్చు. వజ్జీల
సమ్మేళనానికి లిచ్ఛవీలు అధిపతులు, వీరు చాలా
శక్తివంతులు. వారి శక్తి వారి ఐక్యతలో ఉందని గ్రహించి
సునీధ, వస్సకార అనే మంత్రుల్ని వారిలో / లిచ్ఛవీ
ప్రముఖుల్లో విభేదాలు రేపేందుకు నియమించాడు.
మూడేళ్ల తర్వాత ఈ మంత్రులు ఫలితం సాధించారు.
అప్పుడు అజాతశత్రు యుద్ధం చేశాడు. కాశీ-కోసల
లిచ్ఛవీలకి సాయం చేసినట్లు తెలుస్తుంది. అజాతశత్రు
మహాశిలాకంటక - రథ ముసల యుద్ధం,

⊗ గూఢచారులతో అజాతశత్రువు ముఖ్య ప్రేరణ కారణాలుగా వజ్జి కథలు ప్రచారంలో ఉన్నాయి.

రథముసలం – వీటిచే బిగించబడిన ఈ రథం శత్రు సైన్యాన్ని నిర్మూలన చేస్తుంది. 16 సంవత్సరాల పాటు సాగిన ఈ దీర్ఘయుద్ధంలో చివరకు లిచ్ఛవీలు జయింపబడి మగధలో విలీనం చేయబడ్డారు.

కోసలని లొంగదీయడం, ఇతర పొరుగు ప్రాంతాల్ని విధేయుల్ని చేయడం, వైశాలి-కాశీ అను మగధలో కలిపివేయడం ద్వారా అజాతశత్రు మగధ సామ్రాజ్యానికి బలమైన పునాదులు వేశాడు. అజాతశత్రు వారసుల కాలంలో అవంతి మగధకు ప్రమాదంగా పరిణమిస్తూ వచ్చింది.

శిశునాగుని కాలంలో అవంతి ప్రద్యోతముని శక్తి పూర్తిగా [illegible] అణిచివేయబడింది. విస్తరిస్తున్న మగధకు అవంతి కలుపబడింది. వత్స, కోసలలు కూడా కలుపబడ్డాయి. ఫలితంగా ఉత్తర భారతంలోని ముఖ్య రాజ్యాలన్నీ మగధ అధీనంలోకి వచ్చాయి.

నందవంశ స్థాపకుడైన మహాపద్మనందను తొలి భారత చక్రవర్తిగా చెబుతారు. క్షత్రియజాతిని అంతం చేసిన వాడని, రెండవ పరశురాముడని, దేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం కిందకు తెచ్చాడని అంటారు. మహాపద్మ అంతం చేసిన క్షత్రియ వంశాలుగా ఇక్ష్వాకులు, పాంచాలులు, కాశీలు, హైహయులు, కళింగులు,

అస్మకులు, కురు, మైథిలీలు, సూరసేనులు, వీతిహోత్రులు మొ॥ వారు చెప్పబడ్డారు. కథాసరిత్సాగరం లో అయోధ్యలో నందరాజు స్కంధావారం చెప్పబడింది. అంటే కోసల నందరాజ్యం లో ఉండేదని తెలుస్తుంది. హాథిగుంఫా శాసనం ద్వారా నందరాజు కళింగను జయించాడని తెలుస్తుంది. ఇందులోనే నవనంద దేహ్రా నగరం వర్ణించబడడాన్ని బట్టి దక్కను లో కొంత భాగం నందరాజ్యం లో ఉండేదని తెలుస్తుంది (గోదావరి దగ్గర నాందేడ్) మైసూరు లోని కొన్ని శాసనాల ద్వారా నందులు కుంతల (దక్షిణ మహారాష్ట్ర, వాయువ్య కర్ణాటక) ను ఏలినట్లు తెలుస్తుంది. గ్రీకు రచయితలు విశాల నంద రాజ్యాన్ని ప్రస్తావించారు. వారి రచనల వల్ల నంద రాజ్యం వదులుగా ఉన్న సామ్రాజ్యం కాదని గట్టి పునాదులు గల బలమైన రాజ్యమేనని తెలుస్తుంది. గ్రీకులు నందులకు 20,000 అశ్వదళం, 2,00,000 కాల్బలం, 2000 రథాలు మరియు 3000 ఏనుగులు ఉన్నట్లు వర్ణించారు.

కారణాలు ముందు సమాధానం లోనే కుదించి రాయాలి.

Q. మౌర్య సామ్రాజ్య పతనానికి గల కారణాలు వివరించండి. అందులో అశోకుని పాత్ర ను చర్చించండి.

Ans: ప్రాచీన భారత సామ్రాజ్యమైన మౌర్య సామ్రాజ్యం అశోకుని కాలంలో అత్యున్నత స్థితి పొందినను అతని మరణానంతరం కేవలం అర్ధశతాబ్ది లోపే అంతమవడం చారిత్రక సత్యము. దీనికి గల కారణాలపై చరిత్రకారులలో అనేక భిన్నాభిప్రాయాలున్నాయి.

రాజకీయ కారణాలు:

1) అసమర్థ వారసులు: అశోకుని మరణానంతరం సామ్రాజ్యం అతని కొడుకులు పంచుకోవడం ద్వారా ముక్కలైనట్లు తెలుస్తుంది - పురాణాలు, అవదానాలు, జైన గ్రంథాల ద్వారా.

చంద్రగుప్త, బిందుసార, అశోకుల పాలనను కఠిన నియంత్రణ/పర్యవేక్షణ అవసరమయ్యేలా రూపొందించారు. కాని వారి తర్వాత వారసులు అతి వేగంగా మారటం చేత వారికి పాలనలో స్థిర పడేందుకు, చర్యలు/కార్యకలాపాలు అమలు చేసేందుకు అవకాశం దక్కలేదు. అదీగాక వంశపారంపర్య రాజ్యాలు దాని రాజు సామర్థ్యం మీద ఆధారపడి ఉంటాయి, ఈ విషయంలో అశోకుని వారసులు

అంత సమర్థులు కారు. వారు సామ్రాజ్య రాజధానిగా బలహీన పడ్డారు, దాంతో రాజ్యం పాలన, ఆర్థిక, సైనిక నియంత్రణను కూడా కోల్పోయింది.

2) ఆనాటి వారసులకి అశోక ధర్మాన్ని కొనసాగించటం వద్దా అది పెద్ద సమస్య అయ్యింది. అది సంప్రదాయేతర ప్రభుత్వ విధానం. దీన్ని అమలు చేయడానికి అధికారులు సంక్లిష్ట సామాజిక సమస్యలపై అవగాహన ఉండాలి. అది ఆనాటి వారసుల్లో లేదు.

3) అశోకుడు నియమించిన 'ధర్మమహామాత్రులు' ఆనాటి పాలన వ్యవస్థలో అతిశక్తివంతులు, అనధికార దారులు అయ్యారు. ధౌలి, జౌగడలలో వీరి కోసం ఉద్దేశించిన శాసనంలో అశోకుడు న్యాయం, మానవత్వంతో ఉండాలని అనుచితంగా ఉండరాదని నిర్దేశించాడు. కాని ఆనాటి వారసుల కాలంలో వీరికి అడ్డు అదుపు లేకుండా పోయింది.

4) ధర్మమహామాత్రులు లాంటి గల మొత్తం ఉద్యోగస్వామ్యం లో వ్యవహారిక్యమే కష్టంగా పరిణమించింది. మౌర్యపాలన లో చక్రవర్తి (ప్ర) భుత్వోద్యోగులందరిలో ప్రత్యక్ష సంబంధాలు కలిగి నియంత్రించాల్సి ఉండేది. దీనివల్ల చక్రవర్తి బలహీనుడయితే సహజంగానే మొత్తం పాలన కూడా బలహీనపడుతుంది. ఆనాటి వారసుల కాలం లో ఇదే జరిగింది. ఒకసారి కేంద్రం

బలహీన పడటం లో ప్రాంతీయ స్థాయి లో స్వాతంత్ర్యాన్ని బలపడుతుంది.

5) మౌర్య చక్రవర్తి రాజ్యాధికారుల్ని వ్యక్తిగతంగా ఎంపిక చేసుకునేవారట. దాంతో బలహీన చక్రవర్తులు తరచూ మారడంతో. ప్రభుత్వాధ్యక్షులు ఎవరికి [illegible] పెరిగేవారు. వీరిగా వారు రాజ్యానికి గాక తమ రాజుకే విధేయులై చూపేవారు. వేరే సంస్థల ప్రాంతీయ స్థాయిలో పెరిగి చేరి ప్రాంతీయ పాలకులు తమ వారి బలగం చూసుకొని కేంద్ర అధికారాన్ని చివరి రాజుల కాలంలో ఎదిరించారు.

6) మొత్తం మౌర్య సామ్రాజ్య ఉద్యోగిస్వామ్యం యొక్క సాంఘిక పునాదులే ఒత్తిడికి గురయ్యాయి, దాంతో సమర్థ పాలన సాంఘిక క్రమాన్ని కాపాడలేకపోయింది.

7) మౌర్యులకు అధికారుల పక్షాన్ని గమనించే పటిష్టమైన గూఢచారవ్యవస్థ ఉండేది, కాని చివరి రాజుల కాలంలో అది విచ్ఛిన్నమైంది. దాంతో రాజ్యంలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి గాని, అవినీతి అధికారుల్ని తొలగించడానికి గాని మార్గం లేకుండా పోయింది.

అందువల్ల మౌర్యసామ్రాజ్య పతనానికి బలహీన వారసులు, సైనిక నిస్సత్తువ, ప్రజా తిరుగుబాట్లు ని మాత్రమే కారణాలుగా చెప్పలేము. ఇవన్నీ నిజానికి మౌర్య సామ్రాజ్య ఉద్యోగిస్వామ్యం స్వభావం లో ప్రాథమికంగా ముడిపడి ఉన్నాయి. ఒకసారి ఈ వ్యవస్థ పగుళ్లు చూపడం లో

మొత్తం రాజకీయ నిర్మాణమే బలి అయ్యింది.

* (ప్రావిన్సుల్లో అణచివేతల విధాన పాలన సామ్రాజ్య విచ్ఛిన్నానికి ముఖ్య కారణం. బిందుసారుని కాలంలో తక్షశిల ప్రజ దుష్టామాత్యుల దుష్పరిపాలన గూర్చి చక్రవర్తికి చెప్పింది. అశోకుని అక్కడ నియమించడం తో వారి సమస్య తీరింది. కాని అశోకుడు చక్రవర్తి అయ్యాక మళ్ళీ వారి సమస్య మొదలు అయ్యింది.) అశోకుడు ప్రావిన్సుల దుష్పరిపాలన పట్ల తీవ్రంగా కలత చెందాడు. దీన్ని నివారించడానికై తోసలి, ఉజ్జయిని, తక్షశిల లలో అధికారుల్ని రొటేషన్ చేసే విధానాన్ని మొదలు పెట్టాడు. అశోకుడు స్వయంగా 265 రాత్రులు చేసిన యాత్ర అతని పాలనా పర్యవేక్షణకు కూడా తోడ్పడి ఉండొచ్చు. కాని ఇవన్నీ కూడా "సరిహద్దు ప్రావిన్సుల్లో పీడనని నిరోధించలేకపోయాయి. (తక్షశిల అశోకుని తర్వాత సామ్రాజ్యాధికారాన్ని తోసిపుచ్చిన తొలి ప్రాంతం అయ్యింది.)

* (అశోకుడు దేశ విదేశాల్లో ధర్మ వ్యాప్తి లో మునిగిపోయి అతని వారసులూ దీనిపై శ్రద్ధ చూపలేదు. వాయువ్య సరిహద్దు రక్షణ నిర్లక్ష్యం చేశాడు. క్రీ.పూ. 220 ప్రాంతం లో చైనాగోడ నిర్మించబడటం తో మధ్యఆసియా లోని సిథియన్ సంచార తెగలు చైనా చేరలేక ఇండియా వైపు మళ్ళారు. దాంతో పార్థియన్లు, శక గ్రీకులు భారత్ లోకి నెట్టబడ్డారు. గ్రీకులు క్రీ.పూ. 206 లో భారత్ పై దాడి చేశారు. మౌర్యులు వారిని అడ్డగించ

తేసపాయారు. డెమెట్రియస్ క్రీ.పూ. 190 లో
దాడి చేసి బ్యాక్ట్రియాను సామ్రాజ్యంలో పెద్ద ప్రాంతాన్ని
ఆక్రమించాడు. వాయువ్య ప్రాంతాన్ని కోల్పోవడం
సామ్రాజ్యాన్ని విపరీతంగా బలహీన పరిచింది.)

* రొమిలా థాపర్ దృష్టిలో విపరీతమైన కేంద్రీకృత
పాలన, చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉన్న విధానం
సమర్థుడైన అశోకుని తర్వాత విఫలమైంది. ఉన్నతస్థాయిలో
అధికారుల బాధ్యతల కేంద్రీకరణ, అధికార కేంద్రీకరణ దాని ప్రభావాన్ని
చూపించింది, మౌర్య పాలనని క్షీణపరిచింది.

*(అశోకుని తర్వాత సామ్రాజ్యం తూర్పున దశరథ,
పశ్చిమాన కునాల పంచుకున్నారు. "విభజన జరుగ
కరిగి ఉండక పోతే వాయువ్య గ్రీకుల ఆక్రమణ కొంతకాలం
ఆపడానికి వీలయ్యేది. సామ్రాజ్య విభజన ఇతర సేవల్ని కూడా
ప్రభావితం చేసింది.)"

* "66 మౌర్యుల పాలనా యంత్రాంగం ఎంతగా
కేంద్రీకృతమై ఉందంటే సమర్థుడైన పాలకుడు
దాన్ని తన, ప్రజల ఇద్దరి బాగుకూ
వినియోగించవచ్చు, అయితే అదే స్థితిలో
బలహీనపాలకుని చేతిలో ఇద్దరికీ నష్టం

తలగవచ్చు. అయితే దానిపై కేంద్ర నియంత్రణ ని
కోల్పోతే కల్పవృక్షం ప్రకోపింపజేసే శక్తులు దాన్ని విచ్ఛిన్నం 33
చేసి శిథిలం చేస్తాయి"

— రొమిలా థాపర్

* "భారతదేశ సామ్రాజ్య చరిత్ర పుటలను పరిశీలించిన ఏ రాజవంశం లోనూ పెద్దగా రాజులందరు మంచి, సమర్థులు కనిపించరు. సమర్థులైన రాజుల నుండి దుర్బలులైన రాజులకు వారసత్వాలు లభించడం వలన ఆ సామ్రాజ్యం విచ్ఛిన్నమగుట చారిత్రక సత్యమే."

— జె.ఎన్. సర్కార్

అలాగే అశోకుని తదనంతరం సింహాసనమెక్కిన పాలకులందరూ బలహీనులగుటచే ఆ సామ్రాజ్యము పతనమగుటలో/ పతనమైపోయిందని అనుటలో ఆశ్చర్యం లేదు.

* మౌర్య సామ్రాజ్యం అతి విశాలమైంది. అందువల్ల రవాణా, సమాచార సాధనాలు అంతగా లేకపోవటం వల్ల బలహీన పాలకులు దేశమంతా శాంతిభద్రతలను కాపాడటం కష్టమవుతుంది.

రాజ్యం లో విడిపోయినా తెలుగువాళ్ళు, తెలుగువారు
చెల్లాచెదురైన నక్షత్రాలలా కలిసి వెలగడం గర్వమవుతుంది.
అల్లూరి మరణానంతరం సరిహద్దు ప్రాంతాల వారికి
స్వాతంత్ర్య ప్రభావితం కావడం గమనించదగింది.)

* బలమైన కేంద్ర పాలకులు ఉన్నప్పుడు సామ్రాజ్యం పై
విదేశీయుల చూపులు సామంతులు తెలుపలేదు.
స్వాతంత్ర్య గాలు ఉప్పొంగిన వారు ప్రవాహం దారిగానే
స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. (పంజాబు లో సుభాగసేనుడు,
గాంధారం లో వీరసేనుడు, కళింగ లో ఖారవేలుడు,
ఆంధ్ర లో శ్రీముఖుడు స్వాతంత్ర్యులైరి.)

* (భవిష్యత్తులో గుప్త సామ్రాజ్య పతనానికి
హూణుల దండయాత్రలు ఎలా కారణమయ్యాయో
అలాగే మౌర్య సామ్రాజ్య పతనానికి బాక్ట్రియన్,
గ్రీకు దండయాత్రలు కారణమయ్యాయని ఆర్.సి.
మజుందారు పండితుడు నుడివెను.)

ఆర్థిక కారణాలు :

(డి. డి. కోశాంబి మౌర్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అదే వారి పతనానికి దారి తీసిందని అంటాడు.) ఇందుకు కింది కారణాలు చెప్పాడు

- రాజ్యం పన్నులు పెంచడానికి విపరీతమైన చర్యలు తీసుకుంది.
- ఈ కాలం నాటి పంచ్-మార్క్డ్ నాణేలు కరెన్సీ లలో పతనాన్ని సూచిస్తాయి.

కోశాంబి యొక్క కొన్ని వాదనలను మౌర్యుల పతనానికి కీలక కారణాలుగా ఇటీవల చరిత్రకారులు ఏకమయి ఆమోదించారు. వాటిలో కొన్ని

- క్రమంగా లోహాలపై రాజ్య సర్వాధిపత్యం సన్నగిల్లింది. వ్యవసాయ విస్తరణ & విస్తృతంగా కావాల్సిన ఇనుము గిరాకీ (demand) అవసరాలు మగధ మాత్రమే తీర్చలేదు. దక్షిణ లో ఇనుము నిల్వల కోసం ప్రయత్నాలు జరిగాయి కూడా. ఆంధ్ర, కర్ణాటకలలో కొన్ని నిల్వలు దొరికినా మగధ కు వాటిని రాబట్టడం మిక్కిలి కష్టమవుతుంది. ఈ విషయంలో గనులని స్థానిక రాజుల బారి నుంచి రక్షించడం కూడా కష్టంగా ఉండేది.
- వ్యవసాయ విస్తరణ, అడవి కలప ను విరివిగా వాడటం, కొండల నదీతీర వరదలకి, కరువులకి దారి తీసి ఉండొచ్చు. మౌర్యుల కాలంలో ఉత్తర బెంగాల్ లో పెద్ద కరువు వచ్చినట్లు ఆధారాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఇతర కారణాలు

రాష్ట్ర ఆదాయాన్ని తగ్గించి ఉండొచ్చు. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలప్పుడు చేపడుతున్న చర్యలతో ప్రభుత్వ ఖర్చులు మరింత పెరుగుతాయి.

కేంద్రీకృత పాలనా వ్యవస్థలో సరిపడా ఆదాయాలు లేకపోవడం మరెన్నో తీవ్ర సమస్యల్ని కలిగిస్తుంది. ఆదాయాల్ని పెంచడానికి అర్థశాస్త్రం నటులు, వేశ్యల మీద కూడా పన్నులు విధించమంటుంది. ఎన్ని విధాలుగా పన్నులు వేయవచ్చో అన్ని విధాలా వేయాల్సిన పరిస్థితి రావడానికి కోశాగారం నిధుల కొరత ఎదుర్కొనడమో లేదా ద్రవ్యోల్బణం వల్ల కరెన్సీ విలువ పడిపోవడమో కారణం అయ్యుండాలి. అర్థశాస్త్ర సూచనల్ని ఈ దృష్టితో పరిశీలించారు. చివరి మౌర్యుల పాలనలో పంచ్-మార్కు నాణేల్లో వెండి శాతం తగ్గిపోవడం వల్ల కోశాగార అవసరాలు తీర్చేందుకే ఇలా చేసి ఉంటారని తెలుస్తున్నది. మరోపక్క సైన్యం, ప్రభుత్వోద్యోగుల జీతాలు, అశోకుని కాలపు ప్రజాహిత చర్యలు, బౌద్ధ విహార మఠాలకు చేసిన దానాలు మొ॥ తో రాష్ట్ర ఖర్చులు బాగా పెంచేశాయి. ఆర్థిక విషయాల్లో కఠిన రాజ్యనియంత్రణ అశోకుని కాలం నుంచే సడలిపోయిందని చెప్పవచ్చు. రాజ్య ఖర్చుల కోసం అశోకుని చివరి దశలో బంగారు విగ్రహాల్ని కరిగించాల్సి వచ్చిందట.

పట్టణాల పట్టణ ప్రాకారాలు తవ్వకాలు తొలిదశల్లో విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థను సూచిస్తున్నా

అనంతర / చివరి మౌర్యుల కాలంలో నాణేలలో వెండి శాతం తగ్గిందన్న దృష్టికోణం భిన్నమైన చిత్రాన్నిస్తుంది. మామూలు ఆదాయ మార్గాల ద్వారా ఆదాయం రాబట్టలేక సరిపోవట్లేదని కౌటిల్య ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని ఇది సూచిస్తుందని కొందరు విశ్లేషించారు. ఏమైనా ఆ నాణేల కాలం ఇలా ఉండిస్తే గానే ఉంది, పైగా విలువ తగ్గిన నాణేలు మాత్రమే ఆర్థిక విపత్తుకు తిరుగులేని ఆధారాలు కావు. కౌటిల్యుడు ఆర్థిక అవసరాలప్పుడు రెండు పన్నులు వేయాలని సూచించాడు, కాని కొన్ని ప్రాంతాల్లో ఇది మార్పులకు పూర్వమే అమల్లో ఉండేది.

గంగా మైదానాల్లో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ఉన్నా సామ్రాజ్యమంతటిలా ఆర్థిక రూపాల్లో గొప్ప తేడాలు ఉండేవి. పాలన విస్తరణం నాణేలతో పెరుగుతున్న ఖర్చు భారంతో కరువు వచ్చినట్లు ఆధారాలుండడం వల్ల సరఫరా మార్గాలు తగ్గాలని తెలుస్తుంది. ఈ తేడాలు దేశంలో ఆర్థిక సమానత్వం / సమతౌల్యం రాకుండా నివారించి ఉండొచ్చు, ఫలితంగా వ్యవసాయ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదాయంతో మొత్తం రాజ్యాన్ని పాలించడం సాధ్యమై ఉండదు. బహుశా మార్పులు ఎప్పుడు విలువతో అప్పుడు అందిన ఆదాయాన్ని అయిపోవడమే అప్పు సామ్రాజ్య వ్యవస్థ కి దీర్ఘకాలిక జీవితం ఇచ్చే విధంగా ఆర్థికవ్యవస్థని తగినంతగా పునర్వ్యవస్థీకరించి ఉండరు. సామ్రాజ్యం లో ముఖ్య ప్రాంతాలైన

గాంధార మరియు కళింగ మొ॥ ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధి నూతన రాజ్యాల ఆవిర్భావానికి దారి తీసింది, ఈ కాలం లో సామ్రాజ్య పతనం సంభవించింది. అందువల్ల రాజ్యాల నియంత్రణ తగ్గిపోయినప్పటికీ స్థానికంగా ఆర్థిక అభివృద్ధి జరిగిన కాలమూ ఇదే అంటారు.

అశోకుని పాత్ర :

అనేకమంది చరిత్రకారులు అశోకుని రాజకీయ విధానాలు లేదా ఆ విధానాల ప్రభావం మౌర్య సామ్రాజ్య పతనానికి కారణమని భావించేవారు.

i) చివరి మౌర్య చక్రవర్తిని హతమార్చిన పుష్యమిత్ర శుంగుడు అశోకుని బౌద్ధ అనుకూల, అతని వారసుల్లో కొందరి జైన అనుకూల విధానాన్ని బలంగా వ్యతిరేకించే బ్రాహ్మణ వ్యతిరేకత & ప్రతినిధియని అంటారు, మగధ లో శుంగ, కణ్వులే గాక ఆంధ్ర లో శాతవాహనులు కూడా బ్రాహ్మణులమనే చెప్పుకున్నారు. ఈ చరిత్రకారులు అశోకుడు తమను బ్రాహ్మణ వ్యతిరేకిగా భావించేలా చేసిన పలు చర్యల్ని ఉదహరించారు. అశోకుడు జంతుబలి పై నిషేధం విధించడం అందులో ఒక ముఖ్యమైనదని అంటారు. నిషేధం విధించడం బ్రాహ్మణులు సహించలేక పోయారు. అశోకుడు 'ధర్మ' అధికారులను నియమించి ధర్మ మహామాత్రులు బ్రాహ్మణుల గౌరవాన్ని

నాశనం చేశారు. ఈ అధికారులు బ్రాహ్మణుల్ని వారి సంప్రదాయ శిక్షలు విధించనీయకుండా, సర్కారులు చెప్పిన శిక్షల్ని వేయనీయకుండా కట్టడి చేశారు.

ఏమైనా, పై వాదాలను సమర్థించటానికి ప్రత్యక్ష ఆధారాలేమీ లేవు. ఇవి స్థూల సేకరణలు కాబట్టి ప్రశ్నించదగినవే. ఉదాహరణకు ఈ అశోకుని శాసనాల్లో ధర్మమహామాత్రులు బ్రాహ్మణుల్ని, శ్రమణుల్ని సమానంగా గౌరవించాలని ఉంది. అయితే ఆ తర్వాతి కాలంలో ఈ అధికార్లు ప్రజలకు వ్యతిరేకంగా ఉండొచ్చు దివ్య బౌద్ధ కథల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ అధికార్లు ధర్మ స్థాపనకు నియమింపబడ్డారు కాబట్టి వారికి ప్రత్యేక అధికారాలు మరియు రాజ సముదాయాలు (అనుమానం లేకుండా) విస్తృతంగా ఉండి ఉంటాయి, ఫలితంగా మొత్తం ప్రజలందరూ వారిని చూసి భయపడి ఉంటారు. కాబట్టి వీరు అప్రతిహతంగా చెలాయించటం మొదలు పెట్టడంతో ప్రజలతో అశోకుడి ప్రత్యక్ష సంబంధానికి అది ఆటంకమయ్యింది. అంతేకాని ఈ అధికారులు ప్రత్యేకంగా బ్రాహ్మణులకే వ్యతిరేకంగా ఉన్నారనడం సబబు కాదు. అందువల్ల అశోకుని విధానాలు బ్రాహ్మణవ్యతిరేకమైనవని అనడమే బ్రాహ్మణ సేనాని అయిన పుష్యమిత్రుడు కుట్ర పన్నాడని చెప్పడం సరికాదు. నిజానికి అశోకుని విధానాలు అంత బ్రాహ్మణ వ్యతిరేకంగా

ఉన్నదే అయితే ఇలాంటి సూత్ర అనేది మనం వేసు వేటునే జరగాల్సింది. వాస్తవానికి ఉజ్జయినిలోని తిరుగుబాటుని (బలహీనచక్రవర్తి) చక్రవర్తి బలహీనతని కనిపెట్టి దాన్ని తీవ్రంగా అణచి చేసిన రాజభవను సూత్రంగా చెప్పాలే గాని స్త్రీకుని లేదా అతని వారసులని కూడా అవలంబించిన బ్రాహ్మణ వ్యతిరేక విధానాల ఫలితంగా చూడడం నిరర్థకం.

2) మరికొంతమంది చరిత్రకారులు అశోకుని నాటి విధానం మౌర్యసామ్రాజ్య పతన కారణం గా చెప్పారు. ఇది సామ్రాజ్య బలాన్ని తగ్గిస్తుందని భావించారు. ఈ వివరణ కారణం అంటుంది.. చక్రవర్తి అశోకుని అహింసావిధానాన్ని కారణం అంటుంది. అహింసా విధానం అంటే ఆటవిక అధికారుల మీద కూడా నియంత్రణ కూడా చెలాయించడం లేదని అర్థమౌతుంది, నియంత్రించ లేకపోయినా ఆటవిక వాళ్ళపైనా నియంత్రించ బడాల్సిన అధికారుల విషయం లో ఇది ప్రమాదం గా పరిణమిస్తుంది. బౌద్ధ కథలు దివ్యవదన మొ॥ వాటిలోని ఉదాహరణగా చూపి ఈ వాదన ప్రావిన్సుల్లో తిరుగుబాట్లు పైగా చెలరేగేవని చెబుతుంది.

అశోకుని పై చరిత్రకారుల సత్యానికి చెప్పాల్సి వుంటుంది. అశోకుడు అహింస ను తన

ధమ్మ లో ఆర్థికపరమైన దానంగా చూపిన మాట నిజమే. అయితే ఈ విషయంలో అశోకుడు ఏమీ లేదు. ఆహారం, యాగాల కోసం జంతువుల్ని చంపడం పై అశోకుని రాజభవనం లో ఆహారం కోసం జంతువుల్ని చంపడం నిషేధించాడు. దాని తోయలేదు, అయితే ఘనమైన(1) చంపే శిక్షను తగ్గించింది, అంతే అలాగే మరణశిక్ష(2) రద్దు చెయ్యబడలేదు, అలాగే సైన్యం తగ్గించబడినట్టు(3) ఎక్కడా కూడా చెప్పబడలేదు. కళింగుల్ని జయిస్తూగా ఓడించినట్లు మాత్రమే ద్వారా తెలుస్తుంది. అశోకుడు తన సామ్రాజ్యాన్ని అంతా కళింగను స్వాతంత్ర్య రాజ్యం చేయండేవాడు, నాటి ఆధారాలను పాలిస్తూనే దాన్ని మగధ సామ్రాజ్యంలో కలిపాడు(4) (x) అశోకుడు తన రాజ్యం లోని వివిధ ప్రజలపై (ముఖ్యంగా ఆటవికులు వారికి చేసిన హెచ్చరిక(5)) చూస్తే నియంత్రణ కలిగి ఉండేవాడు. సామ్రాజ్యం రక్షణ పొందాడని అశోకుడు ఈ చర్యలన్నీ చేపట్టాడు. (x) రాజ్యరక్షణ పట్ల అశోకుడు అప్రమత్తంగా ఉండటానికి ఇది నిదర్శనం.

[రొమిలా థాపర్ ప్రకారం ఒక తరం మొత్తం శాంతియుతంగా ఉన్నా అది ఒక సామ్రాజ్య బలహీనత, దాని పతనానికి దారి తీయలేదు.

"యుద్ధాలు, భూభాగాల ఆక్రమణలు మాత్రమే సామ్రాజ్యాల సృష్టి మరియు వాటి పతనానికి కారణం కాదు. అందుకు కారణాల్ని ఇతర కోణాల్లో కూడా అన్వేషించాలి"]

రొమిలా థాపర్

* ఆర్యులు ఇలా మేలు, స్త్రీలు చేసే అర్థం లేని మొండిబారాల్ని నిషేధించారు. ఇది సమాజంలో బ్రాహ్మణుల ఆదాయాన్ని తగ్గించింది. ఆర్యుల సమాజ, [illegible] యాగ క్రతువుల వారి ఆదాయాన్ని బాగా తగ్గించారు, వారు రాజులు అయినా యాగాలప్పుడు ఇచ్చే కానుకల మీదే ఆధారపడి జీవించేవారు. అందువల్ల ఆర్యుల సమాన విధానం అవలంబించినప్పుడు వారు తమ పై ద్వేషాన్ని పెంచుకున్నారు. వారికి కావల్సింది సమాన విధానం కాదు, తమ ఆధిక్యాన్ని, ప్రత్యేక గౌరవాన్ని నిలబెట్టే నాటిది విధానం వారికి కావాలి. అందుకేనేమో మౌర్యుల తర్వాత వచ్చిన శుంగులు, కణ్వులు, ఆంధ్రులు సామంతంగా పొందిన రాజవంశాలు అశోకుడు నిషేధించిన వైదిక యాగాలను తిరిగి నిర్వహించారు.

* Need not read +

"బింబిసారుడి కాలం నుంచి కళింగ యుద్ధం దాకా భారత చరిత్ర దక్షిణ భాగాలు చిన్న రాజ్యంగా ఉన్న మగధ మహా సామ్రాజ్యంగా రూపొందుతూ పాదాల నుంచి తమిళదేశ సరిహద్దుల దాకా విస్తరించిన కథగా ఉంటుంది. కళింగ యుద్ధం తర్వాత ఒక స్థిరమైన కాలం ఏర్పడింది చివరలో ఈ విధానం ఆలస్యం అవుతుంది. సామ్రాజ్యం విస్తీర్ణం లో క్రమంగా పడిపోతూ చివరికి

బింబిసారుడు అతని వారసులు ఏ దశ నుంచి పెంచారో ఆ దశ కి పడిపోయింది"

— H.C. రాయ్ చౌదురి

* హరప్రసాద్ శాస్త్రి అశోకుడు బ్రాహ్మణుల్ని "ప్రత్యేకించి తక్కువగా చూపించి" వారి ప్రతిష్ఠను దిగజార్చాడని అభిప్రాయపడ్డారు.

* (నీలకంఠ శాస్త్రి అశోకుడు అన్ని మతాల పట్లా సార్వజనీన సహనం ప్రదర్శించాడని తెలిపారు.) బ్రాహ్మణ వ్యతిరేక పక్షపాతం గాని, బ్రాహ్మణుల్ని కించపరచడం గాని, వారిని తిరుగుబాటు కి రెచ్చగొట్టే ఏ చర్యగాని చేయలేదు. పుష్యమిత్ర శుంగుడు బ్రాహ్మణుడైనా అతన్ని సేనాని గా నియమించడమే అశోకుని వారసులు బ్రాహ్మణుల్ని నిర్లక్ష్యం చేయలేదని రుజువు చేస్తుంది.

* కల్హణుడనే బ్రాహ్మణ చరిత్రకారుడు అశోకుని భక్తి ప్రపత్తుల్ని మెచ్చుకోవడమే గాక అశోకుని కి తన గురువులు, ఇతర బ్రాహ్మణులతో గల స్నేహాన్ని ప్రస్తావించాడు.

* నీలకంఠ శాస్త్రి ప్రకారం అశోకుడు తన సైన్య బలాన్ని తగ్గించాడనడానికి గాని సేనా రక్షణ ను బలహీనపరిచాడన డానికి గాని ఏ ఆధారాలూ లేవు.

ఏమైనా అశోకుని ఆదర్శవాదం, ఉదార విధానం అవివేకం గా ఉన్న చిన్న రాజ్యాలు

గాంధారులు, కాంభోజులు, భోజులు, ఆంధ్రులు మొ॥

వారు బలవంతులై మౌర్యాధికారాన్ని సవాలు చేసేలా

తయారయ్యింది. ఈ పతనం దాదాపుగా అశోకుని తర్వాత

దశాబ్దం లోపే మొదలైంది. ఆంధ్రులు స్వతంత్ర (వింధ్య కి దక్షిణ భాగం లో)

(ప్రకటించుకున్నారు.)

* అశోకుడు తన ఆదేశాలు, మహామాత్రులకు విచక్షణ ని

ఉపయోగించడం లో ఇచ్చిన విలువల్ని బట్టి ఆతని

అనంతర ఇతర రాజులెవ్వరూ అనుసరించింది కాదని తెలుస్తుంది.

— (రొమిలా థాపర్)

Gist

Intro → మౌర్య సామ్రాజ్యం ... అశోకుని తర్వాత అర్థ శతాబ్ది లోపే అంతం

రాజకీయ కారణాలు:

1) అ.వా. తరచూ మారడం -- పాలనలో స్థిరత్వం లేదు -- నియంత్రణ ఉండలేదు
2) అ.వా. సామర్థ్యం లేనివారు.
3) అశోకధర్మ కొనసాగింపు సమస్య
4) ధర్మమహామాత్రుల దౌర్జన్యం
5) ప్రభుత్వ వ్యక్తిగతం గా నియమించేవారు, దాంతో వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రభుత్వ తమ రాజుకే విధేయత -- ఇది ప్రావిన్సుల్లోనూ --
6) గూఢచార వ్యవస్థ బలహీనపడడం లో
7) ప్రావిన్సుల్లో అణచివేత పాలనా విధానం
8) వాయువ్య సరిహద్దు రక్షణ నిర్లక్ష్యం
9) సామ్రాజ్య విభజన -- పంచుకోవడం

15) చక్రవర్తి ప్రభుత్వ అందరి తో ప్రత్యక్ష సంబంధం కలిగి నియంత్రణ --- పాలకుడు బలహీనుడయితే అంతా బలహీనపడుతుంది.

10) రాముల quotation — విపరీతమైన కేంద్రీకరణ
11) J.N. సర్కార్ — ఐదుగురికి మించి సమర్థులుండరు
12) అతి విశాల సామ్రాజ్యం కావడం
13) ప్రావిన్సుల పాలకుల్లో స్వతంత్రతా కాంక్ష
14) మజుందారు quotation — గద్దలకి హూణుల్లా మౌర్యులకి బాధ్యులు

ఆర్థిక కారణాలు :

* ఆర్థిక ఒత్తిడే మౌర్యుల పతనానికి కారణమని డి.డి. కోశాంబి

1) లోహాలపై రాజ్య గుత్తాధిపత్యం క్రమంగా సడలించ సాగింది.
2) వ్యవసాయ విస్తరణ → అడవుల నరికివేత → వరదలు, కరువులు
3) పంచ్ మార్క్ నాణేలలో వెండి శాతం చివరి పాలకుల కాలం లో తగ్గిపోవడం
4) పెరిగిన రాజ్య శిస్తులు
5) ఆర్థిక సమతౌల్యం లేకపోవడం
6) దిగ్విజయాలకు ఊతమిచ్చేలా ఆర్థిక వ్యవస్థని తగినంతగా పునర్నిర్మించక పోవడం
7) ఆర్థిక అభివృద్ధి సాధించిన ప్రావిన్సులు స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం ✓

For proper GIST see P:65

Q. అశోక ధర్మ ను చర్చించండి.

Ans: భారత చరిత్రలోనే గాక ప్రపంచ చరిత్రలోనే ప్రాముఖ్య విలక్షణమైన విశిష్ట చక్రవర్తిగా నిల్చింది అతని 'ధర్మ'. అశోకుని ధర్మ అతని సమకాలీన పరిస్థితులకు స్పందన అని చెప్పవచ్చు.

[ధర్మ అనగా సాంఘికమైన న్యాయమని, సత్యసంధతయని వేదాల ప్రామాణ్యం నియమంగా ఏర్పాటు కల్పించే సాంఘిక మరియు మత విధానమని చెప్పవచ్చు. బౌద్ధుల ప్రకారం బుద్ధుని బోధనలే ధర్మ. జైనుల ప్రకారం కదలికల నియమావళే ధర్మ. కాని అశోకుడు మాత్రం 'ధర్మ'ను విశాల అర్థంలో ప్రయోగించాడు.]

తొలి రోజుల్లో చరిత్రకారులు అశోకధర్మ ను దాదాపుగా బౌద్ధానికి పర్యాయపదంగా తలచి అశోకుడు బౌద్ధాన్ని రాజ్యమతం చేయ సంకల్పించాడని చెప్పారు. కాని ఆధునిక చరిత్రకారులు దీనితో ఏకీభవించటం లేదు. అశోకుడు బౌద్ధం పట్ల ఆకర్షితుడవడం, దాన్ని ఆచరించడం వాస్తవమే. అయితే అతడు వ్యక్తిగతంగా తాను బౌద్ధాన్ని నమ్మడం, మతతత్వాలకూ రాజుగా అన్ని మతాలూ గౌరవింపబడాలని నొక్కి చెప్పడానికి మధ్య భేదాన్ని స్పష్టంగా ప్రదర్శించాడు. అందువల్ల

అశోక ధర్మ బౌద్ధ ధర్మ ఒకటి కాదు.

[అశోకుని చిన్న రాతి శిలా శాసనాలు ఆయన బౌద్ధుడని తెల్పుతాయి, వాటిని పెద్ద రాతి శిలా శాసనాలు, స్తంభ శాసనాల తో కలిపి చూస్తే ఆయన 'ధర్మ' పరమార్థం అవగతమౌతుంది.]

X

"అశోకుని ధర్మ (అధికారిక) నియమిత మత నమ్మకాలచే ప్రేరణ పొందిన మంచి/సదాచారాల ఫలితం గా వచ్చిన భక్తి విశ్వాసాలు కాదు, సాంఘిక నైతికతచే కట్టుబడి ఉండడమే ధర్మ."

— రొమిలా థాపర్

అశోక ధర్మ - ఆవశ్యకత :

పాలనా మార్గాల కోసం, సాంఘిక ఘర్షణల్ని మరియు పరమత ద్వేషాన్ని తగ్గించటం కోసం అశోకుడు విశాల నైతికత కోసం అన్వేషించాడు. ఒక వ్యక్తి మరొక వ్యక్తి పట్ల చూపే ప్రవర్తన లో నైతికత ప్రాధమికం గా ఉండే మానసిక స్థితి ని సాధించడం 'ధర్మ' ధ్యేయం అని రొమిలా థాపర్ అభిప్రాయం. అందుకే ఆయన ధర్మ బోధనల్ని ఆనాటి ప్రజల నిత్య వ్యవహార శైలి లో వారి భాషల్లో ఉన్నాయి.

అశోకుడు కేంద్రీకరించిన ఆచారాలు బౌద్ధ బోధనలతో అన్ని సిద్ధాంతాలు కలిసి ఉండవచ్చు,

అయితే అవి సమకాలీన చర్చలకు మతసంస్థలన్నింటికి అతీతంగా కేంద్రకంగా భాసిల్లిన విషయాలున్నది గమనించవలసింది.

అశోకధర్మ నిజానికి సమకాలీన పరిస్థితులకు స్పందనగా జనించిన చింతన. అశోక ధర్మ అతని ఆలోచనల్లో పుట్టిందే అయినా అతడు దాన్ని అప్పుడున్న సమస్యల్ని దృష్టిలో పెట్టుకొనే రూపొందించాడు. ఒక విధంగా చూస్తే వర్ణాల్ని సంప్రదాయేతర వర్గాల్ని — జైన, ఆజీవకులు, బుద్ధులు ను ఆదరించారు. ఇవి బ్రాహ్మణ తత్వాన్ని ప్రశ్నించి ప్రత్యామ్నాయ జీవిత, తత్వ మార్గాల్ని బోధించాయి. క్రమక్రమంగా ఈ సంప్రదాయేతర మతాల బలం పెరిగింది. ఈ మతాల మధ్య పోటీ (1) ఘర్షణకు దారితీయడం ఆపలేనిది గా తయారైంది. వీటికి తోడు కొత్తగా జనించిన వర్గాల (2) వారి హోదా (ఉదాహరణకు వ్యాపారుల వర్తకుల వర్గం), నగరాల్లో వాస్తుకారుల ఉద్ధతి మొ॥ వి) ఘర్షణల్ని సృష్టించింది. దాంతో పాలనా వ్యవస్థ యొక్క ఒత్తిడి బాగా, అంతకు ముందెన్నడూ లేనంతగా సంక్లిష్టమయ్యింది. సామ్రాజ్య (3) విశాలత్వమే దాని పాలనపై ఒత్తిడి పెంచింది.

అశోక సామ్రాజ్యం లోని విభిన్న శక్తులే ఒక సిద్ధాంత దృష్టి కోణానికి అవసరాలు కల్పించాయి. అతని

సామ్రాజ్యం లో (4) ఉపకులాల సాంస్కృతిక మరియు సాంఘిక వ్యవస్థలు ఉన్నాయి. వాయువ్యం లోని తెగ సమాజాలలో యింకా, బాటసలుగా విడిపోయారు. గంగా మైదానాల్లో ఇతర తూర్పు ప్రాంతాల్లో చాతుర్వర్ణ వ్యవస్థ ఉంది, అలాగే అంటరాని కులాలు కూడా ఉన్నాయి. సామ్రాజ్యం లో అక్కడక్కడా అనేక ప్రాంతాల్లో వేద కల్పనల్లేని అటవీల్లో వర్ణవ్యవస్థ లేదు. ఇంతటి వైవిధ్యం గల ప్రజల్ని కేవలం బలప్రయోగం ద్వారా లేదా మనసు కదిలించే బోధనల ద్వారానో మాత్రమే ఐక్యంగా ఉంచడం వీలవుతుంది. అశోకుడు రెండవ మార్గం ఎంచుకున్నాడు.

మౌర్యుల సామాజిక, రాజకీయ నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకుని అలాంటి మార్గం / బోధనా మార్గం విజయవంతం కావాలంటే అది [ఒక కేంద్రీకృత అధికారాన్నుంచే] కేంద్ర ప్రభుత్వం నుంచే రావాలి. అందుకోసం అశోకుడు సమకాలీన మేధా సంబంధమైన, మత సంబంధమైన ఆలోచనా తరంగాలచే ప్రభావితమైన కొన్ని నియమాల్ని ఆశ్రయించాడు. వీటిని రొమిలా థాపర్ "ఏకీకరణ సాధించే నియమాల సమూహం" గా అభివర్ణించారు. (a group of unifying principles) అందువల్ల అశోకుడు తన ధర్మాన్ని "తన అవసరాల కోసం" రూపొందించాడని, దాన్ని వ్యక్తిగత నిర్వచనం ద్వారా వివరించాడని తెలుస్తుంది.

అశోక ధర్మ - అందలి విషయాలు:

అశోకుని స్తంభ శాసనం - II లో (~~[illegible]~~) ధర్మకు రెండు ప్రధాన విషయాలు చెప్పాడు.

1) అపాసినవే - తక్కువ చెడు - తక్కువ పాపం

2) బహు కయానే - ఎక్కువ మంచి పనులు.

ఈ రెండవ స్తంభ శాసనం లోనూ ఇతర శాసనాల్లోనూ కోపం, క్రూరత్వం, గర్వం, అసూయ మొదలైన పాపాలుగా చెప్పి వీటిని వదిలివేయాలంటాడు. అనేక మంచి విషయాలు — దయ, ఉదారత, నిజాయితీ, సంయమనం, ఆత్మపరిశీలన, హృదయ పవిత్రత, పెద్దలకు కట్టుబడి ఉండడం, కృతజ్ఞత మరియు ఋజువర్తన పవిత్రత మొదలైనవి చెప్పి వీటి కోసం నిరంతరం ఉద్యమించాలంటాడు. పై రెండు అంశాలు అశోక ధర్మ సిద్ధాంతం లోని రుణాత్మక మరియు ధనాత్మక కోణాలు తెలుపుతాయి. The above two attributes constitute the 'Doctrinal' or Negative and Positive (Asinavas and Bahu Kayane) aspects of Asoka's Dhamma.

~~అయితే ఈ ధర్మాన్ని~~ జీవితం లో ఆచరించడం 5

ఎలా? ఇందుకోసం అశోకుడు మూడవ పెద్ద 3 వ రాతి ఫలక శాసనం, 7 వ పెద్ద స్తంభ శాసనం మరియు ఎన్నో ఇతర శాసనాలు ఆచరణాత్మక ధర్మాన్ని వివరిస్తాయి.

1 — సుశ్రూష : తల్లి దండ్రులు, పెద్దలు, గురువులు, ఇతర గౌరవనీయుల పట్ల వినయ విధేయతల లో ఉండడం.

2 — అపచితి : అధ్యాపకుల పట్ల గౌరవం.

3 — సంప్రతిపత్తి : సన్యాసులని - బ్రాహ్మణుల్ని మరియు శ్రమణులను, బంధువులను, బానిసలను, సేవకుల్ని, ఆధారితుల్ని, పేదవాళ్ళని, స్నేహితుల్ని, పరిచయస్తుల్ని అందర్నీ సరిగా చూడడం.

4 — దానం : సాధువులకి, స్నేహితులకి, వృద్ధులకి, అవసరంలో ఉన్నవారందరికి ఉదారంగా దానం చేయడం.

5 — అనరంభో ప్రాణానాం : జీవుల్ని చంపడానికి దూరం గా ఉండడం.

6 — అవిహింస భూతానాం : సర్వప్రాణుల్ని గాయపర్చకుండా ఉండడం.

7 — అప-వ్యయత అప-భాండత చ : ఖర్చుల లోనూ కూడ బెట్టడం లోనూ మితంగా ఉండడం.

(రాతిఫలక శాసనం – III)

(8) — మార్దవం : అన్ని జీవుల పట్ల మృదువుగా వ్యవహరించడం.

(9) — సత్యం : నిజాయితీ లో (ప్ర)వర్తించడం (చిన్న రాతిఫలక శాసనం – II, స్తంభ శాసనాలు – II మరియు VII)

(10) — ధమ్మ-రతి : నైతికత యందు అనురక్తులై ఉండడం.

(11) — భావ శుద్ధి : హృదయ పవిత్రత.

అశోకుని ధర్మ ప్రాథమిక సూత్రాలలో కింది విషయాలు ముఖ్యమైనవని రొమిలా థాపర్ వివరించారు.

1) సహనం : ధర్మ లో "ముఖ్య అంశం" ఇదే. సమాన మర్యాద

- వ్యక్తుల పట్ల
- వ్యక్తుల నమ్మకాలు మరియు భావాల పట్ల

ఉండాలి. నైతిక జీవనం ఇట్ల, కుటుంబ బాధ్యతల్ని పవిత్రం చేసుకోవడం ద్వారానే మొదలౌతుందని అశోకుడు విశ్వసించాడు. అందువల్లే బానిసలు, సేవకులను ఆదరించాలని, గురువుల్ని గౌరవించాలి, తల్లిదండ్రుల ఎడ వినయంగా ఉండాలి, బ్రాహ్మణులు శ్రమణుల పట్ల ఉదారంగా ఉండాలి, హింసా రహితం, సాధువులకు దానం మొదలైనవి

[illegible]

"ప్రతి సందర్భంలో ఒకరు ఇతరుల మతాన్ని
గౌరవించాలి, అలా చేయడం ద్వారా తన మత
ప్రభావాన్ని పెంచుకుంటాడు మరియు ఇతరులకు
లాభం చేకూరుస్తాడు, అలా చేయకపోవడం లో ఒకరు
తమ సొంత మత ప్రభావాన్ని తగ్గించుకుంటారు మరియు
(ఇతరుల మతానికి) ఇతరులకు హాని చేస్తారు......
---- అందువల్ల వ్యక్తులు పరస్పర సూత్రాల్ని
వినగలిగేందుకు శాంతి ని అభిలషించాలి"

— పెద్ద రాతి ఫలక శాసనం XII.
(రొమిలా థాపర్)

శాంతియుత జీవనానికి భిన్నత్వాన్ని సమాధాన పరచేందుకు సహనం ప్రయత్నించింది. భేదాలు బహిరంగంగా చెప్పవచ్చు మరియు అంగీకరించబడవచ్చు అదే సమయంలో సహించబడాలి. భేదాలు అశాంతికి దారితీయరాదని భావించేవాడు. అశాంతిని ప్రోత్సహించేందుకు అవకాశం ఉన్న సభలు - సమావేశాల్ని నిరుత్సాహ పరిచాడు. తన కాలంలోని మతఘర్షణ సమస్యని నివారించేందుకు క్రింది చర్యలు తీసుకున్నాడు.

Crux

1) మూలం: అన్ని మతాల్లోనూ వాటి మూలంగా ఉండే సారాంశాన్ని వ్యాప్తి చేయడం.

2) వాచగుప్తి: ఇతర మతాల్ని నిందించడాన్ని నిరోధించడం

ద్వారా మత సామరస్యాన్ని పెంపొందించడం.

3) <u>సమవాయ</u>: ఏకమయ్యేందుకు దగ్గరికి రావడం.

వివిధ మత బోధకులు ఆయా మత ప్రజలు మత సమావేశాల్లో దగ్గరికి రావడం, మరియు ఇతర మతాల వారి గ్రంథాలు చదవడం ద్వారా బహుశ్రుతులు కావడం.

భిన్న మతాలున్న అశోకుని తన రాజ్యంలో సమానం ధర్మంలో మౌలికాంశం కావడంలో ఆశ్చర్యం లేదు.

2) <u>అహింస</u>: ధమ్మంలో హింసకు దూరంగా ఉండడం మూల సూత్రం. యుద్ధాన్ని త్యజించడం, హింసలో ఆశ్రమాలు చెప్పడం, జంతువధపై పరిమితులు మొ॥వి దీనిలో పై నిషేధం భాగాలే. అయితే అశోకుడు అహింసను అవలంబించి చూడలేదు ఆచరణాత్మకంగానే ఉన్నదని తెలుస్తుంది. ఆటవికుల ఆగడాలు పెరిగినప్పుడు మొ॥న సందర్భాల్లో హింస ప్రయోగం తప్పదని అశోకుడు ఉద్ఘాటించాడు. తన కళింగ శాసనంలో భవిష్యత్తులో ధర్మ బలిష్టులు అహింస చేయాలి చెప్పాడు. తన వారసులు హింసతో గాక దండయాత్రల ద్వారా విజయయాత్రలు జరపాలని ఆకాంక్షించాడు.

3) <u>ప్రజా సంక్షేమం</u>: ధమ్మ విధానంలో ప్రజా సంక్షేమం రాజ్య బాధ్యతగా భావించబడింది. ఇది ఆధునిక సంక్షేమ రాజ్య భావం వంటిదే.

రహదారుల వెంట మర్రిచెట్లు నాటించాను, అవి జంతువులకు, మనుషులకు నీడ నిస్తాయి. ప్రతి ఆమ్మిది మైళ్లకి విశ్రాంతి గృహాలు కట్టించాను, ఎన్నో బావులు త్రవ్వించాను, మామిడి చెట్లు నాటించాను... --- ఇంకా ప్రతిచోటా జంతువులకు, మనుషులకు మంచినీటి సదుపాయాలు కల్పించాను..... కాని నేనివన్నీ నా ప్రజలు ధమ్మ నిబద్ధులై ఉంటారని చేశాను."

— స్తంభ శాసనం - VII

(రొమిలా థాపర)

4) అశోకుడు 'నిరుపయోగ ఉత్సవాలు మరియు యజ్ఞాల్ని' తీవ్రంగా విమర్శించాడు. భద్రమైన ప్రయాణం, ఆరోగ్యం మంచి వెంటనే తెలుసుకోవడం, మూగ జీవ హింసం ఆచరించే మూఢనమ్మకాల్ని నిషేధించాడు.

అశోక ధర్మ - స్వభావం :

(1) అశోకధర్మ కేవలం కార్య ప్రణాళిక కాదు. అది అనేక నైతిక సిద్ధాంతాలు, ఆధ్యాత్మిక పరిస్థితులు తో నిండి అశోకుని నైతిక సంస్కరణా భావాల సమాహారాన్ని చాటి చెబుతాయి. అశోకుడు ధర్మ ను (2) పాలనా సూత్రంగా జీవితం లోను ప్రతిరోజుం లోనూ చూపించ యత్నించాడు. రాజకీయాల్ని, అన్ని మానవ కార్యకలాపాల్ని

ఆధ్యాత్మీకరించ యత్నించాడు. అందువల్ల ధర్మ అనేది అన్ని మతాల్ని కలిపే నైతిక జీవనం.

ధర్మ యొక్క సూత్రాలు ఏ మతానికి చెందిన వారైనా అంగీకరించేవిధంగా ఉన్నాయి. ధర్మ అనేది కుల విధులుగానీ, నియమాలుగానీ నిర్వచింపబడలేదు. సాంఘిక నైతికత అవసరాలకు అనుగుణంగా తనను తాను చెప్పుకున్న ధర్మ సూక్ష్మ వివరాల్ని మాత్రం అస్పష్టం (3) గా వదిలివేయబడింది, అని రొమిలా థాపర్ ధర్మ స్వభావాన్ని వ్యాఖ్యానించారు.

అశోకశాసనాల్లోని ధర్మ ఒక మతం గాని మతవ్యవస్థ గాని కాదు. అది ఒక నైతిక శాసనం, ఒక సాధారణ ప్రవర్తనా నియమావళి, ఒక నైతికతా క్రమం.

అశోకుడు ధర్మానికి ఇంత ప్రాముఖ్యమివ్వడం దాని వ్యాప్తికి నిరంతరం కృషి చేయటానికి కారణం?

అశోక ధర్మ ఆవశ్యకత

కళింగ యుద్ధం తర్వాత అశోకుడు విశ్వాస నైతికతల పై ఆధారపడిన ధమ్మ విజయమే నిజమైన విజయంగా భావించాడు. స్తంభ శాసనం – I లో అతడు తన ప్రజల నిర్వహణ, పాలన, సంతోషం మరియు రక్షణల్ని ధర్మ ద్వారా నియంత్రించబడాలని ఆకాంక్షను వెలిబుచ్చాడు. పైగా అతడు తన రాజ్యం యొక్క ప్రత్యేక గౌరవాన్ని నొక్కి

...చెప్పాడు.

"ప్రజలందరూ నా బిడ్డలే. ఎలాగైతే
నా బిడ్డలు ఈ లోకం లోనూ పరలోకం లోనూ
సంక్షేమ, సంతోషాలు పొందాలని కోరుకుంటానో
అలాగే నా ప్రజలందరి విషయం లో
కోరుకుంటాను"

— అశోకుడు

అశోక ధర్మ స్వభావం

అశోకుని ధర్మ సాంఘిక (4) బాంధవ్యాన్ని (nature) బలపరిచే ఉద్దేశం గలది, అది తల్లిదండ్రులకు పిల్లలకు మధ్యగాని, స్నేహితుల మధ్యగాని లేదా భిన్న తరగతుల మధ్యగాని. వ్యక్తి కి అతని సమాజం యొక్క శ్రేయస్సు పట్ల వర్తించే నైతిక నియమావళి ధర్మ.

అశోక ధర్మ - అమలు

అశోకుడు తన సామ్రాజ్యమంతా ధర్మ ప్రచారం కోసం, అమలు కోసం ఎన్నో చర్యలు తీసుకున్నాడు. ధర్మ ను తన వ్యక్తిగత జీవితానికి మరియు ప్రభుత్వ విధానాలకు కూడా పాలనా సూత్రం గా గ్రహించాడు.

1) ధర్మ లిపి ని విడుదల చేయడం, ధర్మ స్తంభాలు విడుదల చేయడం, అనగా ధర్మ ని వివరిస్తూ రాతిఫలక మరియు స్తంభ శాసనాల్ని వేయించాడు. వీటిని

ప్రజలు గుమిగూడే స్థలాల్లో వేయించాడు. సామాన్య జనంలో అంతగా అక్షరాస్యులు ఉండరు గాన వాటిని ఇతరులు చదివి వినిపించేవారేమో అని రొమిల్లా థాపర్ అన్నారు. ఇది పరోక్ష మార్గం ద్వారా భావవ్యాప్తి చేయడం లో భాగం. ఇవి తన ప్రజలకు బోధనల వంటివి.

2) ప్రజలు ధమ్మను పాటించేలా చూసేందుకు ప్రత్యేక రాజాధికారుల్ని 'ధర్మమహామాత్రులు'గా నియమించాడు.

3) ధమ్మ వ్యాప్తి కోసం ధర్మయాత్రలు, రాజ పర్యటనలు చేసేవాడు అశోకుడు. ఈ యాత్రల్లో స్వయంగా పేదల నివాసాలకు వెళ్లి వారికి 'ధర్మ' బోధనలు చేసేవాడు.

4) ధర్మ మంగళ — ధర్మ సూత్రాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమ చర్యల్ని చేపట్టేవాడు. (7 వ స్తంభ శాసనం)

5) ధమ్మని నియమాల ద్వారా, బోధనల ద్వారా వ్యాప్తి చేయడం.

6) ధమ్మ నియమాలకు అనుగుణంగా పాలనా చర్యల్ని చేపట్టడం.

7) అశోకుడు నిరర్థక మూఢాచారాల్ని నిషేధించినా 'ధర్మ విజయం లా' ప్రజలకు ఆసక్తి కలిగించేందుకు మాత్రం వింతల్ని, గారడీ విద్యల్ని, దివ్యరూపాల్ని ఆనందపెట్టడాన్ని మొ॥ వాటిని వ్యాప్తి చేయడం లో ఏ అభ్యంతరమూ చూపలేదని రొమిల్లా థాపర్ వ్యాఖ్యానించారు. అయితే దీన్ని ప్రచార సాధనంగా మాత్రమే పరిగణించాలి, అని ఆమె చెప్పారు.

(This was propaganda of an obvious kind) 59

* అశోకుడు బుద్ధుని జన్మస్థలాన్ని ఇతర పవిత్ర స్థలాల్ని దర్శించాడు.

* అశోకుడు విశాల సామ్రాజ్యం లో ధర్మ అమలు కోసం ముఖ్య అధికారులైన రజూకులు, ప్రాదేశికులు, యుక్తులు మొ॥ వారిని నైతికత మీద నియమావళి వెలయించమని, ప్రతి 5 సంవత్సరాల కొకసారి నైతికత మీద బోధించటానికి మరియు సాధారణ రాజ కార్యకలాపాలకి పర్యటనలు జరపాలని ఆదేశించాడు. నియమావళి, ప్రకటనలు మొ॥ నవి రాళ్ల మీద చెక్కడం, ముందే ఉన్న స్తంభాలపై రాయించడం చేసేవారు. నూతన ధర్మ స్తంభాల్ని కూడా వేయించారు. అయితే ఈ ఆజ్ఞ అధికారుల అధికారాలకి భారంగా పరిణమించి ఉండొచ్చు. అందువల్ల అశోకుడు ప్రత్యేకంగా కేవలం 'ధర్మ' ప్రచారం, అమలు 'మాత్రమే' బాధ్యతలు గా గల అధికారుల నియామకం అవసరమని అలాంటి ధర్మమహామాత్రుల్ని నియమించాడు.

* గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నైతికతకి, ధర్మ వ్యాప్తికి సంక్షేమానికి రజూకుల్ని బాధ్యుల్ని చేశాడు, వారికి న్యాయపరిపాలనకు రాజ్య ఏజెంట్లు ఉండేవారు.

* విదేశ రాజ్యాలకి కూడా అశోకుడు దూతల్ని పంపి విదేశ రాజ్యాల్లో కూడా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారు కూడా 'ధర్మ'ాన్ని అనుసరించేందుకు కృషి చేశాడు.

అశోక ధర్మ - వైఫల్యం :

అశోకధర్మ అది అంతమొందించదలచుకున్న సమస్యలకి పరిష్కారం చూపడంలో విఫలమైంది. మత ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. 'ధర్మ' విధానం విజయవంతం కాలేదు. 'ధర్మ' వైఫల్యానికి అశోకుని (1) అత్యుత్సాహం అది అందరి అంగీకారం పొందాలనుకోవడంలో చూపిన మితిమీరిన ఉత్సుకత లేదా అతని స్వీయ (2) బలహీనత కూడా ఇందుకు కారణమై ఉండవచ్చు, ఎందుకంటే తన పాలన ద్వితీయార్థంలో అతడు ధర్మ పట్ల విసుగు చెందినవాడయ్యాడు.

ధర్మమహామాత్రులు (3) 'ధర్మ' ను ఒక విధమైన ప్రవక్తల్లా తయారయ్యారు. వారు ప్రజల జీవితాల్లో విస్తారంగా జోక్యం చేసుకోవడంతో వారి అధికారం అపారం కల్పించింది. వారు ప్రజల జీవితాల్లో విపరీతంగా జోక్యం చేసుకోవడం అన్నది చివరికి అసలు వారి వృత్తి ఉనికికే అర్థం లేకుండా చేసింది.

నిజానికి ధర్మ అస్పష్టమైన (4) పరిష్కారమే అవుతుందని చెప్పవచ్చు, ఎందుకంటే సమస్య వ్యవస్థ మూలంలోనే ఉంది.

గ్రీకులు మొదలైన పొరుగువారు (5) అశోకుని ప్రతీకారంగా పాత్రలపై అంతగా ఆసక్తి చూపలేదు. అశోకుని శక్తివంతమైన చేయి తొలగివేయబడగానే గ్రీకులు

ఉత్తర భారతం లో ప్రవేశించి అక్కడ సందిగ్ధత స్పష్టంచారు.

ఏమైననూ అశోకుడు శ్లాఘనీయుడే.

సాంఘిక నైతికత అవసరాన్ని గుర్తించడమే గాక చక్రవర్తిగా దాన్ని నిర్వహించడానికి, మరియు అమలు పరచడానికి అతడు చేసిన ప్రయత్నం అజరామరమైనది. బౌద్ధ సంప్రదాయం అశోకుణ్ని చక్రవర్తిగా చెబుతుంది — విశ్వ చక్రవర్తి, న్యాయ చక్రాన్ని తిప్పడమే తన పాలన పరమావధిగా గలవాడు. విశ్వ చక్రవర్తిత్వం అనేది వాస్తవాన్ని చెప్పేది గాక ఒక వాడుక లాంటిది. అశోకుడు ఎక్కడా కూడా తనను చక్రవర్తిగా వర్ణించుకోలేదు, బహుశా ఇది అతని కోరిక కాకపోవడమే అందుకు కారణం కావచ్చు.

అశోక ధర్మం & బౌద్ధమతం & భిన్నమైనవనుటకు కారణాలు:

1) అశోకుని ధర్మాన్ని ఒక మతంగా భావించబడింది కాదు. ఇది ఒక ప్రవర్తనా నియమావళి వంటిది.

2) ఇది అన్ని మతాలలో నుండి గ్రహించబడిన మంచి సూత్రముల సమ్మేళనము.

3) అశోక ధర్మానికి, బౌద్ధ మతానికి సంబంధం ఉన్నట్లయితే అశోకుడు తన శాసనాలలో స్పష్టంగా చెప్పి ఉండేవాడు. ఎందుకంటే అతడు బౌద్ధమతం పట్ల తనకున్న భక్తి ప్రపత్తులను దాచటానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు. పైగా బౌద్ధ మతం లోని

ప్రాథమిక సూత్రాలైన 4 ఆర్యసత్యాలు, మధ్యమార్గము లేదా అష్టాంగ మార్గం, నిర్వాణము అనేవి శాసనాలలో ఎక్కడా కనబడవు. ఈ శాసనాలలో ముఖ్యంగా అశోకుడు (మాటిమాటికి) పదేపదే 'స్వర్గము' గురించి చెప్పడం నమ్మకాలను ఉపయోగించటంలో అశోక ధర్మాన్ని బౌద్ధమతంలో పోల్చటానికి వీలు లేకుండా పోయింది.

4) తన శిలా శాసనాలలో బౌద్ధుల ప్రముఖ ప్రదేశాలు దర్శించుటలో ముఖ్యంగా అశోకుడు బ్రాహ్మణులకు, శ్రమణులకు కూడా దాన ధర్మాలు చేసేవాడు, ఎందుకంటే అశోకధర్మం బౌద్ధమతం రెండూ ఒకటి కాదు కనుక.

5) అశోకుడు తను 'దేవానాం ప్రియ' అని సంబోధించుకున్నాడు ఆ సమయంలో బౌద్ధమతంలో చేరలేదు, కాబట్టి అశోక ధర్మాన్ని, బౌద్ధమతాన్ని ఒక గాటన కట్టివేయరాదు.

Additional points

* కేంద్రీకృత రాజరిక వ్యవస్థ ఎప్పుడూ ప్రజలలో ఏకతా భావాన్ని కోరుకుంటుంది. అశోకుని ధర్మ ఈ భావాన్ని కల్పించే నేటి భారత రాజ్యాంగము లోని పీఠిక ను పోలి ఉన్నాయి.

* మౌర్య సమాజంలో విభిన్న ఆర్థిక - సాంఘిక - మత శక్తుల ఒత్తిడులకు వ్యతిరేకంగా పనిచేస్తు సామ్రాజ్యాభివృద్ధికి దోహదకారులవుతాయి. వీటిని అశోకుని ఆర్థిక స్థితి సాఫీగా జరిగేట్లు చూడడం, తద్వారా తన సామ్రాజ్య రక్షణలోనవడానికి అశోక ధర్మ అవసరమయ్యింది.

* తన అధికారాన్ని సుస్థిర (1) పరచుకొనుటకు, ప్రజలలో (2) సాంఘిక పెంపొందించి తన (3) ఆర్థికాభ్యుదయమునకు పాటు పడుటకు ధర్మ అశోకుడు ఉద్దేశించాడు.

* “ఇది ఒక విశ్వమతము”

— ఆర్. ఎస్. త్రిపాఠి

* “ఇది అక్బర్ దీన్ ఇ ఇలాహి వలె రాజకీయ లక్ష్యము ను సాధించుటకు ఉద్దేశించబడినది”

— రొమిలా థాపర్

* 'ధమ్మ' ద్వారా సామ్రాజ్యాన్ని సుస్థిరం చేసుకోవాలన్న అశోకుని విధానం కాల ఫలితాన్నిచ్చిందని చెప్పవచ్చు. కాందహార శాసనం ద్వారా వేటగాళ్లు, చేపలు పట్టేవారు జంతువధ ని వదిలి పెట్టి స్థిరమైన వ్యవసాయ జీవితాన్ని అశోకుని విధానాన్ని అనుసరించి జీవించారని తెలుస్తుంది.

విషయ సూచిక

పల్లవి. ఆకురాతి



Give an account of the central Asian contacts between 200 B.C. and 300 A.D. How did they affect India?

Ans: క్రీ.పూ. 200 - క్రీ.శ. 300 మధ్య గల మౌర్యానంతర యుగంలో మౌర్యుల వలె విశాలమైన సామ్రాజ్యం ఏర్పడలేదు, కాని ఈ యుగం మధ్యఆసియా కి భారత్ కు మధ్య విస్తృతమైన దగ్గరి సంబంధాలు ఏర్పడటానికి ప్రసిద్ధి చెందింది. తూర్పు, మధ్య భారతాల్లో దక్షిణలో మౌర్యుల తర్వాత అనేక స్థానిక పాలకులు - శుంగ, కణ్వ, శాతవాహన మొదలైనవారు వచ్చారు. అయితే వాయువ్య భారతంలో మధ్యఆసియాకి చెందిన అనేక పాలక వంశాలు ఏలాయి.

<u>ఇండో - గ్రీకులు :</u>

చైనా గోడ కట్టబడిన తర్వాత సంచారజాతుల నుండి సైథియన్లు వెనక్కి తోయబడ్డారు. ఇప్పుడు సైథియన్లు పొరుగునున్న గ్రీకులు, పార్థియన్ల పై దృష్టి పెట్టారు. సైథియన్ల తెగచే నెట్టబడి బాక్ట్రియన్ గ్రీకులు భారత్ పై దాడికి ఒత్తిడి చేయబడ్డారు. అశోకుని వారసులు ఈ విదేశీ దాడుల్ని అడ్డుకోవడంలో విఫలమయ్యారు.

భారత్ పై మొదట దాడి చేసింది గ్రీకులు, వీరిని బాక్ట్రియన్ గ్రీకులు లేదా 'ఇండో-గ్రీకులు'

రీ అంటారు. క్రీ.పూ. 2 వ శతాబ్ది ఆరంభంలో ఇండో-గ్రీకులు వాయువ్య భారతం లో పెద్ద భాగాన్ని ఆక్రమించారు, అలెగ్జాండరు ఆక్రమించిన దానికన్న చాలా పెద్దది. వారు అయోధ్య, పాటలీపుత్రం దాకా వచ్చారని అంటారు. కాని గ్రీకులు భారత్ లో విస్తృ పాలన ని ఏర్పరచలేకపోయారు. వాయువ్య భారతాన్ని ఏకకాలంలో సమాంతరం గా రెండు గ్రీకు వంశాలు పాలించాయి. ఇండో-గ్రీకు పాలకుల్లో ప్రసిద్ధుడు 'మినాండర్'. ఇతని రాజధాని 'సకాల' (ఆధునిక సియాల్ కోట్, పంజాబ్). ఇతడు గంగా-యమున అంతర్వేది పై దాడి చేశాడు. భారత్ లో బంగారు నాణాలను మొదట విడుదల చేసింది ఈ ఇండో-గ్రీకులే!

<u>శకులు</u> :

గ్రీకుల తర్వాత వచ్చిన శకులు గ్రీకుల కంటే చాలా ఎక్కువ భారత భూభాగాన్ని పాలించారు. శకులలో ఐదు శాఖలు ఉన్నాయి. మొదటి శాఖ ఆఫ్ఘను లో స్థిరపడింది. రెండవ శాఖ పంజాబు లో తక్షశిల రాజధానిగా ఏర్పడింది. మూడవ శాఖ మధుర లో స్థిరపడి దాదాపు 2 శతాబ్దాల పాటు ఏలింది. నాలుగవ శాఖ పశ్చిమ భారతంలో తన పట్టు బిగించింది, ఇక్కడ శకులు క్రీ.శ. 4 వ శతాబ్దం దాకా పాలించారు. ఐదవ శాఖ శకులు ఎగువ దక్కను లో తమ ఆధిపత్యాన్ని స్థాపించారు.

ఇలా శకులు దేశంలోని వివిధ ప్రాంతాలలో తమ పాలనను ఏర్పర్చినా కేవలం పశ్చిమ భారతాన్ని ఏలిన శకులే తమ ~~అధికారాన్ని~~ గణనీయ కాలం పాటు, దాదాపు 4 శతాబ్దాల కాలం పాటు పాలన కొనసాగించ గలిగారు. శక రాజుల్లో అతిముఖ్యుడు/ ప్రసిద్ధుడు శక రుద్రదమనుడు (క్రీ.శ. 130 – 150). ఇతడు సింధ్ ని మాత్రమే గాక గుజరాత్, కొంకణ్, నర్మదా లోయ, మాళ్వా, కథియవార్ లాంటి పలు ప్రాంతాల్ని కూడా పాలించాడు.

<u>పార్థియన్లు</u> :

వాయువ్య భారతంలో శక ఆధిక్యత అనంతరం పార్థియన్ల ఆధిక్యత ఏర్పడింది. ~~అనేక~~ ప్రాచీన సంస్కృత గ్రంథాల్లో వీరిద్దరినీ కలిపి 'శక-పహ్లావులు' గా పేర్కొనడం కూడా కన్పిస్తుంది. (Shaka-Pahlavas) శకులు, పార్థియన్లు అంత కాలం భారత్ లో సమాంతర పాలన చేసినట్లు తెలుస్తుంది. అసలు పార్థియన్లు ఇరాన్ లో నివసించేవారు, అక్కడి నుంచి వారు భారత్ కు వచ్చారు. శకులు, శకుల తో పోలిస్తే పార్థియన్లు క్రీ.శ. తొలి శతాబ్దంలో వాయువ్య భారతంలో కొద్ది ప్రాంతం మాత్రమే ఆక్రమించారు. పార్థియన్ రాజులలో ప్రసిద్ధుడు "గొండొఫెర్నిస్", ఇతని పాలనా కాలంలో సెయింట్ థామస్

క్రైస్తవ మత ప్రచారానికి భారత్ కు వచ్చినట్లు చెబుతారు. కాల క్రమంలో, పార్థియన్లు కూడా శకుల వలె భారతీయ రాజకీయ, సమాజాల్లో అంతర్భాగమై పోయారు.

కుషాణులు :

పార్థియన్ల తర్వాత 'యూచీ'లుగా పిలువబడే కుషాణులు వచ్చారు. యూచీ తెగ లోని ఐదు శాఖల్లో కుషాణులు ఒకరు. ఉత్తర మధ్య ఆసియా లోని స్టెప్పీల నుండి వచ్చిన సంచార జాతీయులు వీరు. చైనా సరిహద్దున నివసించేవీరు తొలుత బాక్ట్రియాని ఆక్రమించి శకులను శకులచే నెట్టబడి క్రమంగా కాబూల్ లోయ చేరి గాంధార ఆక్రమించారు. చివరికి కుషాణులు వారి అధికారాన్ని దిగువ సింధు బేసిన్ లో, గంగా బేసిన్ లోని విస్తృత భాగం లోనూ విస్తరించారు. కుషాణుల సామ్రాజ్యం ఓక్సస్ (Oxus) నుంచి గంగ వరకు; మధ్య ఆసియా లోని ఖొరాసాన్ నుంచి ఉత్తర ప్రదేశ్ లోని వారణాసి వరకూ వ్యాపించి ఉండేది. మధ్య ఆసియా లో చాలా ప్రాంతం, ఇరాన్ లో కొంత ప్రాంతం, ఆఫ్ఘనిస్తాన్ లో కొంత భాగం, దాదాపు పాకిస్తాన్ మొత్తం, దాదాపు ఉత్తర భారతదేశం మొత్తం కుషాణుల పాలన లో ఒకే పాలన కిందకి తేబడ్డాయి. ఇది ప్రజలు, సంస్కృతులు సమ్మేళనం పొందడానికి విశిష్టమైన అవకాశాన్ని కల్పించింది. ఇది ఐదు ఆధునిక దేశాలను ఒక్కటిగా నూతన సంస్కృతి ఆవిర్భావానికి తోడ్పడింది

కుషాణులలో రెండు వరుస వంశాలు కన్పిస్తాయి. మొదటి వంశం 'కాడ్ఫైసెస్' వారు స్థాపించింది, వీరు దాదాపు క్రీ.శ. 50 నుంచి 28 ఏళ్ల పాటు పాలించారు.

కాడ్ఫైసెస్ వంశం తర్వాత 'కనిష్క' వంశం స్థాపించబడింది. వీరి రాజులు కుషాణ అధికారాన్ని ఎగువ భారతం, దిగువ సింధు బేసిన్ లకు విస్తరించారు. కుషాణుల నాణాలు వాయువ్య భారతం లోనే గాక మథుర, శ్రావస్తి, కౌశాంబి, వారణాసి లలో కూడా లభిస్తున్నాయి. అందువల్ల వారి అధికారం గంగా బేసిన్ లోని చాలా ప్రాంతం లో కూడా ఉందని తెలుస్తోంది. పురావస్తు ఆధారాల ద్వారా 'పెషావర్' వారి ప్రథమ రాజధాని కాగా 'మథుర' వారి ద్వితీయ రాజధాని అని తెలుస్తుంది.

కుషాణ పాలకుల్లో కనిష్కుడు అతి ప్రసిద్ధుడు. ఇతని వారసులు వాయువ్య భారతంలో దాదాపు క్రీ.శ. 230 దాకా పాలన కొనసాగించారు. వీరిలో కొందరు 'వాసుదేవ' వంటి విలక్షణ భారతీయ నామాలను పెట్టుకున్నారు.

మధ్య ఆసియా సంబంధాల ప్రభావం

(1) నిర్మాణాలు / కట్టడాలు – మృణ్మయ పాత్రలు:

శక - కుషాణ కాలంలో కట్టడ కార్యకలాపాల్లో విలక్షణ ప్రగతి చోటుచేసుకుంది. తవ్వకాల లో అనేక కట్టడాల దొంతరలు, ఇటుకతో అడుగును పైగా దొంతరలు, బయల్పడ్డాయి. వాటిలో కాల్చిన ఇటుకల్లో ఫ్లోరింగ్ ; టైల్స్ ను ఇటు ఫ్లోరింగ్ కు అటు పైకప్పు రూఫింగ్ కు వాడడం కన్పిస్తుంది. ఇటుక బావులు (brick wells) కూడా బహుశా ఈ కాలంలోనే ప్రవేశ పెట్టబడి ఉంటాయి. ఈ కాలం లోని మృణ్మయ పాత్రలు రెడ్ వేర్ రూపొందాయి. ఇవి సాదావి, పాలిష్ వి రెండు రకాలు ఉన్నాయి. Sprinklers, spouted channels ఈ కాలం లోని విలక్షణ పాత్రలు గా కన్పిస్తాయి. మధ్య ఆసియా లోని కుషాణ పాలనల్లో బయల్పడిన ఎర్ర మృణ్మయ పాత్రల్ని ఇవి గుర్తుకు తెస్తాయి.

2) ఉత్తమ అశ్వదళాలు :

శక-కుషాణులు ఉత్తమ అశ్వ శిక్షణని పరిచయం చేశారు. గుర్రపు స్వారీని విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రవేశపెట్టారు. 'కళ్ళెం' (reins), 'జీను' (saddles) వాడకాన్ని సాధారణం చేశారు. క్రీ.శ. 2, 3 శతాబ్దాల నాటి బౌద్ధ శిల్పాల్లో ఇవి కన్పిస్తుంటాయి. శకులు, కుషాణులు అద్భుత గుర్రపు రౌతులు. గుర్రపు స్వారీపై వారికున్న ప్రీతి ఆఫ్ఘనిస్థాన్ లోని బెగ్రాం లో బయల్పడిన అసంఖ్యాక ఆకర్షణీయమైన టెర్రకోట బొమ్మల ద్వారా నిరూపితమవుతున్నది. ఈ విదేశీ రౌతులు భారీగా ఆయుధాలు ధరించేవారు, కత్తులు-బల్లెములతో యుద్ధం చేసేవారు. వారు త్రాడుతో చేసిన ఒక విధమైన అంకె/రికాబు (stirrup) కూడా వాడేవారని తెలుస్తుంది, ఇది వారి కదలికల్ని సులభతరం చేస్తుంది.

ఈ మధ్య ఆసియన్లు టోపి, శిరస్త్రాణం, బూట్లు మొదలైనవి కూడా అందించారు, ఇవి యోధులు వాడేవారు. ఈ ఉత్తమ యుద్ధ సన్నద్ధత వల్లే వారు ఇరాన్, ఆఫ్ఘన్, పాకిస్థాన్, భారత్ లను సులువుగా జయించగలిగారు. తర్వాత కాలంలో ఈ సైనిక సాంకేతికత మన దేశంలో వ్యాప్తి చెంది అశ్వారోహక రాజవంశాలు దాన్ని వారి పూర్వ ఆక్రమణదారులపై

దాని లా ఉపయోగించుచున్నారు.

3) దుస్తులు :

శకులు, కుషాణులు తలపాగా, లావి పొడుగు (tunic), పైజామా (trousers), భారీ గా ఉండే పొడవైన కోటు మొ॥ నవి పరిచయం చేశారు. ఆఫ్ఘన్లు, పంజాబీ లు ఇప్పటికీ తలపాగా ధరిస్తారు. నేటి 'షేర్వాణీ' కుషాణుల పొడవు కోటు కు వారసత్వం గా వచ్చినదే.

4) వర్తకం :

విదేశీయులు రావడం చేత మధ్యఆసియా కి, భారత్ కు మిక్కిలి దగ్గరి సంబంధాలు ఏర్పడ్డాయి. దాంతో భారత్ మధ్యఆసియా ఆల్టాయ్ / ఆల్టై పర్వతాల నుంచి గణనీయం గా బంగారం పొందింది. రోమన్ సామ్రాజ్యం తో వర్తకం ద్వారా కూడా బంగారం వచ్చి ఉండవచ్చు.

ఆఫ్ఘనిస్తాన్ తో వర్తక సంబంధాలు అంతకు ముందు నించే ఉన్నాయి, కాని ఇప్పుడు నూతన మార్గాలతో మధ్యఆసియా కూడా వర్తకానికి తెరుచుకుంది. పట్టు బాట 'పట్టు సిల్క్ మార్గం' గా ప్రసిద్ధి చెందింది. వివిధ జాతుల వర్తకులు వర్తక కేంద్రాల్లో, కాలనీలను స్థాపించుచున్నారు, పట్టునించి వస్తువులు, వ్యాపారులు పని చేస్తుండేవారు. ఇలాంటి ప్రదేశాలకి కష్గర్, యార్కండ్, ఖోటాన్, మిరన్ మొ॥ నవి

ఉదాహరణలు.

ఈ వర్తక కదలికల వలన చైనా లో సంబంధాలు పెరుగుతాయి. వర్తకానికి ప్రోత్సాహం భారతీయ వర్తకుల ద్వారానే కాక బౌద్ధ మతగురుల ద్వారా కూడా కలిగింది. చైనా లో పెద్దవైన ~~[illegible]~~ ~~[illegible]~~ ~~[illegible]~~ (మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్థాన్ లలో తమ సామ్రాజ్యం గుండా పాటూ) ఇరాన్, పశ్చిమ ఆసియా ~~[illegible]~~ తూర్పు మధ్యధరా ప్రాంతం లోని రోమను సామ్రాజ్యం లోని భాగాలైన లకి చేరే 'సిల్క్ మార్గాన్ని' కుషాణులు నియంత్రించేవారు.

చైనా లో పెద్దవైన మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్తాను లలో తమ సామ్రాజ్యం గుండా పాటూ తూర్పు మధ్యధరా ప్రాంతం లోని రోమను సామ్రాజ్య భాగాలైన ఇరాన్, పశ్చిమ ఆసియా లలోకి చేరే 'సిల్క్ మార్గాన్ని' కుషాణులు నియంత్రించేవారు. ఈ వర్తక మార్గం కుషాణులకి మంచి ఆదాయాన్ని ఇచ్చేది, వర్తకుల మీద రవాణా సుంకం (tolls) విధించడం ద్వారా కుషాణులు విస్తారమైన సౌభాగ్యవంతమైన సామ్రాజ్యాన్ని నిర్మించగలిగారు. భారతీయ దేశం లో బంగారు నాణాల్ని విస్తారంగా విడుదల చేసిన తొలి పాలకులు కుషాణులే అని ఇక్కడ గమనించదగింది.

5) రాజకీయ రంగం :

: మధ్య ఆసియా పాలకులు తమ పాలనను అనేకమంది చిన్నచిన్న స్థానిక రాజులపై విధించారు. ఇది ఫ్యూడల్ వ్యవస్థ వృద్ధి చెందడానికి దోహదపడింది. కుషాణులు 'రాజులకు రాజు' (రాజాధిరాజ) వంటి ఆడంబర బిరుదులను ధరించడం వారు అసంఖ్యాక చిన్న రాజులపై ఆధిపత్యం చెలాయించడాన్ని సూచిస్తుంది.

- శకులు, కుషాణులు 'రాజరికం యొక్క దివ్య ఉత్పత్తి' భావనను బలపరిచారు. కుషాణ రాజులను 'దేవుని కుమారులు' గా వ్యవహరించేవారు. ఈ బిరుదును కుషాణులు తమ రాజును స్వర్గ పుత్రుడి గా చెప్పుకునే చైనీయుల నుంచి స్వీకరించారువచ్చు. ఇది భారతదేశంలో రాజ అధికారాన్ని న్యాయబద్ధం చేయడం కోసం సహాయకంగానే వాడి ఉంటారు.

- కుషాణులు సత్రపి విధాన ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టారు. సామ్రాజ్యం అనేక సత్రపీలు గా విభజింపబడి ప్రతీ సత్రపి ఒక సత్రప్ పాలన కింద ఉంచబడేది.

- జిల్లాలు, ఇతర చిన్న విభాగాలని మెరిదర్కులు మొదలైన అధికారుల చేత పాలించడం ఇండో - గ్రీకుల పాలనా కాలంలో ఉండేది.

- 'వారసత్వ ద్వంద్వ పాలన' వంటి ఆసక్తికర అంశాలు కూడా వీరు ప్రవేశపెట్టారు. ఒకే

సామ్రాజ్యంలో వీరి కాలంలో ఇద్దరు రాజులు సమాన అధికారం తో పాలించడం ఇందులో ఉంటుంది. వీరి కాలం లో తండ్రి. కొడుకులు ఇద్దరూ ఉమ్మడి గా పాలించడం మనకు కన్పిస్తుంది. అంటే ఈ పాలకుల కింద కేంద్రీకరణ అంతగా లేనట్లు తెలుస్తుంది.

- గ్రీకులు ఒక విధమైన సైనిక ప్రభుత్వ భావనని కూడా ప్రవేశపెట్టారు. వారు "స్ట్రాటెగోస్" అనే గవర్నర్ల ను నియమించారు. కొత్త పాలకుల అధికారాన్ని ఆక్రమిత ప్రజలపై కొనసాగించడానికి సైనిక గవర్నర్ల అవసరం సమాజంలోనే ఉండి ఉంటుంది.

6) భారతీయ సమాజంలో కొత్త అంశాలు :

గ్రీకులు, శకులు, పార్థియన్లు, కుషాణులు చివరికి భారతదేశంలో వారి గుర్తింపు (identity) ను కోల్పోయారు. కాలక్రమంలో వారు పూర్తిగా భారతీయీకరణ పొందారు. వారిలో చాలా వరకు ఆక్రమణదారులు గా యోధులుగా వచ్చిన వారే కావడం చేత వారిని భారతీయ సమాజం లో క్షత్రియులు గా చేర్చుకున్నారు. మనువు వారికి "దిగజారిన క్షత్రియుల" హోదాని ఇచ్చాడు. వారు తమ విధుల నుంచి దృష్టి మరల్చారని అందుకే వారిని దిగజారిన క్షత్రియులుగా

మనువు వ్యక్తం చేశాడు. అయితే ఈ విదేశీ యోధుల్ని రెండవ తరగతి క్షత్రియులుగా చూశారు చెప్పవచ్చు. ప్రాచీన భారతీయ చరిత్ర లో మరే కాలం లోనూ భారతీయ సమాజం లోనికి విదేశీయుల్ని ఇంత పెద్ద స్థాయిలో ఇంత విరివిగా చేర్చుకోవడం జరగలేదు.

7) <u>మతంలో జరిగిన అభివృద్ధి</u>:

మినాండర్, కనిష్క వంటి రాజులు బౌద్ధమతం స్వీకరించారు. కొందరు పాలకులు విష్ణువుని ఇంకొందరు శివుణ్ని ఆరాధించారు. 'వాసుదేవ' అన్న కుషాణ పాలకుని పేరే విష్ణువు కున్న అనేక పేర్లలో ఒకటి. కొందరు కుషాణ పాలకులు బుద్ధుని, శివుణ్ని ఇద్దర్నీ పూజించారు, ఇద్దరు దేవుళ్ళ ప్రతిమలు వారి నాణాల కి రెండు వైపులా చెరో దేవుడిని చిత్రించడం ద్వారా కన్పిస్తుంది. భారతీయ సంస్కృతిలో లీనమవడం లో భాగం గా విదేశీయులు భారతీయ భాషల్ని, పూజా విధానాల్ని అనుసరించారని అర్థమౌతుంది.

విదేశీయులు మన సమాజం లో కలిసి పోవడానికి వారికి బ్రాహ్మణ మతం కంటే బౌద్ధమతం ద్వారా కలిసిపోవడానికి మరింత సులభం గా ఉండేది. అందువలన చాలా మంది విదేశీయులు బౌద్ధాన్ని స్వీకరించడం, దాని

అనేక మార్పులకి నాంది అయింది.

బౌద్ధమతం లో వృద్ధి చెందుతున్న హీనయాన, మహాయాన శాఖల్లో కనిష్కుడు మహాయానాన్ని ఆదరించటం లో రాజ అదృష్టం పండింది. కాశ్మీరు లో జరిగిన బౌద్ధ సంగీతి లో మూడు పిటకాల్ని వివరించి విపులీకరించారు. కనిష్కుడు వాటిని రాగి రేకులపై రాయించి ఒక స్తూపం లో భద్రపరిచినట్లు తెలుస్తుంది.

8) <u>గాంధార కళ</u> :

విదేశీ పాలకులు భారతీయ కళ, సాహిత్యాలని ఎంతగానో ఆదరించారు. రోమ్ పనివారు ఇతర చేతివృత్తి పనివాళ్లు బయట నుంచి వచ్చి భారతీయ పనివారి తో కలిసి పనిచేసినట్లుగా మనకు ఆధారాలు ఉన్నాయి. గాంధార కళ లో బుద్ధుని శిల్పాల్లో అనేక సంస్కృతుల మేళవింపు కనిపిస్తుంది. ఈ ప్రాంతం లో ప్రభావం చూపిన వివిధ సంస్కృతుల శైలులు గాంధార శిల్పం లో విలక్షణంగా మేళవించబడ్డాయి. గ్రీకు, రోమను, భారతీయ ప్రభావాలు ఇందులో ఉంటాయి. గాంధార కళ ప్రభావం ప్రాథమికంగా దేశీయ శైలి అయిన మధుర కళ మీద కూడా పడింది.

9) <u>సాహిత్యం - విద్య</u> :

విదేశీ రాజులు సంస్కృత సాహిత్యాన్ని ఆదరించారు, పోషించారు. కావ్య శైలి లోని లలిత

ఉదాహరణ రుద్రదమనుడు కథియవార్ లో వేయించిన శాసనం (క్రీ.శ. 150) లో కన్పిస్తుంది. ఇప్పటి నుంచి శాసనాలు స్వచ్ఛమైన సంస్కృతం లో వేయబడటం మొదలైంది, (ప్రాకృతంలో శాసనాలు వేయడం కొనసాగినప్పటికీ). 'అశ్వఘోషుడు' వంటి గొప్ప కవులు కుషాణుల చేత పోషింప బడ్డారు.

భారతీయ నాటకరంగ వృద్ధికి గ్రీకులు 'తెర' ని పరిచయం చేయటం ద్వారా తోడ్పడ్డారని అంటారు. అందుకే దాన్ని 'యవనిక' అనే పేరుతో పిలుస్తున్నారని చెప్పారు.

10) శాస్త్ర సాంకేతిక మార్పులు :

మౌర్యానంతర యుగంలో గ్రీకులతో సంబంధాల ద్వారా భారతీయ ఖగోళ, జ్యోతిష శాస్త్రాలు లాభపడ్డాయి. సంస్కృత గ్రంథాల్లో గ్రహాల కదలికల్ని గురించిన అనేక గ్రీకు పదాలు కన్పిస్తాయి. భారతీయ జ్యోతిశ్శాస్త్రము గ్రీకు భావాలతో ప్రభావితమైంది. గ్రీకు పదం 'హోరస్కోప్' (Horoscope) నుంచి వచ్చిన 'హోరా శాస్త్రం' సంస్కృత గ్రంథాల్లో జ్యోతిశ్శాస్త్రానికి బదులు గా వాడబడటం అనేకంగా కన్పిస్తుంది.

సరైన ఆకారం, ముద్రలు కలిగిన గ్రీకు నాణాలు పంచ్ మార్క్ నాణాలపై చాలా ప్రగతి సాధించినవి. కుషాణుల కొన్ని నాణాలు రోమను నాణాల ఎన్నో లక్షణాల్ని ఎరువు తెచ్చుకున్నాయి. శకుల నాణాలు చాలా సందర్భాల్లో

ఇండో-గ్రీకుల నాణాల ని అనుకరించినట్లు కన్పించినా వాటి వాస్తవికత అవి కలిగి ఉన్నాయి.

గ్రీకు పదం "drachma" క్రమంగా "dramma" గా మారింది. గ్రీకులు భారతీయుల నుంచి ఎన్నో నేర్చుకున్నారు. బ్రాహ్మి లిపి ని, ఎన్నో భారతీయ చిహ్నాలని వారు తమ నాణాలపై ముద్రించారు.

సాంస్కృతిక రంగం లో కూడా మధ్య ఆసియా తో సంబంధాల ద్వారా భారతీయులు లాభపడినట్లుగా కన్పిస్తుంది. ఉదాహరణకు పైజామా (trousers), పొడవైన బూట్లు వేసుకున్నట్లు చిత్రించబడ్డాడు. బహుశా తోలు బూట్ల ని తయారు చేసే విధానం భారతదేశం లో ఈ యుగం లోనే మొదలై ఉంటుంది.

మధ్య ఆసియా నుంచి వచ్చిన పాలకులు ఉత్తరాపథంలోనే గాక రోమను సామ్రాజ్యం తో వారు ఏర్పరచిన సంబంధాల ద్వారా పరోక్షంగా కూడా సాంస్కృతిక వృద్ధికి తోడ్పడ్డారు. భారతదేశం నుంచి రోమను చక్రవర్తి అగస్టస్ ఆస్థానానికి క్రీ.పూ. 27-28 ల మధ్య ఒకసారి, అలాగే క్రీ.శ. 110-120 ల మధ్య ట్రాజన్ ఆస్థానానికి మరొకసారి రాయబారుల్ని పంపించారు. రోమను సామ్రాజ్యం తో సంబంధాలు కూడా భారతదేశం లో సాంస్కృతికాభివృద్ధికి తోడ్పడ్డాయి.

ఈ యుగం లో గాజు తో పని చేయడం ముఖ్యంగా విదేశీ భావాలు, పద్ధతుల ప్రభావం చేతనే.

ప్రాచీన భారతదేశం లో మరే యుగం లోనూ ఈ మౌర్యానంతర యుగం లో వలె గాఢ- లయాత్మక సాంస్కృతిక ప్రగతి సాధించబడలేదు.

* విదేశీయులతో సంబంధాల ద్వారా భారతీయ మతాలలో మార్పులు చోటుచేసుకున్నాయి, బౌద్ధమతం దాని వ్యాప్తి క్రమం లో మరి బుద్ధ మానవా, విపరీత వైరాగ్యం తో నిండినది గా విదేశీయులకు అనిపించింది. అందువలన వారు దాని కి బదులుగా ఉన్న మార్గాలను కూడిన మహాయానాన్ని ఆదరించారు. అనేక మంది విదేశీ పాలకులు వైష్ణవాన్ని స్వీకరించడం ద్వారా దాని వృద్ధి కి ఎంతగానో తోడ్పడింది.

మధ్య ఆసియా నుంచి వచ్చిన ఈ విదేశీ పాలకులు మంచి కోసం భారతదేశం లోనే స్థిరపడ్డారు, భారతీయ సంస్కృతి లో తమ ను పూర్తిగా అంతర్లీకరించుకున్నారు. వారికి వారి సొంత లిపి, లిఖిత భాష, వ్యవస్థీకృతమైన మతం కాని లేకపోవడం చేత వారు సంస్కృతి లోని ఈ అంశాలను భారతదేశం నుండి (దత్తత తీసుకున్నారు) అలవర్చుకున్నారు. భారతీయ సమాజాని కి సంస్కృతి కి వారు ఎంతగానో సేవ చేయడమే గాక అందులో వారు అంతర్భాగమై విలీనమై పోయారు.

Chapter : 5

Evolution of North Indian Society and Culture

— Evidence of Vedic Texts (Samhitas to Sutras)

ఋగ్వేద కాలం

రాజకీయ పరిస్థితులు :

క్రీ.శ. 20 వ శతాబ్దం తొలి భాగం వరకూ ఋగ్వేద కాల రాజకీయాలు పరిస్థితులు రాజ్యవ్యవస్థ అని, రాజ్యానికి ఉండాల్సిన అన్ని లక్షణాలు కలిగి ఉండేదని భావించేవారు. ఏమైనా, క్రీ.శ. 1950 తర్వాత నుంచి పరిశోధనలు తొలివేదకాలంలో రాజకీయాలు 'తెగ నాయకత్వానివి' కంటే ఏ మాత్రం అధికం కావని చూపుతున్నాయి.

'రాజన్' అనే పదాన్ని తెగనాయకులకి వాడేవారు. ఇతడు ప్రాథమికంగా సైనిక నాయకుడు. ఆవులు ఇతర పశుసంపద కోసమే గాని ప్రాంతాల కోసం యుద్ధాలు జరగడం ఈ తెగల్లో కన్పించదు. ఇట్టి యుద్ధాలలో రాజన్ తెగని నడిపించేవాడు. 'ప్రాంతం' territory అన్న భావన ఈ కాలంలో ~~పూర్తిగా లోపించింది~~/ అస్సలు కన్పించదు. తెగనాయకుడైన 'రాజన్'

ఒక తెగ కు చెందిన ప్రజలకు నాయకుడే గాని ఏదో ఒక ప్రాంతానికి పాలకుడు కాదు. అందుకే అతడు "జనస్య గోప" లేదా "గోపతి జనస్య" గా పిలువబడ్డాడు.

ఋగ్వేదం లో ప్రాంతాన్ని ఉద్దేశించే పదాలు అరుదుగా కన్పించవు. 'తెగ'ని ఉద్దేశించే 'జన' అనే పదం 275 సార్లు వాడబడినా 'జనపద' అనే ప్రాంత సూచి పదం మాత్రం ఒక్కసారి కూడా వాడబడదు. ఒక సందర్భంలో 'రాజ్య' వాడబడింది. 'రాష్ట్ర' పదం పదిసార్లు వాడారు. దీని వలన రాజకీయ సంబంధమైన ప్రాంత (territorial) భావన ఋగ్వేదకాలం చివర్లో కలిగిందని చెప్పవచ్చు. ఋగ్వేదం లో 13 సార్లు కన్పించే 'గ్రామ' నేటి గ్రామం (village) అనే అర్థం లో గాక 'పోరాటాని కి తరలించబడే తెగ ప్రమాణాలు' అనే అర్థం లో మాత్రమే వాడబడింది. అందువలననే తెగకు ఉమ్మడి గా చెందే భూమి కి ఏకభోక్త గా ఉండే, యుద్ధాల్లో నాయకత్వాన్ని వహించే కుటుంబ నాయకుడైన "ప్రజాపతి" తర్వాత కాలంలో 'గ్రామణి' కి పర్యాయం గా మారాడు. ఈ గ్రామణి కూడా వాస్తవం గా తెగ విభాగానికి (tribal unit) నాయకుడే.

ఋగ్వేద 'రాజన' సమాజంలో ఒకటి,
అయితే వారసత్వ స్థితి ఎదురులేనిదేమీ కాదని
తెలుస్తుంది. ~~అనేక~~ ఆధారాల వల్లన రాజు తన
పదవిని ప్రజల ఎంపిక ద్వారానే పొందుతాడని
తెలుస్తుంది. రాజు ఎన్నికకు సంబంధించిన ఉదాహరణలు
చాలా వరకు 'అథర్వవేద' లోనే లభిస్తాయి ~~వి~~
ఆచారం మాత్రం చాలా పురాతనమైనదిగా ఆరంభమై
ఉంటుంది. దీనికి ఋగ్వేదం లో కూడా కొన్ని అస్పష్ట stray
ఉదాహరణలు లభిస్తాయి. దీని ద్వారా తెగ దాని
నాయకుణ్ని ఎన్నుకొనేదని స్పష్టమౌతుంది. ఏమైనా,
కొన్ని ఆధారాల ద్వారా తెగనాయకత్వం కొన్ని కుటుంబాల
కే పరిమితమయ్యేదని తెలుస్తుంది. వాస్తవ ఉదాహరణల్లో
మాత్రం ఒక కుటుంబం లో వారసత్వం గా నాయకత్వం
మూడు తరాల కు మించి ఉండడం కన్పించదు.
అందువల్ల పెద్దకొడుకు నాయకుడయ్యే వారసత్వ
సూత్రం స్పష్టంగా నిర్వచించబడి అమలయ్యేదా లేనిది
సందేహాస్పదం గానే ఉంది. బలమైన వారసత్వ
నాయకత్వం లేకపోవడం కూడా నాయకుడు అతిశక్తిమంతుడు
కావటానికి అడ్డుపడింది. రాజన అధికారానికి తెగ
సంస్థలయిన సభ, సమితి, విదాత, పరిషద్, గణ
మొదలైన వాటి ద్వారా కూడా అడ్డుకట్ట వేయబడింది.

నిరంతర యుద్ధాల వల్ల తెగనాయకుడు 'రాజన్' అనేకమంది దాసుల సేవల్ని నియంత్రించే వాడు. ఇది, దానితో పాటు అసంఖ్యాక (పశుశక్తి) పశుసంపదని పొందడం చేత తెగనాయకుడు ధనికుడిగా మారాడు.

ఋగ్వేద రాజన్ కు విస్తృత ఉద్యోగి బృందం లేదు, ఎందుకంటే ఋగ్వేద ఆర్థిక వ్యవస్థ దాన్ని భరించ లేదు. మిగులు ఉత్పత్తి చాలా తక్కువ గా ఉన్న ఆర్థిక వ్యవస్థలో రాజన్, ఇతర అధికారులు కేవలం 'బలి' ని మాత్రమే పొందేవారు. ఈ కానుకల్ని వస్తురూపంలో తెగ సభ్యుల నుంచి, ఆక్రమిత ప్రజల నుంచి పొందేవారు. కాని ఈ కానుకలు క్రమబద్ధమైనవి గాని, విధించినవి గాని కావు అందువల్ల వీటిని 'పన్ను' (tax) గా అనలేము.

ఋగ్వేదంలో 20 సార్లు వాడబడిన 'సేనాని', 'సేన' అనే పదాలు సిద్ధ సైన్యాన్ని సూచించవు. సైనిక విధులు వైదిక తెగల్లోనే ఉంచబడ్డాయి. ప్రజాపతి, కులప, గ్రామణి అంతా సైనిక నాయకులు గా పనిచేసేవారిగా కన్పిస్తున్నారు. రక్షణతో కూడిన శాశ్వత విధులు "పురపతుల" కు మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది, వీరు మట్టి మట్టి

కోటలను (mud forts) కమాండర్లుగా ఉండేవారు.

ఋగ్వేద రాజులు స్పశ (spasa) అనే గూఢచారుల ద్వారా ప్రజల వర్తన పై నిఘా ఉంచేవారు. 'ఉగ్ర' 'జీవగ్రభ' అధికారులు బహుశా నేరస్థులతో వ్యవహరించేందుకు నియమింపబడి ఉంటారు. 'మధ్యమసి' వివాదాల్లో మధ్యవర్తిగా వ్యవహరిస్తాడు. మహిషి (పట్టమహిషి అయిన రాణి), పురోహిత, సేనాధికారి, రథచోదకుడు తక్షన్ (వడ్రంగి), దూత (messenger) మొ॥ వారు పేర్కొనబడ్డారు.

<u>తెగల</u> <u>అసెంబ్లీలు</u> :

<u>విదథ</u> :

'విదథ' అనే పదం ఋగ్వేదంలో 122 సార్లు ప్రస్తావించబడింది, ఈ కాలంలో ఇది అతిముఖ్యమైన అసెంబ్లీగా కన్పిస్తుంది. 'విదథ' లౌకిక, మత, సైనిక అవసరాల కోసం ఉద్దేశించబడిందని Roth నిర్ణయించాడు. ఋగ్వేదంలో సభ తో స్త్రీల సంబంధాల గురించి కేవలం ఒకసారే చెప్పబడింది, కాని విదథ మాత్రం తరచుగా స్త్రీలతో కలిపి చెప్పబడింది. సమావేశాల్లో చర్చల్లో స్త్రీలు పురుషులతో పాటు క్రియాశీలకంగా పాల్గొనే వారు. ఇండో-ఆర్యన్లలో తొలినాటిగా ఆర్థిక, సైనిక, మత, సాంఘిక ఇలా అన్ని రకాల విధులు నిర్వర్తించే జానపద అసెంబ్లీగా 'విదథ' కన్పిస్తుంది.

ఉత్పత్తుల్ని విదాథ లో పంచి పెట్టేవారు. సభ్యులు వీరుల గొప్పదనాన్ని వారి సంపాదనల్ని చర్చించేవారు. శత్రు తెగల మీద యుద్ధం నిర్వహించేవారు. ~~అంతేగాక~~ విదాథ లేక ప్రజలందరికీ వారి వైవాహిక సంబంధము ఆనందము ఉమ్మడి వేదిక ని అందించేది.

సభ :

ఋగ్వేదం లో 'సభ' అనేయిది 8 సార్లు వాడబడింది, ఇది సమావేశాన్ని, సమావేశ స్థలాన్ని రెండింటినీ సూచిస్తుంది. సమావేశస్థలం అన్న అర్థం మలివేదము లో కన్పిస్తుంది. ఈ సభ లో కూడా స్త్రీలు పాల్గొనేవారు, వీరిని 'సభావతి' అనేవారు. ఇది ప్రధానం గా బంధుత్వ (kin -based) ఆధార సంస్థ, మలివేద కాలం లో స్త్రీలు దీనికి రావడం నిలిపివేయబడింది. ఋగ్వేదంలో 2సా చోట 'సభ' ని పాచికల, జూద సమావేశం గా చెప్పడం జరిగింది. సభ కి నాట్యం, సంగీతం, witchcraft, ఇంద్రజాలం వంటి వాటితో కూడా సంబంధం ఉండేది. సభ గోవుల వ్యవహారాల్ని చర్చించేది. రాజకీయ, పరిపాలనా విధుల్ని నిర్వర్తించేది. న్యాయాధికారాన్ని కూడా చేపట్టేది.

సమితి :

సమితి కి చెందిన ఆరు ప్రస్తావనలూ ఋగ్వేదం లేటెస్ట్ సంకలనాల్లోనే కన్పించడం వలన ఇది ఋగ్వేద కాలం చివర్లో మాత్రమే ప్రాధాన్యత సంతరించు కున్నదని తెలుస్తుంది. 'సమితి', తెగ ప్రజలు తెగ కార్యకలాపాల్ని నిర్వర్తించేందుకు సమావేశమయ్యే జానపద అసెంబ్లీ అని అందరూ సాధారణంగా అంగీకరిస్తారు. లుడ్విగ్ (Ludwig) ప్రకారం, ఇందులో సాధారణ ప్రజలు (విశ్), బ్రాహ్మణులు, ధనిక ఆదరణకర్తలు మొ॥ వారు ఇందులో ఉంటారు. అందువల్ల ఇది యావత్ సమగ్రత గల సమావేశమని చెప్పవచ్చు. బహుశా ఇది సాధారణ తెగ సమావేశం. ఇది అంతర్గత విషయాల్ని చర్చించేది. మత ఉత్సవాలు, ప్రార్థనలు నిర్వహించేది. అధర్వవేద లోని ప్రస్తావన ద్వారా 'సమితి' జానపద సైనిక విభాగం (గ్రామ) తో సమానమని, దాన్ని తాను చేయడాన్ని 'సంగ్రామ' అంటారని తెలుస్తుంది. ఏదైనా సమితి రాజకీయ విధులు మాత్రం చాలా ముఖ్యమైనవి. వివిధ ప్రస్తావనల ద్వారా రాజును సమితి చేత ఎన్నుకోవడం, పునఃఎన్నుకోవడం జరిగేదని తెలుస్తుంది.

ఆరంభం లో సభ, సమితి ల మధ్య భేదం లేదు. రెండూ ప్రజాపతి కూతుళ్లు గా చెప్పబడ్డాయి. అధర్వవేద లో ఇవి రెండూ బలగాల వెంట నడిచే

నాయకుడు నాయకత్వం లో గల సంచార యోధులని తెలుపబడింది. సభ & సమితి & ఈ రెండింటి భేదం 'సభ' ప్రతినిధులు నిర్వహించేది, కాని 'సమితి' అందరిని చేపట్టేది కాదు. అప్పటి కాలంలో సభ 'చిన్నప్రత్యేకులు' (aristocratic) సభ గా మరియు సమితి దాని ఉపరి పై తెల్పబడింది.

గణ:

ఇంగ్లీషులోని republic అనే అర్థంలో వేదం మనం వాడుతున్న ఈ 'గణ' పదాన్ని ఋగ్వేదంలో సమూహం లేదా troop అనే అర్థంలో వాడారు. కాలక్రమేణా పరిశీలిస్తే అది రక్త- సంబంధ & ఏకవిధమైన "gentile organisation" గా కన్పిస్తుంది. సాధారణం గా గణ నాయకుడ్ని 'గణపతి' లేదా 'గణ్య రాజు' అనడం కన్పిస్తుంది.

విదథ:

ఋగ్వేదంలో 'విదథ' అనేది ప్రాచీన సమావేశం గా, ఇంతకు పూర్వం గా matriarchal గా, ఇంక patriarchal గానూ కనబడుతుంది. అయితే ఋగ్వేదం లో విదథ కు వైవిధ్యమైన ప్రస్తావనలు ఉండటానికి విదథ యొక్క వైవిధ్యతర స్వభావం కూడా కారణమై ఉండవచ్చు. మలివేద కాలం లో

పరిషద్ కొంత అకాడమీగా కొంత రాజు కౌన్సిలుగా వ్యవహరించడం మొదలైంది. మలివేద కాలంలో ఉపాధ్యాయులుగా, సలహాదారులుగా పనిచేసే పురోహితులు 'పరిషద్' లో అధికృత చెలాయించడం మొదలైంది.

— o —

Basham

ఋగ్వేద 'రాజా' సంపూర్ణ ఏకాధికారి కాడు. తెగ ప్రభుత్వ నిర్వహణ కొంత మేర తెగ కౌన్సిళ్లు - సభ, సమితుల బాధ్యతగా కూడా ఉండేది. ఈ రెండూ కలిపి అనేక సందర్భాల్లో ప్రస్తావించబడ్డాయి, వీటి మధ్య భేదం స్పష్టంగా తెలియడం లేదు. బహుశా 'సభ' తెగ ప్రముఖుల సమావేశం కాగా 'సమితి' అందరు తెగప్రజల సమావేశం అయి ఉంటుంది. ఈ మొత్తం తెగప్రజలందరి సమావేశం అయి ఉంటుంది. ఈ రెండూ కూడా రాజుపై చాలా ప్రభావాన్ని చూపేవి, అతను రాజ పదవిలో ప్రవేశించడానికి వాటి అనుమతి అవసరమయ్యేది.

కొన్ని తెగలకు వారసత్వ నాయకుడు ఉన్నట్లు కన్పించదు, ఇవి ప్రత్యక్షంగా తెగ కౌన్సిలు చేతనే పాలించబడేవి. ఋగ్వేదం లోని ప్రస్తావన ప్రకారం రాజా అసెంబ్లీలో కలిసి కింద కూర్చోవడం తెలుస్తుంది, అంటే ఉత్పత్తి వచ్చిన కొన్ని oligarchic తెగల వలనే, రాజా అనే బిరుదు తెగ లోని గొప్ప వారందరూ పెట్టుకునే

వారికి తెలుస్తుంది. వీరు దాన్ని folk-moot ద్వారా పాలించేవారు.

కానీ వారసత్వ-రాచరికం నియమంగా ఉండేది, మంచి వారిలో నివసించే రాజు ప్రాధాన్యమైన అధికారాన్ని కలిగి ఉండేవాడు. సభాసదులు, గ్రామపెద్దలు సహకరిస్తువారు. పొరుగు తెగల మీద చిన్న యుద్ధాలకి, మహాసంగ్రామాలకి రాజు కింద 'సేనాని' బాధ్యతలు వహించేవాడు. 'పురోహితుడు' అనే ముఖ్యుడు, ఇతడు తెగ తాలూకు సౌభాగ్యాల కోసం, యుద్ధంలో విజయం కోసం యాగాలు నిర్వహించేవాడు.

ఆర్యులు ప్రాథమికంగా రాజును యుద్ధ నాయకుడిగా, తెగ రక్షణకి బాధ్యత వహించే వాడిగా మాత్రమే పరిగణించారు. ఈ తొలి కాలంలో అతడు ఏ విధంగానూ దివ్యుడిగా పరిగణించబడలేదు, తెగ మంచి కోసం యాగాలు నిర్వహించడం, వాటిని చేసే పురోహితుల్ని ఆదరించటం మినహా ఈ కాలంలో రాజుకి మత సంబంధ విధులు ఏవీ లేవు.

క్రమబద్ధీకరించిన ఆదాయ వ్యవస్థ ఏదీ లేదు. తన ప్రజల కానుకల ద్వారా, యుద్ధ దోపిడీ ధనం ద్వారా మాత్రమే రాజు ఆదాయం పొందేవాడు.

ఈ కాలంలో రాజుకు న్యాయవిధులు ఉన్నట్లు ఎక్కడా ప్రస్తావన కన్పించట్లేదు. హత్యకు శిక్షగా బహుశా wergeld

విధానం (ఆంగ్లో-సాక్సన్‌లు, మరికొందరు ఆటి ఇండో-యూరోపియన్ ప్రజల వలె) అవలంబించి ఉండేవారు. వీరికి మించి ఋగ్వేద కాలంలో గ్రామపంచాయతీల వివరాలు ఏవీ తెలియడం లేదు.

— o —

* ఈ అసెంబ్లీలు ప్రభుత్వ, పరిపాలనా విధుల్ని నిర్వర్తించటమే గాక తెగ ప్రజలనుంచి రాజన్ ను ఎంపిక చేయడం లో కూడా పాలు పంచుకునేవి. అందువల్ల ఇవి యోధుల అధికారాన్ని (అంతట) అదుపులో పెట్టేవి.

ఋగ్వేద కాలపు జన తెగల విలువలతో, నియమాలతో పాలింపబడేది, చాలా వరకు అది సమానత్వ విలువలు కలిగి (largely egalitarian) ఉండేది.

— o —

* ఋగ్వేద ఆర్యులు అవశ్యంగా పశువుల కాపర్లు లేదా గోపాలురు, వీరు ప్రాచీన లేదా ఆధునిక ఉద్దేశం లో 'రాజ్యం' అనదగ్గ రాజకీయ నిర్మాణాన్ని వేటిని వృద్ధి పరుచుకో లేదు.

'జన' అనే పదం ఋగ్వేదంలో 27 సార్లు వస్తుంది, కాని 'జనపద' ఒక్కసారి కూడా రాలేదు. 'రాష్ట్ర' పదం ఒక సారి కన్పిస్తుంది. అయినప్పటికీ 'ప్రాదేశిక రాజరిక' భావన ఋగ్వేద కాలాంతానికి వృద్ధి చెందింది. ఋగ్వేద కాలం చివర్లో రాజన్ ను 'రాష్ట్ర' ను రక్షించేవాని గా చూడడం

కల్పిస్తుంది.

ఋగ్వేద సమాజం లో మంచి ప్రాముఖ్యత గల పురోహితుడి మీద ఆధారపడడం కూడా బహుశా తెగ నాయకుల అధికారాల మీద కొంత ఒత్తిడి కలిగించి ఉంటుంది.

ఋగ్వేద కాలం లో దొంగతనం, దోపిడీ, పశు సంగ్రహాలు మొదలైన ఉదాహరణలు తెలియడం చేత పోలీసు అధికారుల ఉనికి ని పూర్తిగా కొట్టి వేయలేము. అయితే మనకు వాటి గురించి అంతగా తెలియడం లేదు.

ఋగ్వేద కాలం లో రాజ్యం యొక్క కొన్ని మూలాలు కన్పించడం ఆరంభమైనా రాజకీయ వ్యవస్థ మొత్తం మీద తెగల నాయకత్వ స్వభావాన్ని కలిగి ఉంది. బలమైన ప్రాదేశిక పునాది లేదు. సిద్ధ సైన్యం గాని, విస్తారమైన అధికారబృందం గాని లేవు.

— o —

BT

'సభ' అంటే సమావేశంలో ఉన్న ప్రజలు, సమావేశ స్థలం అనే రెండు అర్థాలు ఉన్నాయి. రెండవ అర్థం మలివేద కాలం లో వృద్ధి చెందింది. సభ అంటే పాచికలాట ని ఉద్దేశించే అర్థం కూడా ఉంది. అంటే 'సభా' సమావేశం లో రాజకీయేతర విషయాలు కూడా నిర్వహించేవారని

తెలుస్తుంది. (బ్రాహ్మణులు, ధనిక పశుపాలురు (మఘవన్) 'సభేయ' గా సంబోధించటం ద్వారా సభ (బ్రాహ్మణులు, ధనిక పశుపాలురు) పరిపాలనా వ్యవహారాల కోసం నిర్వహించే సమావేశమని అర్థమౌతుంది.

ఈ సభ, సమితి లు మంచి అధికారాన్ని చెలాయించేవని, రాజున అధికారాన్ని అదుపులో ఉంచేవని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఋగ్వేద శ్లోకం ఒకటి కేవలం రాజుకు ఈ సంస్థలకు మధ్య సామరస్యాన్ని గురించే గాక ఈ సంస్థ సభ్యుల మధ్య సామరస్యాన్ని గురించి గొప్ప ప్రాధాన్యత వెలిబుచ్చింది.

రాజకీయ వ్యవస్థ కు ఆధారం గా సాంఘిక వ్యవస్థ కు ఆధారమైన 'పైతృక కుటుంబమే' (కుల) ఉంటుంది. ఆ తర్వాత వరుసగా గ్రామ, విశ, జన ఉన్నత రాజకీయ విభాగాలు గా కన్పిస్తాయి. ఋగ్వేదం లో అక్కడక్కడా 'జన' ల సమూహం గురించి ప్రస్తావించబడింది. ఋగ్వేదం లో 'జన' 275 సార్లు, 'విశ' 170 సార్లు కన్పిస్తాయి. అయితే ఈ రాజకీయ విభాగాల మధ్యగల కచ్చితమైన సంబంధం మాత్రం ఋగ్వేదం లో ఎక్కడా స్పష్టీకరించబడలేదు. కుటుంబపెద్ద 'కులప', గ్రామ పెద్ద 'గ్రామణి', విశ కు అధిపతి 'విశ్పతి'. జన రక్షకుడు 'గోప'. అలాగా

గొప్ప వీరుడే రాజుగా ఉండడం కన్పిస్తుంది.

— o —

ఆధునిక పరిశోధకులు లుడ్విగ్, జిమ్మర్, హిల్లెబ్రాంట్, కైస్వల్ మొదలైనవారు కూడా ఋగ్వేదాల ఆసంస్థలకు సరియైన అర్థాలను ఇవ్వలేకపోయారు.

సభ, సమితి లను రాజే అధ్యక్షత వహించేవాడు. ప్రధాన విషయమేదైనా చర్చించవలసి వచ్చినప్పుడు రాజు తన సకల గణ సభ్యుల అభిప్రాయాన్ని స్వీకరించేవాడు.

రాజు 'విశ' జనాన్ని భుజించినట్లుగా ఇంద్రుడు శత్రువులను భుజిస్తాడని ఋగ్వేదంలో పేర్కొనటం జరిగింది. అంటే ఋగ్వేద కాలంలో మొదలుగా సభ్యులను తెగ ప్రజలను గణసభ్యులు పీడనకు గురిచేసి ఉండాలి.

— o —

ఋగ్వేద కాల 'రాజన్' తరచుగా యుద్ధ నాయకుడిగా కన్పిస్తాడు. ఇతడు తన స్థానాన్ని, ప్రాధాన్యతను నాటి తెగల మధ్య సంబంధాల స్వభావంగా మారిన నిరంతర దాడులు, యుద్ధాల నుండి పొందాడు.

ఈ రాజులకి చెప్పదగ్గ ఆర్థిక ప్రాధాన్యత ఉండేది, వాటి ద్వారా వచ్చిన దోపిడీ ధనం న్యాయబద్ధమైన సంపదగా గుర్తించబడింది.

యుద్ధ నాయకుని గొప్పగా రాజు ఉదారంగా కూడా ఉండాలి, ముఖ్యంగా అతని రక్షణ లోని వారి పట్ల, లేదా అతన్ని సమర్థించిన వారి పట్లా ఉదారంగా ఉండాలి. ఇది కూడా తెగనాయకుని లక్షణాన్ని బలంగా కల్పిస్తుంది. పైగా రాజు స్థానం అతని నియంత్రణలో ఉన్న ప్రజల పరంగా చెప్పబడుతుండేది గాని ప్రాంతం పరంగా చెప్పబడదు. ఋగ్వేద ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా పశుపోషణ స్వభావం గలది కాబట్టి ప్రాదేశిక రాజ్యాలకి కావాల్సిన విస్తృత ఉద్యోగ బృందాన్ని పోషించగలిగినంతగా గణనీయ మిగులు ఉత్పత్తిని అది సృష్టించలేదు. అయినా పశుపోషణ జీవనవిధానమైతే పచ్చిక బయళ్ళ అన్వేషణ లో ప్రాంతం నుంచి ప్రాంతానికి సంచారం చేయడం అవసరంగా మారుతుంది. అందువలన ఆ దృష్టి నుంచి చూస్తే నిర్దిష్ట ప్రాంతం తో సంబంధం కలిగి ఉండటం అంత ముఖ్యంగా కన్పించదు.

పురోహిత, సేనాని, గ్రామణి, స్తపతి మొ॥ పేర్లు కన్పిస్తున్నా వీరు నియత ఉద్యోగ బృందం గా వ్యవస్థీకరించబడినట్లు

ప్రశ్నించడు.

తొలి వేద కాల రాజు తన ప్రజలు 'విశ్' లేదా 'జన' చేత ఎన్నుకొనబడినట్లుగా చెప్పటానికి కొన్ని సూచనలు ఉన్నాయి. సిద్ధ సైన్యాన్ని పోషించటానికి వనరులు లేని నాటి సందర్భంలో రాజు సైన్యం కోసం 'విశ్' మీద ఆధారపడేవాడు. అందువల్ల రాజు లేదా 'జనస్యగోప' (జన యొక్క రక్షకుడు) 'జన' లోని ఇతర సభ్యుల కంటే అవశ్యంగా అధిక సౌభాగ్యవంతుడు, శక్తిమంతుడే అయినా, యుద్ధ దోపిడీ ధనం ద్వారా. తన ప్రజలు సమర్పించే 'బలి' కానుకల ద్వారా రాజు ధనికుడే అయినా అతడు తన అధికారాన్ని సమర్థంగా నిర్వర్తించటం కోసం గానూ ప్రజల మద్దతుపై ఎంతగానో ఆధారపడేవాడు.

ఈ ప్రజాబాంధవ్య భాగస్వామ్య భావనకి సంబంధించిన మరొక అంశం అనేక ప్రజా అసెంబ్లీలు అస్తిత్వం, ఇది తొలి వేద కాల రాజకీయ వ్యవస్థ విలక్షణ స్వభావం గా భాసిస్తుంది. ఈ అసెంబ్లీలు వివాదాల పరిష్కారానికి కేంద్రాలు గా పని చేసేవి. ఈ సమావేశాల్లో కొంత పునఃపంపకం దానం జరిగేదని తెలుస్తుంది. - ఇంకా ఈ సమావేశాలు

యాగాల నిర్వహణ కి వేదికల నందించేవి. సమావేశమై ప్రజలు తరచూ కలిసి విందులు పండుగలు చేసుకోవడం, పాడడం - feasting నాట్యం చేయడం మొదలైనవి చేసేవారు.

ఋగ్వేద కాలం ఆరంభంలో 'విదాథ' చాలా / అతి ముఖ్యమైంది గా కన్పించినా దాని స్థానం క్రమంగా సభ, సమితి లు ఆక్రమించాయి.

ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే ఈ అసెంబ్లీలలో రాజన యొక్క భాగస్వామ్యం లేదా రాజన పాలుపంచుకోవటం అన్నది తప్పనిసరి గా ఉండేది. ఈ వ్యవస్థలలో అంగీకారం కుదుర్చుకోవడం పై ప్రాధాన్యత ఉంచబడింది.

— o —

Romila - Thapar

తెగలు పైతృక సమూహాలు గా వ్యవస్థీకరించబడి ఉండేవి, తొలి దశల్లో రాజు కేవలం రక్షణ, సాంఘిక నాయకుడు గా మాత్రమే ఉండేవాడు. రక్షణ, సాంఘిక నియంత్రణ / క్రమబద్ధీకరణ అవసరాలు తలెత్తినప్పుడు అత్యుత్తమ రక్షకుణ్ని నాయకుని గా దొర గా chief ఎంపిక చేయడం జరిగింది. ఇతడు క్రమంగా సేవలకు కాలం లో రాబడి కి ఇవ్వబడిన ప్రత్యేక వాటాల్ని పొందడం ప్రారంభించాడు. ఏమైనా, అధికార కేంద్రీకరణ ని విదాథ, సభ, సమితి వంటి అసెంబ్లీలు అదుపు లేదా కట్టడి చేశాయి. విదాథ

లో ఇతర విషయాలలో లాగే గా యుద్ధ వీరుడే సంపద ని పంచి పెట్టడం చేసేవారు. ఈ సందర్భాల్లోనే కవులు దాన-స్తుతులు రచించి/కూర్చి దోపిడీ సంపదని తెచ్చిన వారల ని స్తుతించి ఉదారం గా బహుమతులు పొందేవారు.

కానుకలు, యాగాలు చేసినందుకు ఇచ్చే దక్షిణాలు ఆదరించే వారికి & (patron) పురోహితుని & మధ్య ఒక సంబంధాన్ని ఏర్పరిచాయి. ఇట్టి సంబంధం మాతో లా ఉండేది కావచ్చు లేదా సమన్వయం లా ఉండేది కావచ్చు.

—— ○ ——

రాజు విధులు
1) తన తెగ రక్షణ
2) తెగ పశుసంపద రక్షణ
3) తెగ కోసం యుద్ధాలు చేయడం
4) తెగ తరఫున దేవతల & యాగాలు నిర్వహించడం.

. పచ్చిక బయళ్ల మీద ఆధిపత్యం గా "ప్రజాపతి" వ్యవహరించేవాడు.. ఇతడు యుద్ధ సమయం లో గణాల పెద్దలు "కులప" లకి, వారు సమూహాల లకి నాయకులైన "గ్రామణి లకి" నాయకత్వం వహించేవాడు. ఆరంభంలో 'గ్రామణి' కేవలం చిన్న తెగ వారు యోధుల యొక్క నాయకుడు. అంటే ఈ యోధుల

స్థిర నివాసం ఏర్పరుచుకున్న తర్వాత 'గ్రామణి' గ్రామం (village) కు పెద్దగా మారాడు, కాల క్రమం లో ప్రజావళి లో సమానుడయ్యాడు.

ఋగ్వేద కాలంలో రాజకీయ వ్యవస్థ బలమైన వైదిక మూలం గల తెగల ప్రభుత్వ విధానమని చెప్పవచ్చు.

మలివేద కాలంలో రాజకీయ వ్యవస్థ

తొలి వేద కాలం నాటి 'తెగ గుర్తింపు' క్రమంగా 'ప్రాదేశిక గుర్తింపు' కు దారి తీసింది, ఫలితంగా నాయకత్వ స్వభావం మారింది.

ఋగ్వేద కాలంలో 'జన' తెగ ప్రజలన్న అర్థంలో వాడబడింది. కాని మలివేద కాలంలో 'జనపద' భావన తలెత్తింది. 'జనపద' అంటే తెగ స్థిరపడిన ప్రాంతం. 'రాష్ట్ర' పదం కూడా అలసాంతంగా మలివేదాల్లో ప్రయోగించబడింది. అయినప్పటికీ, అది ఇంకా, స్పష్టంగా నిర్వచించబడిన ప్రాంతాలు గల రాజ్యం అన్న భావనలో వాడబడడం మొదలవలేదు.

ప్రధాన వైదిక తెగలైన భరతులు, పురులు కలియడం చేత ఏర్పడిన కురులు గంగా-యమునా అంతర్వేది ఎగువ భాగాన్ని ఆక్రమించుకున్నట్లు గా గ్రంథాల్లో చెప్పబడింది. అలాగే, పాంచాలురు అంతర్వేది మధ్య ప్రాంతంలో పాంచాల దేశంలో ఉన్నట్లు చెప్పబడింది. వీటి ద్వారా తెగ గుర్తింపులు ప్రాదేశిక గుర్తింపులతో కలిసిపోతున్నా-యని అర్థమౌతుంది. కురులు, పాంచాలురు దగ్గరవ్వడం తో ఎగువ, మధ్య గంగా-యమున అంతర్వేది పై వారి అధికారం బలపడిందని కూడా చెప్పబడింది. 'జన' కి అది అధికారం, నియంత్రణ చెలాయించే ప్రాంతానికి మధ్య గల సంబంధంలో వచ్చిన మార్పులు క్రీ.పూ. 6వ

శతాబ్ది కాలానికల్లా మహాజనపదాలు, జనపదాలు ఏర్పడడానికి పునాదులు పడ్డాయి.

<u>తెగ సంబంధాలు</u>, <u>వైరుధ్యాలు</u>:

తెగ సమూహాలు నిర్దిష్ట ప్రాంతాలతో ముడిపెట్టబడటం, గుర్తింపబడటం మొదలవడం తో అది తెగ సంబంధాల స్వభావం, విధులలో కూడా మార్పులు తెచ్చింది. రాజన్ ఇకముందు కేవలం పశుసంపద కోసం దాడులు చేయడం గాక తన తెగ ప్రజలు నివసించే ప్రాంతమునకు రక్షకుడిగా ఎదిగాడు. ఋగ్వేద కాలం లోని superior lineage ఉన్నత వంశం గా ఉన్న రాజన్య ఈ కాలం లో 'క్షత్రియ,' [క్షత్ర పదానికి అర్థం ఆ భూప్రాంతం పై అధికారం గలవారు] గా మారింది. క్షత్రియ వర్గం తన అధికారాన్ని తమ తెగల రక్షకులుగా, తమ తెగలు స్థిరపడ్డ ప్రాంతాల రక్షకునిగా తమ కున్న పాత్ర నుంచి పొందుతుంది. క్షత్రియులు అందిస్తున్న రక్షణకు బదులుగా "విస్" వారికి కానుకల్ని తప్పక అందించాలి, అందువల్ల క్రమంగా 'విస్' వర్గం క్షత్రియుల వంశం ముందు లోబరచబడింది. 'బలి' 'భాగ' ఇక పై స్వచ్ఛందంగా ఇచ్చే కానుకలు కావు, క్రమంగా అవి క్రమబద్ధమైన కానుకలు, పన్నుల రూపాన్ని పొందాయి.

తెగల అసెంబ్లీలు :

క్షత్రియ లేదా యోధుల వర్గం యొక్క వాదం లో వచ్చిన మార్పు తెగల అసెంబ్లీల స్వభావం మారడం లో ప్రతిబింబిస్తుంది. ఈ కాలంలో 'సభ' సమితి కంటే ఎక్కువ ప్రాధాన్యతని పొందింది.

రాజు :

తెగల అసెంబ్లీలలో రాజుని గురించిన ప్రస్తావనల ద్వారా అవి రాజుకి అతని విధుల నిర్వహణ లో సాయం చేసేవని అర్థమౌతుంది. రాజ పదవి కేవలం పుట్టుక మీదే ఆధారపడింది కాదు, కాని రాజు ఎంపిక మాత్రం క్షత్రియులకే పరిమితమై ఉండేది.

బలమైన వారసత్వ సూత్రాలు - పెద్ద కొడుకు రాజవ్వడం మొ|| వి లేకపోవడం వలన ప్రతిష్ఠాపన ఉత్సవాలు పాలకులకి చాలా ముఖ్యమయ్యాయి, ఇవి అతని అధికారాన్ని స్థిర పరుచుకోటానికి తోడ్పడేవి. అందువల్ల రాజసూయ, అశ్వమేధ, వాజపేయ వంటి యాగాల్ని వైభవంగా చేసేవారు. ఋగ్వేద కాలంలో అశ్వమేధ యజ్ఞం చిన్నప్రభువులకు మాత్రమే. కాని ఈ యుగంలో, అది పొరుగు ప్రాంతాల్ని గెల్చుకోవడానికి వాటిపై ఈ రాజు అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి నిర్వహించబడేది. ఇతర యజ్ఞాలు రాజు ఆరోగ్యం కోసం ప్రార్థించేవి, మొత్తం మీద మూడు యాగాలు న్యాయబద్ధీకరణ

విధానాలే, రాజు తన అధికారాన్ని - ఆధిపత్యాన్ని ప్రకటించుకునేందుకు వాడేవి. ఉదాహరణకు రాకుమారు యాగం లో యాగకర్త ని రాజు గా ప్రకటిస్తారు. తర్వాతి యాగాల్లో కూడా అశ్వ, రాజ్యాలు, అశ్వ రాజులు వచ్చినప్పుడు వారు ఆ యాగాల్లో చేసేవారు. వారు యాగాలు తమ అధికారానికి మత పరమైన న్యాయబద్ధత కల్పించుకునేందుకు వాడేవారు.

రాజు తన ప్రాంతాన్ని ఆర్థిక ఉత్పత్తి, పంపకం లాంటి సమస్తం చేయాల్సి ఉండేది, ఇది అతని స్థానాన్ని కేవలం కాదు, యుద్ధనాయకుడి స్థాయి నుంచి గణనీయం గా పెంచేది. ఏమైనా అతడు సార్వభౌముడు కాదు. అతడు ఎంపిక చేయబడవచ్చు, లేదా తొలగించబడవచ్చు కొన్ని రకాల లేక బాధ్యుణ్ణి చేస్తుంది, ఇది అతని అధికారాల పై తీవ్రం గా సృష్టి చేస్తుంది. అదనంగా అతని విధుల్లో న్యాయం కోసం ఇతర రాజుల్ని అతడు నియమించాడు. వారు వారి వంశం గా నాయకులు గా ఉంటారు. అయితే కాలక్రమంలో అంతకంటే ఈ యాగం లో 'క్షత్రియ వంశం' ఉన్నత స్థానాన్ని పొందింది, ఇందుకు ప్రాదేశిక సరిహద్దులు స్థిరపడడం కారణమని చెప్పవచ్చు. ఫలితంగా పాలనా పాలనా అధికారానికి ప్రాంతం భౌతిక ప్రాతిపదికమైంది.

తెగల వివాదాలు :

తెగల మధ్య వివాదాలు, తెగ లోపల వివాదాల స్వభావం కూడా మారింది. ఇక మీదట పోరాటాలు పశువుల కోసం జగడాలు కావు, భూ ఆక్రమణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెగలలో జనాభా పెరుగుదల ప్రాంతం ప్రాధాన్యత పెరగడానికి కారణం కావచ్చు. ఇనుప ఆయుధాలు, తేలికపాటి చక్రాలుగల రథాలు (గుర్రాలతో నడుపబడేవి) యోధుల సామర్థ్యాన్ని పెంచాయి. మహాభారతంలో కురు తెగకు చెందిన కౌరవులకు పాండవులకు మధ్య అంతర్యుద్ధం జరగడం చెప్పబడింది.

పురోహితులు - క్షత్రియులు :

రాజన్య క్షత్రియుల ప్రాధాన్యత పెరుగుతుండడంతో బ్రాహ్మణులకు కూడా ప్రాధాన్యత పెరిగింది, ప్రత్యేకమైన ఆచారాల ద్వారా వారు రాజు పదవి ని న్యాయబద్ధం చేస్తారు కాబట్టి. ఇలాంటి సందర్భాలలో క్షత్రియ యజమానులు దాన, దక్షిణల ద్వారా బ్రాహ్మణ పురోహితుల కి పునఃపంపకాలు చేసేవారు. విస్తృతమైన ప్రత్యేక ఆచారాల ద్వారా ఆరంభంలో రాజు అధికారం కి తగిన భద్రత లేదని, అందువల్ల అతడు తన పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవలసి ఉండేదని చెప్తోంది. తర్వాతి కాలం లో అధికారిక పురోహితుల పాత్ర (officiating priests) దేశీస్థలో సమంగా మారింది. యజ్ఞాలలో దేవుని అనుగ్రహం పొందాలని, వాటిని చేసే బ్రాహ్మణులని

దానాలలో వృద్ధి పరచాలని భావించారు. దేవుళ్ళ మనఃపూర్వక మార్గం (channel) గా రెండు ఉన్నత హోదా గల వర్ణాల మధ్య ఉండేది, కాగా రాజకీయ అధికారాల క్రమంగా క్షత్రియుల సొత్తు కాజొచ్చింది.

NCERT

మలి వేద కాలంలో ప్రజా అసెంబ్లీలు వాటి ప్రాధాన్యతను కోల్పోయాయి, (వాటిని పూర్తిగా పక్కన పెట్టి) వాటి బదులు రాజాధికారం ప్రాబల్యం పెరగ సాగింది. విదాథ పూర్తిగా మాయమైంది. సభ, సమితి లు ఇంకా ప్రాధాన్యతల కొనసాగుతూనే ఉంది, అయితే వాటి స్వభావం మారింది. అవి నాయకుల చేత, ధనికుల చేత నింపబడటం మొదలైంది. స్త్రీలు ఈ యుగంలో 'సభ' లోకి ప్రవేశించ బడలేదు, పైగా ఇప్పుడది బ్రాహ్మణుల చేత, ప్రముఖుల చేత ఆధిపత్యానికి గురైంది.

విశాల రాజ్యాలు ఏర్పడటం వల్ల నాయకులు పోయి రాజులు అధికార కేంద్రాలయ్యారు. తెగ అధికారం ప్రాదేశిక అధికారంగా మారసాగింది. రాజులు తెగల్ని పాలించేవారు, కానీ (ప్రముఖ) ఆధిపత్యం గల తెగలు ప్రాంతాలలో (సమాజంపై) గుర్తించబడ్డాయి, ఆ ప్రాంతాలలో ఇతర తెగల వారు కూడా నివసిస్తున్న

స్మృతుల్లో దాన్ని అధిపాలన గల తెగ పేరుతో పిలవడం మొదలైంది. మొదట్లో, ప్రతి ప్రాంతాన్ని ఆ ప్రాంతం లో మొదట స్థిరపడిన తెగ పేరుతో పిలిచేవారు, కాని క్రమంగా తెగ పేరు ప్రాంతం పేరుగా స్థిరపడింది. పాంచాల అనేక ప్రజల పేరు, కాని తర్వాత అది ప్రాంతం పేరయ్యింది. ప్రాంతాన్ని సూచించే 'రాష్ట్ర' మొదట ఈ యుగం లోనే కల్పించింది.

ఈ కాలంలో కానుకలు, పన్నుల వసూళ్లు సాధారణమయ్యాయి. వాటిని 'సంగ్రహీతృ' అనే అధికారి వద్ద ఉంచేవారని తెలుస్తుంది.

కాని మలి వేద కాలంలో కూడా రాజుకు సిద్ధ సైన్యం ఉండేది కాదు. యుద్ధ సమయం లో తెగల యోధుల్ని సమీకరించేవారు. ఒక ఆచారం ప్రకారం, యుద్ధంలో విజయం కోసం రాజు తన ప్రజలతో (విశ్) పాటు అదే కంచం లో తినాల్సి ఉండేది.

— o —

ఋగ్వేద కాల సంస్కృతి కన్నా మలి వేద కాల సంస్కృతి భౌతికంగా చాలా ప్రగతి సాధించింది. ఆర్యుల తెగలు ఈ కాలానికి చిన్న రాజ్యాలుగా గట్టిపడ్డాయి. అవి వాటి తెగల స్వభావాన్ని పూర్తిగా కోల్పోనప్పటికీ శాశ్వత రాజధానులని, మౌలిక ప్రాథమిక పరిపాలనా వ్యవస్థని కలిగి ఉన్నాయి. పాత తెగల సంఘాలను ఇలా

ప్రస్తావించడం కష్టమైనా, వారి అధికారం మాత్రం వేగంగా పతనమవసాగింది. ఈ మలి వేద కాల అంతాని కి రాజు నిరంకుశత్వం చాలా సందర్భాల్లో కేవలం బ్రాహ్మణులు, సంప్రదాయాల ద్వారా, ప్రజాభిప్రాయ బలం మొ॥ ప్రాచీన భారతం అంతా అంత ప్రభావాన్ని చూపించిన అంశాలే అడ్డుకాగలిగాయి.

అయినప్పటికీ వారి తెగల సంస్థలు మారుతున్న పరిస్థితుల అనుగుణంగా తమను మలచుకోవడం లో విఫలమవుతున్నాయి, పొలిమేరల్లోని ఇన్ని తెగలు 'గణ'రాజ్యాలు గా (తెగల రిపబ్లిక్కులుగా) అనేక శతాబ్దాల పాటు కొనసాగగలిగాయి. కానీ బంధుత్వం మీద ఆధారపడ్డ రాజకీయ విభజనలు కన్నా భౌగోళిక ఆధారాలపై విభజింపబడడం మొదలైంది. భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో తెగలు చీలిపోవడం, పగిలి పోవడం వేగవంతమయ్యింది. ఇది, దీని ద్వారా కలిగిన బలమైన అభద్రతా భావాలు ఈ కాలమంతా వ్యాపించే వైరాగ్యాని కి, ప్రపంచం మీద నిరాశా వాదాని కి కారణమై ఉండవచ్చు.

రాజ్యం లో ప్రజా అసెంబ్లీలు శక్తి కోల్పోతుంటే మరోవైపు "రత్నినులు" (లేదా "ఆభరణ ధారులు") అనగా రాజు బంధువులు, ఆస్థానకారులు, రాజాస్థాన అధికారులు మొ॥ వారి

ప్రభావం మాత్రం పెరగసాగింది. వారి ప్రాధాన్యత ఎంతగా పెరిగిందంటే రాజు ప్రతిష్ఠాపన లో వారి విధేయత ని స్థిరపరిచేందుకు ప్రత్యేక ఉత్సవాలు కూడా చేసేవారు. రత్నినుల జాబితాలో రాజుగారు ప్రధాన పురోహితుడు, సేనాని, రాజు రథ చోదకుడు, ఇతర ప్రాధాన్యత గల రాజభవన సేవకులు. రత్నినుల లో ఇద్దరు- 'సంగ్రహీత్రు', 'భాగదుఘ' లను కోశాధికారి, రెవెన్యూ వసూలుదారుని అందరు చెబుతారు. ~~ఈ శీర్షికలు~~ నిజమే అయితే ఇది ministerial system మరియు సివిల్ సర్వీసుల యొక్క ప్రాథమిక మూలాన్ని సూచిస్తాయని చెప్పవచ్చు.

Publishers

మలి వేద సాహిత్యం లో బహుశా భారతీయ చరిత్ర లో మొదటిసారి గా రాజరిక పుట్టుక ని చర్చించడం కన్పిస్తుంది. యుద్ధాల్లో నాయకుడి అవసరం పడటం వలన, రాజరికం పుట్టిందని కొన్ని చెబుతున్నాయి. కొన్ని సిద్ధాంతాలు రాజరికం దివ్య పుట్టుక (divine origin) కలదని చెప్పాయి. మరికొన్ని సిద్ధాంతాలు రాజు ను ప్రజలు నిర్దిష్ట భౌతిక లాభాలను (return) ఆశించి ఎన్నుకోవడం జరిగిందని 'ఒప్పందం' భావాలను వెల్లడించాయి. ఈ సిద్ధాంతాలు ~~ఉండదమన్నది~~ రాజకీయాధికార స్వభావం మారుతుండ దన్ని ~~ఏదో~~ కాలం లో ఈ మార్పుల్ని అర్థం చేసుకోవటానికి,

వాటిని స్వాయుబద్ధం చేయడానికి (ప్ర)యత్నాలు జరుగు
తున్నాయని తెలుస్తుంది.

ఈ కాలంలో రాజు పునుసంపద [illegible] ప్రమాణాయుధాలు పంటపొలాల్ని రత్నాలు రాజకోశం అధికమైంది.

ఈ కాలంలో 'బలి' మునుపటి కాలపు వలె లేదు. 'బలి' ఇంకా క్రమబద్ధీకరించబడిన పన్ను కాకపోయినా ఋగ్వేదకాలం కంటే చాలా స్థిరపడింది. దీనికి ప్రమాణాయుధ ఉత్పత్తిలో certainty ఉండటం పెరగడం కారణంగా చెప్పవచ్చు. ఇలాంటి వస్తువుల తరచూ అనూహ్యంగా లో ఉదాహరణలున్నాయి. అందుకే ప్రజలు రాజును "విశమత్త" (విశ భోజకుడు eater of the Vish) అనడం జరిగింది. అందువల్ల రాజు బలిని తన ప్రాంతంలో కాదా తన బంధువుల మీద గాక తన చూపిన వారిపై (ప్ర)యోగించి ఉండొచ్చు. నిర్బంధానికి & వ్యతిరేకత చూపిన ఈ కాలంలో పురావస్తు ఆధారాల ద్వారా (అనేక ఇనుప ఆయుధాలు దొరుకుతున్నాయి, Painted Grey Ware levels లో, ప్రమాణాయుధ పనిముట్లు మాత్రం కాకుండా లభిస్తున్నాయి) పాలక వర్గం యొక్క పైకి శక్తి పెరగడాన్ని గమనించవచ్చు. ఏమైనప్పటికీ, ఇలాంటి అనూహ్య వస్తువుల గణన పరిమితులు గలవై ఉంటాయి, ఎందుకంటే రాజు ఇంకా మిగతా దేశం మీద ఆధారపడి ఉన్నాడు, వైపు తరచూ ఇలాంటి మిగిలిన దేశం నుంచి [illegible] ద్వారా

చెల్లించబడం కన్పిస్తుంది..

ఈ కొత్త జనపదాల్లో అప్పుడు వేర్వేరు 'జన'లను కలపడం ద్వారా (amalgamation) ఏర్పడి ఉండొచ్చు, కురు పాంచాల జనపద - గంగా యమునా అంతర్వేది - ఇందుకు ఉత్తమ ఉదాహరణ.

ఇట్టి సందర్భాల్లో రాజ పదవి వారసత్వం గా ఉండడం కన్పిస్తుంది. పుట్టుక మీద ఆధారపడి అధికారాన్ని పొందే ఈ విధానం మునుపు నాయకుల అధికారానికి ఉన్న ప్రజాభిమానంతో అధికారాన్ని అంతం కాదని (negate) ఉంటుంది. అందువల్ల మలివేద కాలం లో రాజకీయాధికార స్వభావం గణనీయం గా మారినట్లు కన్పిస్తుంది.

ఒక గ్రంథం లో దేశం లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పది రకాలైన ప్రభుత్వ రూపాలు చెప్పబడడం ద్వారా ఈ కాలంలో ఉన్న రాచరికపు ప్రాదేశిక స్వభావం స్పష్టమౌతుంది.

రత్నినులనే అధికారులు రాజు యొక్క ప్రత్యక్ష నియంత్రణ లో ఉండేవారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు, కానుకల ద్వారా వీరు నిర్వహించబడేవారు.

ఎదుగుతున్న ప్రాదేశిక రాజ్యాలలో సరం వున్న విశాల భూభాగాల్లో రాజ్యాధికారం విస్తరించి ఉండేది. సాధారణ ప్రజలు ప్రజాసంఘాల లో పాల్గొన దానికి దూర ప్రయాణాలు చేయడం కష్టం గా

పరిణమించి ఉంటుంది. ఈ సమితిలోని పాలకవర్గ వారు సామంతులు గాని, సర్దారంలేని సంపన్నులు గాని అయి ఉంటారు. ఇది క్రమంగా సభ, సమితులకు aristocratic స్వభావాన్ని ఇచ్చి చాలా వరకు వాటి సామర్థ్యాన్ని తగ్గించేసింది. ఇవి వాటి విధుల్లో అన్ని మౌలిక భిన్నమైన రాజ్యములకు చెల్లించాయి.

రాజు అధికారాలకు గలవని మాదిరిగా

Jha

రాజరికం దైవిక వ్యక్తిపై ఆధార పడిన విధానాన్ని చెప్పవచ్చు. ఈ యుగం లోని పట్టాభిషేక ఆచారాలు మునుపటి రాజపదవి యొక్క వ్యక్తి స్వభావానికి reminiscent గుర్తుగా / జ్ఞాపకంగా చెప్పవచ్చు. ఒక గ్రంథం లో రాజరికానికి 3 లక్షణాలు ఆపాదించబడినవి, సూత్రాలు, మంత్రాలు చెప్పబడ్డాయి, మరొకదాన్లో 10 లక్షణాలు చెప్పబడ్డాయి. ఫలితంగా రాజరికం వారసత్వమై మరి శక్తివంతమైంది. ప్రత్యేకమైన తత్వమంతా రాజుకు ఉంది. దేవతల శక్తులు ఉండేలా ఆచారాలు నిర్వహించి అటువంటి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుతున్నారు. ఈ ఆచారాల్లో అన్నింట్లో కూడా దేవుడిగా పిలవబడలేదు రాజు.

రాజు బ్రాహ్మణ వర్గం నుంచి ఆధ్యాత్మిక మద్దతు పొందేవాడు. అధర్వవేద

లో రాజు బ్రాహ్మణుల రక్షకుడుగా ప్రజలను భక్షించేవాడుగా చిత్రించబడ్డాడు. అతడు [illegible] నిలబడాలంటే బ్రాహ్మణులకి ప్రతిజ్ఞ చేయాల్సి ఉండేది. మరో గ్రంథంలో రాజు, శ్రోత్రియ బ్రాహ్మణులూ రెండు ధర్మాన్ని నిలబెడతారని ఉంది, ఇతర సామాజిక వర్గాల చెప్పబడలేదు. ఇది బ్రాహ్మణులకి యోధులకి మధ్య గాఢ/ ఒక విశిష్టమైన అవగాహన, సహకారం ఉండేవని తెల్పుతుంది, దీని ఆవశ్యకత 'శతపథ బ్రాహ్మణం' లో నొక్కి చెప్పబడింది. అర్థరాత్రి పురోహితులకి - క్షత్రియులకి ఆనాటాలు చెప్పబడ్డ, ఇప్పటినుంచి priests began to be subservient to rulers so as to strike mephistophelean bargains.

— o —

రాజులు యజ్ఞాల ద్వారా రాజ్యాలకి వచ్చే పద్ధతి ఋగ్వేద అనంతర కాలం లోనే ఆరంభించిందని ఐతరేయ బ్రాహ్మణం లోని 'రాజూనాం రాజకర్త' అనే ప్రస్తుతి వారసత్వాన్ని బలపర్చటం ద్వారా తెలుసుకోవచ్చు. శతపథ బ్రాహ్మణం లోని 'దశపురుషం రాజ్యం' అనే ప్రస్తుతి ఒక్కొక్క వంశం వారు పది తరాల వరకు రాజ్యం చేసేవారని తెల్పుతుంది. అంటే యజ్ఞాల ద్వారా కాక తమ బలప్రదర్శన ద్వారా సైనిక బలం ద్వారా రాజు ప్రత్యేక హక్కుడు రాజ్యాధికారాన్ని చేపట్టే వాడని అర్థమౌతుంది.

స్థానిక పరిపాలనను బహుశా గ్రామ సభలే నిర్వహించేవి. ఈ క్రమంలో తెగ పెద్దలు రాజకీయాధికారం కల్గి ఉండేవారు. రాజే ఉన్నత న్యాయాధి-కారి. అన్ని సందర్భాల్లో తన కార్యక్రమాల్ని రాజసభ్యుల ద్వారా నిర్వహించేవాడు. అపహరణ, గర్భస్రావం, హత్య దొంగతనం, రాజద్రోహం పెద్ద నేరాలు. రాజద్రోహానికి శిక్ష మరణమే. గ్రామంలో గ్రామణి అనే ఉద్యోగి నేర విచారణ చేసి నిందితులను శిక్షించేవాడు. దోష నిరూపణ కోసం దివ్య పరీక్షలుండేవి. మొత్తం మీద శిక్షలు కఠినంగా ఉండేవి.

Romila Thapar

రాజరికంలో మార్పులని రెండు దశల్లో చెప్పవచ్చు.

1) మలి వేదాల్లో చెప్పబడిన యాగాల్లో పురోహితులు నాయకుల్ని సాధారణ ప్రజ కంటే ఉన్నత హోదాకి పెంచి పెంచడమే గాక అతన్ని దివ్య శక్తులతో లభ్యం చేసే ఆచారాల్ని నిర్వర్తిస్తారు కూడా.

2) రెండవ దశ రాజ్య ఆవిర్భావానికి చెందింది. ఇది మునుపటిలా తెగల ఆధారం మీద సమాజం, ప్రభుత్వం వ్యవస్థీకరింపబడడం నుంచి దూరంగా పోతుంది.

ఈ మార్పుల ఫలితంగా క్రమంగా 'విశ్' (తెగ) రాజును ఎన్నుకోవడం అనే భావన పోయింది, అది తెగ రాజుకి లోబడి ఉంటుందన్న మాట. ఇంక ధార్మిక విధుల్లో రాజు విశ్ ను తింటాడని చెప్పడం ఇక్కడ గమనించవచ్చు.

పురోహితుల విధులు విలక్షణమవటం తో, (67)

రాజు ఉన్నతాధికారాన్ని పొందాడు, అతడు యజ్ఞాల పోషకుడు గా ఎదిగాడు. అధికారాన్ని చెలాయించే రాజు కి, ఆ అధికారాన్ని న్యాయబద్ధం చేసే బ్రాహ్మణులు కి మధ్య అధికారం లో భాగస్వామ్య కోసం పోటీ, interweaving of the authority ఏర్పడ్డాయి. చివరికి బ్రాహ్మణులు అత్యున్నత హోదా సంపాదించారు. రాజు ని యుద్ధం లో విజయం కోసం నాయకుడు గా దైవం ఎంపిక చేయబడిన వాడు గాక అతడు కి ప్రత్యేక గుణాలు కూడా ఆపాదిస్తూ ప్రచారం చేయబడింది. అలాగే మానవ (mortal) రాజుల కి దివ్యత్వాన్ని ఆపాదించారు. ఈ దివ్యత్వాన్ని ఉద్ఘోషించేందుకు దేవుళ్ళ కి మనుషుల కి మధ్య మధ్యవర్తులైన పురోహితులు కి క్రమంగా అనేక ప్రత్యేక యాగాలు రూపొందాయి. ఇది పురోహితుల్ని శక్తిమంతుల్ని చేసింది, లౌకిక - పవిత్ర శక్తుల పరస్పరాధారం మొదలైంది, ఇద్దరి హోదా కోసం పోటీ జరిగేది.

ప్రజా అసెంబ్లీల హోదా లో కూడా మార్పు కలిగింది. 'సభ' రాజు కి సలహాదార్ల వ్యవస్థ గా మాత్రమే ఉండగలుగుతుంది, కాని చివరి లో అంతిమ అధికారం రాజుదే. పెద్ద అసెంబ్లీలు క్రమంగా బలహీనమయ్యాయి. ఇవి రాచరికం రావడానికి లో మద్దతుదారు కి సాధనాలు గా కుదించాయి.

'రాజసూయ' సంవత్సరం పొడుగునా జరిగే పట్టాభిషేక ఉత్సవం. ఈ ఆచారం చివరన రాజు ప్రోదన రత్నములకు వారి విధేయతకు బదులుగా కానుకలు ఇవ్వాల్సి ఉంటుంది. వీరిలో కొందరు ఆయన కుటుంబ సభ్యులు కాగా మరికొందరు చేతివృత్తులవారు, ప్రత్యేక నిపుణులు ఉన్నారు. నిర్దిష్ట కాలంలో ప్రత్యేకంగా ప్రాధాన్యత పెరగడాన్ని ఈ నిపుణులు రత్నములలో చేర్చబడడం సూచిస్తుంది.

రాజకీయ, ఆర్థిక అధికారంలో వారి అర్హత నుండి ఉద్భవించినపుడు, అది బంధుత్వ సంబంధాలపై ఆధారపడాల్సిన అవసరం లేనప్పుడు అది రాజరిక భావనని, రాజ్య ఆరంభదశని మొదలుపెట్టిందనవచ్చు.

సామాన్య రాజాధికార నియంత్రణ నుంచి బ్రాహ్మణులకు మినహాయింపు ఉండేదని రాజసూయ ఉత్సవంలో సమావేశమైన ప్రజలకు ప్రకటించిన "ఈ వ్యక్తి మీ రాజు, సోమ మా బ్రాహ్మణులకు రాజు" అనే మాటల ద్వారా వెల్లడౌతుంది.

రాజు సాధారణంగా, ప్రత్యేకించి కాకపోయినా క్షత్రియుడై ఉండేవాడు. రాజరికం సాధారణంగా వారసత్వమే అయినా ఈ ఆచారాల రాజుని ఎంపిక

చేయడం పై ప్రస్తావన ఉంది. అయితే ప్రజల భాగస్వామ్యం
చాలా తగ్గింది / క్రమంగా రాజకుటుంబం వారికే
పరిమితం అయ్యింది. తప్పు చేసిన అధికారులతో పాటు
నిరంకుశ రాజులను కూడా తొలగించేవారు (సిద్ధాంతం ప్రకారం
రాజు కన్నా నుంచి మినహాయింపబడిన ప్రతినిధి).

రాజు అధికారం పెరగడం తో ఈ కాలంలో
ప్రభుత్వ యంత్రాంగం కూడా విస్తరిస్తుంది. ఋగ్వేద కాలం
లేని ఉద్యోగులు & పదవులు ఈ కాలంలో కొత్త
కేంద్ర అధికారులు వచ్చినట్లు. వీరు 'భాగదుఘ'
(పన్నుల వసూలుదారు) 'సూత' (రాజరథసారథి) 'క్షత్రి'
(chamberlain) 'అక్షవాప' (పాచికలాట పర్యవేక్షకుడు)
'గో-వికర్తన' (వేటలో రాజు & తోడుండేవారు)
'పలగల' (కొరియర్). ఋగ్వేద కాలంలోని
స్థానిక అధికారులు 'సేనాని' 'గ్రామణి' కొనసాగారు.
గ్రామణి ఈ కాలం లో 'రాజ-కృత్' (king-maker)
బిరుదు పొందాడు.

ఈ కాలంలో పన్నుల విధానం, శిక్షా
పాలన లో ముఖ్య ఉద్యోగాలు నిర్ణయింపబడినవి గాక
క్రమబద్ధమైన ప్రావిన్షియల్ ప్రభుత్వ ఆరంభాలుగా
ఈ కాలంలో మొదలయ్యాయి. అందువలన

స్థానిక ఆదిమ కాలంనాటికే పరిపాలనా పాలివారి

బ్రాంచీలకు తాలూకా 'స్థపతి' నియమించబడ్డాడు.

ఒక వంద గ్రామాలకి 'శతపతి' అధికారిగా

నియమించబడ్డాడు. 'అధ్యక్ష' గ్రామ అధికారి.

ప్రశ్నోపనిషత్తు ద్వారా అతడు రాజు చేతనే నియమించ

బడేవాడని తెలుస్తుంది.

గ్రామ్యవాదిన (గ్రామ్యస్యవాదినా) గ్రామం

లోని చిన్న తగాదాలు పరిష్కరించేవాడు. ఒక విచిత్రమైన

blood money పద్ధతి — "వైరదేయ" అనేది

ఉండేది. మనిషిని చంపితే వంద గోవుల పరిహారం

గా ఇచ్చుకోవాలి. అప్పటి శిక్షలతో శిక్షించేవారు.

నేరాలు & శిక్షలు చాలా తీవ్రంగా ఉండేవి.

ఉపనిషత్తుల్లో చెప్పబడిన "ఉగ్రులు"

బహుశా పోలీసు అధికారులు అయి ఉండవచ్చు.

ప్రాదేశిక ప్రభుత్వం రావడానికి ఎన్నో కారణాలు

ఉన్నాయి. ఇనుప పనిముట్లు, ఆయుధాలు వాడడం ద్వారా

centre of activity విస్తృతమవడం, బలితో రావడం

సాధ్యపడింది. ఈ కారణాల వల్ల తెగలు రాజ్యాలకి పెద్ద

సమూహాలుగా ఏర్పడడం కల్పిస్తుంది. తెగ్గిన రాజులి

భరతులు, పురులు అనే ఈ వంశాలు 'కురుతెగ' గా పిలువబడ్డారు. ఈ కురుతెగ వంశాలలో కలిసి మొత్తం పశ్చిమ ఉత్తరప్రదేశ్ నుండి విస్తరించుకున్నారు. ఇప్పుడు వారిని విస్తృతమైన ఉత్సవాల ద్వారా క్రమబద్ధంగా ఉన్నట్లు మనకు తెలియవచ్చు.

రాజసూయం సంవత్సరం పొడుగునా చేస్తారు, దీని స్థిర/నిర్దిష్ట ప్రాంతం కావాలి. 'రత్నహవిస్' ఉత్సవంలో రాజు రత్నుల నివాసాల్లో ఉండే ప్రముఖుల ను కలువ వలసి ఉండేది. ఐతరేయ బ్రాహ్మణం [illegible] ప్రాంతాల్లోని 10 రకాల ప్రజల్ని చెప్పింది, అంటే స్థిర భౌగోళిక ప్రాంతాల్లో అధికారం స్థిరపడిందని తెలుస్తుంది. శతపథ బ్రాహ్మణం రాజుని "రాష్ట్రభృత" గా వర్ణించింది.

ఋగ్వేద కాల సమాజం

తొలి వేదకాలం సామాజికంగా దాదాపుగా సమానత్వం (egalitarian) కలిగి ఉండేది. ఆయుధాలు, పశుసంపద, రథాలు, గుర్రాలు కలిగి ఉండే విషయంలో, వయస్సు - లింగం ఆధారంగా కూడా విషయంలో ఈ విధంగా స్థాయి, సంపద లలో భేదాలు ఉన్నప్పటికీ మొత్తం మీద మనుషుల విషయంలో ఉత్పాదక వనరుల వినియోగించుకునే విషయంలో నియంత్రణలు ఏమీ లేవని చెప్పవచ్చు.

వైదిక సామాజిక ప్రమాణంగా "పితృస్వామిక కుటుంబం" చెప్పవచ్చు. ఇది మూడు-నాలుగు తరాలకు విస్తరించి చాలా పెద్దది గా ఉండేది. బహుశా వధూవరులిద్దరి తల్లిదండ్రులు కలిసి ఉండొచ్చు. ఇది ఉత్పత్తి, వినియోగాలకు వైదిక ప్రమాణంగా (basic unit) ఉండేది.

బంధుత్వ పదజాలం చాలా సాధారణంగా కన్పిస్తుంది. తల్లి, తండ్రి, సోదరుడు, సోదరి, కొడుకు, కూతురు కు మాత్రమే ప్రత్యేక పదాలు కన్పిస్తాయి. మేనల్లుడు, మనవడు, బావ మొ॥ వరసలన్నిటికీ సామాన్యంగా "నప్త్రు" (naptr) అనే పదమే కన్పిస్తుంది. అలాగే తండ్రి తండ్రికి, తల్లి తండ్రికి కూడా ఒకే

పదాన్ని వాడడం కన్పిస్తుంది.

ఋగ్వేదంలో 'విశ్' 171 సార్లు, 'జన' 275 సార్లు ఉన్నాయి. వీటి మధ్య సంబంధం సరిగా తెలియడం లేదు, 'జన' లోపల 'విశ్' లను కలిపి ఉండేదని అర్థమౌతుంది. ఈ రెండింటినీ అప్పుడప్పుడు సమాన సందర్భాల్లో సూచించేందుకు వాడేవారు. బహుశా 'జన' కు ఒంటరిగా పశువుల బయళ్ళ స్థానం ఆక్రమించేది ఉండుంది.

'విశ్', 'జన' లని సభ్యులు ఎక్కువ చాలా ఉమ్మడి పరమైన బంధుత్వాలు కలిగి ఉండేవారు. విశ్, జన పదేపదే పునరావృత్తం కావటం లేది బంధుత్వ వ్యవస్థ యొక్క లక్షణాలని తెల్పుతాయి. ఇది సంఘాల విస్తరణ క్రమబద్ధీకరణలో ప్రవేశించే గా వారి కమ్యూనిటీల్లో horizontal splits చీలికలు ని కూడా నిరోధించింది, దీంతో పశువుల బయళ్ళ ఆక్రమణ లో ప్రధాన తెగ లో సాధారణంగా విడిపోవడం అరుదుగా జరుగుతూ ఉండుంది.

ఋగ్వేద కాలంలో చతుర్వర్ణ వ్యవస్థ పుట్టుక మీద వేదమే చెప్పాలి. బ్రాహ్మణుల ప్రస్తావన 14 సార్లు, క్షత్రియులు 8, 9 సార్లు శూద్రులు 1 సారి, (ఈ పరిస్థితి కూడా కేవలం

10 వ మండలం లోని పురుషసూక్త శ్లోకం లో మాత్రమే చెప్పబడింది, సాధారణంగా ఈ 10 వ మండలం శ్లోకాలు కాలాలు చివరిది గా భావిస్తారు.] మాత్రమే ప్రస్తావన ఉంది.

ఋగ్వేద కాలంలో స్త్రీల పరిస్థితి గురించి చాలా వివాదం / చర్చ ఉంది. సాధారణంగా వారి స్థితి ని ప్రదర్శించే భావన చెప్తున్నా వాస్తవంలో వారి పరిస్థితి మరింత సంక్లిష్టం గా ఉండేదని చెప్పవచ్చు. ఉన్నత కుటుంబాల్లో స్త్రీల విద్య ని "దుహితృ" పదం ద్వారా తెలుసుకోవచ్చు, అలాగే నిర్ణయించడం మొద ఉపనిషత్తుల్లో వారి భాగస్వామ్యం ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇంకా, వైదిక శ్లోకాల కర్తలైన స్త్రీలు కూడా చెప్పడం వలన వారికి ఆధ్యాత్మిక, మత సంప్రదాయాల లో పాత్ర ఉండేదని తెలుస్తుంది.

తరువాతి వేద కాలంలో కుటుంబ విషయాలు వంటి ఆచారాలు పరిచయం లేదని చెప్పబడింది. ఏమైనా సమాజం మాత్రం పితృస్వామ్యం గానే ఉండేదని చెప్పవచ్చు. కొడుకు జననం ప్రత్యేకంగానూ, వేదా (ప్ర)జ (offspring) కోసమే మంత్రాలు, శ్లోకాలు చెప్పబడ్డాయి గాని కూతురు పుట్టాలని శ్లోకాలు చెప్పించవు. పైగా తరువాతి వేద కాలంలో చాలా వరకు క్రమేణ

వైదికాలన్నీ మగదేవుళ్ళే, ఇది మానవ తరంలో కూడా మగ ఆధిపత్యాన్ని కులవ్యవస్థ సూచిస్తోంది. తొలినాళ్ళలోగా ఋగ్వేదకాలం భేదాలు లేనట్లే ఉన్నా ~~అత్యున్నత~~ అధికారం, హోదా గల పురోహితుల, రాజ పదవులు స్త్రీలు చేపట్టవచ్చు ననడానికి ఎట్టి ఆధారాలూ లేవు. ~~అందువల~~ అందువల్ల లింగ ఆధారంగా కులవ్యవస్థ సాంఘిక విభజన స్పష్టంగా గ్రహించవచ్చు.

ఋగ్వేదకాలంలో వైదిక సమాజం

లోని వర్ణాల భేదాలలో పాటు ఆర్యేతరులైన ~~శత్రు~~ వర్గాలైన 'దాస' 'దస్యు' పాటు 'పణి' మొదలైన ప్రస్తావన కూడా ఉంది. Dasa, Dasyu, Pani

'దాస' తర్వాతి కాలంలో బానిసలకు వర్తిస్తుంది, కాని ఋగ్వేద కాలంలో వారు, అలాగే దస్యులు కూడా పశుసంపదలో ధనికులని చెప్పబడ్డారు. 'దాస' ప్రజలు 'పుర' లలో i.e., కోటలలో నివసించేవారని తెల్పారు. వారు నల్లగా, చప్పిడి ముక్కులతో ఉండే లింగాలని ఆరాధించే ప్రజలు. బహుశా వీరు ఇరాన్ కు చెందిన 'దహే' 'Dahae' తెగ వారు కావచ్చు. ఆర్యులకు, దాస జాతుల విరోధాలున్నట్లు తెలుస్తున్నా ఆర్య పాలకుడు 'దివోదాస' పేరుని బట్టి దాసులలో ఆర్యులకు అంతో మేర సాంస్కృతిక సంబంధాలు కూడా ఉండేవని తెలుస్తుంది.

'దస్యుహత్య' అనే పదం పదే పదే పునరావృత్తం కావడాన్ని బట్టి దస్యుల పట్ల విరోధం తీవ్రంగా ఉండేదని తెలుస్తుంది. ఇరానియన్ లో 'దహ్యు' అంటే భూమి, బహుశా దస్యులు ఆర్యుల తొలివలస శాఖ అయి ఉంటారు. వారు [illegible] లేని పాటు ప్రజల ఆధిపత్యాన్ని అంగీకరించి ఉంటారు. అందువల్ల ఆర్యుల వలసదార్లతో (ఆక్రమణల) దాడుల కు గురై ఉంటారు.

ఋగ్వేదం ప్రకారం 'పణి' ప్రజలు పశుసంపద, ధనధాన్యాల్ని కలిగిఉండేవారు. పైగా వారు యజ్ఞాలు చేసేవారు కాదు, వేరే భాష మాట్లాడే వారు. అందువల్ల వారికి ఆర్యులతో సంఘర్షణ ఏర్పడి ఉంటుందని చెప్పొచ్చు.

ఋగ్వేదంలో పేర్కొనబడ్డ 'దాశరాజ్ఞ యుద్ధం' సంక్షిప్త వివాదాన్ని సూచిస్తుంది. ఇందులో రెండు వైపులా ఆర్యులు, ఆర్యేతరులిద్దరూ కలిసి పాల్గొన్నారు. ఈ యుద్ధానికి కారణం 'రావి' నది నీటి పంపకాల వివాదమని తెలుస్తుంది.

ఈ విస్తృతమైన ఘర్షణలకు గల కారణాలు, 'ఖ'ల మధ్య, 'ఖ' లాంటివి తలెత్తే వివాదాలు

ఇవన్నీ సామాజిక విభేదాలు వృద్ధి చెందడాన్ని సూచిస్తాయి.
యుద్ధాలకు, సంపద పొందడానికి, ఆ సంపదని
రసవత్తరంగా ఎంచుకోవడం మొగ కలిగేవి. ఇలాంటి
[యుద్ధాలలో సామర్థ్యం ప్రదర్శించడం వలన సమాజం లోని
ఇతర సభ్యులతో పోల్చినట్లు రాజు స్థితి 'బలి' నిమిత్తం
స్త్రీ ఉత్పాదనల పై గౌరవాలు తగ్గిపోయింది.
అందువల్ల, సమానత్వంగా సమాన (egalitarian)
నిర్మాణం ఉన్నప్పటికీ (బిడ్డగాళ్ళు, ఉండేవారు
మొగ వారి ప్రత్యేక పోషించడం వలన నిర్మాణాలు
మొదలయింది) ఋగ్వేద కాలంలో ఉన్న సంపదల
విధానం లో అంతర్గతంగా సాంఘిక - ఆర్థిక
విభేదాలు (differentiation) ఆవరించి
కలిగి ఉంది, అని చెప్పవచ్చు. ఈ ఆవరణం
తర్వాతి మలివేద కాలంలో చెప్పుకోదగినంతగా వృద్ధి
చెందింది.]

[ఋగ్వేద కాలంలో కుటుంబం పెద్దగా
స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ, తర్వాతి కాలంలో
ఋగ్వేద కాలంలో స్త్రీ స్థానం చాలా ఉన్నతంగా ఉండేది
చెప్పవచ్చు. ఘోష వంటి తల్లిదండ్రుల దగ్గర పెరిగిన
అవివాహితుల ప్రత్యేక ద్వారా puberty తర్వాత

అనులోమ వివాహం చేసే వారని తెలుసుకోవచ్చు.
కొన్ని సందర్భాల్లో యువతులు స్వేచ్ఛగా సమ్మేళనాలు
కలిసి పోవడం, ప్రేమ వ్యవహారాలు కలిగి ఉండడం
ప్రస్తావించబడింది. ఆమె తన భర్తతో పాటు
యజ్ఞాల్లో పాల్గొనవచ్చు. 'విశ్వవర', 'అపాల'
వంటి అవివాహితులు స్వయంగా తామే యువకుల
ఎంచుకునేవారని గమనించవచ్చు. కొందరు స్త్రీలు
ఋగ్వేద శ్లోకాలు రాసినట్లుగా కూడా తెలుస్తుంది. పిల్లలు
లేని విధవ తన భర్త సోదరులతో కొడుకు
కలిగే వరకూ సంగమించవచ్చు, ఈ ఆచారాన్ని
"నియోగ" అనేవారు.

వివాహ వ్యవస్థ రూపొందిందని చెప్పవచ్చు
అయితే ఋగ్వేదకాలంలో కొన్ని రక్తసంబంధ సంబంధాలు
కూడా చెప్తారు. ఋగ్వేద ఉత్తర భాగం లోని
యమ - యమి సంభాషణలు సోదర - సోదరి
సంగమాన్ని సూచిస్తాయి. అలాగే ఈ గ్రంథంలో
తండ్రి - కూతురు, తల్లి - కొడుకుల మధ్య సంగమాన్ని
గురించిన ఉదాహరణలు చెప్తాయి. ఇవి మాతృస్వామ్య
సమాజ (matrilineal society) లక్షణాలు
గా చెప్తారు. అలాంటప్పుడు తల్లి పరంగా

ఆంధ్ర రాష్ట్ర చేత ప్రత్యేకంగా ఉన్నాయని చెప్పలేము.
కాని మొత్తం మీద కుల్లించే పితృస్వామ్య సమాజ 21
లక్షణాల్ని విస్మరించలేము.

సాంఘిక విభేదాల సృష్టికి కేవలం వర్ణం (రంగు) మాత్రమే కారణం కాదు. అంతకన్నా దాస, దస్యులని కలుపుకోవటం, వారి కి బానిసల, తక్కువ వాళ్ళని ఇవ్వడం కారణాలు. తెగ నాయకులు, పురోహితులు పోటీపడి ధనంలో సింహభాగం తామే కాజేయడం ద్వారా వారు కామన్స్ తెగలు కలిసి పక్కగా పెట్టి ఉత్తమ అధికారాల్ని వాళ్ళని సంపాదించుకున్నారు, ఇది సాంఘిక అసమానతలకి దారి తీసింది.

good

కాలక్రమంలో తెగ సమాజం మూడు వర్ణాలుగా విభజించబడింది. రాజన్య, బ్రాహ్మణ, సాధారణ ప్రజలు. 4 వ వర్ణమైన శూద్రులు ఋగ్వేద కాలం చివర్లో మాత్రమే తలెత్తారు. ఈ పదాన్ని బహుశా ఆర్యేతరులు అని పిలవబడుతున్న తెగల పేరు నుంచి గ్రహించారు.

చూ Note

~~అయితే~~ [ఋగ్వేదకాలంలో వృత్తుల భేదాలు ఏకీభవించాలని కూడా సాంఘిక భేదాలతో ~~కలవాలని~~ (Coincide) ఏమీ లేదు. ఒకే కుటుంబంలో గాయకుడు కవి, తండ్రి వైద్యుడు, తల్లి ధాన్యం మరపట్టే వృత్తి చేయడం ఇందుకు ఉదాహరణ.]

[సాంఘిక ఉద్యమాలు, విభేదాలు

అయినప్పటికీ కొందరు ఉద్యమంగా చూడటం కంటే గాక విభిన్న ఆధ్యాత్మిక ప్రక్రియ వివిధ ఆర్య సమాజ సమూహాల్లో చెప్పుకోవడం గాని / క్రమంగా చెలరేగడం గాని అనుకున్న సాధ్యమైంది.]

good

NCERT

సాంఘిక వర్గాలు వర్ణం (రంగు)

గుర్తింపు చిహ్నం అదనంగా ఉండవచ్చు. కాని దాని ప్రాముఖ్యత జాతి విభేదాల మీద వాదం గల వాళ్ళ కులాల ద్వారా అతిక్రమించబడింది. ఏదైనా సాంఘిక వర్గాలు దారి తీసిన ప్రధాన కారణం ఆర్యులు దేశీయ వారిపై దాడి చేయడమే. దాస, దస్యులు ఆర్యుల చేత ఆక్రమించబడ్డారు, వారిని ఆర్యులు బానిసలుగా శూద్రులుగా చూశారు. [తెగ నాయకులు, బ్రాహ్మణులు దోపిడీ ధనంలో అధిక భాగం పొందారు, సమాజంలో కొన్ని వారు సామాజిక ప్రక్రియ పరంగా పెట్టి వృద్ధి చెందారు, ఇది తెగలో సాంఘిక అసమానతల్ని సృష్టించింది. క్రమంగా తెగ సమాజంలో యోధులు, పురోహితులు, సామాన్య ప్రజలనే మూడు వర్గాలు ఏర్పడ్డాయి — ఇరాన్ లో మాదిరిగానే. నాల్గవదైన 'శూద్రులు' ఋగ్వేద కాల చివరలో రూపొందింది.]

[పురోహితులకి కానుకలుగా ఇవ్వబడే బానిసల గురించి తరచూ ఉల్లేఖిస్తుంది. వీరు ప్రధానంగా స్త్రీ బానిసలు, వీరిని ఇంటిపనులకి ముఖ్యంగా వాడేవారు. ఋగ్వేద కాలంలో బానిసల్ని ఉత్పత్తిదాయక వ్యవసాయం లేదా ఇతర ఉత్పత్తి కార్యక్రమాల్లో వాడేవారు కాదని స్పష్టమౌతుంది.]

good

Read పా.పు. underlines are enough

Now

తొలివేద కాల సమాజం గిరిజన సమాజం, (tribal society). ఇందులో బంధుత్వం మీద ఆధారపడిన సాంఘిక సంబంధాలు ప్రాధాన్యత వహిస్తాయి. సమాజం కుల ఆధారంగా విభజింప బడలేదు. రాజులు, పురోహితులు, చేతివృత్తికారులు మొ॥ వారు కూడా తెగ (clan) లో భాగం గానే ఉండేవారు.

సమాజం లో స్త్రీ అంత స్వేచ్ఛ ననుభవించినా ఆమె ఆధారిత వ్యక్తి గానే పరిగణింపబడింది.

విద్య బోధించడం మౌఖిక మాధ్యమం ద్వారా జరిగేది. కాని ఈ కాలంలో విద్య సంప్రదాయం అంత ఉన్నతంగా వృద్ధి చెందలేదు.

వివిధ వృత్తి సమూహాలు - నేతవారు, లోహకారులు, వడ్రంగం వారు, తోలుపనివారు, రథికులు, పురోహితులు మొ॥ వారు పేర్కొనబడ్డారు. రథాలు తయారు చేసే వారు ప్రత్యేక సాంఘిక హోదాని అనుభవించేవారు. బిచ్చగాళ్లు,

కూలీ పనివారు లేదా కూలి వివరాలు ఏవీ ఋగ్వేదం లో ప్రస్తావించబడలేదు. ఏమైనప్పటికీ, సమాజం ఆర్థికంగా విభజింపబడి (stratified) ఉండేది, ధనికులు రథాల్ని, పశుసంపదని కలిగి విస్తారంగా దానాలు చేసినట్లు ఋగ్ శ్లోకాలు చెబితే ఆకలి బాధలతో కుమిలే పేదలు అన్నానికి మరో శ్లోకం లో ఒకరు వ్యధ చెందడం కన్పిస్తుంది.

వివాహాలు పెళ్లికూతురి ఇంట్లో జరిపేవారు. భాగస్వామి ఎన్నిక లో ఇద్దరికీ స్వేచ్ఛ ఉండేది. కన్యాశుల్కం, వరకట్నం రెండూ సమాజ గుర్తింపు పొందాయి. సాధారణంగా ఒక వ్యక్తి ఒక స్త్రీనే పెండ్లాడేవాడు. కాని బహుభార్యాత్వం తెలుసు, ఆచరణాత్మకంగా అది రాజులకే పరిమితమై ఉండేది. అరుదుగా బహు భర్తృత్వం కూడా తెలుసు. ఉదాహరణకు అశ్విని సోదరులు సూర్యదేవతని [illegible] కూడావారు సూర్య తో నివసించేవారని చెప్పబడింది. కాని బహు భర్తృత్వాన్ని ప్రజలు ఆచరించేవారు కాదు.

ఋగ్వేద కాలంలో స్త్రీలపై నిర్బంధం లేదు. వారు స్వేచ్ఛగా సంచరించగలిగేవారు, బహిరంగ విందులు నృత్యాలలో పాల్గొనేవారు. వారికి విద్య కూడా ఉండేది.

ఋగ్వేద ప్రజలు కలప తో కట్టిన ఇళ్లలో నివసించేవారు. ప్రతి ఇంట్లోనూ ఒక 'అగ్నిశాల' ఉండేది. స్త్రీలకు విడిగా గదులుండేవి.

ఋగ్వేద ప్రజల వస్త్రధారణ సామాన్యంగా లోవస్త్రం (నివి) కింది వస్త్రం (వస) పైవస్త్రం

(అధివాస) లాగా పూడి ఉండేది. స్త్రీ, పురుషులిద్దరూ తలపాగా ధరించేవారు.

ఋగ్వేదకాలంలో బ్రాహ్మణులు ప్రత్యేక కులం కాదు. స్తోత్రాలు కూర్చటం, వైవాహికాల నిర్వహణ మొ॥నవి కేవలం పురోహిత కుటుంబాల పురుషులకే పరిమితమైనవి కావు. పురుషసూక్త శ్లోకాన్ని తర్వాతి కాలాలకు చెందినదిగా ఆధునిక చరిత్రకారులు భావిస్తున్నారు. అందువల్ల ఋగ్వేదకాలంలోనే గాని నాలుగు వర్ణాల మధ్య భేదాలు ఋద్ధిగా మొదలవడం/[illegible] జరిగిందని భవిష్యత్తులో కులవ్యవస్థ / వర్ణవ్యవస్థకు సూచనగా కన్పించిందని తలవవచ్చు. వివిధ వర్ణాలు, వృత్తులు ఉండి ఉంటాయి అయితే ఏ వర్ణం కూడా చివరికి పురోహిత, యోధుల వర్ణాలు కూడా వారసత్వమై ఉండి ఉండవు లేదా వారసత్వం కాదని చెప్పవచ్చు.

తర్వాతి కాలంలోని ఆశ్రమవ్యవస్థకు బీజాలు ఈ కాలంలో కూడా కన్పడుతాయి. వేదకాలంలో ఋగ్వేద శ్లోకాల్లో గృహపతులతో పాటుగా బ్రహ్మచారి, మునుల ప్రస్తావన కూడా ఉంది.

తొలి వేద శ్లోకాలు ఉత్తమ శైలికలవని ప్రశంసించారు. ఆహారపానీయాలు కోరుతూ అవసరమైన సూక్తులకు దేవుళ్ళని కోరినారు. అవి ఆత్మీయ మర్యాదల్తో పదేపదే ఉద్ఘాటించారు. దొంగలని, దేవద్వేషిని, అబద్ధాలాడేవారిని నాశనం చేయాల్సిందిగా భగవంతుని ప్రార్థించారు. అక్రమ సంబంధాలు, దుర్బుద్ధికలిగించటం, మోసాలు మొ॥వి నేరాలుగా పరిగణించబడ్డాయి. ఇవి తమకు పవిత్ర ఆలోచనల్ని అందించమని అగ్ని ని వేడుకున్నారు.

శ్లోకాలు లిఖించబడక పూర్వం నిత్యంగా గురుశిష్య వివరాలలో కంఠస్థం చేయబడేవి. ఆ విధంగా అనేక శతాబ్దాల పాటు మౌఖికం గానే అవి తరతరాలకు అందించబడ్డాయి. కంఠస్థానికి, ఉచ్చార్య నిర్దేశానికి ఖచ్చితమైన ఉచ్చారణాన్ని అభ్యసించటానికి అనేక పద్ధతులు వాడేవారు. ఈ శిష్టుల దాన్ని చిన్న, ఎంపిక చేసిన బ్రాహ్మణ వర్గానికి మాత్రమే పరిమితం చేసింది. వీరు వేదాలు తెలుసని ఉన్నత జ్ఞానం గలవారమని చెప్పేవారు. పెద్ద ఆచార్య నిర్వహించటానికి కేవలం వారికే అనుమతి ఉండేది.

'పణి'లు పశువుల దొంగతనం చేసేవారు, (cattle-lifters) అందుకే వాళ్ళని ఇష్టపడేవారు కాదు. 'దాస'ల పై భయం, తిరస్కార భావాలు రెండూ ఉండేవి. వారి సంపద ముఖ్యంగా వారి విశాల పశుసంపద ఆర్యుల అసూయకి, వారిపై ద్వేషానికి కారణమైంది.

ఋగ్వేద కర్తలు మొదట్లో పశువుల కాపర్లు, కాని కొంత వ్యవసాయం కూడా చేసేవారు. తరుచుగా కొత్త వలసదార్లు ఆ స్థానిక స్థిరవాసులతో దగ్గరి సంబంధాలు ఉంటాయి కావున, అది వర్ణాంతర వివాహాలకి దారితీసి పరస్పర సత్సంబంధాలకి దారి తీయవచ్చు. దాస ప్రముఖులు కొందరు శంబర వంటి వారు శత్రువులుగా చెప్పబడ్డారు. ఇతర దాసులు (బృబు, బల్బూథ వంటి వారిని) ఆర్యులు పొగుడుతున్నారు, ఎందుకంటే ఆ దాసులు వైదిక

పురోహితులు శత్రువుల నాశం చేసే యాగాలను విశేషంగా ఉదహరించి చెప్పబడింది. పశువుల కాపర్లకు, స్థిరవ్యవసాయ ప్రజలకు మధ్య పరస్పర సంఘర్షణలకు సంబంధాలు ఏర్పడ్డాయని — ద్రవిడ, ఆస్ట్రో - ఏషియాటిక్ భాషల ప్రభావం వైదిక సంస్కృతం పై పడడం ద్వారా చెప్పవచ్చు.

వలస వచ్చిన పశువుల కాపర్ల విషయంలో ప్రజల కదలికలే గాక వారి పశుసంపదని పెంచుకోవడం కోసం తరచూ చేసే దాడులు కూడా ప్రాధాన్యం వహిస్తాయి. అందువలన ఆర్య తెగలు కేవలం దాసుల మీద దాడి చేయడమే గాక పచ్చిక బయళ్ల కోసం, నివాస ప్రాంతాల కోసం తమలో తాము కూడా కలహించుకునే వారు.

ఋగ్వేద కాలంలో ఆవు మాంసం (beef) తినడం ప్రత్యేక సందర్భాలలో, [illegible] లేదా అతిథిని గాని ఉన్నత హోదా గల వ్యక్తిని గాని ఆహ్వానించినప్పుడు, ఆచారాలు పాటించినప్పుడు మాత్రమే పరిమితమయ్యింది.

పితృస్వామ్య వ్యవస్థలో భాగంగా ఉంటున్న స్త్రీల పరిస్థితి సందర్భాన్ని బట్టి మారుతుండేది. తులనాత్మకంగా స్వేచ్ఛగా ఉండడం నుంచి నిరోధించబడడం వరకూ కన్పిస్తుంది. వేదాల్లో స్త్రీల చిత్రణని మరీ ఆదర్శీకరించి చూడడం కొందరు చేశారు. కాని వాస్తవ దృక్పథం వైవిధ్య పరిస్థితుల్ని సూచిస్తుంది, ముఖ్యంగా తెగ మిలిటరీకరణం కులవ్యవస్థకి దారి తీసినప్పుడు. అనేక ఆచారాల్లో భార్య భాగస్వామ్యం లో పాల్గొనడం అమలమయ్యేది,

కాని దానికంటె అధికారమేమీ లేదు.

ఋగ్వేద కాలంలో భర్త మరణించినప్పుడు భార్య ప్రతీకాత్మకం గా సహగమనం చేసేది, అయినా ఇది కొంచెం విచిత్రం గా ఉంటుంది. వేదం లోని ఈ ఆచారానికి తప్పు emendation చేసి తర్వాతి కాలాల్లో భార్యలు నిజంగానే ఆత్మాహుతులకు ఒత్తిడి చేశారు, ఇది సతీ ఆచారానికి దారి తీసింది. ఋగ్వేద కాలంలో ఈ ఆచారం ప్రతీకాత్మకమన్న విషయం విభిన్న వివాహాల ద్వారా తెలుస్తుంది.

ఋగ్వేద కాలంలో ఇళ్లు పెద్దగా ఉండి కుటుంబాలు, మనుమలు ఒకే కప్పు కింద నివసించేవారు.

బట్టలు / వస్త్ర ధారణ సామాన్యంగానే ఉండేది, కాని ఆభరణాలు చాలా విస్తారంగా ఉండి అవి ధరించిన వారికి మంచి ఆనందాన్నిచ్చేవి.

(బాగా) ఆర్యులకు సంగీతం లోని ఆసక్తి వారు పేర్కొన్న అనేక రకాల వాయిద్యాల ద్వారానే గాక శబ్దం, శ్రుతి, స్థాయి ల గురించిన వారి పరిజ్ఞానం ద్వారా కూడా తెలుస్తుంది. (ఇళ్ళ సమయాల్లో సంగీతం, పాడటం, నాట్యం, జూదం (gambling) చాలా శక్తివంతులైన రథాల పందాలు మొదలైనవి వినోద సాధనాలు గా ఉండేవి.)

Agnihotri

ఋగ్వేద కాలం లో కుటుంబం విస్తృతమైనది (89)

అంటారు. ఏమైనా, కొందరు పండితులు మాత్రం దీనిని వ్యతిరేకం గా భావించారు. ఋగ్వేదం లో తొలి భాగం లో కుటుంబం కేంద్రకం గా లేదా ప్రాథమికం గా రెండు తరాల వరకే పరిమితి ఉండటంగా ఉంటుందని ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కేవలం ఋగ్వేద కాల చివరి దశలో మాత్రమే రూపొందిందని వీరు భావించారు. (సువిర జైస్వాల్, 1993.) కుటుంబాన్ని సూచించే 'కుల' అరుదుగా మాత్రమే వాడబడింది. కుటుంబానికి 'గృహ' మరింత ప్రాచుర్య పదం గా కనిపిస్తుంది.

విశ / విష్' లో [illegible] తెగ వారు [illegible] గ్రామాలు ఉంటాయి. [illegible] 'విష్' లు కూడా 'జన' గా ఏర్పడేవారు. ఋగ్వేద తెగలు ఇంకా స్థిరపడ లేదు. వారు పశువుల మందల కోసం, పచ్చిక భూముల కోసం అన్వేషిస్తూ తిరుగుతూండే వారు.

ఋగ్వేదం లోని బ్రాహ్మణ, క్షత్రియ, విష్ అనే సాంఘిక భేదాలు ప్రధానం గా విధుల ఆధారం గా (functional division) ఏర్పడినవి. ఋగ్వేద కాలంలో కేవలం రెండు వర్ణాలే తెలుసు, అవి ఆర్య, దాస. P.V. కనే ప్రకారం 'వర్ణ' అంటే 'రంగు' లేదా 'జాతి'. ఋగ్వేదం లో అనేక చోట్ల ఆర్యుల్ని, దాసుల్ని వారి రంగు కారణం గానే వర్ణాలు గా పేర్కొనడం జరిగింది.

ఋగ్వేద కాలం చివరి కల్లా బ్రాహ్మణ,

ఘోషాల, విశ్వ లు ప్రత్యేక సమూహాలుగా ఏర్పడ్డారు. ఈ కాలంలో నాటి సమాజ సమానత్వం గాని వర్ణ భేదాలు గాని లేదు, అది మలి వేద కాలంలో ప్రత్యేకంగా ఎదిగింది. వ్ర, వ్రత, వ్రజ, సర్ధ, గ్రామ వంటి పదాల ప్రయోగం ద్వారా ఋగ్వేద కాల లోని నాళ్ల లో 'band' system [సమూహ వ్యవస్థ] ఉండేదని తెలుస్తుంది.

వివాహం ఆచారాల్ని బట్టి నాడే 'పాణిగ్రహణ' 'సప్త-పది' వివాహ ఆచారాల్లో అవి ముఖ్యమైనవని తెలుస్తుంది.

ఋగ్వేదం లోని కప్పస్తోత్రం ద్వారా పితృస్వామిక రాజ్యం, విద్య రంగం మాత్రం గాక ఉన్నాయని తెలుస్తుంది. స్త్రీ బాధలు కూడా ఉండేవారు. 'విశ్వ' లాంటి స్త్రీ వ్యక్తి వేద మంత్రాల్ని నేర్చుకోవడాని అర్హురాలే.

మలివేద కాలం లో సమాజం

15

ఋగ్వేద కాలం లో శ్వేత వర్ణ ఆర్యులకు నీల వర్ణ 'దాస' లకు (ఆర్యులు తాము జయించిన స్థానిక ఆదిమవాసులను తమ సాంఘిక నిర్మాణం లో బానిసలు గా చేర్చుకున్నారు) మధ్య మాత్రమే భేదాలుండేవి. మలివేద కాలంలో ఆర్యుల మధ్య భేదాలు కన్పిస్తాయి. వేదాల్లోని అస్పష్టత నిపుణులైన వ్యాఖ్యాతల అవసరాన్ని కలిగించింది. ఫలితం గా బ్రాహ్మణులు ప్రత్యేక వర్గం గా ఎదిగారు. ఆర్యులు వ్యాప్తి చెందడం లో సైనిక వర్గం ప్రాధాన్యత పెరిగింది. వారిలో క్షత్రియులు ప్రత్యేక వర్గం గా ఆవిర్భవించారు. సాధారణ ప్రజలు పవిత్ర సాంకేతిక జ్ఞానం గలవారిని, రాజకీయాధికారం చెలాయించే యోధుల్ని భయభక్తులతో, గౌరవాలతో చూడడం సహజమే, అందువల్ల బ్రాహ్మణులు ... గా ఎదిగారు. క్షత్రియులు రెండవ ఆధిక్యత గల వర్గం గా ఎదిగారు. సామాన్య ప్రజలు 'వైశ్యులు' గా పిలువ బడ్డారు. వైశ్యులు ఉత్పాదక పనుల్లో - వ్యవసాయం, పశువుల పోషణ మొ॥వి చేపట్టేవారు. వారు చిన్న వృత్తి సమూహాలు గా — రథికులు/రథకారులు, లోహకారులు, వడ్రంగంవారు, తోలుపనివారు మొ॥వి. వీరి లో రథకారులు మొ॥న వారు కొందరు

ఉన్నత స్థానాన్ని అనుభవించేవారు.
వైశ్యులు శూద్రుల కన్నా ఉన్నతులుగా చెప్పబడినా రానురాను వారి పరిస్థితి దిగజారటం ఆరంభించింది. ఐతరేయ బ్రాహ్మణంలో వైశ్యుల గురించి 'ఇక to be lived on by another and to be oppressed at will' అని చెప్పబడింది.
'ఇతరుల మీద ఆధారపడి జీవించేవారు, వారిని ఇష్టం వచ్చినట్లు అణగదొక్కవచ్చు'
ఇది వైశ్యులు పై రెండు తరగతుల పై ఎంతగా ఆధారపడి ఉండటాన్ని సూచిస్తుంది.

మలివేదకాలంలో సమాజం

నాలుగు తరగతులుగా విభజింపబడినా కులవ్యవస్థ దాని కఠిన రూపంలో ఇంకా రూపుదాల్చాలి ఉంది. బ్రాహ్మణులు కాదలచి బ్రాహ్మణ వర్ణానికి చెందాలని సూచించే ఆధారాలేవీ లేవు. మరోవైపు, వేదాలు, వేదాంగాల పరిజ్ఞానమే గాని వారసత్వం కాదు వ్యక్తి బ్రాహ్మణుడుగా గుర్తింపబడటానికి అర్హత కాదనడానికి ఆధారాలు ఉన్నాయి. అంటే, కులం అన్నది కేవలం పుట్టుక ఆధారంగా మాత్రమే నిర్ణయింపబడలేదు. పైగా, వివిధ కులాలకు కేటాయింపబడిన వృత్తుల ఆచరణలో అంత కూడా. తప్పనిసరిగా పాటింపబడలేదు.

వివిధ వర్ణాల మధ్య కలిసి భోంచేయడాన్ని (కంచం పొత్తు ను) నిషేధించాలన్న ~~ఉద్దేశం~~ కాదా కనీసం నాడు లేదు. వివిధ వర్ణాల మధ్య వివాహాలు జరగడం కూడా కల్పిస్తుంది.

బ్రాహ్మణులు తిరుగులేని ఆధిక్యతగల స్థానాన్ని ఇంకా అంద వలసి ఉంది. ఎందుకంటే క్షత్రియులు ఆధిక్యత కోసం కృషి సల్పుతూనే ఉన్నారు. ఐతరేయ బ్రాహ్మణం లో బ్రాహ్మణులు ను జీవిక ను అడిగేవారిగా, కానుకలను స్వీకరించేవారిగా, రాజన్యుని చేత ఇష్టం వచ్చినప్పుడు తొలగించబడగల స్థాను మాత్రమే వారికి చెప్ప బడింది.

మరోవైపు ఈ యుగం చివరికల్లా ఆర్యులకి, శూద్రులకి మధ్య వైరుధ్యం బాగా పెరిగింది. శూద్రులు సమాజానికి / ఇతర వర్ణాల వారికి సేవ చేస్తూ జీవించాలని చెప్పారు. వారి చేత పనిచేయించవచ్చుని, ఇష్టం వచ్చినట్లు కొట్టవచ్చునని చెప్పబడింది. లౌకిక గ్రంథాలు శూద్రులకి యజ్ఞాలు చేయడానికి, పవిత్ర గ్రంథాలు చదవడానికి అభ్యంతరం చెప్పలేదు, కాని ఈ కాలం లో వారికి హక్కులు లేవని వాదించారు. లౌకిక గ్రంథాలు శూద్రుల సమాధానాలు కూడా చెప్పదానా వెళ్లాయి, కాని ఈ కాలంలో శూద్రులకి ఉపాన్ని కొన్ని ఆచారం తిరస్కరింప బడింది. శూద్రుల తో వివాహాన్ని కొట్టిపడేవారు కారు. శూద్రుల్ని

అపవిత్రులు (impure) గా తలచి, వారు అగ్ర
కులం వారితో పాలు మ తాకరాదని చెప్పారు.
ఇవన్నీ కూడా శూద్రుల్ని తీవ్ర అవమానకర స్థితికి
దిగజార్చివేసి గా ఉపయోగపడ్డాయి అలాంటి స్థితి వారికి మరెపుడు
కాలంలో కల్గలేదు. జీవించడానికి, సంఘాల్లోనూ
గడపడానికి శూద్రులకు గల హక్కుని గుర్తించారు,
వారి క్షేమం కోసం కూడా ప్రార్థనలు చేసేవారు.
అనేక ప్రజా ఉద్యమాల్లో ముఖ్యంగా రాజుగారి
పట్టాభిషేకం లో మరికొందరి వలె ఆచారాల్లో
వారిని పాల్గొననిచ్చేవారు. బ్రాహ్మణుల్లో వారు
మొదటి మూడు తరగతులకు వ్యతిరేకంగా వైశ్యులతో
చేరి పోరాడేవారు.

సాంప్రదాయ ఆర్య వర్ణ విభజనకు వెలుపల
వేరు ప్రధాన ప్రజా సమూహాలు ఉన్నాయి — వ్రాత్యులు,
నిషాదాలు / నిషాదులు). వ్రాత్యులు అనేవారు బ్రాహ్మణేతర
కి వెలుపల ఉండే ఆర్యులు కావచ్చు. వీరు బ్రాహ్మణుల
నియమాల్ని పాటించే వారు కాదు. వారు సంచార
జీవితాన్ని గడిపేవారు. వారు ఆర్య నిర్దేశించిన ఆచారాలు
పాటించడం ద్వారా బ్రాహ్మణ సమాజంలో సభ్యులు
కావచ్చు. (నిషాదులు వారి సొంత గ్రామాల్లో వారి
సొంత పాలకుల కింద నివసించే ఆర్యేతర ప్రజలు.
కొందరు వీరిని ఆదిమ భిల్లులు గా గుర్తించడం జరిగింది.)

(కుటుంబంలో తండ్రి పాత్ర ఎంతగా 97
ఎదిగిందంటే అతడు కూతుళ్ళ వారసత్వహక్కుని
కాదనవచ్చు.) రాజ కుటుంబాల్లో పెద్దకొడుకు
రాజవారసత్వ ఆచారం (primogeniture) స్థిరపడ
సాగింది. పూర్వీకులైన పురుషుల ఆరాధన ఆచారం
ప్రబలింది. ఈ కాలంలో "గోత్ర" వ్యవస్థ తలెత్తింది.
'గోత్ర' అంటే అక్షరపరంగా గోవుల్ని ఉంచే స్థలమని
అర్థం. ఒక తెగకు చెందిన గోవులన్నిటినీ ఒకేచోట
ఉంచేవారు. మలివేద కాలంలో 'గోత్ర' వెలుపలి
వివాహం చేసుకునే ఆచారం మొదలైంది. ఒకే గోత్రానికి
చెందిన వారి మధ్య వివాహాలు నిషేధించబడ్డాయి.

[మలివేదకాలంలో కూడా సిద్ధాంతరీత్యా అయినా
భార్యకు ఉన్నత స్థానం మిగిలింది.] శతపథ బ్రాహ్మణంలో
'భార్య భర్తలో సగం, అతన్ని పూరిస్తుంది' అని
చెప్పబడింది. కులాచారాల్లో వారి పాత్ర కొనసాగింది.
కొందరు రాణులు పట్టాభిషేక ఆచారాల్లో పాల్గొనేవారు.
[స్త్రీలకి నాట్యం, గాత్రం, యుద్ధ సంబంధ శిక్షణనిచ్చేవారు.
కొందరు పండితవర్గంలో ఉండేవారు. గార్గి వాచక్నవి,
మైత్రేయి ప్రసిద్ధ ఉదాహరణలు] గార్గి ప్రసిద్ధమైన
యాజ్ఞవల్క్యునితో తాత్విక చర్చలు చేసింది.
మైత్రేయి ఆమె ద్వారా విశ్వ ఆత్మకి వ్యక్తి ఆత్మకి
సంబంధాన్ని తెల్పుతుంది. మహిళా బోధకురాళ్ళు
ఉత్తమ అధ్యాపకుల స్థానం అలంకరించినవారు పేర్కొనబడ్డారు.
ప్రస్తావించ

ఇవన్నీ ఉన్నప్పటికీ, మౌలికవాదాలలా స్త్రీ పాత్ర బాగా పరిమితమైంది. వారు "ఉపనయన" ఉత్సవానికి అర్హత, హక్కు కోల్పోయారు. వారి ఉత్సవాలన్నీ, ఒక్క వివాహం తప్ప, వేద మంత్రాలు చదవకుండానే చేసేవారు. మనువు భార్య చేసే బలి వేదమంత్ర ఆ కాలం లో పురోహితులు చేయడం మొదలైంది. ఆమెని రాజకీయ సమావేశాలకి హాజరవనిచ్చేవారు కారు అనుమతించడం మానేశారు. ఆమెకి వారసత్వ హక్కు లేదు. ఆమె నిశ్శబ్దంగా ఇంట్లో తన భర్త వెనుక అనాల్సి ఉండేది. సాధారణంగా స్త్రీలు తక్కువ వారని అందుకే మగవారికి లొంగి ఉండాలని తలచేవారు. కొందరు దురవస్థలకి కొందరు స్త్రీలు మూలమని నమ్మడం చే కొందరు స్త్రీలని వర్జించేవారు కూడా.

వివాహాలు సాధారణం గా కొంతవరకు అర్హత కలిగేవి. ఉన్నత వర్గాల్లో బహుభార్యాత్వం బాగా ప్రబలింది. మైత్రాయణి సంహిత లో మనువుకి పది భార్యలు చెప్పబడ్డారు. రాజుకి నలుగురు భార్యలుండేవారు — అధికార భార్య (మహిషి), ప్రియపత్ని (వవాత)

నిర్లక్ష్యం చేయబడిన భార్య (పరిత్యక్త),
ఒక ఆస్థాన అధికారి లేదా (పలగాలి). మొదటినారి
వివాహం చేసుకున్న (స్త్రీ) కి ఆ మొదటి భార్య కి
భర్త మాత, సంఘాను దంపతుల జీవనంలో
భార్యా హక్కులు లభించేవి. ఉన్నత వర్గాల్లో విరోధాత్మక
సవతులు ఉండటం స్త్రీల జీవనాన్ని దుర్భరం చేసేది.
అధర్వవేద లోని అన్ని ప్రస్తావనల ద్వారా
బహు భర్తృత్వం, వర్ణాంతర వివాహాల గురించి
తెలుస్తుంది. కులాంతర వివాహం అరుదుగా
చూడబడేది. సాధారణంగా వరకట్నాలు ఇచ్చేవారు.
అధర్వవేదం కేవలం ప్రాచీన సతి ఆచారాన్ని
మాత్రమే ప్రస్తావించింది, ఇది ప్రతీకాత్మకమైన
ఆచారం. అందువల్ల 'సతి' కి అర్థాంతరం
అర్థం లో మలివేద
లో ఏర్పడిన తేడాని చెప్పవచ్చు. విధవల
కాలంలో సతి ఆచారం
పునర్వివాహాన్ని అంగీకరించేవారు.

జుట్టు కట్టుకోవడం, వస్త్ర ధారణ
పద్ధతుల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. మాంసం
తినడాన్ని మాత్రం తప్పుగా చూసేవారు. సురాపాన
సంఘిక వినోదాలు అప్పుడుక వచ్చాయి. శైలూష/
నటుల/ మరియు గాధలు ఉత్సవాలప్పుడు

బహిరంగ స్థలాల్లో పాడేవారని తెలుస్తుంది.

IGNOU

వర్ణ భావన :

వర్ణ విధానం లో క్రింది లక్షణాలు ఉంటాయి.

1) పుట్టుక ద్వారా హోదా
2) వర్ణాల క్రమానుగతశ్రేణి
3) అంతర్గత వివాహ నియమాలు, ఆహార పవిత్రత.

వర్ణ వ్యవస్థ అంతా దైవన్యాయం లో ఆధారం చేయబడింది. సమాజం పద్ధతి ప్రకారం నడవటానికి ఏర్పరుబడిన సాంఘిక న్యాయమే / సాంఘిక ధర్మమే (social law) వర్ణ ధర్మమని చెప్పవచ్చు. అయితే మలి వేద కాలంలో మాత్రం ఈ వర్ణ ధర్మం అంతగా వృద్ధి చెందలేదు. సాంఘిక వర్గాల విభజన కేవలం వృత్తి మీద మాత్రమే ఆధారపడింది. సమాజం అంతా సరళం గానే (flexible) ఉంది, కులం వృత్తి వారి పుట్టుక మీద ఆధారపడి ఉండేది కాదు.

మలివేదకాలం లో భౌగోళిక కేంద్రం

కదులడంలో వైదికులు అనేక వైదికేతర తెగల ఎదుర్కొన్నారు. ఫలితంగా గాఢమైన సంబంధాలు ఏర్పడి మిశ్ర సమాజం (Composite society) ఏర్పడింది. అధర్వవేదంలో ఆర్యేతర, వైదికేతర మతాచారాలు బ్రాహ్మణ పురోహితుల ఆమోదం పొందినవి కన్పిస్తున్నాయి. ఏమైనప్పటికీ, కఠిన వివాహ నియమాల ద్వారా తెగ అంతర్గత వివాహాలు కొనసాగాయి. తెగల పవిత్రతను పరిశుద్ధతను కాపాడడమే దీని లక్ష్యం.

ఏమైనా మలివేద కాలంలో వర్ణవ్యవస్థ చాలా ప్రాథమిక స్థాయిలో ఉంది. ఉదాహరణకు చెప్పాలంటే అంటరానితనం భావన ఇప్పుడు లేనేలేదు.

కుటుంబం:

పైతృక కుటుంబం బాగా స్థిరపడింది, గృహపతి ప్రత్యేక హోదా పొందాడు. కుటుంబ ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యం పెరగడం వలన గృహపతి స్థానం కూడా ఆర్థిక ప్రాధాన్యత పొందింది. భూమి మీద హక్కులు ఆచారం, వాడుకల మీద ఆధారపడి ఉండేవి. భూమిపై సమాజ ఉమ్మడి యాజమాన్యం (Communal ownership) చెలామణీ అయ్యేది. గృహపతులు ధనవంతులుగా ఉండేవారు, వారి మతపరమైన పాత్ర యజ్ఞాలు చేయించేవారిగా కూడా 'యజమాన'గా ఉండేది. వారి సంపద తెగల నుండి వచ్చింది కాదు, వారి సొంత కృషి చేత ఉత్పత్తి చేసింది. ఆస్తులను సంపాదించడం

కోసం వీరు తప్పకుండా చేసే యాగాల ద్వారా వారి సంపాదన సంపద లో కొంత బ్రాహ్మణుల కి వెళ్లేది.

కొందరు మహిళా తత్వవేత్తలు ఉన్నా, అందరు రాణులు పట్టాభిషేక ఆచారాల్లో పాల్గొనడం కన్పిస్తున్నా మొత్తం మీద స్త్రీలు మగవారి కి లోబడినవారి గానే చూడబడ్డారు. నిర్ణయాధికారంలో వారి కి పాత్ర లేదు.

ఆశ్రమాలు:

జీవిత దశలు అయిన ఆశ్రమాలు మూడే — బ్రహ్మచర్యం, గృహస్థ, వానప్రస్థ కాలాలలో చెప్పబడ్డాయి. నాల్గవదైన సన్యాస ఆశ్రమం ఉపనిషత్తుల (మలివేదయుగం) కాలం వరకూ తెలిసినట్లుగా కన్పించదు. ఆ తర్వాత కాలంలో రచించిన సూత్రాలు, గ్రంథాలు వైదిక సాంఘిక వర్ణాశ్రమాన్ని నిర్దిష్టంగాను క్రమానుగతంగాను వ్యవస్థీకరించిన వారే.

— o —

NCERT

మలివేదకాలంలో సమాజం బ్రాహ్మణ, రాజన్య / క్షత్రియ, వైశ్య, శూద్రులుగా విభజించబడింది. యజ్ఞాలు బాగా పెరగడంతో బ్రాహ్మణుల ప్రాధాన్యత పెరిగింది. మొదట్లో బ్రాహ్మణులు కేవలం పురోహితుల్లోని 16 వర్గాల్లో ఒక వర్గం మాత్రమే, కాని, క్రమంగా వారు ఇతర పురోహిత వర్గాల్ని

మరుగున పరచి అవర్ణులు వర్ణం గా ఎదిగారు. 103

వారు తమ వైదుంటులతో తమ కోసం కూడా యాగాలు నిర్వహించేవారు. వ్యవసాయ సంబంధ ఉత్సవాలను ఆధ్యాత్మిక తంత్రశాస్త్రం చేసేవారు. వారు తమ రాజు యొక్క యుద్ధ విజయాలకై ప్రార్థించేవారు, బదులుగా రాజు వారికి వెల కానుకలు బహుమానాలు ఇచ్చేవాడు. క్రమేణా ఇటు బ్రాహ్మణులకు అటు క్షత్రియులకు మధ్య ఆధిపత్య కోసం పోరాటాలు లేదా విభేదాలు తలెత్తేవి. కాని ఈ రెండు ఉన్నత వర్ణాలు కింది వర్ణాలలో వ్యవహారాలు వారి భయాన్ని పెంచేవారు. [మలివేద వాఙ్మయము కాలం చివర నుంచి తదుపరి సమాజాన్ని తెలియజేసిం కూడా ఈ రెండు వర్ణాల మధ్య సహకారం యొక్క ఆవశ్యకత గురించి చెప్పబడింది.]

వైశ్యులు సాధారణ ప్రజలుగా ఉండేవారు.

వారికి ఉత్పాదక పనులు — వ్యవసాయం, పశుపోషణ మొదలైనవి చెప్పబడ్డాయి. వారిలో కొందరు చేతివృత్తులవారు గా కూడా ఉండేవారు. మలివేద కాలం చివరినాటికి వీరిలో కొందరు వర్తకం లో స్థిరపడినారు. మలి వేద కాలంలో కేవలం వైశ్యులు మాత్రమే పన్ను చెల్లించే వారిగా చెప్పినారు. క్షత్రియులు వైశ్యుల నుంచి తీసుకుని చేసిన దానాల మీద బతికేవారిగా చెప్పబడ్డారు. తెగ సభ్యులతో ఉండడం

వారికి హక్కులు లేదా [illegible] వారిగా మార్చి వేయడమనే విధానం సమర్థమైంది. రాజు క్ష, రాజన్యులతో బాటు దగ్గర సంబంధాలు ఉన్న లేదా వైశ్యులు విధేయుల ని చెట్టుదిట్టం చేసిందని ఇతర ఆధారాలు చెప్పబడ్డాయి. ఇవి (వైశ్యుల మీద ఆధారపడే సంపన్నులైన) బ్రాహ్మణుల ద్వారానే నిర్వహించబడేవి. మూడు ఉన్నత వర్ణాలకి వైదిక మంత్రాలతో ఉపనయనాలు జరుగుతోంది, కాని శూద్రులకి [illegible]

క్షత్రియ వర్గ రాజు తక్కిన మూడు వర్ణాలపై తన ఆధిపత్యాన్ని చలాయించే వాడు. (quote or write about Aitareya Brahmana.)

ఆశ్రమాలు:

మలివేదకాల గ్రంథాల్లో కేవలం మొదటి మూడు ఆశ్రమాలే చెప్పబడ్డాయి. నాల్గవది వేద కాలం లో ఇంకా ప్రబలలేదు. వేదకాలం లో సన్యాస జీవితం చెప్పిందే లేదు. సన్యాస ఆశ్రమం పూర్తిగా విస్తరించలేదు. వైదికానంతర కాలం లో (post-vedic) అంతా అన్ని వర్ణాలనూ

సాధారణం గా స్వతంత్రమైనవే ఉంటాయి.

Jha

శూద్రులు పై మూడు ఉన్నత వర్ణాల వారినీ సేవించాల్సి ఉండేది. గ్రామికుల్లో సింహభాగం శూద్రులే. (సమాజం శూద్రుల వారి మీద సాంఘిక నియంత్రణ చెలాయించేది.) ఈ కాలం దృష్ట్యా వీరిని స్పార్టా లోని హెలాట్స్ తో పోల్చవచ్చు. శూద్రుల్ని ఉన్నత వర్ణాల వారు బానిసలు గా వాడేవారు, వేద కాలం లో చాలా వరకూ ~~[illegible]~~ మగ బానిసల అస్తిత్వానికి ఆధారాలు దొరకలేదు. ఒక గ్రంథం లో పదివేల మంది స్త్రీ బానిసల్ని వివిధ దేశాల నుంచి సంపాదించి అంగ రాజు వారిని తన బ్రాహ్మణ పురోహితుని కి ఇచ్చినట్లు చెప్పబడింది. కాని మగ బానిసల్ని గురించి చెప్పబడలేదు, వారి సంఖ్య మరీ తక్కువగా ఉండడం వల్ల రచయితల్ని ఆకర్షించి ఉండదు.

good

ఉన్నత వర్ణాల వారు శూద్ర స్త్రీ ని వివాహం చేసుకోవచ్చు. కాని తక్కువ వర్ణాల పురుషులకీ ఉన్నత వర్ణాల స్త్రీలకీ మధ్య వివాహాలు తిరస్కరించబడ్డాయి. సాంఘిక జీవనం లో క్రమంగా బలపడుతున్న వర్ణ వివక్షతలకిది దర్పణమనవచ్చు.

ఉన్నత వర్ణాలకీ తక్కువ వర్ణాలకీ మధ్య కంచం పొత్తు ను నిషేధిస్తూ నియమాలేవీ లేనప్పటికీ [illegible] సాంఘిక నిషేధాలు

మూలాలు ఈ కాలం లోనే మొదలయ్యాయి.

సమకాలీన గ్రంథం ఒకటి స్త్రీని విలాసాలు, మద్యం లా పాటుగా మూడు ముఖ్య వ్యసనాల్లో ఒకటి గా పేర్కొంది.

మలివేద కాలంలో కూడా బాల్య వివాహాలు సంప్రదాయబద్ధమేమీ కాలేదు, ఆడా మగా వారు గురువుల బోధనలకి హాజరవ్వడం, వేదాలు నేర్చుకోవడం కన్పిస్తుంటుంది.

— ० —

ఆరంభంలో వర్ణ భేదాలు 'ఆర్య', 'దాస' లవి మాత్రమే ఉండేవి. ఈ రెండు వర్ణాలకి సంఘర్షణల్లో తేడాలే గాక భేదాల వనరులపై కూడా వివాదాలుండేవి. అయితే ఈ రెండు వర్ణాలకి వైవాహిక సంబంధాలు కూడా కన్పిస్తాయి.

ఆర్య వర్ణం లో 'రాజన్య' 'విశ' అనే రెండు విభజనలు కన్పిస్తాయి. ఈ రెండింటికీ ఉత్పత్తి విధానాల లో సంబంధాలు ఉన్న రాజన్యులకు నాయకత్వ స్థానాలకు వంశకం విధానాల్లో ప్రధాన పాత్ర వహించడానికి దేవతలు మెండుగా ఉండేవి, కానీ ఇంద్ర ప్రాధాన్యం గా ఉత్పాదక కార్యక్రమాల్లో నిమగ్న

పై ఉండేది. క్రమంగా వర్ణ భేదాలు విస్తృతమై ఒకవైపు బ్రాహ్మణులు మరోవైపు శూద్రులు చేర్చబడ్డారు. కాగా అసలు ఆర్యవర్ణం మరింత స్పష్టంగా రెండు వేర్వేరు వర్ణాలుగా - క్షత్రియ, వైశ్యులు గా విభజన పొందింది.

వర్ణ క్రమానుగతశ్రేణి లో అత్యున్నతులైన బ్రాహ్మణులు మొదట 17 రకాల పురోహితుల్లో ఒకరు మాత్రమే. కాని ఈ మలివేద కాలంలో బ్రాహ్మణులు పురోహితవర్గాని కి పర్యాయపదంగా మారిపోయారు. యాగాల సంప్రదాయం కారణంగా పొందడానికి వారు ప్రతీకగా మారారు. అయినా ఈ పురోహితవర్గం పుట్టుక మాత్రం మర్మంగానే ఉంది. అది బహుశా వారసత్వ మాతావలంబనల (పుట్టుకను), ఇతర జాతి తెగల పురోహితులు కూడా కలుపుకుని వెలసిందని తెలియవస్తున్నారు. వివిధ గోత్రాల స్థాపకులుగా చెప్పబడే కొందరు ఋషుల పుట్టుక మూలాల వశిష్ఠ, అగస్త్య వంటివారు కుండల్లో పుట్టారని చెప్పడం పై దీనిని బలపర్చే సూచిస్తుంది.

ఈ కాలంలో రెండవ వర్గాన్ని 'రాజన్య' గా కాక 'క్షత్రియ' గా చెప్పడం వారి స్వభావం లోకూడా ఎంతో మార్పును సూచిస్తుంది. 'రాజన్యుల' కి 'విశ్' కి మధ్య సంబంధాలు మరింత దూరంగా అనాదివేళ లో ఆదరణీయతగా మారిపోయాయి. రాజు అంటే

[illegible] విశ్ నుంచి బలవంతంగా 'బలి'

వసూలు చేయడం ; రాజన్య / క్షత్రియులకి [illegible]

ఉత్పత్తి విధానాలకి మధ్యసంబంధాలు బలపడిన

పడడం (వారాలకి ఉత్పత్తి ప్రమాణంగా కుటుంబం

ఏర్పడడం చేత) ఈ రెండువేల సంవత్సరాలుగా

చెప్పవచ్చు. ఉత్పత్తి లో ప్రత్యక్షంగా లేనప్పటికీ

విశ్ నుంచి రాజన్యులు దూరమై పోవడాన్ని

కూడా ఇది సూచిస్తుంది. నాటి గ్రంథాల్లో విశ్

పాత్ర ఏ ప్రాబల్యంగా మారకుండా, వారిని

నిర్మూలం చేయకుండా ఉండేందుకు ఎన్నో ఆచారాలు

చెప్పబడ్డాయి.

ఈ భేదాలు ఏర్పడటానికి, విశ్ ను

[illegible] సంస్కృతిని సూచించడానికి వాడేవారు. సిద్ధ

సైన్యం లేనప్పుడు విశ్ రాజు కు సైన్యం అందించే విధానం

[illegible]. అందువల్ల క్షత్రియ ను విశ్ నుండి

[illegible] ప్రయత్నించారు [illegible]

ఇద్దరూ ఒకే మూలాల నుండి వచ్చారని, క్షత్రియుల

[illegible] చెప్పడం కన్పిస్తుంది.

'విశ్' [illegible]

గ్రంథాల్లో బహుశా [illegible]

[illegible]. బానిసలు బహుశా దాస,

[illegible]. [illegible] బానిసలు గాని

దాసీలు [illegible].

[illegible] [illegible] [illegible] [illegible]

పాత్ర పోషించినట్లు చెప్పించాడు. ఇద్దరూ బహుశా ఉత్పత్తి లో పరిమిత పాత్రనే కలిగి ఉండొచ్చు.

[ఏమైనా వర్ణ విధానం ప్రతి వర్గ భేదాలతో కూడిన సమాజాలకన్నా చాలా భిన్నమైంది. ఉన్నత వర్ణాలు ఉత్పత్తి మార్గాలపై ఏ ప్రత్యక్ష నియంత్రణా నీ కలిగి లేవు. వేద బ్రాహ్మణుల ప్రస్తావన కూడా అరుదుగానైనా కన్పిస్తుంది. [అందువల్ల వర్ణ విధానం బహుశా కేవలం ఆర్థిక వాదానికి చెందింది కాక ఎక్కువగా సైద్ధాంతిక-మత వాదానికి చెందిందిగా కన్పిస్తుంది]

(తొలి వేదకాలంలో కనిపించే ఆర్య, ఆర్యులు మరికొందరి సైద్ధాంతిక సంస్థల/వ్యవస్థల సమ్మేళనం మలి వేద కాలంలో కూడా కొనసాగింది.) ఈ సందర్భంలో స్త్రీ మాతృస్వామ్య లక్షణాలు చెప్పించడం సాధారణం. రాజసూయ సందర్భంగా రాజ భార్యలకి ప్రాధాన్యత కల్పించడం, గురువుల వంశావళుల్లో (బృహదారణ్యక ఉపనిషత్తు) అనేక మంది తల్లి పేరు కలిగి ఉండడం మొదలైనవి ఇందుకు ఉదాహరణాలు.

— o —

See Telugu Academy page : 52

ఋగ్వేదకాలం చివర్లో ఆరంభమైన చతుర్వర్ణ వ్యవస్థ మలివేదకాలంలో బాగా స్థిరపడిన అంశంగా కన్పిస్తుంది. 16 రకాల పురోహితుల్లో ఒక్కొక బ్రాహ్మణులు యాగాల ప్రాధాన్యత పెరగడంతో ప్రాముఖ్యత సంతరించుకున్నారు. ఈ బ్రాహ్మణ వర్గంలో కొందరు దేశీయ తెగల పురోహితులు వశిష్ఠ, అగస్త్య వంటి వారు కూడా చేరి ఉండొచ్చు.

<u>వినోదాలు</u>: గాత్ర, సంగీత వాయిద్యాలు తెలుసు. వీణ, వేణువు, డప్పు, cymbals వంటి వాయిద్యాల ప్రాథమిక రూపాలు వాడేవారు. సప్తస్వరాలు తెలుసు. నృత్యం బాగా ప్రాచుర్యంలో ఉండేది, స్త్రీ-పురుషులిద్దరూ నృత్యాన్ని అభ్యసించేవారు. రథపు పందాలు బాగా జరిగేవి. జూదం విరివిగా జరిగేది.

<u>అలవాట్లు - పద్ధతులు</u>:

మలివేదకాలపు ఆచార-అలవాట్ల గురించి 'గృహ సూత్రాలు' బాగా తెలియచెప్తాయి. అతిథిని సర్వకాల సర్వావస్థల్లో ఆహ్వానించేవారు. గురువు, రాజు వంటి ప్రత్యేక అతిథుల్ని ప్రత్యేకించి గౌరవించేవారు. రాత్రి నగ్నంగా స్నానం చేయడం, కమురంగా పరిగెత్తడం వంటివి చేయరాదన్నారు.

పెద్దల్ని గౌరవించడం, ఆత్మనియంత్రణ, వైదిక సమాజంలో విశ్వసనీయత మొ॥ గుణాలు ప్రోత్సహించారు. 'శుభ్రత' కేవలం ఒక అలవాటుగానే గాక వ్యామోహం లాగా చూడబడుతుంది. బ్రాహ్మణులు క్రమముగా శ్రేణులలో ఎదగడానికి, ఆధిపత్యం పొందడానికి శుభ్రత కూడా ఒక కారణమైంది. అనేక విధి నిషేధాలు చెప్పబడ్డాయి. జీవితం ఆచార బద్ధం చేయబడింది.

ఆహారం - పానీయాలు :

ఋగ్వేద ప్రజలు ప్రధానంగా యవ (బార్లీ) పండించేవారు. గోధుమ, వరి వారికి తెలిసినట్లుగా కన్పించదు. యవ అనేక ధాన్యాలకు సాధారణ నామంగా కూడా కనబడుతుంది. ఏదైనా మలివేద కాలంలో మాత్రం వ్రీహి (వరి), యవ, తిల, శ్యామాక, ముద్గ, సర్షప వంటి అనేక పంటలకు ఆధారాలున్నాయి. ఋగ్వేద కాలంలో పాలు, పాల ఉత్పత్తులకు ఆదరణ అధికంగా ఉండేది. పాడి చేసే కళ బాగా వృద్ధి చెందింది. అక్షత ధాన్య (పగిలిన ధాన్యం) లాజ laja (వేయించిన ధాన్యం) సక్తు (ground grain) ఓదన (ఉడకబెట్టిన బియ్యం) పాయస (పాయసం) దధిమంథ (పెరుగు, తేనె కలిపిన అన్నం) మొ॥ అన్నీ ఆహార రకాలు.

సుర ప్రసిద్ధ మద్యం. స్త్రీలు కూడా సుర తాగేవారు. సోమ రసాన్ని సోమయాగంలో సేవించేవారు. పూర్వీకులకు పిండదానాల్లో భాగంగా సోమ కూడా ఇచ్చేవారు.

ఆరోగ్యం :

రోగాల్ని తగ్గించడానికి గాను అతీంద్రియ శక్తుల్ని మంత్రాల్ని, మూఢనమ్మకాల్ని ఆశ్రయించేవారు.

ఆరోగ్య నియమాలను ఉపవాసాలు చేయడం చెప్పబడేవి. వ్యక్తిగత పరిశుభ్రత కు అత్యంత ప్రాధాన్యత నిచ్చారు.

దుస్తులు - అలంకరణ :

సాధారణంగా ఉత్తరీయమనే పై వస్త్రాన్ని అంతరీయమనే దిగువ వస్త్రాన్ని ధరించేవారు. స్త్రీ-పురుషుల దుస్తుల్లో పెద్దగా భేదాలేవీ లేవు. విద్యార్థులు చర్మ/ఊలు దుస్తులు ధరించేవారు. పురుషులు 'తలపాగా' వాడేవారు. నూలు వస్త్రాలు ఎక్కువగా వాడేవారు. వస్త్రాల్ని లాక్షా పూలు, నీలిమందు మొ॥ వాటితో రంగు వేసేవారు. అద్దాలు, కొకట్లు, కేశ తైల లేపనాలు వంటివి చెప్పబడ్డాయి. అంజన, శృంగార అనే సుగంధ లేపనం మొ॥ ఉపయోగిస్తున్నాయి. చెప్పులు, దువ్వెట్లు, గొడుగుల ప్రస్తావన కూడా ఉంది.

ఋగ్వేద కాల ఆర్థిక వ్యవస్థ

ఋగ్వేద కాలం గోపాలక (Pastoral) ఆర్థిక వ్యవస్థ కలిగి ఉంది. ప్రధానమైన వృత్తిగా 'పశు పోషణ' కన్పిస్తుంది. గోపాలక సమాజం అధికంగా దాని పశు సంపద మీద ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తుల మీద కొంతగా ఆధారపడదు. విస్తార స్థాయిలో వ్యవసాయం సాధ్యం గాని భౌగోళికక్షేత్రాలలో ఇంకా పర్యావరణ కారణాలు మరియు సాంస్కృతిక కారణాల వలన ప్రజలు పశుపోషణ ని జీవన విధానం గా మలుచుకుంటారు.

ఋగ్వేదం లోని స్తోత్రాలు నాటి సమాజం లో పశువుల ప్రాధాన్యతని స్పష్టపరుస్తాయి. అనేక పదాలు 'గో' నుండి ఏర్పడడం కూడా బలం చేకూరుస్తుంది. సంపద ని ప్రధానం గా పశు సంపద ద్వారానే కొలిచేవారు, అధిక పశు సంపద గల ధనికుణ్ణి 'గోమత్' అనేవారు. ఈ యుగం లో యుద్ధాలకి, ఘర్షణలకి వాడే పదాలు 'గవిష్ఠి' 'గవేషణ' 'గవ్యాత్' మొ||వి గా ఉన్నాయి.. గవిష్ఠి అంటే అక్షరపరంగా ఆవుల కోసం వెదకడం అని అర్థం. ఈ పదాలే యుద్ధాలకి కారణం పశుసంపదయేనని తెల్పుతున్నాయి. వైదికుల శత్రువులైన 'పణి'లు వారి సంపదని (గోవుల్ని) దొంగిలించారు, కొండల్లో దాచి పెట్టారని ఋగ్వేదం లో ఉంది. వైదిక దేవుడు

ఇంద్రుడు ఆ పశువుల్ని విడిపించేందుకు ప్రార్థించబడ్డాడు.
పశువుల కోసం దాడులు సర్వసాధారణమని ఇది
తెల్పుతుంది. రాజన్య లేదా తెగ నాయకుణ్ణి
'గోపతి', గవ్యుల్ని రక్షించేవాడు అని పిలిచేవారు.
ఋగ్వేదంలో కాలానికి కొలతగా 'గోధూళి' కన్పిస్తుంది.
దూరాన్ని 'గవ్యూతి' లలో కొలిచేవారు. కూతుర్ని
దుహిత్రి (Duhitri) పాలు పితికే వ్యక్తి అని పిలిచేవారు*
బంధుత్వ సమూహాలు 'గోత్ర' గా పిలువబడ్డాయి.
ఇలా ఈ పదాల్ని 'గో' నుండే ఆవిష్కరించి
పాంచాల, మిత్ర, అగ్ని విధాలా ఋగ్వేద శిబిరం గోవుల్ని
పెంచడం చుట్టూ తిరిగేదని తెల్పుతాయి. పచ్చిక బయళ్లకి,
గోవుల కొట్టాలకి, పాల ఉత్పత్తులకి, పెంపుడు జంతువులకి
ఋగ్వేద శ్లోకాల్లో ఎన్నో ప్రస్తావనలున్నాయి. ఆవు, ఎద్దు
బహుశ గోవుల్ని చంపరాదు (aghnya) అని ప్రస్తావించబడింది. ఇది
గోవులన్ని రక్షణ (పాలు ఇచ్చేవిగా) కాబట్టి చెప్పబడిందిగాని, ప్రస్తుతానికి వ్యవసాయ
గోవుల్ని పవిత్రంగా ఆరాధించబడలేదు. రాజుల్ని పరంగా కూడా
పాలు ఇచ్చే సందర్భంలో కొన్ని జంతువుల ప్రస్తావనలు కన్పిస్తాయి.
సంస్కృతంలోని
వ్యవసాయానికి చెందిన ప్రస్తావనలు చాలా తర్వాతి కాలానికి
చెందినవి. ఋగ్వేదంలో 'యవ' (బార్లీ) తప్ప
ఇతర ధాన్యాలు పేర్కొనబడలేదు. ఆర్యవేద కాల ప్రజలు
ఇనుము సాంకేతికతని వాడలేదు. వారికి తెలిసిన
రాగి వంటి వ్యవసాయ పనిముట్లకి ఇనుము అంతటి
లాభాలు లేవు. రాతి పనిముట్లు (గొడ్డలి
వంటివి)

* పశు పోషణ సమాజంపై ప్రభావం ఎంతగా చూపిందంటే, ఒకే గోశాల (cowshed) లో లేదా గోవులతో నివసించేవారిని ఒకే 'గోత్ర' (gotra) గా పరిగణించేవారు. తరువాత కాలంలో ఈ 'గోత్ర' పదం ఒకే పూర్వీకుడి సంబంధం కలిగిన వ్యక్తులకు ఉపయోగించబడింది. అలా ఒక తెగకు సంబంధించిన పదంగా మారింది.

ఉత్సవాల సందర్భాల్లో ఎద్దులు, ఆవులు చంపబడేవి. పశుపోషణ ఉమ్మడి పశువుల కాపరుల చేత చూడబడేదని

వాడేవారు, ఋగ్వేదంలో ఎటువంటి ప్రస్తావన లేదు. (117)

రెండవ దశలో ఐరన్ వాడేవారు, పోడు వ్యవసాయం (shifting agriculture) చేసేవారు. పైగా ఋగ్వేద ప్రజల ప్రాంతం సప్తసింధు ప్రాంతం కలిగినది. వారు పేర్కొన్న నదులైన, సింధు, ఘగ్గర్, రావి మొ॥వి అరబ్బీ లాంటి మార్గాలు మాత్రమే వారికి ప్రసిద్ధి చెందినవి. విస్తృత స్థాయిలో నీటి పారుదల వసతులు లేని కారణంగా ఆ కాలం లో ప్రజలు నదుల దగ్గరగల alluvial lands ని సాగు చేయలేకపోయారు, (శాశ్వత ప్రాతిపదికపైన). అనేక గ్రంథాలని కొడవళ్ళు, గొడ్డళ్ళు, నాగళ్ళు మొ॥వి బహుశా పోడు వ్యవసాయంలో, నరికివేత పనులకు వాడినట్లై ఉంటాయి.

'పశు పోషణ' & 'పోడు వ్యవసాయం' & ఉన్న ఆధారాలు ప్రజల సంచార లేదా పాక్షిక-సంచార జనులు తెల్పుతాయి. వారు వారి పశువుల్ని మేపేందుకు అంతకాలం వారి గ్రామాల్ని విడిచి వెళ్లేవారు. నాటి సింహళ్ళు, ఉరావస్థ ఆధారాలు ఋగ్వేద ప్రజలు పూర్తి స్థిర జీవితాన్ని గడపలేదని చూపిస్తున్నాయి. ప్రజల సంచార లక్షణం 'విశ' పదం ద్వారా తెలుస్తుంది, దీని అర్థం settlement. ఋగ్వేద్, ఉప, ప్ర వంటి ఉపసర్గలు పదేపదే వాడబడటం వాటి ద్వారా

జనావాసాలకు దగ్గరగా నివసించడం, మళ్ళీ ప్రవేశించడం, తిరిగి రావడం మొ|| లక్షణాలు సంచార లక్షణాల్ని ప్రతిబింబిస్తుంది.

ఋగ్వేద ఆర్థిక వ్యవస్థ లో కానుకలు ఇచ్చిపుచ్చుకోవడం, ధన సంపదాలకు ఆధారభూతంగా ఉండేది. తెగల మధ్య ఘర్షణలు గెల్చిన తెగ నాయకుడికి ఓడిన వారు కానుకలు, బహుమతులు 'బలి' రూపం లో ఇవ్వడం ఉండేది. గెల్చిన తెగ లోని మిగతా తెగ సభ్యులు యుద్ధ దోపిడీ ధనం లో వాటా కలిగి ఉండేవారు. ఉత్సవ సమయాల్లో తెగనాయకుడు తన ప్రజలకు పంచుకునేందుకు గాను తన తెగవారిని కానుకలతో తృప్తి పరిచేవాడు. తొలివేద కాలంలో వర్తక వాణిజ్యాలకు ఆధారాలు అంతగా లభించడం లేదు. భూమి యజమాన్యం మీద ఆధారపడిన వ్యక్తిగత సంపద అనే భావన ఈ కాలానికి ఇంకా వృద్ధి చెందలేదు.



Agnihotra

'గోత్ర' పదం ద్వారా పశువుల్ని ఉమ్మడిగా ఒకే స్థలంలో కట్టివేసే వారని తెలుస్తుంది. పశ్చిక బయళ్ళన్నీ సమాజ నియంత్రణ లో ఉండేవి. ఋగ్వేద కాలం లో ప్రధానంగా పశువులు, ముఖ్యంగా గోవులు వర్తక మార్పిడి సాధనాలు గా ఉండేవి.

ఋగ్వేద ఆర్యులు చెలక నాగళ్ళని వాడేవారు. సాగు భూముల్ని 'క్షేత్ర' అనేవారు. (ఋగ్వేద కుటుంబాలు వారి భూమిని వారే సాగు చేసుకునేవారు. కూలీ లేదా కూలీవాడికి ఏ పదమూ నాటి సాహిత్యంలో కన్పించదు). అలాగే వడ్డీకి కూడా ఏ పదమూ కన్పించదు. 'ఋణ' అనే పదం బకాయిలు చెల్లించవలసిన పరస్పర బంధాలని తెలియజేస్తుంది. భూమి, ధాన్యం వివాద కారణ అంశాలుగా కన్పించవు. ఋగ్వేద సమాజం మొత్తంగా ఒక విధమైన కానుకల ఆర్థిక వ్యవస్థ మీదే ఆధారపడి ఉన్నప్పటికీ భూమి కానుకల్లో అంశంగా కన్పించదు. పర్యవసానంగా, ఋగ్వేదంలో భూమి పై వ్యక్తిగత యాజమాన్యం కన్పించదు.

ఋగ్వేదంలో చేతివృత్తుల నిపుణుల ప్రస్తావన అరుదుగానే ఉన్నా అందరికీ ఈ స్తోత్రాల్లో స్థానం లభించింది. చర్మకారులు, రథకారులు, లోహకారులు, కులాల / కులల pottery, తక్షన్ మొ॥ వారు కన్పిస్తారు. అయితే వీరిలో ఎవరూ కూడా ప్రత్యేక పుట్టుక గలవారిగా చూడబడలేదు. నైపుణ్యాలున్న కుటుంబ వృత్తి (domestic craft) గా కన్పిస్తుంది. గొర్రెల నుంచి వచ్చిన ఉన్ని

ప్రధాన ముడిసరుకు గా ఉండేది. పత్తి అసలు పేర్కొన బడలేదు.

<u>వర్తక వాణిజ్యాలు :</u>

సాధారణంగా ఋగ్వేద ప్రజలు వర్తక వాణిజ్యాన్ని విస్తారంగా చేసేవారని అంటారు. ఇటీవల కాలంలో B.B. లాల్ కూడా ఋగ్వేద ఆర్యులు సముద్రవాణిజ్యం ద్వారా అపారధనాన్ని సంపాదించారనే భావం ప్రకటించారు. ఏమైనా, R.S. శర్మ సముద్ర వర్తకం నుంచి అపార ధనం పొందినట్లు ఆధారాలేవీ లేవని చూపించారు. ఋగ్వేదం లో సముద్రాలకు చెప్పబడిన ప్రస్తావనల ఆధారంగా R.N. నంది 'peddling of goods' గురించి మాట్లాడారు. కాని R.S. శర్మ ప్రకారం ఈ ప్రస్తావనల ద్వారా సముద్ర వర్తకం ని గురించి చెప్పలేము.

'వాణిజ్య' అనే పదం తర్వాతి కాలం లో మాత్రమే వాడుకలోకి వచ్చింది. ఋగ్వేదంలో 'వస్న' 'శుల్క' పదాలను వెల/ధర, విలువ అనే అర్థాల్లో వాడినా అవి వర్తక సరుకుల విషయం లో గాక

మనుషులు, మనుషులు గా మలచబడ్డ దేశ్య వారినో ప్రయోగించారని తెలుస్తుంది.

'వస్తుమార్పిడి సూత్రం' ఆధారంగా సరుకుల వర్తక మార్పిడి ఈవిధంగా సాగేదని చెప్పవచ్చు. ఏదైననూ, ఏ రకమైన వస్తువులు గాని మధ్యవర్తులు గాని ఏ అవసరమూ లేదు. అలాగే బానిసలు గాని, కూలిపనివారు గాని, అలాగే శ్రామికులు గాని ఉత్పత్తి కార్యక్రమాల్లో పాల్గొని కల్పించారు. ఋగ్వేదంలో ధనికులు గా, శ్రేష్ఠమైనులుగా చెప్పబడిన పణిలు ఆర్యేతర భాషను మాట్లాడేవారు. వీరు ఆశపోతులుగా కూడా చిత్రించబడ్డారు. కొందరు చరిత్రకారులు (A.D. పుసాల్కర్) వీరిని "merchants par excellence" గా తెలిపారు. కాని ఈ భావన కి ఎట్టి ఆధారాలూ లభించలేదు.

—— ○ ——

Jha

ఆర్యులు భారతదేశాలకి పాశ్చాత్య-సంచార జాతులు గా పశుపాలురు, వ్యవసాయదారులు గల మిశ్ర మిశ్ర ఆర్థిక విధానం గలవారి గా వచ్చారు, ఈ మిశ్ర ఆర్థికవ్యవస్థ లో పశుపాలనతో ప్రధాన వృత్తి వహించింది.

గోవు ఆర్థికంగా "అఘ్న్య"

(చంప రాబడి) గా చెప్పబడినా అది దాని అర్థక (ప్రాధాన్యత)ము తెలియజెప్పేది మాత్రమే. అది ఇంకా ఏదీ ప్రత్యేకంగా ఎంచ బడలేదు. ఎద్దు, ఆవు రెండింటినీ ఆహారం కోసం చంపేవారు. అతిథి కి గోమాంసం పెట్టడం గొప్ప గౌరవంగా భావించేవారు, అందుకే అతిథి ని "గోఘ్న" goghna (గో-మాంసభక్షకుడు) గా పిలవడం కన్పిస్తుంది. గొర్రె గాక మేకలు, గొర్రెలు కూడా పాలు, మాంసం కోసం పెంచబడేవి. పశువులు, ఇతర జంతువుల కాల్చిన ఎముకలు పురావస్తు తవ్వకాల్లో దొరుకుతున్న బయల్పడ్డాయి - భగవాన్‌పురా, దధేరి (హర్యానా) మొదలైన చోట్ల. పశువులు ఉమ్మడి పచ్చిక బయళ్ల వారిపై లేక సభ్యుల కి చే రక్షింపబడడం వలన ఉందని చెప్పవచ్చు.

ఉమ్మడి యాజమాన్యం ఋగ్వేదంలో వ్యవసాయాన్ని సూచించే పదాలు చాలా తక్కువ. నాగలి కి సంబంధించిన పదం కృషి (వ్యవసాయం) అన్న పదం చాలా అరుదుగా కనిపిస్తుంది. 'హలం' ఋగ్వేదంలో కన్పించదు. కాని నాగలి కి మరి రెండు పదాలు - 'లాంగల' 'సీర' మాత్రం కన్పిస్తాయి. నాగళ్ల ని ఎద్దులు లాగేవి. తొలి దశలో చెక్క నాగళ్ల ని వాడేవారు. లోహ ఆయుధాల కి

ఋతువుల గురించి అంత జ్ఞానం ఉంది, ఇవి ప్రమాణాయా! అంత లేవేవి. ఋగ్వేదం లో ఐదు ఋతువులు చెప్పబడ్డాయి.

ఋగ్వేద చివరి భాగాల్లో దున్నడం, విత్తడం, పండడం, మార్చడం, చెరగడం మొ॥ వి చెప్ప బడ్డాయి. ~~అందువల్ల~~ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ చివరికి ఋగ్వేద కాలం చివరి నాటికి అంత స్థిరత్వాన్ని పొందిందని చెప్పవచ్చు. ఋగ్వేద ప్రజలు కేవలం 'యవ' (బార్లీ) మాత్రమే పండించేవాళ్ళు తెలుస్తుంది. పశువుల మంద గా కాక చివరగా (సాగు భూమి) భూమి పై తెగ సభ్యులందరికీ ఉమ్మడి యాజమాన్యం ఉండి ఉండదు. ఋగ్వేదం లో పొలాలకి కోసం భూమి ని తెలిపే పదాలు చెప్పబడ్డాయి. కాని, ఎక్కడా కూడా లావాదేవీలు గాని ప్రస్తావించబడింది. ఒక వ్యక్తి భూమి ని అమ్మడం, బదిలీ చేయడం, తాకట్టు పెట్టడం, లేదా దానంగా ఇవ్వడం వంటివి ప్రస్తావించలేదు. అందువల్ల భూమి పై వ్యక్తిగత యాజమాన్య భావన ఇంకా జనించలేదని చెప్పవచ్చు లేదా ఇంకా ప్రబల లేదని చెప్పవచ్చు.

Basham.

పట్టణాలు లేని ప్రజల పట్ల జీవించే విధానం ఆర్యుల కు తగిన చెందిన ఆర్థిక వ్యవస్థ లేదు. మొహంజొదారో లో ముద్రించని వెండి నాణాలు వస్తు మార్పిడి సాధనాలుగా ఉన్నాయి, కానీ ఆర్యులు మాత్రం విలువ ప్రమాణం గా, వస్తుమార్పిడి సాధనం గా ఆవు మాలిన 'గవ్' ను వాడారు. తర్వాతి కాలం లో బంగారు నాణానికి వాడిన 'నిష్క' ఆ కాలం లో మాత్రం కరెన్సీ గా కాక ఒక రకమైన బంగారు ఆభరణంగా ఉండేదనవచ్చు. అప్పటికీ రుణపడి ఉండటం ప్రస్తావించబడ్డ క్రమబద్ధమైన వర్తక, వడ్డీ వ్యాపారుల వర్గాల కు ఆధారాలు లేవు.

— o —

తె. అ. Page : 46

— o —

NCERT

ఆర్యులు భారత దేశంలో లోహ వినియోగానికి కారణాలుగా గుర్రాల ఉపయోగించడం, రథాల వాడకం, కంచు లో చేసిన ఉత్తమ ఆయుధాలు పేర్కొంటారు. ఉప ఖండం పశ్చిమ భాగం లో వారు స్థిర పడ్డప్పుడు బహుశా రాజస్థాన్ లోని ఖేత్రి రాగి గనుల్ని వినియోగించి ఉంటారు.

ఋగ్వేద కాలంలో వర్తకం కొద్దిగా ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలేవీ లేవు. ఏలు

ఆర్యులకు ఋగ్వేద కాలంలో సముద్రం తెలిసి ఉన్నదీ సందేహాస్పదం గా ఉంది. ఎందుకంటే ఋగ్వేదం లో చెప్పబడిన 'సముద్ర' పదానికి నీటి సముచ్చయము ప్రధానం గా అర్థం. ఏదేమయినా, ఆర్యులు నగరాల్లో నివసించలేదు. బహుశా వారు ఒకవిధమైన fortified కోట నిర్మాణం గల మట్టి నివాసాల్లో నివసించి ఉంటారు, ఐతే ఇది కూడా ఇంకా పురావస్తు తవ్వకాల్లో బయట పడాల్సి ఉంది.

ఇటీవల హర్యానాలో 'భగవాన్‌పూర్' లో, పంజాబు లో మూడు ప్రాంతాల్లో తవ్వకాలు జరిపారు. ఈ స్థలాలన్నింటిలో చివరి హరప్పా సంస్కృతులతో పాటుగా Painted Grey Ware కూడా బయటపడింది. భగవాన్‌పూర్ తవ్వకాలు క్రీ.పూ. 1600 నుంచి క్రీ.పూ. 1000 కి అనగా దాదాపుగా ఋగ్వేదకాలానికి చెందినవే. ఈ నాలుగింటి భౌగోళిక ప్రాంతం ఋగ్వేదం లో చెప్పబడిన ప్రాంతం తో కూడా చాలా వరకు ఏకీభవిస్తుంది. వీటిలో అనేక చోట్ల PGW కన్పించినా, ఇనుప వస్తువులు & ఆహార ధాన్యాలు మాత్రం కన్పించలేదు. అందువలన PGW యొక్క, ఋగ్వేద కాలంతో ఏకీభవించే 'ఇనుపలేని పూర్వ దశ' ఒకటుందని అర్థమౌతుంది. 'భగవాన్‌పుర' లో 13 గదులు గల మట్టి ఇల్లు ఒకటి బయటపడింది. (mud house) ఇది పెద్ద కుటుంబానిదే లేక నాయకుని నివాసమో అయి ఉంటుంది.

BT

శిల్పాలు నేపథ్యంలో పాటు గా గుర్రాలు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కుక్కలు మొదలైనవి కూడా పెంచేవారు. 'ఖిల్య' అనబడే పచ్చిక బయళ్లని బహుశా ఉమ్మడి యాజమాన్యం లో ఉంచేవారు. జనులను లయ చేసే kine సంపద కి ప్రసిద్ధి గాంచింది. పశువుల చెవుల మీద గుర్తులు పెట్టే ఆచారం సాధారణం గా ఉండేది.

బయటి ప్రపంచాలలో శిల్పాల సముద్ర వర్తకాన్ని గురించి భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు చరిత్రకారులు వైదిక 'మన' ను బాబిలోనియన్ 'మన' లో సమంగా ఉంచి వైదిక భారతీయుల కి సుదూర ప్రాంతాలలో సముద్ర వాణిజ్యం ద్వారా సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఇతర ఆధారాల్ని కూడా వీ, భావన బలపరుచుటకి చూపిస్తున్నారు. 'భుజ్యు' ఓడ విరిగే కథ లో సముద్రం ప్రస్తావించ బడింది. నావికులు లోతైన నిధుల కోసం సముద్రయానాలు చేయడానికి సంబంధించి నిస్సందేహమైన ప్రస్తావనలు ఉన్నాయి. అయితే మరికొందరు చరిత్రకారులు మాత్రం నౌకాయానం కేవలం నదుల్ని దాటడానికే పరిమితమైందని భావించారు. ఇది నదుల్ని సముద్రాలు దాటడానికి వర్తించబడి

భావించారు. వీరు 'భుజ్యు కథ' తరతర సముద్ర యాన వివరాలు ప్రస్తావనలు/ ప్రయాణికుల నుంచి సేకరించిన విదేశీ జ్ఞానమని చెప్పి తెలిపారు.

— o —

Published?

ఋగ్వేదకాలంలో ఆర్థిక వ్యవస్థలో పశుపాలన ప్రాధాన్యత పశువుల కోసిన ప్రత్యేక ప్రస్తావనల ద్వారా [Family Books లో] 'పశు' ధనం చేసే ప్రార్థనల ద్వారానూ తెలుస్తుంది. 'పశు' అంటే పశువులే గాక మేకలు, గొర్రెలు, గుర్రాలు, మానవులు అనే అర్థం కూడా ఉంది.

బహుశా జంతువుల్ని ఉమ్మడి గా పెంచి ఉండొచ్చు. పశువులూ, పచ్చిక బయళ్లు మాత్రం ఉమ్మడి నియంత్రణలోనే ఉండేవి. దాడుల్లో లభించిన పశుసంపదని 'గణ' 'విదథ' వంటి సమావేశాల్లో పంచేవారు / పంచుకునేవారు. ~~అయితే~~ ఈ పంపకాల్లో అందరికీ సమాన వాటా ఉండేది కాదు. ఆ దాడుల నాయకులకి, వారి దగ్గర పురోహితులకి పూజారులకి అధిక భాగం లభించేది. రాజు/రాజ్య చేసే దాడుల్లో గాని, లేదా నాయకులకి 'విశ్' ప్రజలు సమర్పించే కానుకలు 'బలి' లో గాని గోవులు ముఖ్యపాత్ర వహించేవి. ~~ఆదివుల్లో~~ పశు సంపదల కొంత అసమానతల్ని మనం గమనించవచ్చు. పాలకులు, పురోహితులు విశ్ కంటే అధికంగా పశువులు, వాటి ఉత్పత్తుల్ని పొందేవారు. కాలక్రమంలో ఈ అసమానతలు మరింత పెరిగాయి.

ఋగ్వేద కాలంలో వ్యవసాయము యొక్క
తవ్వకపు ఆధారాలు దాని కి ప్రాధాన్యత తెలపడానికి
సూచిస్తున్నాయి. భూమి, ధాన్యం వివాదాలకి కారణాలు
గా కన్పించవు. భూమి దాన రూపం గా ఇచ్చినట్టు కన్పిం
-చదు. భూమి పొందడానికి ప్రార్థనలు లేవు. నాయకులు
భూమి ని రక్షించాలని కోరుకోలేదు. పైగా ఋగ్వేదంలో
ఉల్లేఖించిన ఒకే ఒక ధాన్యం 'యవ'. ఇది ధాన్యం కి
సాధారణ అర్థం కావచ్చు లేదా బార్లీ కావచ్చు.
మలి వేదకాలం లో వివిధ రకాల ధాన్యాలకి స్పష్టమైన
తేడా ని చూపిన దాని కి ఈ ఋగ్వేద స్థితి వైరుధ్యం గా
కన్పడుతుంది. 60 రోజుల్లో పండే బార్లీ మొలకలకి
ఆహారం గా పశువులకి మేత గా బాగా ఉపయోగపడేది.

ఈ వ్యవస్థ లో భూమి పై వ్యక్తిగత
యాజమాన్యం అస్సలు స్పష్టం గా తెలియదు. నిరంతరమైన
నదీ తీరాలకి పరిమితమైన ; చెక్క నాగలి ద్వారా
నేల సారాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోయిన ఈ
స్థితి లో భూమి పై సొంత యాజమాన్యానికి ప్రాధాన్యత
లేకపోవడం అంత గొప్పది కాదు. అదీగాక వ్యవసాయం
నీటిపారుదల మీద కన్నా వర్షపాతం మీద ఆధార
పడి ఉండడం వలన ~~అంత~~ విరివిగా జరిగి
ఉండేది కాదు.

వ్యవసాయ, నీటిపారుదల వివరాలు లేకపోవడం ఉత్పత్తుల ఉమ్మడి భూమి లో

తెలియట్లేదు. ఏమైనా ఉత్పత్తుల లో ప్రత్యక్షంగా

వాళ్ళకి 'వాటా' ఉండే ; ఈ పని లో లేకపోగా

వాళ్ళనని రాజన్యులు, బ్రాహ్మణులకు కొంత లేదా ఉండేది.

అయితే రాజన్యులు, బ్రాహ్మణులు వాళ్ళనను మాయంగా

ఉత్పత్తి లో కానుకల రూపంలో వాటా పొందేవారు.

వ్యవసాయ పరిజ్ఞానం విషయంలో

ఋక్కులు శ్రీరా? ఆ విషయాలకు కొంత రూపాన్నిస్తే

తెలుస్తుంది. ఉదాహరణకు నాగలి అర్థాన్నిచ్చే 'లాంగల'

శబ్దం ముండా భాషా జన్యమని తెలుస్తున్నది. పైగా

పనులకి చెప్పబడిన పదాలు కూడా ఇండో-యూరోపి

-యన్ భాషల్లోంచి ప్రధానంగా వస్తున్నాయి,

వాటి ధాన్యం, సాగు మొక్కలకి చెప్పబడిన పేర్లు

మాత్రం గణనీయ భేదాలున్నాయి. ఇది రెండింటికి

ప్రకృతిని పదాల్ని వరుస తెమ్మకోవడాన్ని సూచిస్తుంది.

ఋగ్వేదంలో చేతివృత్తి వారిగాల

ప్రస్తావన లేదు గా ఉంది. వడ్రంగులు, రథకారులు, లోహ

కారులు, 'కలల మేనే వారు' చెప్పబడ్డారు. వీటిలో

ఏ సమూహం కూడా తక్కువ గా చూడబడలేదు.

రెండు ఆకరాల్ని ఉత్తమైన రథాల తయారీలో

వీరి పాత్ర లేదని కాదా చెప్పవచ్చు.

ఋగ్వేదంలో చెప్పబడ్డ లోహం ayas "అయస్" వివాదాస్పదం గా మారింది. ఇది సిద్ధాంతంగా రాగి, కంచు అర్థంలో గ్రహించబడింది. కొందరు దీన్ని ఇనుము గా తలుస్తున్నారు. ఏదేమైనా, ఉత్పత్తి కార్యక్రమాలు, వ్యవసాయం వంటివాటికి లోహ పనిముట్లు ని వాడటం పరిమితంగానే కన్పిస్తుంది.

వ్యవసాయం లాగానే వృత్తి పనుల పాత్ర విషయం లో కూడా స్థానిక సంప్రదాయం తో కొంత మేళవింపు కన్పిస్తుంది. ఋగ్వేదంలో చెప్పబడిన "కులల" పదాలు సమాన శబ్దం ఏ ఇతర ఇండో యూరోపియన్ భాషలలోనూ కన్పించదు.

నేతనేయటం ముఖ్యవృత్తి గా కన్పిస్తుంది. ఇది స్త్రీలకు నియంత్రణ ఉన్నట్లు తెలుస్తుంది. గొర్రెల నుంచి లభించే 'ఉన్ని' ప్రధానంగా వాడేవారు, ఎందుకంటే ఋగ్వేదం లో పత్తి (cotton) ప్రస్తావించబడలేదు.

తొలివేద కాలంలో మార్పిళ్ళు తరహా ఆర్థిక మార్పిడులకు అంతగా ప్రాధాన్యత లేదు. ~~అయితే~~, ఇతర మార్గాల్లో మార్పిడుల (exchanges) సరఫరా పునః పంపకం ప్రాధాన్యత సంతరించుకు

ఉన్నాయి. వీటి ప్రాధాన్యత ఎంతగా ఉండేదంటే ఆ ఆర్థిక వ్యవస్థకి "కానుకల ఆర్థిక వ్యవస్థ" gift economy అని పేరొచ్చింది. ఇలాంటి కానుకల మార్పిడులు అనేక స్థాయిలలో జరిగేవనడానికి ఆధారాలున్నాయి.

మొదటి స్థానంలో యుద్ధ దోపిడీ ధనాన్ని పునఃపంపకం చేయడాన్ని చెప్పవచ్చు. ఇది సంపదకి ప్రధాన ఆధారం / మూలమని తెలుస్తుంది, దీన్ని "లోప్త్ర" loptra అని వ్యవహరించేవారు. ధనానికి లేదా సంపదకి వాడబడిన ఇతర పదాలు "వసు" "ధన" లకు కూడా బహుమతులు Prizes అనే అర్థం ఉంది, వీటిని బహుమానం దాడుల ద్వారానో లేదా పాటల ద్వారానో గెల్చుకుని ఉంటారు. పశువుల లో వాటితో ఈ సంపదలో గుర్రాలు, స్త్రీ బానిసలు, బంగారు ఆభరణాలు కాలంలో ప్రాముఖ్యం చేరి ఉండేవి.

భాగం లేదా వాటా. అనే అర్థంలో తరచుగా ప్రయోగించబడిన "అంశ" లేదా "భాగ" అనే పదాల ద్వారా పంపకానికి ఆ ఆర్థిక వ్యవస్థలో ఉన్న ప్రాధాన్యత వెల్లడి అవుతుంది. అభిప్రాయాల/ ఆధారాల ద్వారా 'విదథ' 'గణ' వంటి సమావేశాల్లో ఈ పంపకాలు జరిగేవి, తెగ నాయకులకి వీటిలో వాటా ప్రధానంగా ఉండేదని తెలుస్తుంది. తెగ నాయకులు కానుకలని

ఇటు తెగ సభ్యులకు అటు పురోహితులకు ఇద్దరికీ
పంచి, ఆ విధంగా ఇద్దరి మద్దతునూ పొంద
గలిగేవారు లేదా మద్దతు స్థిరపర్చుకునేవారు.
ఏదేమైనా, ఈ సందర్భంలో పంపకం అంటే
సమాన పంపకం కాదు. అయినా ఋగ్వేద ఋక్కులది
ప్రధానంగా పశుపాలక సమాజం కాబట్టి అందులో
'ఉదారత' ప్రతిష్ఠను పెంచుకునే సాధనంగా గుర్తించ
బడేది కాబట్టి ఈ ఆదర్శం కారణంగా ధనిక-
పేద భేదాలు క్రమంగా పెరుగుతున్నా అవి అంత
తీవ్రంగా ఏమీ లేవని చెప్పవచ్చు.

తెగనాయకుడు తన తెగసభ్యుల
నుంచి, ఓడిపోయిన తెగల వద్ద నుంచి కానుకల్ని
"బలి" గా పొందేవాడు. యుద్ధాలప్పుడు,
విందులప్పుడు రాజును మెప్పించేందుకు విశ్
ప్రజలు 'బలి' కానుకలు ఇచ్చేవారని చెప్పవచ్చు.
ఈ కానుకలు ఇతర తెగల సమూహాల నుంచి
కాపాడినందుకు రాజుకు కృతజ్ఞతా పూర్వకంగా
సమర్పించే కానుకలే గాక ఇవి రాజును యుద్ధ దోపిడీ
సంపదని బదులుగా పంపకం చేసేందుకు కూడా
ఒత్తిడి తెచ్చేవిగా ఉపయోగపడేవి. తర్వాతి కాలం
లో 'బలి' ఒక పన్ను గా చెప్పబడినా

ఋగ్వేద కాలంలో మాత్రం అది విశ్ ప్రజలు ఇచ్ఛాపూర్వకం గా ఇచ్చే కానుకలే. అయితే ఓడిన తెగల వద్ద నుంచి మాత్రం అది దోచుకొనబడేదని చెప్పవచ్చు. 'బలి' లో పశువులు, పాల ఉత్పత్తులు, ధాన్యం మొదనవి కూడి ఉంటాయి.

రాజ/ రాజ్య ఆదాయం గా మారితే 'బలి' లో కొంత భాగం యాగాల్లో నాశనం అయ్యేది. ఇంకొంత భాగం యాగాల తర్వాత ఉండే సామూహిక విందుల కు ఖర్చయ్యేది. 'దానస్తుతుల' ద్వారా ఈ యాగాల సందర్భంలో యజ్ఞకర్తలు తమ ప్రతిష్ఠ ను పెంచుకొనేందుకు బ్రాహ్మణులకు, పురోహితులకు ఉదారం గా 'దక్షిణ', 'దాన' ఇచ్చేవారని తెలుస్తుంది. అంటే యుద్ధ దోపిడీ ధనం విషయంలో లాగానే 'బలి' పంపకం లో కూడా అసమానతలు ఉండేవని అర్థమౌతుంది. (asymmetrical). ఏదేమైనా ప్రధానంగా పశువుల స్వభావం గల ఆర్థికవ్యవస్థ లో మిగులు యొక్క రూపం, పరిమాణం పెద్దస్థాయిలో అది పోగుపడటాన్ని కష్టం చేస్తాయి కాబట్టి ఈ వ్యవస్థలో అసమానతలు అంత తీవ్రంగా ఉండి ఉండవు.

మలి వేద కాలంలో ఆర్థిక వ్యవస్థ

Publishers

మలివేద కాలంలో భౌగోళిక ప్రాంతం విస్తరించడంతో పాటుగా ఆర్థిక ఉత్పత్తిలో గణనీయ మార్పులు కలిగాయి. తొలివేదకాలంలో పశుపాలనకు ఉన్న ప్రాధాన్యత వ్యవసాయానికి గల ప్రాధాన్యత చేత స్థాన భ్రంశం పొందింది. దీని అర్థం పశుపాలనకు ప్రాముఖ్యత కొనసాగడాన్ని తిరస్కరించడం కాదు. పశువుల్ని పొందేందుకు గల విస్తృత ఆచారాలు, పశు దానాలు, పశు యాగాలు మొ॥న సాహిత్య ఆధారాలతో పాటుగా హస్తినాపుర్, అత్రంజిఖేర లలోని పురావస్తు ఆధారాల్లో లభించిన పశువుల ఎముకలు కూడా పశుపాలన ప్రాముఖ్యత కొనసాగుతుండడాన్ని సూచించేవే. ఈ ఎముకలపై గుర్తులు అవి ఆహారానికి వాడేవారని తెల్పుతున్నాయి. ఏమైనా, పశుపాలన ఇక ఎంతమాత్రం ప్రధాన ఆర్థిక కార్యకలాపం కాదు.

వ్యవసాయ ప్రాధాన్యం పెరుగుతుండడాన్ని ఋగ్వేద చివరి భాగాలు తెల్పుతాయి. వాటిలో విత్తుట, కోయుట, నూర్చుట, చెరగుట మొ॥వి చెప్పబడ్డాయి. ఎద్దులతో నడిచే నాగళ్ళ కూడా ప్రస్తావించబడ్డాయి. ఇలాంటి ప్రస్తావనలు తర్వాతి సాహిత్యంలో మరింత తరచుగా వస్తాయి. మలివేద గ్రంథాల్లో ఆరు, ఎనిమిది, పన్నెండు ఎద్దులు కూడా నాగళ్ళని లాగేవని

చెప్పబడింది. ఈ సాక్ష్యం అలౌకికంగా గ్రహించినా అది మరింత లోతుగా దున్నే అవకాశాన్ని, అప్పుడు తొలి వేదకాలం కంటే మరింత ఎక్కువగా భూమిలో వాడుకగల అవకాశాన్ని సూచిస్తుంది. బహుశా నాగలి 'ఉదుంబర', 'ఖదిర' వంటి గట్టి కలప తో తయారు చేసి ఉండొచ్చు. మలివేద కాలం చివరికి ఇనుప నాగళ్ళని వాడి ఉండొచ్చు, 'జఖెరా' వద్ద ఒక ఇనుప నాగలి ఈ కాలానికి చెందింది లభించింది. ఇది మంచి శక్తివంతమైనవి.

వ్యవసాయం ప్రాధాన్యత పెరగడం వల్ల సాగు భూమి కోసం వృక్షాల్ని తొలగించి నేల చదును చేయాల్సిన అవసరం పెరిగి ఉంటుంది. మలివేదకాల ప్రాంతం దట్టమైన వృక్షజాలం కలిగి ఉండటం వల్ల వాటి తొలగింపు అంత కష్టమై, ఉండేది కాదనవచ్చు. అడవుల్ని తొలగించేందుకు 'అగ్ని'ని వాడారని తెలుస్తుంది. శతపథ బ్రాహ్మణం లో విదేఘ మాధవ అగ్ని ని సదనీర (ఆధునిక గండక్) నది తూర్పు తీరానికి తీసుకెళ్ళాడని అప్పుడు భూమి ని సాగు కి అనుకూలం గా మార్చబడిందని చెప్పడం ఇందుకు నిదర్శనం. ఈ తొలగింపు కు పారలు, గొడ్డళ్ల వంటి లోహ పనిముట్లు కూడా ప్రముఖమైన పాత్ర వహించి ఉంటాయి. నొహర్ వద్ద ఇనుప గొడ్డలి ఆధారం గా లభించింది, ఇది క్రీ.పూ. 1100 - 900 ప్రాంతానిది గా తెలుస్తున్నారు.

మలివేద కాల గ్రంథాల్లోనూ, పురావస్తు ఆధారాల్లోనూ అనేక రకాల పంటలకి ఆధారాలు

ఉపయోగిస్తున్నారు. సాంస్కృతిక ఆధారాల ద్వారా 'యవ' (బార్లీ) ముఖ్య పంటగా ఉపయోగించేవారని తెలిసినా కొత్త ధాన్యం "వ్రీహి" (వరి) దానికన్నా ఎక్కువగా కాకపోయినా దానితో సమ ప్రాధాన్యం పొందిందని తెలుస్తుంది. వ్రీహి ద్రావిడ పదం "అరిసి" నుంచి వచ్చిందని చెబుతున్నారు, ఇటీవల గంగా లోయ తవ్వకాల్లో ఈ ప్రాంతంలో చాలా కాలం నుంచే వరి పండించేవారని తెలుస్తుంది. అత్రంజిఖేర లో 'బార్లీ' 'వరి' రెండిటి ఆధారాలూ దొరికాయి. హస్తినాపుర లో కూడా 'వరి' దొరికింది. చాలా వరకు ఈ ఆధారాలు elevated areas లో దొరకడం వలన నీటిపారుదల లేని ప్రాంతాల్లోనే పండేదని తెలుస్తుంది. పైగా transplantation కూడా ఆచరించినట్లు కన్పించదు. అందువల్ల సహజం గానే తర్వాతి కాలంలో ముఖ్యంగా లోయలో పండినట్లుగా దిగుబడులు తక్కువ గానే ఉండేవి.

మొదట్లో ధాన్యాల్లో 'గోధుమ' కన్పిస్తుంది, అయితే బార్లీ, వరి లాగా [illegible] ఇది అంత ప్రాధాన్యం గలది గా కన్పించదు. అత్రంజిఖేర లో గోధుమలు కూడా దొరికాయి. నాటి గ్రంథాల్లో ముద్గ, మస, ఇతర పప్పుధాన్యాలు, సెసామమ్, చెరకు మొదలైనవి [redacted] చెప్పబడ్డాయి, వీటి హస్తినాపుర లో ఆధారాలు దొరుకుతున్నాయి.

పై వివరాల ద్వారా మలివేద ఆర్యులకు రబీ, ఖరీఫ్ పంటలు రెండూ తెలుసు అనిపిస్తుంది. ~~అయితే~~ ఈ రెండు పంటల్ని ప్రతి ఏడాది ఒకే భూమిలో వేసేవారా లేక crop rotation పాటిస్తూ మధ్య కాలంలో భూమిని బీడు గా ఉంచే పద్ధతి అవలంబించేవారో తెలియడం లేదు.

~~అయితే~~ వ్యవసాయ వృద్ధి ఇంకా పరిమితులు ఎదుర్కొన్నదని ఆధారాలు చూపుతున్నాయి. సమర్థమైన వ్యవసాయ పనిముట్లు వాడకం పరిమితంగా ఉండడం, transplantation లేదా వరి నాట్లు లో ...... తెలియక పోవడం ఇందుకు ఉదాహరణలు. ఏదేమైనా తొలి నాటి Ochre Coloured Pottery లేదా Black and Red Ware స్థలాలు / పొరల కు పైనున్న PGW నివాసాల పొరల్లో సంఖ్యలో పెరుగుదల, గ్రామీయ స్థిరత్వం [illegible] 2-3 శతాబ్దాల కు ప్రాతిపదిక మరో ఈ స్థిరత్వం కల్పించబడం మంచి బలమైన వ్యవసాయ పునాదుల్ని సూచిస్తాయి.

వ్యవసాయానికి ప్రాధాన్యత పెరగడం [illegible] నిర్మాణాల లో మార్పుల కు దారి తీసింది. తొలివేద కాలంలో భూమి పై వ్యక్తిగత యాజమాన్యం ఉనికి కనబడ్డం లేదు. కొంత వరకు ఈ పరిస్థితి మలివేద కాలంలో కూడా కొనసాగింది, ఎందుకంటే యాగాల సందర్భంగా భూమి దానం ప్రార్థనలు పొందడం ఉల్లేఖించబడదు.

పైగా మలివేదకాలం చివరి వరకూ భూమి దాన వస్తువు గా వర్ణించారు. విశ్వకర్మ గాథలో మాత్రం మొదటిసారి గా భూదానం, దాని లాభాలు, నష్టాలు రెండూ చర్చించబడ్డాయి. ఈ గాథలో భూదేవి 'కశ్యప పురోహితుడి'కి తనను దానం గా ఇయ్యడానికి అభ్యంతరం తెల్పుతుంది. పైగా, 'శతపథ బ్రాహ్మణం'లో 'క్షత్రి' భూమిని కేవలం విశ అనుమతి తో మాత్రమే దానం ఇయ్యగలడని చెప్పింది.

మలివేదకాలంలో క్రమంగా పెద్ద కుటుంబం 'గృహ' వ్యవసాయ ఉత్పత్తి కి ప్రాథమిక ప్రమాణం గా గుర్తింపు పొందింది. మొత్తం వంశమంతా భూమిని నియంత్రించే దశ నుండి 'గృహపతి' తన కుటుంబ సభ్యులు, సేవకులు శూద్రులు-బానిసల సాయంతో సాగు చేసే భూమికి తానే (defacto) ఆచరణ లో వాస్తవ యజమాని గా మారే దశకి పరిణామం కన్పిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి గానూ గృహపతి ప్రాధాన్యతని గుర్తించడం క్షత్రియులకి అవసరమైంది. కాని ఈ గుర్తింపు ఇతర చోట్ల సాంఘిక - రాజకీయ మార్పుల కి దారి తీసింది.

వివిధ చేతివృత్తుల్లో వృద్ధి చెప్పిస్తుంది.

బహుశా ఇనుము వాడకానికి విలువ రకాల ఆధారాలు దొరకడం ఎంతో ముఖ్యమైందని వచ్చు. 'కృష్ణాయస్' లేదా 'శ్యామయస' (నల్లని లోహం) మలివేద కాలం చివరికి బాగా ప్రాధాన్యత సంతరించుకుంది. 'ధమత్ర', 'కర్మార', 'భస్త్ర' వంటి లోహకార సంబంధ పదాలు వాడబడడం ఇందుకు నిదర్శనం. Bellows కి పురావస్తు ఆధారాలు రాజస్థాన్ లోని 'సునేరి' లో దొరికాయి. కానీ ఇనుప ఆయుధాలైన బాణపుమొనలు, బల్లెపుమొనలు లేదా ఇనుప పనిముట్లైన కత్తులు, గొడ్డళ్ళు, పలుగులు, ఇంకా నాగలి వివిధ PGW ప్రాంతాల్లో దొరికాయి. గమనించా-ల్సిన విషయమేమిటంటే పనిముట్లు ఎక్కువ ఆయుధాలు తక్కువ గా ఉండడం, అంటే ఆ యుగంలో వ్యవసాయం మీద ఇనుము సాంకేతికాల ప్రభావం (పెద్దగా లేదని) అర్థమౌతుంది. ఆ పరిమితంగానే ఉండేదని. అదేగాక PGW పొరల్లో దొరికిన slag ఆధారం గా పేరు లోహం తీయడానికి (extraction) వాడిన టెక్నిక్ చాలా ప్రాథమిక స్థాయిలో ఉండి వృథా కి దారి తీసేది గా ఉన్నట్లు తెలుస్తుంది.

లోహ నైపుణ్యం లో పెరుగుదల గా లోహ పని, కుమ్మరి పని, కుమ్మరి చక్రం మీద చేసిన PGW, వడ్రంగం, బట్టల పని, ఆభరణాల తయారీ

వరిని గూడా చేసేవారు. మలివేద కాల సింధోత్తరంలో
'కృష' ప్రస్తావనల ద్వారా, PGW ప్రాంతాల్లో
గాజు గాజులు, పూసలు దొరకడం ద్వారా వీటి గాజు
తయారీ తెలుసని చెప్పవచ్చు. అందువల్ల తొలివేద
కాలం కన్నా ఈ మలివేదకాలంలో చేతివృత్తుల్లో
ప్రత్యేకీకరణ అధిక ప్రాధాన్యత సంతరించుకుందని
చెప్పవచ్చు. స్థిర వ్యవసాయం లో విస్తృతి పెరగడం
వలన మిగులు లభ్యత కొంత పెరగడం ఈ
ప్రత్యేకీకరణను సాధ్యం చేసి ఉంటుంది. అయిన
-ప్పటికీ నేతనేయడం వంటి కొన్ని వృత్తులు ఇంకా
ఇళ్లవద్ద స్త్రీలచేతనే జరిగేవి.

ఈ కాలంలో పూర్వకాలం నాటి
మార్పిడి విధానం, పశుసంపద గూడా కొంత మార్పు
పొందినట్లు కన్పిస్తాయి. యజ్ఞ దోపిడీ ధనం సంపద
కు ముఖ్య ఆధారంగా ఇంకా కొనసాగుతూనే ఉంది.
అయితే వ్యవసాయిక ప్రాధాన్యత పెరగడం వలన
పూర్వకాలంలో అతి ప్రాధాన్యత వహించిన పశువుల
కోసం దాడులు సహజంగానే ప్రాధాన్యతను కోల్పోయాయి.
తెగ లో విభేదాలు మరింత స్పష్టమవడం లో దోపిడీ
ధనాన్ని రాజన్య, విశ్ పంచుకోవడం ప్రాధాన్యత
కోల్పోయింది. దోపిడీ ధనంలో కొంత యాగాల

తర్వాతి విందుల కి కూడా చేయడానికి ఇతర ఆధారాలు దొరుకుతున్నాయి. 'విష్' ని ప్రత్యక్షంగా 'భాగ' ఇచ్చినట్లు చాలా అరుదుగా మాత్రమే ప్రస్తావనున్నాయి. అందువల్ల యజ్ఞదేవత ధన జనసంపదం బలవంతం రాజన్య, క్షత్రియులలో పరిమితమై ఉండొచ్చు. గతం లో గమనించిన అసమాన సంపదాలు ఈ యుగం లో బాగా పెరిగాయని చెప్పవచ్చు.

'బలి' స్వభావం లో కూడా పలు మార్పులు కనిపిస్తాయి.. 'బలి' ఇంకా క్రమబద్ధమైన పన్ను గా మారక పోయినా (మనకు నిర్ణీత పన్ను చెల్లింపులు, పన్ను రేటులు గురించి గాని ఆధారాలు లేవు) అది స్వచ్ఛంద కానుకల రూపాన్ని తగ్గించుకుని క్షత్రియులు బలవంతంగా కూడా వసూలు చేసే వారని తెలుస్తుంది. 'క్షత్రియ' ను 'విశామత్త' (విష్ ను తినేవాడు) గా చెప్పడం ఇందుకు నిదర్శనం. ఇతర పరిస్థితుల్లో కూడా క్షత్రియులకు ఎన్నో ఆదాయాలను చెల్లించినా విష్ ను అణచడానికి కూడా వాడేవారని అందరు పండితులు అభిప్రాయ పడ్డారు. అందువల్ల జనసంపద యజ్ఞాంగం మరింత అణచివేతకి లోనవుతుందని తెలుస్తుంది. అదే సమయంలో పురోహితులకి ఆదాయ మార్గం 'బలి' ప్రాధాన్యత క్రమంగా పెరగసాగింది. పశువుల దాడుల ద్వారా ఆదాయమార్గం తగ్గుముఖం పట్టడం, వ్యవసాయదారులు నిలకడ 'బలి' సమర్పించే వర్గం గా స్థిర మిగులు ఉత్పత్తి ని సృష్టించడం ముఖ్యమైన అందుకు కారణాలు.

ఇక వైశ్యుల విషయంలో 'బలి' నిర్వచించదట
క్షత్రియుల్ని పరస్పర కానుకలిచ్చుకొనడానికి బల్యిని
తెచ్చేందుకు ఇచ్చే కానుక కాదు, ఇప్పుడది కేవలం
గృహపతుల కొంగుబాటు ని కాపాడేందుకు చెల్లించే
కృతజ్ఞతా సమర్పణ మాత్రమే.

ఈ విధంగా పొందిన 'బలి'ని క్షత్రియులు కొంత యాగాలకు, విందులకు కొంత పురోహితులకు దక్షిణలు, దానాలు ఇవ్వడానికి వినియోగించే వారు. ఈ మలివేద కాలంలో యాగాల ప్రాధాన్యత, వాటి సంఖ్య పెరగడం చేత అది ఇటు సాధారణ ప్రజలలో పేదరికానికి ఇటు రాజు ఉన్నత వర్ణాల దగ్గర సంపద కేంద్రీకరణ పెరగడానికి దారి తీసింది. ఈ పునఃపంపిణీ విధానం వలన ఆర్థిక అసమానతలు మరింత పెరిగి ఉంటాయి. ఏదేమయినా, ఉదార రాజు ఆదర్శం ఇంకా కొంత అమలులోనే ఉండడం ఈ అసమానతల ట్రెండ్ ని కొంత పరిమితం చేసి ఉంటుంది.

మలివేదకాలంలో ఇతర ఉపాధి మార్గాలు కూడా ప్రాధాన్యత సంపాదించుకున్నాయి. ఈ కాలంలో వర్తకం వృద్ధి చెందినట్లు అనిపిస్తుంది, సముద్రానికి సుస్పష్టమైన ప్రస్తావనలు కనిపిస్తాయి. ఈ యుగం లో మారక సాధనం గా గోవు తో పాటు గా లేదా గా 'నిష్క' (సాధారణంగా బంగారం అని) వాడబడింది. ఇది నిర్దిష్ట తూకాన్ని గల లోహ బరువుని సూచించేదై ఉంటుంది. 'శతమాన' (ఇది వెండి లేదా బంగారు తూకం)

143

లో వంద చిన్న యూనిట్లు ఉన్నాయి, వీటిని Krsnala 'క్రిష్ణల' అనేవారు. క్రీ.పూ. 6 వ శతాబ్దం నుంచి లభించే పూర్తి స్థాయి నాణాల వాడుకలకి ఇవి ముందస్తు ప్రేరణలు గా కన్పిస్తాయి.

మలివేద కాలం చివరి సాహిత్యం లో 'నగర' పేర్కొన బడ్డాయి. ఇవి చేతివృత్తుల తయారీ కేంద్రాలు గా కూడా రాజకీయ కేంద్రాలని చెప్పవచ్చు. అందువల్ల ఇవి పెరుగుతున్న సాంఘిక-ఆర్థిక భేదాల ను సూచిస్తాయి. పురావస్తు ఆధారాలు కూడా అహిఛ్ఛత్ర, కౌశాంబి, హస్తినాపుర లలో నగరీకరణ కు ఆరంభాలను చూపిస్తున్నాయి.

ఈ విధంగా వైదిక యుగం అనేకమైన ప్రముఖ ఆర్థిక పరిణామాలు క్రమంగా వృద్ధి పొందడాన్ని చవిచూసింది.

— o —

ఋగ్వేదం లో కేవలం బంగారం, రాగి /కంచు మాత్రమే పేర్కొన బడగా మలివేదాల్లో మాత్రం తగరం, సీసం, వెండి, బహుశా ఇనుము కూడా పేర్కొన బడ్డాయి. యుద్ధాల్లో ఎక్కువగా వాడక పోయినా ఏనుగుల్ని మాత్రం మచ్చిక చేసుకోవడం మొదలైంది.

మలివేద కాలంలో వినోద పరిశ్రమ మూలాలు కూడా కన్పిస్తాయి. అదృష్టాలు చెప్పేవారు, వేణువు ఊదే వారు, నృత్యకారులు, professional acrobats మొ. వారు పేర్కొన బడ్డారు.

NCERT

మలివేద కాల ప్రజలు 4 రకాల మృణ్మయ పాత్రలు వాడారు – black and red ware, black-slipped ware, painted grey ware and red ware. వీటిలో red ware అత్యధిక ప్రాచుర్యం పొందింది. అయితే PGW మలివేదకాలానికి విశిష్టమైనది.

మలివేద కాల ప్రజలు మట్టి ఇటుకల ఇళ్లలో లేదా కలప స్తంభాల మీద కట్టిన wattle and daub ఇళ్లలో నివసించేవారు. ఈ నిర్మాణాలు శిథిలమైపోయినా పురాతత్విక విశేషాలు, ధాన్యాల ద్వారా PGW ప్రజలు వ్యవసాయక, స్థిర నివాసాన్ని గడిపారని చెప్పవచ్చు. అయితే వారు కలప నాగలి ద్వారా సాగు చేయడం వల్ల రైతులు ఇతర వృత్తుల వారికి సరిపడా మిగులును కొంత గా ఉత్పత్తి చేయలేకపోయారు. అందు వల్లనే నగరాల ఎదుగుదలకు రైతులు అంతగా తోడ్పాటు చేయలేకపోయారు. IGI

హస్తినాపుర, కౌశాంబి లాంటి బయటపడిన పట్టణాలను మలివేద 'చివరి' కాలంలో వెలుగు చూసిన "Proto-urban sites" గా చెప్పవచ్చు. మలివేద గ్రంథాల్లో 'నగర' పదం వాడబడినా మనం కేవలం మలివేద చివరి కాలం లోనే పట్టణాల వికాసపు ప్రాథమిక ధోరణులను చూడగలము.

మొత్తం మీద మలి వేద కాలం లో ప్రజల భౌతిక జీవనం లో గొప్ప ప్రగతి చోటుచేసుకుంది. పశుపాలక, పాక్షిక-సంచార జీవన విధానం వెనక్కి నెట్టబడింది. వ్యవసాయం జీవనానికి ప్రధాన ఆధారం ~~అయ్యింది~~. జీవితం స్థిరనివాసాన్ని, స్థిరత్వాన్ని పొందింది. వివిధ కళలు, చేతివృత్తులచే వృద్ధి పొంది ఇక్కడ వైదిక ప్రజలు ఉత్తర గంగా మైదానాల్లో శాశ్వతంగా స్థిరపడ్డారు. మైదానాల్లో జీవించే రైతులు తమ కోసం చాలినంత పండించుకోవడమే గాక వారి ఉత్పత్తి లో కొంత (marginal part) రాజుల్ని, పురోహితుల్ని, చేతివృత్తి కారుల్ని పోషించడానికి కూడా వెచ్చించగలిగారు.

— ० —

IGNOU

ఇనుము సాంకేతిక పరిజ్ఞానం - దాని ప్రభావం

మలివేదకాల ఆధారాలు పశుపాలక సమాజం నుంచి స్థిర వ్యవసాయ సమాజానికి పరిణామాన్ని వివరిస్తాయి. కొంతమంది ఇనుము తో చేసిన బరువు గల గొడ్డళ్ళ అడవుల్ని నరకడానికి గంగా అంతర్వేదిని వ్యవసాయానికి అనుకూలంగా మలచడానికి వాటిని వాడారని భావించేవారు. ~~అంతేగాక~~ ఇనుప మొనలు గల నాగళ్ళ, పారలు వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యం

పెంచాయని వాటిద్వారా వ్యవసాయ కార్యకలాపాలు మరింత వృద్ధి చెందాయని తలచారు. అందువల్ల పండితులు కొంతమంది ఇనుము సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిందని భావించారు. కాని, మనకు ప్రస్తుతం మలివేదకాలం పూర్తిగా వ్యవసాయకం కాదని, అలాగే ఇనుము సాంకేతికతలో విస్తృత ప్రగతి ఏమీ సాధించలేదని తెలుసుకున్నాం. బీహారులోని విలువైన ఇనుప ముడిఖనిజాలను ఇంకా ఉపయోగించడం మొదలు పెట్టలేదు. ఇనుమును smelt చేసే సాంకేతికత చాలా ప్రాథమిక స్థాయికి చెందిన ప్రథమ దశలోనిదిగా కన్పిస్తుంది.

తవ్వకాల్లో లభించేవి ఇనుప బాణపుమొనలు, బల్లెపుమొనలు మొ॥వి, అంటే ఆయుధాలు. ఇవి అత్యధికంగా లభించాయి. అత్రంజిఖేర తవ్వకాల్లో తవ్వకాల్లో అరుదుగా కొడవళ్ళు, పిడులు, గొడ్డళ్ళు, బయల్పడిన మాత్రమే లభించాయి. జఖేరా నుంచి ఇనుప నాగలి కొఱు బహుశా మలివేదకాలపు చివరి దశదై ఉంటుంది. ఈ విధంగా తవ్వకాల ద్వారా మలివేద కాలంలో ఇనుము వాడకం ప్రధానంగా ఆయుధాల తయారీకే ఎక్కువగా పరిమితమైందని అన్పిస్తుంది. ఇనుము సాంకేతికత వ్యవసాయ సాంకేతికతలు

క్రీ.పూ. మొదటి సహస్రాబ్ది లో రెండవ సగం మొదల్లో (మంచి ప్రభావితం చేయడం మొదలుపెట్టింది) వర వరకూ ప్రభావితం చేయలేదు. క్రీ.పూ. 500 తర్వాత నే marshlands, దట్టమైన అడవులు (మధ్య గంగా లోయ ప్రాంతం లోని) క్రమంగా తొలగించ బడ్డాయి.

ఋగ్వేదకాలం లో అంతర్వేది ఎగువ ప్రాంతం లో తగుల బెట్టడం ద్వారా అడవుల్ని తొలగించుకునే వారు. మహాభారతం లో ఇంద్రప్రస్థ నగరాన్ని స్థాపించడానికి గానూ ఖాండవవనాన్ని తగుల బెట్టడం గురించి మహాభారతం లో ఉంది. ఇనుప మొనలు గల ఆయుధాలు, గుర్రపు రథాలు ఈ కాలం లో విపరీతం గా ఉన్న సైనిక కార్యకలాపాలకు కి తోడ్పడ్డాయి, ఇవి మహాభారతం లో విరివిగా చిత్రించబడ్డాయి. ఏదేమైనా, జీవనానికి సంబంధించిన కార్యకలాపాల్లో మాత్రం ఇనుము సాంకేతికత కి ఆచరణలో పెద్ద పాత్ర లేదనే చెప్పవచ్చు.

— o —

వ్యవసాయం ప్రాధాన్యత పెరగడమన్నది స్థిర నివాసాలకి దోహదమవుతుంది. సాధారణం గా PGW పొరలు 2 నుంచి 3 మీటర్ల లోతు ఉండడం ప్రజలు ఒకే ప్రాంతంలో చాలా కాలం ఉండడాన్ని సూచిస్తుంది. భగవాన్పుర, జఖేరా లలో తవ్వకాలు మనుషుల దర లో ఉన్న వృత్తాకార గుడిసెలు (made of wattle and daub or wood)

ఈ దశ లో మరింత గట్టి ఇళ్ళు లేదా మట్టి గోడలు గల ఇళ్ళ లో స్థిరత్వం చెందటాన్ని చూస్తాము. ఈ విధంగా స్థిర జీవిత విధానాలకి అనుగుణంగా ఇళ్ళ నిర్మాణం లో durable మెటీరియల్'s గల పదార్థాలని వాడడం కన్పిస్తుంది.

ఆచార విధుల్లో కలిగిన మార్పులు :

తొలి వేద కాలంలో ఆర్యుల ఆచారాల్ని మొత్తం తెగ సంక్షేమం కోసం చేసేవారు. దేవుళ్ళని ఇతర తెగలపై విజయం కోసం; పశువులు, కొడుకుల కోసం ఆరాధించేవారు. అది తెగ నాయకులకి సంపద పంచడానికి సందర్భంగా కూడా తోడ్పడేది. అయితే మలి వేద కాలం లో ఈ ఆచారాల విధులు గణనీయ మార్పు పొందాయి. ఆచారాలు చాలా సంక్లిష్టం గా మారి కొన్ని సంవత్సరాల పాటు ఆచరించడం జరిగింది. ఫలితంగా కేవలం ధనవంతులే వాటిని నిర్వర్తించగలరు. తెగ ప్రజల్లో ఉమ్మడి భావన తగ్గింది. యజ్ఞాలు తక్కిన తెగపై నియంత్రణ చెలాయించేందుకు నిర్వర్తించేవారు. కానుకలు ఇక మీదట తెగ మొత్తానికి ఇచ్చేవారు కారు. తెగ నాయకుడు తన కోసం యజ్ఞాలు చేసినందుకు గాను బ్రాహ్మణులకి కానుకలు ఇచ్చేవాడు. ఆచారాలు ఎంత

సర్వోత్కృష్టంగా ఉండేవంటే వాటిని నిర్వర్తించడానికి ప్రత్యేక నైపుణ్యం గల బ్రాహ్మణులు అవసరమయ్యేవారు, ఎందుకంటే తప్పుగా ఉచ్ఛరిస్తే అది performer కు disaster కలిగిస్తుందని నమ్మేవారు. యజ్ఞాన్ని నిర్వహించేవాడు (Performer) తెగనాయకుని కి మానవాతీత హోదా కలిగిస్తాడని (అంటే తక్కిన తెగ కంటే వారు ఉన్నతహోదా పొందేలా చేయడం) విశ్వసించేవారు. ఈ సేవకి గాను నాయకుడు తన సంపదలో చాలా భాగం బ్రాహ్మణ పురోహితులకి దానం చేసేవాడు, దక్షిణగా ఇచ్చేవాడు. ఈ విధంగా మలి వేద కాలంలో ఆచారాలు తెగనాయకుల, బ్రాహ్మణుల భౌతిక, ఆధ్యాత్మిక ఆధిక్యత సంపాదించడానికి యంత్రాంగంగా మారిపోయాయి.

— o —

Jha

అథర్వవేదంలో నదుల నీటిని కొత్త కాల్వల్లోకి మళ్ళించేందుకు ఆచారాలు చెప్పబడ్డాయి. అందులో కరువు, అతివృష్టి - అనావృష్టి లను నివారించడానికి కూడా మంత్రాలు ఉన్నాయి. వ్యవసాయం కోసం గేదెల్ని మచ్చిక చేసుకున్నట్లు తెలుస్తుంది. బార్లీ తో పాటుగా ఈ యుగంలో సాగు చేయబడిన ప్రధాన పంట 'గోధుమ', పంజాబు, ఉత్తర ప్రదేశ్ లలో నేటికీ అదే ప్రధాన పంటగా కొనసాగుతుంది. వ్రీహి (వరి) మొదటిసారిగా ప్రస్తావించబడింది, అయితే చాలా వరకు ఈ దశలో వరి ఉత్తర గంగా బేసిన్ లో ప్రధాన పంట అయి ఉండదు.

పాలీవేద గ్రంథాలు అనేక నాణెలు, చెల్లింపులు పేర్కొన్నాయి. ఇది ఆర్థిక కార్యక్రమాల్లో వైవిధ్యతల పెంపొందిన ప్రగతిని సూచిస్తుంది. ఈ గ్రంథాలు సముద్రాలు, సముద్రయానాలు కూడా పేర్కొన్నాయి. ఇదంతా ఒక విస్తృతమైన వాణిజ్యానికి ఆరంభ మూలాల్ని సూచిస్తుంది. ఇందులో వైశ్యులు పాల్గొన్నారు. శతపథ బ్రాహ్మణం లో డబ్బు అప్పివ్వడానికి లోని ప్రస్తావన వస్తుంది, ఇందులో usurer ని "కుసీదిన" గా చెప్పారు. అయితే డబ్బు వాడకానికి మనకు సరైన ఆధారాలు లభించడం లేదు. సమకాలీన సాహిత్యం లోని "నిష్క" కొన్నిసార్లు నాణెం అని భావించబడింది, కాని ఇంతవరకూ ఈ కాలానికి చెందిన నాణాల వాస్తవ ఆధారాలు మాత్రం లభ్యం కాలేదు.

ఋగ్వేద కాలం లో మతం

(153)

క్రీ.పూ. 1500 - 900 మధ్య ప్రాంతం లో కూర్చబడినట్లు గా భావిస్తున్న 'ఋగ్వేదం' ప్రపంచం లో అతి ప్రాచీన మత గ్రంథం. ఇప్పుడు ఆర్య మతం లోని యజ్ఞాల వద్ద వాడే శ్లోకాల సంకలనమే ఋగ్వేదం లో ప్రధానమైనది. అనేక మంది పండితులు ఈ కాలపు మతాన్ని తర్వాతి హిందూమతం నుండి వేరు చేసి చెప్పేందుకు దీన్ని "బ్రాహ్మణత్వం" "వైదిక మతం" అని పిలవడం జరిగింది.

తొలి వేదకాల ప్రజల మత భావాల్ని వారి ఋగ్వేద స్తోత్రాల ద్వారా తెలుసుకోవచ్చు. వారు తమ చుట్టూ ఉన్న ప్రకృతి శక్తులను, అలాగే నియంత్రించలేని ప్రకృతి శక్తులను ఆరాధించారు. ప్రకృతి శక్తుల్ని 'మానవీకరించి' వాటికి 'దైవత్వాన్ని' ఆపాదించారు. ఇవి చాలా వరకు పురుష రూపాలే, స్త్రీ దేవతలు చాలా తక్కువ. తొలి ఆర్యుల మతం వారి 'ప్రాథమిక సర్వాత్మవాదాన్ని' 'primitive animism' ను ప్రతిబింబిస్తుంది.

వైదిక దేవతల్లో ఉచితమైన ప్రాధాన్యతా క్రమం అంటూ ఏదీ కనిపించేది లేదు. అనేక విధులు, శక్తులు, పదవులు ఉమ్మడి గా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ దేవతలకు పంచడం / కలిగిఉండడం కనిపిస్తుంది. ఒక సారి ఒక దేవుణ్ణి అతిశక్తిమంతుడు గా అలాగే ఏకైక దైవం గా

పొగడడం కన్పిస్తుంది. దాని వెనువెంటనే మరో కోణం లో ఈ అద్భుత దైవాల్ని ఇతరుల మీద ఆధారపడ్డ వారిగా చిత్రించడం కన్పిస్తుంది. ఋగ్వేదం లో దేవుళ్ళ ఈ వైరుధ్య ప్రాధాన్యతా క్రమాలకు కోసం వివరణలు ఇవ్వబడ్డ వాటిలా ఏది కూడా సవ్యంగా లేదు. అందువల్ల వైదిక దేవుళ్ళ ప్రాధాన్యతా క్రమాన్ని స్థిరంగా నిర్ణయించేందుకు చేసే ప్రయత్నం పైపై వరకే అవుతుంది.

అయితే, ఋగ్వేదం లో దేవుళ్ళని ప్రధానంగా మూడు విభాగాలు గా చూపడ యత్నించారు. అవి

1) పృథ్విస్థాన
2) అంతరిక్షస్థాన లేదా మధ్యస్థాన
3) ద్యుస్థాన

పృథ్వి, అగ్ని, సోమ, బృహస్పతి, నదులు — పృథ్విస్థాన కు చెందుతారు.

ఇంద్ర, అపమ్నపాత్, విష్ణు, ఆదిత్య, రుద్ర, అహిర్బుధన్య, వాయువత, పర్జన్య, అపహ్, మాతరిశ్వాన్ మొ॥ వారు — అంతరిక్షస్థాన కు చెందుతారు.

ఇక ద్యౌస్, వరుణ, మిత్ర, సూర్య, సావిత్రి, పూషన్, విష్ణు, ఆదిత్యులు, ఉషస్, అశ్వినులు — ద్యుస్థాన కు చెందుతారు.

ఈ వర్గీకరణ (దేవతల) దేవుళ్ళ ప్రతిబింబించే ప్రకృతి ఆధారంగా చేయబడింది, కాబట్టి ఇది ఎన్నోన

ఆచరణాత్మకమైనది, తాత్విక వివాదాస్పదమైనది. కాబట్టి ఈ వర్గీకరణ అనేక చోట్ల overlapping లు గుర్తిస్తే అంత స్పష్టంగా ఉండదు. ఉదాహరణకు 'ద్యౌస్' 'పృథ్వి' లు మూడు విభాగాల్లోనూ చెప్పబడ్డారు, అలాగే అగ్ని, ఉషస్ లు ఇటు పృథ్విస్థాన లు అటు అంతరిక్షస్థాన లు చెందుతారు.

సాధారణంగా దేవుళ్ళు 33 అని, మూడు సమూహాల్లో మూడు విభాగాలకు వీరు చెందుతారని చెబుతారు.

ఇండో-యూరోపియన ప్రజల ఘన పితృదేవుడు గ్రీకు లో 'జ్యూస' గా లాటిన లో 'జు-పిటర' గానూ కన్పిస్తాడు. ఇతను ఆర్యులకు 'ద్యౌస' గా తెలుసు. ఇతను ఇతర దైవాలకు తండ్రి గా చెప్పబడ్డాడు. కాని ఇతని గౌరవార్థం ఆరు శ్లోకాలే ఉన్నాయి. తన పిల్లల ద్వారా ఇతను కనుమరుగయ్యాడు / వెనక్కి నెట్టబడ్డాడు.

ప్రముఖ ఋగ్వేద దైవాలు :

ఋగ్వేదం లో ఆయా దైవాలకు చెప్పబడిన శ్లోకాల సంఖ్యల ద్వారా వివిధ దైవాల ప్రాధాన్యతని అర్థం చేసుకోవడం జరిగింది.

ఇంద్ర :

ఆర్య యోధులకు ఇంద్రు ప్రధాన దైవం. ఇంద్రు అటు యుద్ధదైవం గా ఇటు వాతావరణ దైవం గానూ కన్పిస్తాడు. గ్రీకు 'జ్యూస' జర్మను 'థోర' లక్షణాలు ఇతన్లో కన్పిస్తాయి. ఇంద్రు లోనన గా దాసుల కోటలు కదిలి 'పురంధర' పేరొందాడు. ఇంద్రు ప్లువియస్ గా నీళ్ళ ని ఆపిన వృత్ర ను

సంహరించి వర్షాలు రప్పిస్తాడు. ఇతను వజ్రాయుధం తో శత్రువుల్ని సంహరిస్తాడు. ఎ. ఎల్. భాషం ఇతన్ని గురించి

"He was a rowdy amoral deity, fond of feasting and drinking"

అని చెప్పారు.

వరుణ:

ఇంద్ర కు అత్యధికంగా 250 శ్లోకాలు చెప్పబడగా అగ్ని కి దాదాపు 200 శ్లోకాలు చెప్పబడ్డాయి. అయితే ఎ.ఎల్. భాషం మాత్రం ఇంద్ర తర్వాత వరుణ యే అత్యంత ప్రాధాన్యత గల దైవము భావించారు.

వరుణ పర్షియా లో 'అహురమజ్దా' తో సమంగా కల్పించడం వల్ల ఇండో-ఇరానియన్లు వేరుపడక ముందు సామాన్యంగా కలిసిన దైవముగా అనుకుంటారు. ఋగ్వేదం మొత్తం నాటికి వరుణ కాదా ఇంద్ర కాదా ముందు కలిగివుండటం మొదటైనా ఇద్దరి కాలాల్లో ఎవరు ఎంత ప్రాధాన్యత కలిగి ఉన్నారు.

దివ్యలోక మహా చక్రవర్తి గా వరుణ కన్పిస్తాడు. అతని చుట్టూ అనేక దైవ గణాలుండేవి. వారిలో 'మిత్ర' ముఖ్యుడు. వరుణ పక్కన మనుషుల నడవడిని గమనించి చెప్పే spas (spies) ఉంటారు.

వరుణ విశ్వ క్రమాన్ని అనగా 'ఋత' ను కాపాడేవాడు. ఋత వరుణ మీద ఆధారపడేది,

వరుణ ఋగ్వేదంలో ముఖ్య కర్త గా అనగా ఒక రకంగా సృష్టికర్త గా భావించబడేవాడు.

ఆర్య దేవాలందరిలో నైతికంగా వరుణ ఉత్తముడు. ఇతడు పాపాల్ని కఠినంగా శిక్షిస్తాడు.

అగ్ని:

అగ్నిదేవుణ్ణి లాటిన 'ఇగ్నిస్' తో సమంగా తలుస్తున్నారు. అగ్ని చాలా ప్రాథమిక మార్మికాల & ఆలోచనల & ప్రతిరూపం గా భావిస్తాడు. (Agni was the object of much primitive mysticism and speculation) ఇతడు యాగాల్లో బలుల్ని స్వీకరించి దేవాలకి అందిస్తాడు కాబట్టి మానవులకి, దేవాలకి సంధానకర్త గా అగ్ని చెప్పబడ్డాడు. ఇతడు మెరుపు గా దివ్యలోకం లో అనేక రూపాల్లో భూమి మీదా ఉంటాడు.

అగ్ని ఒకడనా? లేదా అనేక అగ్నులు ఉన్నారా? ఒకేసారి అగ్ని ఒకటిగానూ అనేకంగానూ ఎలా ఉండగలడు? ఋగ్వేదం లోని ఇలాంటి ప్రశ్నలు ఏకేశ్వరోపాసన & భావాలను మార్చుతాయి, ఇవి ఉపనిషత్తుల్లో ఫలించాయి.

ఇతర దేవుళ్లు:

'సూర్య' గ్రీకు హీలియోస్ లాగా ఆకాశమంతా జ్వాల రథం లో విహరిస్తాడు. సావిత్రి / సవితృ (the stimulator) మరో సౌర దైవం. ఋగ్వేద స్తోత్రాల్లో ఇతడికి 8 ల

ఈ దైవాలకి చెప్పబడ్డ శ్లోకం ఎంతో పవిత్రమైనది.
'పూషన' అనగా సౌర దైవమే అయినా రహదారుల్ని,
పశువుల కాపర్లని, బాటసారుల్ని రక్షించడం ఇతని విధులు.
భూమిని మూడు దశల్లో ఆక్రమించే 'విష్ణు' యజ్ఞాలలో
రాజకీయ సంబంధం కలిగి వుంటాడు. ఇతను ఈ లక్షణం ద్వారా
హిందూ మతంలో అంతా గుర్తించబడింది. సూర్య కూతురు
'సూర్యా' ని ఇద్దరు కవలలు 'అశ్వినులు' భర్తలు.
వీరిని గ్రీకుల 'డియోస్కూరి' బాల్టిక్ కవల దైవాలతో
పోలుస్తారు. వీరు ఓడలు మునిగిన నావికుల్ని కాపాడడం,
కుంటివారికి కాళ్ళ కృత్రిమ కాళ్ళ అమర్చడం వంటి
సత్కర్మ కార్యాలు చేస్తారు. 'సోమ' వృక్ష దైవం.
శక్తివంతమైన సోమ రసాన్ని దేవతలు యజ్ఞాలప్పుడే
తాగేవారు. 'యమ' మృత్యు దైవం.
ఆదము లాగా మరణం పొందిన తొలి మనిషి యమ.
రుద్ర విలుకాడు, ఇతని బాణాలు రోగాలు కలిగిస్తాయి.
ఈ విషయంలో ఇతను గ్రీకు 'అపోలో' లా కన్పిస్తాడు.
ఇతను పర్వతాల్లో ఉండే మూలికల దైవం. అయితే
మంచిచేసే శక్తిగల మూలికలకు ఇతనే రక్షకుడు.
'త్వష్ట్ర' వైదిక vulcan;
'అర్యమన' ఒప్పందాలకి, వివాహాలకి దైవం. అనేక
[illegible] ఉప దైవాలు అనగా చెప్తారు.
'మారుతులు' storm-spirits కాగా 'ఋభులు'

లోహం తో పనిచేసేవారు. 'గంధర్వులు' దివ్యలోక
సంగీతకారులు. గ్రీకుల nymphs వంటి అందమైన 'అప్సరసలు' చెప్పబడ్డారు.

స్త్రీ దేవతలు :

ఋగ్వేద కాలంలో స్త్రీ దేవతల సంఖ్య చాలా తక్కువ, ఉన్న ఆ కొద్దిమందికి అంత ప్రాధాన్యత కూడా లేదు. పృథ్వి భూదేవత, అదితి దేవతల/దైవాల గొప్ప తల్లి, ఉషస్ సంధ్యా దేవత, రాత్రి రాత్రియొక్క ఆత్మ, అరణ్యాని అడవులకు దేవత మొ॥న వారిని ప్రధాన స్త్రీ దేవతలు గా చెప్పవచ్చు.

ఈ దైవాల మధ్య స్పష్టమైన ప్రాధాన్యతా క్రమమేదీ లేదు. ప్రతి దైవం తన ప్రత్యేక లక్షణాల్ని, పురాణాల్ని కలిగి ఉండొచ్చు. ఋగ్వేదం అనేక తెగల విశ్వాసాలు మతాల imperfect syncretism అని ఎ.ఎల్. బాషం భావించారు.

యజ్ఞాలు & యాగాలు :

ఆర్యుల మతానికి 'యాగం' కేంద్రం. ఇతర ఇండో-యూరోపియన్ సమాజాల వలెనే అలాగే తర్వాత హిందూమతం లోనూ కన్పించే చిన్న గృహ యాగాలు ఇంటిపెద్ద చేయడమన్నది ఋగ్వేదకాలం లో కూడా ఉనికిలో ఉండొచ్చు. అయితే వాటిని వివరించే గృహ్య సూత్రాలు ఆ తర్వాత చాలా కాలానికి

చెందినవి. ఋగ్వేదం లో అధికం గా ఘనమైన యాగాలే చెప్పబడ్డాయి. వీని నిర్వాహకులు తెగనాయకులు, ధనికులు మాత్రమే చేయగలిగేలా ఉంటాయి. ఇవి సంక్లిష్ట ప్రకారాలతో, ముందస్తు ఏర్పాట్లు, అనేక జంతువుల బలి, మంచి శిక్షణ పొందిన పలువురు పురోహితుల అవసరం కలిగి నట్టివి.

'యాగం' యొక్క ప్రధాన ఉద్దేశ్యం దేవుళ్ల నించి వరాలు పొందడం కోసం వారిని తృప్తి పరచడం. దేవుళ్లు పవిత్ర యాగ స్థలం లాంటి పవిత్ర stream వద్ద కు వచ్చి భక్తులతో కలిసి తాగుతారు, తింటారు. వారి కి యుద్ధాల్లో విజయం, సంతానం, పశుసంపద వృద్ధి, చిరాయువు ప్రసాదిస్తారు. (on a quid pro quo basis) చాలా వరకు దేవుళ్లు మంచి స్వభావం గలవారే. ప్రాచీన హిబ్రూలు చెప్పే thanks-offerings, Guilt-offerings వంటివి ఋగ్వేదం లో దాదాపు గా వినిపించవు. ఏమైనప్పటికీ, యాగ ఉత్సవమే ప్రజల్లో భయాశ్చర్యాలని అద్భుతాన్ని కలిగించి ఉంటుంది.

ఋగ్వేదమతం లో దైవాన్ని ఆరాధించే ప్రధాన మార్గాలు – ప్రార్థనల్ని పఠించటం, యాగాలని నిర్వహించడం. ఋగ్వేద కాలం లో ప్రార్థనలు ప్రధాన పాత్ర పోషించాయి. సామూహిక, వ్యక్తిగత ప్రార్థనలు రెండూ ఉండేవి. మొదట్లో ప్రతీ తెగ

ప్రత్యేక దేవుడి కి అంకితమై votary గా ఉండేది. దేవత కి తెగ సభ్యులంతా కలిసి సామూహికంగా గా ప్రార్థనలు పఠించేవారని తెలుస్తుంది. ఇది యాగాల విషయం లో కూడా జరిగింది. అగ్ని, ఇంద్ర లను తెగ మొత్తం జరిపే యాగాల్లో పాలుపంచుకోవడానికి ఆహ్వానించేవారు. పూజారులు, బార్డ్ మొ॥నవి అంతా పాలు - పాల ఉత్పత్తులు, మాంసం లో పాటు దేవత కి & బలి ఇచ్చేవారు. కాని ఋగ్వేద కాలం లో ఈ అర్పణ ఏ ఆచారాలతోను వేదం యాగ మంత్రాల తోనూ కలిసి ఉండేది కాదు. (But in Rig Vedic times the process was not accompanied by any ritual or sacrificial formulae – NCERT) ఈ కాలం లో మలివేద కాలం లో మాదిరి గా శబ్దం/ పదం యొక్క అద్భుత శక్తుల కి అంత ప్రాముఖ్యత రాలేదు.

ఋగ్వేద కాలం లో ప్రజలు దేవత ని తమ ఆధ్యాత్మిక ప్రగతి కోసమో మానవ జన్మ లోని దుఃఖాలని తొలగించడం/ అంతమొందించడం కోసమో (for their spiritual uplift or for ending the miseries of existence) ఆరాధించలేదు. వారు ప్రధానం గా ప్రజ (సంతానం), పశు, ఆహారం, సంపద, ఆరోగ్యాల కోసమే ఆరాధించారు.

యాగాల మతం ప్రధానం గా పశుపాలక సమాజాల మతం. ఆర్థికం గా విలువ గల్గిన పశుల జంతువుల్ని వధించటానికి ఈ యాగాలు మార్గాలు గా ఉపయోగపడ్డాయి. ఈ దృష్ట్యా చూస్తే పైతృక పశుపాలక సమాజాన్ని ప్రతిబింబించే వైదిక మతం భౌతిక దృక్పథం కలిగినదని చెప్పవచ్చు.

ఋగ్వేద చివరి భాగం లో దేవుళ్ళ ని సమాహారం చేయడం, జతగా కల్పడం జరిగాయి. నిజానికి ఏ దేవుడు గొప్పవాడో అనే సందేహం కూడా బయలు దేరింది. ప్రతి శ్లోకానికీ ఇక అంతేకాక ఋగ్వేదంలో ఒక శ్లోకం లో "అయితే ఎవరిని మనం మన నైవేద్యాల ద్వారా గౌరవించాలి?" అని ప్రశ్నించటం వినిపిస్తుంది. తర్వాత మత పండితులకి ఈ శ్లోకం పెద్ద పజిల్ గా పరిణమించింది. చివరికి వారు 'క' (ఎవరు?) అనే దేవుడికి ఈ శ్లోకం ఉద్దేశించబడిందని నిర్ణయించారు!

ఋగ్వేద యాగాల లోకి దైవాన్ని రప్పించే సూత్రాలు (బ్రాహ్మణులకి మాత్రమే తెలియటం లో వారు గొప్ప మాంత్రికులుగా నిలబడ్డారు. ఋగ్వేద శ్లోకాల్ని ఈ భావాల వల్ల ఇతరులు సహజం గానే తక్కువ వారయ్యారు.

ప్రాచీన/ఆదిమ మతాలన్నింటిలో వలెనే ఋగ్వేదం లో కూడా ఉండటం చివరి శ్లోకాల్లో దేవుడు, బలి జీవి / బలి, యాగకర్త లు మాంత్రిక గుర్తింపు ని

పొందారు. ఈ భావాల వల్ల ఋగ్వేద తొలినాటి కంటే ఋగ్వేద చివరి కాలానికి యాగ ప్రాధాన్యత పెరిగింది. ఋగ్వేద కాలాంతానికల్లా విశ్వమే ఒక primeval sacrifice నుంచి ఉద్భవించిందనే భావం ప్రచురమయ్యింది.

ఋగ్వేదం ప్రధాన భాగం లో స్పష్టంగా నిర్వచించదగ్గ సృష్టికర్త కన్పించడు. ఏమైనా, ఋగ్వేద కాలం చివరికల్లా ఉత్తరగా బ్రాహ్మణాల ఆలోచనల వల్ల లేదా ఆర్యేతర ప్రభావాల వల్ల మొత్తానికి ఒక సృష్టికర్త వృద్ధి చెందాడు. ఇతడే 'ప్రజాపతి' (the Lord of Beings), తర్వాతి కాలం లో బ్రహ్మన్ అనే neuter దైవానికి పురుష రూపకమైన 'బ్రహ్మ' గా పిలువబడ్డాడు.

Asceticism

ఋగ్వేదం లోని చివరి శ్లోకం ఒకటి బ్రాహ్మణాలకి భిన్నమైన పవిత్ర వ్యక్తుల సమూహం – 'మునుల' గురించి చెబుతుంది. వీరు వాయువు ను girdle గా ధరిస్తారు, వారి నిశ్శబ్దం తోనే తాగుతారు, గాలి లో తేలుతారు, demigods & పక్షుల మార్గం లో ఎగురుతారు. ముని 'రుద్ర' అద్భుత పాత్ర ద్వారా (గంధర్వ మనుషులకి ఇది విషం) తాగడం వలన మనుషులందరి ఆలోచనల్ని తెలుసుకోగలడు.

Speculation and Gnosis

ఋగ్వేదం ఆఖరు భాగాల్లో కవులు సమకాలీన సిద్ధాంతాలకి సంతృప్తి చెందక విశ్వ సృష్టిక్రియ గురించి అచ్చెరువొందారు. కొందరు సృష్టి primeval sacrifice

ఫలితమన్నారు. ఒక విధమైన రతి చర్యా ఫలితమని కొందరు చెప్పారు. మరొకటి సృష్టి ఒక 'బంగారు పిండం' లా (golden embryo) పుట్టిందని చెప్పారు - హిరణ్యగర్భ. మరో సూక్తం లో ఇది సృష్టి 'తపస్' (warmth) నుంచి జనించిందని తెలిపాడు. అతడే మళ్లీ ఈ భావన పై కచ్చితత్వం లేదని చెప్తాడు, అతిగొప్ప ఉన్నతా ఘనమైన దైవం 'ప్రజాపతి' కి కూడా నిజమేమిటో తెలిసి ఉండదని చెప్తాడు.